

**MY BELOVED PARENTS**
**SRI GANTA JOHN**
**SMT. GANTA SANTOSHAMMA**

# విషయ సూచిక


01. కీర్తనలు 119లో హెబ్రీ భాషలో అక్షరమాల ..................... 1

02. యెహోవా నాకాపరి నాకేమీ కలుగదు నాకు లేమి కలుగదు .... 6

03. చేప సందేశము...................................................... 16

04. దేవుని యింటిలో వంట – పరలోక ప్రార్ధన .................... 20

05. అవాంచనీయమైన సంఘటన యేసుతో ముచ్చట్లు.............. 24

06. సంతస క్రిస్మస్ వేడుకలు – ఆచారాలు ......................... 36

07. క్రిస్మస్ భావాలు, ముగ్గురు జ్ఞానులు నేర్పు పాఠాలు
ఉన్నతము నందున్న దేవునికి మహిమ ......................... 40

08. ముగ్గురు జ్ఞానస్త్రీలు – క్రిస్మస్ ........................................ 44

09. స్వకీయుల జ్ఞాపకాల్లో పరలోక ధ్యానం ......................... 50

10. బాధలో ఆశావాధ భావం ఆత్మీయ జీవనానికి శక్తి ............ 68

11. పెద్దలను గౌరవించడం ద్వారా కృతజ్ఞత – అభినందన అర్ధవంతం కాగలదు ................................................................... 73

12. రుచిగల మంచి మాటలో మాధుర్యం ........................... 77

13. పదవీ విరమణ – ఆత్మీయ ఫలాల పంట ...................... 82

14. వృద్ధాప్యము ఒక ప్రత్యేక ఆశీర్వాదము–
అనుభవించటం ఒక కళ ............................................ 88

15. ఒంటరితనమా? నివారణ సాధ్యమే.............................. 94

16. బంగారు పతకము – దేవుని జ్ఞానము ......................... 99

17. నిన్ను వలె నీ పొరుగువానిని ఎంత బాగా ప్రేమించాలి? .... 103

18. యిచ్చే మనస్సు కల్గియుండు దాతృత్వంలో
బ్రతకడానికి నిర్ణయించుకోవాలి ............................... 108


19. మన జీవితంలో నమ్మదగిన దేవుడు నేర్పు
ఆత్మీయ సత్యాలు ............................................ 112
20. సంపూర్ణ కుటుంబ జీవనం – దేవుని వరం.................. 116
21. నాకై చీల్చబడ్డ బండ క్రీస్తు........................................ 123
22. అభాగ్యులపై అనంతప్రేమ చూపు అద్భుత దేవుడు........... 128
23. గేటు మూయండి క్రీస్తుతో పయనించండి ..................... 132
24. యిప్పుడు నీకు సంతోషమేనా ప్రభూ!......................... 136
25. క్రీస్తు యేసుకు కల్గిన ఈ మనస్సు – క్రీస్తు సాక్షము ......... 141
26. అసాధారణ అభ్యర్ధన –
పొరుగువాని పై చూపిన క్రీస్తు ప్రేమ......................... 146
27. ఎంత పాపినైనను యేసు చేర్చుకొనును....................... 151
28. దేవుని అపూర్వ సృష్టిలో మన స్ధానాన్ని గుర్తించాలి ........... 155
29. అవాంఛనీయమైన శ్రమను ఎదుర్కొడానికి నీవు సంసిద్దమా? 160
30. భయపడని భక్తిగల మహిళ ...................................... 166
31. ఉగాండాలో బావి బాలునిత్యాగం ............................. 170
32. తప్పిపోయిన కుమార్తె ............................................ 173
33. నీ గోపురము ఏది? పేరు మార్చుకో లేక బ్రతుకు మార్చుకో 180
34. ఎట్టని రింగుల జుట్టు పట్టుదల ప్రార్ధనకు గుర్తు............. 185
35. పక్షిరాజు ఎగురుట, పరుగెత్తుట, నడుచుట .................. 189

## ఈతరం సాక్షి సమూహాలు

36. ఏడవ సాక్షి శ్రీమతి గ్రేస్ విజయ మరియు
ఈతరం ఇతర సాక్షుల పరిచయం............................ 194
37. కృపానిధి సంఘములో సాక్షుల పరిచయం................... 203
38. కృపానిధి సంఘములో మొదటి సాక్షి శ్రీమతి విజయలక్ష్మి .. 204

39. కృపానిధి సంఘంలో రెండవ సాక్షి
శ్రీమతి విజయకుమారి తాతినేని ................................ 208
40. కృపానిధి సంఘంలో మూడవ సాక్షి
శ్రీమతి రమాదేవి తాతినేని.......................................... 215
41. కృపానిధి సంఘంలో నాలుగవ సాక్షి శ్రీమతి ఉషా ........... 223
42. కృపానిధి సంఘంలో ఐదవ సాక్షి
శ్రీమతి విజయలక్ష్మి (చిన్ని), ఎమ్.ఎ. ......................... 235
43. కృపానిధి సంఘము ఆరవ సాక్షి శ్రీమతి భారతి .............. 238
44. కృపానిధి సంఘము పాస్టరు రెవ. జాకబ్. పి.జాన్
గారి జీవిత సంగ్రహం ............................................ 240
45. కృపానిధి సంఘములో ఒక సాక్షి శ్రీమతి జలజ............. 244
46. కృపానిధి సంఘములో ఒక సాక్షి శ్రీమతి శ్రీదేవి.............. 246
47. కృపానిధి సంఘములో ఒకసాక్షి శ్రీమతి పార్వతి ............ 248
48. కృపానిది సంఘములో ఒకసాక్షి శ్రీమతి స్వాతి .............. 252
49. కృపానిధి సంఘములో ఒక సాక్షి శ్రీమతి దుర్గమ్మ............ 256
50. ముస్లిము మతం నుండి క్రీస్తులో పయనం
ఒక సాక్షి శ్రీమతి ఎవాంజిలిన్ ................................ 259
51. ఈతరం సాక్షి సమూహంలో ప్రత్యేక సాక్షి..................... 265
52. One of the so great a cloud of
witnesses from U.S.A. ........................................ 266
53. One of the so great a cloud of
witnesses from U.S.A. ........................................ 268
54. One of the so great a cloud of
witnesses from U.S.A. ........................................ 272
55. One of the so great a cloud of
witnesses from U.S.A. ........................................ 275

# పరిచయం



దేవుడు నా స్థితికి, నా గతికి, నా మృతికి నన్ను విడిపెట్టేశాడు. నా కింకెవరూ సహాయం చేసినా వ్యాధి బాధల నుండి తప్పించలేరు అని భావించిన సమయంలో ఎందరో ఆత్మీయుల ప్రార్థనలు, ఆదరణ నన్ను బ్రతికించాయి. దేవుడు నా కెన్నో మేళ్ళు చేసారు "నా కేమి చేసావు నీ జీవితంలో" ప్రభు ప్రశ్న నన్ను సూటిగా తాకింది. "ప్రభువా నీకు సాక్షిగా జీవిస్తాను" అని ప్రార్థించాను. గతంలో నా పుస్తకాల పఠనంలో, ధ్యానంలో, అనుభవాల్లో సేకరించిన సువార్త మకరందాలను తేనెతుట్టుగా, వివిధ సుగంధ పుష్పాలను కూర్చి దారంగా, ఆత్మీయ సత్యాల కదంబమాలగా, ఈ పుస్తకము అనేకులకు ఆత్మీయ మేలుకొలుపుగా వుండాలని ఈతరం సాక్షాలు కూడా సేకరించాను. ఆత్మీయంగా నిజజీవితంలో ఉపయోగపడాలనే ఈ నా చిన్న ప్రయత్నం.

నేను రచయిత్రిని కాను. పేతురు మేల్కొలుపుకై క్రీస్తు వాడిన కోడి కూతను. మేడ గది సిద్ధం చేసిన జాడీమోయు అనామక వ్యక్తిని.

ఈ పుస్తక పఠనంలో ప్రభువు మిమ్ములను దర్శించి ప్రతిచోట, క్రీస్తు సాక్షులుగా జీవించి, పరలోకంలో నిత్య జీవాన్ని పొందుకోవాలని నా ప్రార్థన.

ఇది నా తొలి ప్రయత్నము. తప్పొప్పులను గొప్ప మనస్సుతో గ్రహించ ప్రార్థన. క్రిస్మస్ భావాలు, వృద్ధాప్యం ఆనందంగా అంగీకరించడం, క్రీస్తు ప్రేమ ఇతరులపై ప్రభావము, క్రీస్తు క్షమ, క్రీస్తు యేసుకు కలిగిన ఈ మనస్సు, ఈతరం సాక్షి సమూహాలు, మీాకు ప్రోత్సాహకరంగా రక్షణానందాన్ని మరలా మరలా పుట్టించేవిగా ఉజ్జీవాన్ని కలిగించాలని ప్రతీచోట ప్రభువు సాక్షులుగా జీవించాలని, పరలోక యాత్రకు, నిత్యత్వ జీవనానికి సిద్ధపాటు కావాలని వినయంతో ఆ దేవుని ప్రార్థిస్తూ నా ఈ చిన్న ప్రయత్నం.

ప్రభువు నందు మీ

*Grace Vijaya Ts.*

# కీర్తనలు 119లో హెబ్రీ భాషలో అక్షరమాల

కీర్తనలు 119:12 "యెహోవా నీవే స్తోత్రము నొందదగిన వాడవు"

సమూయేలు గారి కుమార్తె లూసీకి తండ్రి గదిలో నిద్రపోయే అలవాటు. అది మాన్పించాలని ఉయ్యాలలో పరుండబెట్టి లైటుతీసేసారు. ఆ పసి బిడ్డ మాత్రం తండ్రి తనను ప్రేమించడం లేదని, ఆమె కోరికను త్రోసి పుచ్చాడని హృదయ విదారకంగా యేడ్చింది.

తండ్రి మనస్సు కూడా బిడ్డను గుండెకు హత్తుకోవాలనే తపించసాగింది. అయితే మానసికంగా బిడ్డ స్వతంత్రంగా ఎదగాలని తమాయించుకున్నాడు.

కీర్తనలు 119:71 "నేను నీ కట్టడలను నేర్చుకొనునట్లు
శ్రమనొందియుండుట నాకు మేలాయెను"

పరలోకపు తండ్రి కూడా మనము ఆత్మీయంగా ఎదగాలని ఆయన కట్టడలను నేర్చుకోవాలని శ్రమలగుండా నడిపించి విలువైన పాఠాలు నేర్పిస్తారు.

దావీదురాజు రచించిన 119 కీర్తన ఎక్కువ వచనాలలో ఎంతో అర్ధవంతమైన, ఘనమైన అపూర్వ పద్ధతిలో రచింపబడినది. ఎన్నో వేలసార్లు చదివినా, దానిలోని పొందికను ససేమిరా గ్రహించే శక్తి లేనివారంగా వున్నాము. యిరువది రెండు భాగాలుగా 8 వచనాలుగా విభజింపబడింది. 22×8:176 వచనాలు గలది.

అసలు సామ్స్ అనే పదం పాస్మోస్ (సామోస్) పదం నుండి గ్రహింపబడింది. దీని అర్ధము సంగీతం, అర్కెస్ట్రాతో పాడదగిన పద్యం. క్రమ పద్ధతిలో సాగింది. అక్రోస్టిక్ (Acrostic) కీర్తన అనగా వరుస అక్షరాలలో ఒక్కొక్క అక్షరము హెబ్రీ భాషలోని అక్షరమాల క్రమములో గల పదజాలము. 119 కీర్తన పోలినవి 9,10,25,34,37,111,112,145. ఈ అధ్యాయాలు ప్రత్యేకమైనవి.

ప్రతి క్రైస్తవునికి ఈ అధ్యాయము తెలుసు. ఆలిఫ్, బెత్, గీమెల్, దాలెత్, హేవావ్..... యిలా యిరవై రెండు విభాగాలు వున్నాయి. వావ్! ఎంత ఆశ్చర్యము!!! దావీదు సామాన్య గొర్రెల కాపరి. దేవునికి హృదయానుసారం తన హృదయ వీణపై రాగాలు పలికించిన సర్వేశ్వరుడు స్తుతికి పాత్రుడు అభినందనీయుడు, ఆరాధనకు యోగ్యుడు.

సమూయేలు గారు ఒక రోజు తన ఉద్యోగ సమయంలో మధ్యాహ్నం భోజన విరామములో ఆరుబయట బెంచీపై కూర్చుని దేవుని ప్రేమను తలపోస్తూ అందరూ యిష్టపడే అంత్యాక్షరి గీతాలు జ్ఞప్తికి తెచ్చుకుంటూ యిలా ఒంటరితనంలో ఇంగ్లీషు అక్షరమాలలో పద్యాలను లేదా పాటలను పాడవచ్చుననే తలంపుతో మొదలుపెట్టారు. హృదయం నిండా స్తుతిగానాలు నదివలె సమాధానం పొంగిపొర్లాయి.

ఎ) ఆల్‌దడేస్ ఆఫ్ మై లైఫ్ ఐ ప్రైజ్‌యూ మై గాడ్...(All the days of my life I praise you my God)

బి) బికాజ్ హి యీాజ్ మై లైట్, ఐ విల్ షైన్... (Because he is my light, I will shine)

సి) కమ్ అండ్ ప్రెయిజ్, అవర్ గాడ్ హిల్లెలూయా...(Come and Praise, our God, Hallelua)

డి) డిలైట్ ఇన్ గాడ్, ఓ....మై సోల్ (Delight in God, O' my soul)

ఇలా సాగిపోయింది కాలము. తెలుగులో కూడా మనము పాడగలము.

అ: అన్ని కాలంబులనున్న యెహూవాను స్తుతించెదను

ఆ: ఆకాశములు దేవుని మహిమ వివరిస్తున్నాయి

ఇ: ఇన్నాళ్ళు మాకు సాయమై యున్న నిన్ను స్తుతిస్తాను

ఈ: ఇలాంటిదా యేసు ప్రేమ....

ఉ: ఉన్నతమైన స్థలములందు ఆయనను స్తుతించుడి

ఊ: ఊరకుండి రక్షణ చూడండి అని ఊరడించిన నా ప్రభూ...

ఎ: ఎన్ని తలచినా ఏది అడిగినా జరిగేది నీ చిత్తము

ఏ: ఏరీతి స్తుతియింతునో, ఏ రీతి సేవించునో, నేరములెంచని వాడా, నాదు నజరేయుడా

శరీరానికి పోషణ ఎంత అవసరమో ఆత్మకు పోషణ యింకా అవసరము. కీర్తనలు ఆత్మీయ పోషణకు విందు భోజనము.

ఆత్మ పోషణ అత్యవసరమని సూచించే చిన్న కథ.

ఒక రాజుకు నలుగురు భార్యలుండేవారట. మొదటి భార్య కొరకు ఖరీదైన వస్త్రాలు విదేశాల నుండి తెప్పించి సంతోషపర్చేవాడట. రెండవ భార్యను సలహాల కొరకు కబుర్లు చెప్తూ సంతోష పెట్టేవాడు. ఏదైనా సమస్య వస్తే చర్చించి పరిష్కార మార్గం కనుగొనేవాడు. మూడవ భార్యకు చుట్టూ వుండే రాజ్యాలను చూపించి ఆనందపర్చేవాడు. వదలి వెళ్ళి పోతాడనే భయం వెంటాడేది. మొత్తము మీద నాల్గవ భార్య విభిన్నంగా వుండేది. రాజ్య విస్తరణ కెంతో కృషి చేస్తూ రాజు స్థితి, అంతస్తు, స్థితి గుర్తింపు వచ్చేలా ప్రయాసపడ్తూ వుండేది.

ఒక రోజు రాజు మరణ సమయము ఆసన్నమయింది. నలుగు భార్యలను తనతో మరణంలో తోడుగా వుండాలని చనిపోవడానికి ఎవరైనా నాతో సిద్ధమేనా అని ప్రశ్నించాడట. మొదటి ముగ్గురు భార్యలు ససేమిరా ఒప్పుకో లేదు. నాల్గవ భార్య మాత్రము మీతోనే వుంటాను, మిమ్మలను విడువను. మీరే నా సర్వస్వం, జీవం అందట.

మొదటి భార్య శరీరాన్ని సూచిస్తుంది. ఈ లోకంలో ఖరీదుగల వస్త్రాలకు దేహ పోషణకు ప్రాధాన్యతనిచ్చే స్థితి. రెండవ భార్య ఆస్తి. ఎప్పుడు నిలుస్తుందా ఈ ఆస్తి పోతుందా అనే భయం అందరికీ ఒక ప్రక్క వుంటుంది. అశాశ్వతమైనది. చంచలమైనది ఇహలోక ఆస్తి. మూడవ భార్య బంధువులు, స్నేహితులు. అవసరానికి సలహాలు మంచివి లేదా చెడు సలహాలిచ్చి

ప్రభావితం చేస్తారు. కాని ఆపత్కాలములో నమ్మలేము. చివరగా హత్తుకుని ఆదరించే ఆత్మ, నాల్గవ భార్య. మనలో దేవుని జీవాత్మ. ఆత్మతో పాడుచూ, ఆత్మలో స్తుతిస్తూ ఆత్మను ఎక్కువ పోషించ బద్దులం.

దావీదు కీర్తనాకారుడు. విలువైన ప్రార్ధన నేర్పాడు.

మిక్కిలి సంతోషము వలన హృదయం ఉల్లసిస్తుంది. స్తుతి స్తోత్రములతో దేవుని మహిమ పరచి ఆనందించు ప్రార్ధన దావీదు కీర్తనలే.

కృతజ్ఞతతో కొనియాడుట, నీవే సమస్తము ఎరిగిన వాడవు. అత్యంత ఘనత గలవాడవు. నీకు సాటి లేరు. నీవు తప్ప అద్భుతములు చేయువాడెవరూ లేరు అని కొనియాడాలి. దేవుడు చేసిన ఉపకారములలో దేనిని మరువక స్తుతించడం అందరి బాధ్యత.

## నీ పాట

పాటలు పాడుచూ స్తుతించుట ఓ వరం. అయితే నీ పాటలో నీ దేవునికి పాడి మహిమ పరచడం మరెంతటి అదృష్టం! నీ తండ్రి నీవు గళమెత్తి పాటపాడడాన్ని అనుమతిస్తాడు. నీ పాట అంగీకరిస్తాడు. నీ పాటకు ఆనందిస్తాడు. నిన్ను సమృద్ధిగా దీవిస్తాడు. గనుక సంతోషంగా పాడు. నీ తండ్రిని సంతోషపెట్టు. ఓ సారిపాట పాడితే రెండు సార్లు ప్రార్ధించినంత ఫలితమట మరి జాప్య మెందుకు? నేడే నీ దేవునికి పాటపాడడం ప్రారంభించు.

## పాట

1. మన ఉద్రేకాల్ని చేతల్ని నియంత్రిస్తాయి.
2. బైబిల్ సత్యాలను బోధిస్తాయి.
3. ప్రార్ధనా వాతావరణాన్ని కలుగచేస్తాయి.
4. స్తుతి–ఆరాధనను, ప్రార్ధనను ప్రేరేపిస్తాయి.
5. భక్తి భావాలను వ్యక్తపరుస్తాయి.
6. మనస్సును ఉత్తేజపరుస్తాయి.
7. సాక్ష్యాన్ని పంచుతాయి

8. జ్ఞాపక శక్తిని పెంచుతాయి. ఒక సారి ఇష్టంగా పాడినపాట మన సొంతమౌతుంది.
9. విశ్వాస సంఘాన్ని ఏకీభవింపచేస్తాయి.
10. నిత్యం నీ దైవాన్ని మహిమపరుస్తాయి. గనుక దావీదు పాట సౌలు లోని దయ్యాన్ని తరిమికొట్టింది.

ఏకాంతంలోను పదుగురిలోను ఆత్మతో, ఇష్టంతో ప్రేమగా, స్వేచ్ఛగా అర్ధవంతంగా, ఆనందంగా తీయగా, హాయిగా నీకా వరాన్నిచ్చి, తన కొరకుపాడే అవకాశాలిస్తున్నందుకు కృతజ్ఞతతో పరవశిస్తూ, నీ ప్రభునికి పాటపాడు. (శ్రీమతి మేరి ప్రసాదమ్మగారి 'నీ పాట' రచనల ఆధారంగా).

# యెహోవా నాకాపరి
# నాకేమీ కలుగదు నాకు లేమి కలుగదు

కీర్తన 23 దావీదు రచించిన ఎన్నో గీతాలలో ప్రసిద్ధి గాంచినది, అందరికీ ఉపయోగించేదీ, ఆదరించేది నడిపించేదీ ఈ కీర్తన.

ఒక గొప్ప వ్యాపారవేత్త ఎన్నో శక్తియుక్తులు, సామర్థ్యము, ఎన్నో తలాంతలున్నప్పటికీ, ఒత్తిడులు, చింతలు, నరాల బలహీనతలో గొప్ప వైద్యుడిని ఆశ్రయించాడు. అంతుపట్టని వ్యాధి అర్ధముకాక, దేవుని బోధకుని యొద్దకు పంపారు.

ఆ వైద్యుడు మందు వ్రాయుటకు బదులుగా 23 దావీదు కీర్తన రోజుకు 5 సార్లు చదివి ధ్యానించాలి అని వ్రాసి ఇచ్చారు. తీసికోవలసిన జాగ్రత్తలు.

1) చాల శ్రద్ధతో, ధ్యానంతో, ప్రార్ధనా పూర్వకంగా, ఉదయం లేచిన వెంటనే (1) అల్పాహారము అయిన వెంటనే, (2) మధ్యాహ్న భోజనం, (3) రాత్రి డిన్నర్ తర్వాత, (4) రాత్రి పడక చేరేముందు, (5) చదవాలి.

2) త్వరత్వరగా గబగబా చదువరాదు ప్రతి పదం భావ యుక్తంగా భావాన్ని జీర్ణించుకోనే రీతిగా పదిలంగా చదవాలి.

ఒక గొప్ప మానసిక శాస్త్ర వేత్త రాల్ఫ్ యిలా అన్నారు.

“రోజంతా మన మేమి తలుస్తామో అటువంటి వ్యక్తులమే కాగలము”. డబ్బు, పదవి, జల్సా, యితరుల మెప్పు యిలా అలోచిస్తే అవి పొందుకోగలము దైవికమైన తలంపులు, ఆయన స్వరూపంలోకి రూపొందడానికి సహకరిస్తాయి. మనమెంతో మన గతి కూడా అంతే సామెతలు 23:7.

23వ కీర్తన ధ్యానించే కొలది ఈ ధ్యాన మాలిక మనకు క్రొత్త ఆలోచనలు కల్గించి కొత్త మార్గాన్ని, అన్వేషిస్తూ క్రొత్త జీవితాన్నిస్తుంది.

దీనిలో 118 పదాలున్నాయి. ప్రతి క్రైస్తవునకు నోటి కొచ్చేది ఈ అధ్యాయం కంఠస్థం చెప్పగలరు గొంతులోనే ఉంటుంది. కాని కాస్త క్రిందికి దిగి గుండెల్లో దాచుకొనేది చాలా కొందరే. ఈ భావయుక్తమైన అర్థం మన జీవితానికి చాలా ఉపకరిస్తుంది.

ఆశా జనకమైన విశ్వసనీయమైన జీవాన్నిస్తుంది. నాశనకరమగు గుంటల నుండి జిగట గల ఊబినుండి బండపై లేవనెత్తి ప్రతి నోట క్రొత్తపాట ఉంచుకొని స్తుతించే కృపనిస్తుంది, పాపిని పావనుడిని చేస్తుంది. క్రీస్తు హృదయానుసారుడైన దావీదు మహారాజు గొప్ప కీర్తనాకారుడు చిరస్మరణీయుడు, ప్రశంసనీయుడు ఎందుకంటే ఎంతో గొప్ప కీర్తన రచించాడు గనుక.

"సైకాలజీ" మానసిక శాస్త్రము గ్రీకుపదం. ఆత్మ, మనస్సు స్వస్థత లేక చికిత్స ఆధారంగా వచ్చింది. మనస్సును స్వస్థపరచడం. నా ప్రాణమును సేదతీర్చును అనే అర్థము.

ఈ 23 కీర్తన అందరి ప్రాణాల సేద తీరుస్తుంది. యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు. లేమి కలుగదు భావం సరిగ్గా అర్థం కావాలంటే ఈ సంఘటన చాలు.

రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో ఆకలి గల పిల్లలను యిల్లు లేని వారిని పెద్ద గుడారములో చేర్చారు. వారిని శ్రద్ధగా పోషిస్తూ వచ్చారు. రాత్రి సమయంలో వారు నిద్రకు దూరమయ్యారు. భయంతో, అసహనంతో ఉండేవారు ఒక మానసిక శాస్త్రవేత్త సలహా మేరకు ప్రతి చిన్నారికి ఒక్కొక్క రొట్టి చేతిలో ఉంచి నిద్రపుచ్చారు. వారు చేతితో పట్టుకొని నిద్రపోయేలా సహకరించారు. చాలా వింతైన జవాబులు పొందారు రేపటికి తినడానికి మాకు ఆహారమున్నది, అనే అభయంతో నిశ్చింతగా ప్రశాంతంగా నిద్రపోయారు. మన స్థితి అంతే. రేపు కూడా దేవుడు తోడుగా ఉంటాడు. అవసరాలు తీరుస్తాడు అనే నమ్మకము నీకు నాకు ఉందా?

గొర్రె పిల్ల నమ్మకం ఏమిటంటే, తన కాపరి తప్పక రేపును గూర్చి ఎదురు చూచే గొర్రెను గూర్చి తలచుకుంటాడు. కనిపెట్టుకొని బాధ్యతగా

ఉంటాడని, ఒక బిచ్చగానివలె ఆడగనక్కరలేదని భావం.

ఫిలిపి 4:19 నా అవసరాలన్నీ తీర్చగలడు. విశ్వాసంతో చింత, చీకు లేకుండా మన కోసం చింతించే కాపరిని నిశ్చింతగా ఆశ్రయించాలి.

ఒక రోజు రమేష్ గారికి నడుములో కళుక్కున నొప్పి కల్గింది. వారి సతీమణి రమ ఆస్పత్రికి తీసుకొని వెళ్ళారు. చాల విచారంలో ఉన్నారు.

పడకలో తన అమూల్య సమయాన్ని వెచ్చించడం రమేష్ గారికి చాల కష్టంగా వుంది. చాల గొప్ప బాధ్యతలుగల ఉద్యోగి. ఎన్నో కార్యక్రమాలలో నెలలో ఒక్క రోజు కూడా విరామము తీసికోలేని వ్యక్తి.

డాక్టరు గారు ఖచ్చితంగా చెప్పారు "రమేష్ గారు, మీకు పూర్తిగా పడక విశ్రాంతి అవసరము. మీ కార్యక్రమాలన్నీ రద్దు చేసుకోవాలి. తప్పదు" అని ఉత్తర్వు జారీ చేసారు.

పాస్టరు గారు రాబర్టు గారిని దర్శించారు. "ఆయన నన్ను పరుండ జేయుచున్నాడు". ఈ పదం మీ కొరకే. పరుండడం ఎందుకు? మీ చూపు ప్రక్కలకు కాదు. పైకి దైవం వైపు చూడడానికే సుమా" అన్నారు.

రాబర్టు గారికి దైవ చిత్తం అవగాహనమయింది. తన తప్పిదం అర్థం చేసుకున్నారు. దేవునికిచ్చే సమయాన్ని పనులకు ఇతర వ్యాపకాలకు వెచ్చించానని సిగ్గుతో ప్రశ్చాత్తపంలో ప్రభు ప్రసన్నతను అందుకున్నారు.

ఇక గొర్రెలు ఉదయము 4 గం॥ మొదలు దీర్ఘంగా చూస్తాయి. దీనిని "గేజ్" అంటారు. స్థిరంగా వుండలేవు. నడుస్తూ వుండాలి. వేడి కిరణాల తాకిడికి దాహంగొంటాయి. తెలివైన గొర్రెలకాపరికి వేడి నీళ్ళనుగాని, కడుపునకు అరగని పదార్థాలు నిలిచినప్పుడు గానీ నీరు త్రాగించరాదని క్షుణ్ణంగా తెలుసు. చల్లని ప్రశాంతత వుండే పచ్చిక బయళ్ళలో పరుండజేస్తాడు. అవి తమ ఆహారాన్ని నెమరు వేస్తాయి. అందుకే అరుగుదల మెండు. ప్రముఖుల జీవిత శైలి గమనిస్తే ఈ దైనందిన గందర గోళ కార్యక్రమాలకు దూరంగా ప్రశాంతంగా ఉన్న ప్రదేశాలలో వారి పద్య రచనలు, విలువైన మధుర సంగీతాలు, తమ గీతాలు సందడిగల వీధిలో

నిల్చి వ్రాయలేదు. ప్రతి విశ్వాసి దేవుని సన్నిధిలో నిదానంగా నిలిచి, ఆగి, కనిపెట్టినప్పుడే దైవ దర్శనాన్ని చూస్తారు.

కీర్తన 46:10

దేవుని వాక్య పఠనానికి ప్రార్ధనకు కనీసం కొన్ని నిమషాలు రోజులో వెచ్చించని వ్యక్తిని దేవుడు పరుండజేసేది ఖాయం. బలవంతంగా, పరిస్థితుల ద్వారా, దిగులు వేదన తద్వారా మంచం పట్టే స్థితిని బహుమతిగానిచ్చి పడక పై దేవుని గుర్తించిస్తుతించి, నిలిచే ఫలభరితమైన దైవ సేవకులుగా రూపుదిద్దుతారు.

## <u>శాంతిరకమైన జలాలు</u>

గొర్రె చాల పిరికి జంతువు. కదిలే నీరంటే చాలా భయం. దానికి ఈత రాదు. ఒంటి నిండా ఊలు ఉంటుంది. పెద్ద కోటు ధరించి ఈదినట్లే. తడికి భారం ఎక్కువవుతుంది. మంద గొర్రెల కాపరి నిశ్చలంగా ప్రశాంతంగా ఉండే నీటి బుగ్గల దగ్గరకు దాహం తీర్చే నిమిత్తము చల్లగా ప్రేమతో మెల్లగా నడిపిస్తాడు.

మన పరిస్థితులన్నీ దేవునికి తెలుసు. మన శక్తి సామర్ధ్యాలకు మించి ఏమీ కోరుకోడు.

మన అవసరతలన్నీ దేవునికి తెలుసు. మన గుండెల పైగల భారము ఆయన గ్రహించగలరు. మన ప్రాణానికి సేద తీర్చే మెళుకువలన్నీ మన కాపరికి తెలుసు. రేపటికి ఏమి సిద్ధము చేయాలో తెలుసు. మన ఇశ్రాయేలు దేవుడు కునుకడు నిద్రపోడు. నిత్యము కాపాడగలడు. ఒక్కసారి మన మనస్సులో ఒక అందమైన దృశ్యాన్ని, గలగలపారే సెలయేరును, దానికి సమీపాన సుందరమైన పచ్చని చెట్లు, పక్షుల కిలకిలరావాల సందడి, ఇవన్నీ ఊహాదృష్టిలో వీక్షిస్తూ ఆ అపూర్వ దృశ్యాన్ని ధ్యానిస్తూ. 23 దావీదు కీర్తనలో ఈ వాక్యాన్ని చదువు కోవాలి. "శాంతికరమైన జలముల యొద్దకు" నడిపిస్తాడు. నిజంగా ఈ నడిపించే గొప్పకాపరి మన పని ఒత్తిడిలో వేడిమికి నలిగి పోయిన మనకు క్రొత్తగా తాజాదనంతో నెమ్మదినిస్తారు "నాశాంతి

ఈ లోకమిచ్చేదికాదు. నా ప్రశాంతత మీకిస్తాను. మీ హృదయం కలవరపడనీయకండి. ఎవరి మనస్సు నా మీద ఆనుకుంటుందో వారిని పూర్ణ శాంతిగలవానిగా తీర్చి దిద్దగలను" అని మన ప్రముఖ కాపరి అభయమస్తున్నారు. ఆ జ్ఞానముగల కాపరి ఆధిపత్యంలో నూతన బలం నూతన శక్తిని పొందుకోవాలని తప్పించాలి. సమయము తీసికోవాలి. ధ్యానించాలి.

## సేద తీర్చుట

గొర్రెల వలె అందరూ దారి తప్పారు. వంకర మార్గాలు కోరుకుంటున్నారు. దేవుడు మన గూర్చి నేరారోపణ చేస్తున్నారు. గొర్రెలు మందలుగా సాగిపోతూ ఒక్కొక్కసారి గ్రుడ్డిగా నడుస్తూ తెలివిహీనతతో దారి తప్పుతాయి. తమ క్రమ వరుసలో స్థానం కోల్పోయిన సందర్భాల్లో ముక్కు, చెవులను, ఆ దీన కాపరి ప్రేమతో తాకి, చెవిలో గుసగుసలుగా చెప్పిన ఊసులకు ఆ గొర్రె పిల్ల ఎంతో ధైర్యాన్ని పుంజుకొని, నిబ్బరంగా, నిలకడగా తిరిగి తన వరుసలో చేరి మరలా నడకలో వడిపెంచుకుంటుంది.

మానవ మాత్రులము చాలసార్లు విచారాలలో బాధలలో గాయపడతాము. కొన్ని గాయాలు చాల లోతుగా గుచ్చుకొని బాధిస్తాయి. తప్పుదారి సాగిపోడం తప్పు చేయడం కూడా ఒక గాయమే. ఆ నేర భావనతోపాటు, క్షమించ లేని గడుసు, గర్వ భావన, న్యూనతా భావం, గుండెల్లోకరడు కట్టిన క్రోధం గూడుకట్టుకుంటే అవి మరింతగా పచ్చి పుండు పై కారం జల్లినట్లు తీవ్రమైన అశాంతి చేకూర్చగల ప్రమాదముంది.

చేయదగిన విధులు, తీసుకోవలసిన బాధ్యతలు ఉల్లంఘిస్తే, మనస్సు గాయమై నేర భావనలో భారమైన గాయం తొలిచేస్తూ, పుండు మానక, లోలోపల తినేస్తూ గుల్ల చేసేస్తుంది.

ఆదికా. 12:7 నాసికారంధ్రంలో ఊపిరి ఊదగా జీవాత్మ నిచ్చిన దేవుని వలననే మనకు పునరుజ్జీవము.

బత్తాయి పండులో రసాన్ని పిండిన తర్వాత పిప్పి నిస్సారమైన రీతిగా

మన జీవన బంధాలు మనల్ని నిర్జీవులను, నిర్వీర్యులుగా నడిచే జీవచ్ఛవాలుగా మార్చిన వేళ, దేవుని కృప మనలో నూతన జీవాన్ని, ఊపిరిని పోస్తుంది.

అమెరికాలో ఏ ప్రాంతం కొత్తగా ఉన్నా సరే కారు ప్రయాణం చాల సులభం. రోడ్డు పటాలు వుంటే చాలు. సందేశాలను అందుకుంటూ గమ్యం చేరడం చాల గమ్మత్తుగా వుంటుంది. కొన్ని సార్లు దారి తప్పే ప్రమాదాలు లేకపోలేదు. సరి చేసుకొనే అవకాశాలున్నాయి. కుక్క, పిల్లి, ఆవు, గుర్రము, గాడిద, ఎద్దు ఈ జంతువులకు కనీస జ్ఞానముంటుంది. వాటికి తమ కామందును, యాజమాని గృహాన్ని వాటి నివాసాన్ని తెలుసుకునే జ్ఞానం ఉంటుంది. గొర్రెకు అసలు లేకపోగా ఏదారిలో వెళ్ళాలో తెలియని అజ్ఞాని.

గొర్రెకు కంటి చూపు కూడా స్వల్పం. 10,15 గజాలు కూడా చూడలేవు. పాలస్తీనాదారులు చాల ఇరుకైనవి. కొన్ని దారుల గమ్యం మరణానికి చేరువగా వుంటాయి. కొన్నిదారులు పచ్చిక బయలుకు దారి తీస్తాయి.

జీవితం దారిలో బాధలు, అడ్డంకులు, ముళ్ళ బాటలు తప్పవు. యుద్ధ రంగంలో గులాబి పడకలుండవు. పందెపు రంగంలో తివాశీలుండవు. సులభమైన దారి కాదు. ఇరుకు ద్వారాన ప్రవేశించాలి. పరలోక మార్గం ఇరుకులో విశాలత నిచ్చేది. దేవుని వాగ్దానాల అభయంతో మన చేతిని ఆయన చేతిలో వుంచి, అడుగుల్లో అడుగు వేసి నడువనీ. నన్ను నడువనీయాలని నిత్యం ప్రార్థించాలి.

## <u>గాఢాంధకారపు లోయలో అభయం</u>

ఒక తల్లికి కుమారుని మరణవార్త అందిన వెంటనే తలుపులు బిగించి ఎవరూ చూడరాదనంది. ఆమెను దర్శించే సంఘ కాపరి ఆమెను ఆదరించాలని వచ్చి బలవంతంగా తలుపులు తీయించి ఆమె చెంత చేరి మౌనంగా కాసేపు నిలిచి, 23 కీర్తన ప్రారంభించి చదవడంలో ఆమె శృతి కలిపింది.

“గాడాంధకారపు లోయలో నేను భయపడను”. ఈ గీతం చిమ్మ చీకటిలో భయానక భావనలో భీతిల్లే వేళ కమ్మని నైటింగేలు గీతం వంటిదే ఈ కీర్తన. రాత్రి ఇంకా చీకటి వున్నపుడే పాడే పాట ఇది.

జీవితపు కష్టాలు, ఒత్తిడులు, రాపిడికి వేడెక్కిన జీవితానికి విరామం కావాలి. గత గాయాల జ్ఞాపకాలు మానాలి. రేపటి గూర్చి ఆలోచించే భావన తగ్గాలి, ఆగాలి. ప్రశాంతంగా, నిశ్చలంగా, నిశబ్ధంగా, వుండే సమయాల్లో వింతైన శాంతి, అనిర్వచనీయమైన దేవుని సన్నిధి ఉనికి అనుభవిస్తాము. ఈ మాటలు ఎందరికో అభయాన్నిచ్చి పాత శక్తిని చేకూర్చాయి. దేవునిలో విశ్వాసాన్ని స్థిర పరిచాయి.

## దేవుని దుడ్డుకఱ్ఱ, దండం, ఆదరణ

గొర్రెల దగ్గర రక్షించుకోడానికి ఆయుధం లేదు. కౄరమృగాలు దాడి చేసి బాధించే ప్రమాదముంది. కాపరి దుడ్డు కర్ర ఉంచుతాడు, అది బరువైంది. రెండు లేక మూడు అడుగులు కల్గి రోకలిని పోలి బరువు గలది.

1 సమూయేలు 17లో సింహాన్ని చీల్చిన దావీదు ఎలుగుబంటి నుండి గొర్రెలను రక్షించేందుకు వాడినటువంటి ఆయుధం.

దండము పొడవు 8 అడుగులు దానికొక కొక్కెము ఉంటుంది. పర్వత చరియలలో దారి తప్పే ప్రమాదముంది, కాలు జారి పడవచ్చు లేదా చిక్కుకుపోవచ్చు. కొక్కెముతో మెడపై త్రాడు లాగి పెట్టి పడకుండా కాపాడే నేర్పు కావాలి. ఆకస్మిక ఆపదలో కాపరి కాపాడగలడనే నమ్మకం గొర్రె ఉంచుకుంటుంది. భవిష్యత్తుపై భయాన్ని పొగొట్టుకుంటుంది.

దండముతో ఆదరించును అనగా గాయాలు మాన్పును.

పాలస్తీనాలో కొన్ని విషపు మొక్కలుంటాయి. అవి గొర్రెలు తింటే ప్రమాదాలు సంభవిస్తాయి. ముళ్ళ మొక్కలు గొర్రె ముక్కులకు గాయం, పుండ్లు చేయగలవు వసంత కాలములో ఈ చెట్టు కలుపు మొక్కలుగా ఏరి

ఆటంకాల్ని తొలగిస్తారు. కాపరి ఓపిగ్గా ఈ ఆటంకాల్ని తొలగించి చెత్త పోగు చేసి కాల్చివేసి గొర్రెలకు సంరక్షణ కల్గించడానికి రీతిగా శ్రమిస్తాడు. ఈ కలుపు మొక్కలన్ని మన జీవితాలలో కోకొల్లలు.

వాస్తవంగా వర్తమాన శత్రువులైన అడ్డంకులన్నిటిని దూరంగా ఏరిపారవేయాలి, గాసిప్పులు, వ్యర్ధ సంభాషణలు, చెత్త సాహిత్యాలు, టి.వి. కార్యక్రమాల్లో దుష్ట ఫలితాల్నిచ్చే కార్యక్రమాలకు దూరంగా మెలగాలి. నైతికంగా పతనం కాకుండా రెండు తరాల వారిని కాపాడుకోవాలి.

ఆధ్యాత్మిక చింతన, దైవ పఠనము, కుటుంబ ప్రార్ధన, సంఘసేవ, ఆదివారం ఆరాధన క్రమము, వ్యక్తిగత ప్రార్థన, భక్తుల సహవాసం, గృహ కూడికలు యివన్ని క్రైస్తవ జీవితానికి నిజ జీవితంలో అత్యవసరాలు. ఉపేక్షించే పనేలేదు. తప్పించుకోజూస్తే సింహాల బారి తప్పదు. ప్రతి రోజు సర్వాంగకవచం ధరించి ఆరంభించాలి. జీవితం ఒక ఆట, రక్తి కట్టించు అంటారు. ఆట చాలా క్లిష్టతరమైనది. తర్ఫీదు కావాలి. దండు నాయకుని మెళకువలు నేర్చుకోవాలి. ఆటూ పోటూ, దెబ్బలూ గాయాలు తప్పవు.

జీవితంలో కొన్ని సార్లు గొర్రె ముట్టె పదునైన రాళ్ళకు కొట్టుకొని ముళ్ళకు చిక్కుకొని గాయపడే అవకాశాలున్నాయి.

ఆ సమయాల్లో జాగ్రత్తగా ఒకొక్క గొర్రెను గమనిస్తూ గాయాలు తడిమి, గాయపు తీవ్రత గమనించి గాయాన్ని శుభ్రం చేసి, నూనెతో మర్ధనా చేసి ఆ గాయం రాచపుండు కాకుండా జాగ్రత్త పడే మంచి కాపరి మనదేవుడు.

గొర్రెలు దాహం గొని ఉంటామని చెప్పలేవు. ఆవసరత గుర్తించేవాడు మంచి కాపరి. మట్టితో చేయబడిన తొట్టెలో చల్లని తాజా నీటిని ఉంచుతాడు. చిన్న మగ్గుతో నీటిని అంచులవరకు నింపి ఆ గొర్రెకు అందిస్తే, తృష్ణతో తపనతో ఉన్న గొర్రెలు నీరు తాగి దాహం తీర్చుకొని తృప్తి పడతాయి. కొన్ని సార్లు గలగలా ప్రవహించే నీరు త్రాగలేక మురికిగా ఉన్న నీరు త్రాగుతాయి. పందిని, గొర్రెను మురికి నీటిలో పడవేస్తే పంది

యిష్టంతో నిలిచిపోతుంది, గొర్రె అసహనంతో పైకి లేచివస్తుంది.

రోడ్డు మీద పడి గాయపడిన చేతితో పరుగెత్తి, అమ్మను చేరిన పసివాడిని, ఆ మాతృమూర్తి ముద్దు స్పర్శలో ఆ బిడ్డ అద్భుతమైన ప్రేమపూర్వక ఆదరణపొంది బాధకు ఉపశమనము మందుకంటే అమ్మ ఒడి అని తెలుసుకుంటాడు. జీవితంలో బాధలు భరించరానివి కాదు. మాటలతో మనుష్యులు మనల్ని బాధించవచ్చు. కొన్ని చేదు అనుభవాలంతో పొందిన గాయాలు నిరుత్సాహాన్ని, అలసటను కల్గిస్తాయి. బ్రతుకు భారమవుతుంది.

మంచి కాపరి అన్ని గాయాలు కట్టడానికి సిద్ధమే. "మనోవ్యధలను గుణపరచుమా, తనువుగాయమెల్లా, స్వస్థ పరచుమా, యేసు నాధుడా......... పరమ వైద్యుడా........గాయము లెల్లా........స్వస్థపరచుమా వర్షధారగా రావా నా యేసయ్యా ఎండి పోయిన భూమినేనయ్యా".

కొందరు ఈ లోకంలో ఎదుర్కొనే అతి స్వల్ప బాధలకు, కష్టాలకు, తీవ్రంగా స్పందిస్తారు. అస్థిరత్వంతో కీడు శంకిస్తూ, శోకిస్తూ నిరాశా వాదులుగా భయంతో ఆందోళనతో ఆర్భాటం చేస్తారు. ప్రతి ఒక్కరితో కష్టాలు ఏకరవు పెట్టి సానుభూతిని ఆశిస్తారు. కోరిన సానుభూతి కరవైతే తిరగబడతారు.

అది ఆధ్యాత్మిక పరిపక్వత లేకనే. ఆత్మఫలాల అనుభవాన్ని తాజాగా ఉంచుకొలేకనే. సరిచేసికోవాలి. జీవితం ఒక తెల్లని ఖాళీ తెరగా ఉంచుకోవాలి. మనస్సు ఒక సినిమాగా ఊహించుకోవాలి.

ఏ మంచి జరగాలో అది యోచించి ఆ తెరపై ఉహించుకోవాలి. అది ఆర్పి మరలా వెలిగించి చూచుకోవాలి. ఆ భావం అర్ధమయ్యేవరకు కొనసాగించాలి. ప్రార్ధనా శక్తితో ఆ కల నిజం చేసే కృషి చేసి సాధించాలి.

కీర్తనలు 118:24 కృపాక్షేమాలు నిరంతరము వెన్నంటి ఉంటాయని పూర్తిగా విశ్వసించాలి.

యోహాను 11:25,26

యెహోవా నా కాపరి. గొప్ప కాపరి ప్రేమను తెలిసికొన్న వారు, అనుభవించేవారు రెండు విధాలుగా ఉంటారు. ప్రముఖులంతా సమావేశమైన గొప్ప సభలో వేదిక పైకి ఆహ్వానింపబడిన ఒక యువకుడు గొంతెత్తి నాటక పక్కీలో ప్రతిభతో భాషాప్రావీణ్యంతో వల్లించారు "యెహోవా నాకాపరి.......చప్పట్లు మారుమ్రోగాయి. అంతలో చాల బలహీనమైన చేతులు, వణికే గొంతుతో యెహోవా నాకాపరి.........అంటూ వేరొక వ్యక్తి చల్లని మెల్లని మృదువైన గొంతుతో ప్రశాంతంగా వల్లించాడు. ఏ శబ్దమూ లేదు. చూపరుల అభినందన చప్పట్లు ఏమీ లేవు.

ఇక మొదటి యువకుడు వేగంగా వచ్చి వేదిక మీద నిలిచాడు. వినయంతో వృద్ధునికి నమస్కరించాడు. చూపరుల నుద్దేశించి "మహా జనులారా, నాకు 23వ కీర్తన బాగా తెలుసు. కాని ఈ దైవజనుడు కాపరిని బాగా ఎరిగినవాడు అన్నాడు. ఎన్నో శతాబ్దాలు కనీసం 25 శతాబ్దాలుగా దావీదు కాలం మొదలుగా ఈ వాక్యం పదిలంగా దాచబడుతుంది. దీనిలో గొప్ప భాషా జ్ఞానం ఉందనికాదు, భావం గొప్పది.

ఉరుకు పరుగులు తీస్తున్న ఈ తరం ప్రజలలో పోరాటాలు, భయం, ఆకలి, బలహీనతలు ఉన్నాయి. వీటన్నింటిని అధిగమించే శక్తినిచ్చు గొప్పకాపరి, మంచి కాపరి మనకున్నారు.

ఒక్కొక్క గొర్రెను వెదికి పోషించేవాడు నడిపించేవాడు, సంరక్షించేవాడు చేతిలో చేయి వేసి పరమకానాను వరకు నడిపించేవాడు మన మంచి కాపరి. జాతి, మత, కుల విభేదాలను అధిగమించే ప్రేమ పొందినదీ కీర్తన.

క్రీస్తుని మీ కాపరిగా స్వీకరించారా? మంచి కాపరి తన ప్రాణాన్ని పెట్టేంత ప్రేమించగలడనే నమ్మకం కల్గాలని ప్రార్థన.

# చేప సందేశము

**ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి.**
**వాటికి భాష లేదు. మాటలు లేవు.**

కీర్తనలు : 19:1 నుంచి 3 వరకు ప్రకృతి వర్ణన సాతాను కృంగదీసి పడగొట్టాలని నిత్యము ప్రయత్నిసాడు. కాని ప్రార్ధన విశ్వాసికి తోడుగా ఉంటుంది. ప్రకృతి మనకు ఆధ్యాత్మిక నీతులను ప్రబోధిస్తుంది.

కీర్తనలు : 27:13 యెహోవా కొరకు కనిపెట్టుకొనియుండుము ధైర్యము తెచ్చుకొని నీ హృదయమును నిబ్బరముగా వుంచుకొనుము.

లిజికి గాజు తొట్టిలో చేపల్ని పెంచడము, ఆటాడు ఈతకొట్టే చిన్ని చిన్ని చేపలకు ఆహారాన్నందించడము, అవి ఈత కొడుతుంటే మహా యిష్టము. ఒక రోజు వారి నాన్న గారు రాబర్ట్ గారితో షికారుకి వెళ్తూ ఒక లాటరీలో బహుమతిగా ప్లాసిక్ గిన్నెలో చేప ఉచితంగా పొందారు. బంగారు రంగుతో వెలిగిపోతున్న చేపను తీసుకొని యిల్లు చేరారు. బత్తాయి రంగు లోగల గోల్డు ఫిష్ అని పేరు పెట్టిన చేప బ్రతకనందున, క్రొత్త చేపకు "బ్లాకీ" అని పేరు పెట్టారు. అతిధుల గదిలో దానికి స్ధానం కల్పించి ఆహారాన్నందిస్తూ ఆహ్లాదంగా గడిపేస్తుంది లిజి. అతిధి గది వాడకం తక్కువ గనుక ఆహార నియమాల్లో జాప్యం కల్గుతుంది. వారానికొకసారి ఆ చేపకు నీరు మార్చి ప్లాస్టిక్ గిన్నె శుభ్రపరచడం చాలా విసుగ్గా వుంది. లిజి, వాళ్ళ అమ్మా, నాన్న గారితో వారాల తరబడి బంధువులతో గడిపే సమయంలో చేపకు ఆలనా పాలనా లోపం కల్గుతూ వుండేది. బ్లాకీని మర్చిపోయేవారు. ఆశ్చర్యంగా బ్లాకీ బ్రతికేది. ఒకసారి బ్లాకీని మార్చిపోయి 9 రోజులైంది. ఇక బ్లాకీ చావుచూడాలని భయపడ్డారు. అదొక అద్భుతం. బ్లాకీ బ్రతికింది. అమితోత్సాహంతో బ్లాకీ మకాము మార్చారు. ఆహారాన్ని అందించడం, నీరు మార్చడము గిన్నె శుభ్రము చేయడం, ఇవన్నీ రెస్ట్ రూములో ఒక మూలగా పెట్టి భద్రంగా చూచుకుంటున్నారు. బ్లాకీ జీవితం రెండు సంవత్సరాలు చాలా నిరుత్సాహంగా సాగింది. రెస్టు రూములో చాల స్వల్ప సమయం గడిపే అవకాశం. యింతలో లిజి పిల్లి కావాలని

అడగగానే వాళ్ళ నాన్న గారు ఒక అందమైన పిల్లిని తెచ్చారు. ఆ పిల్లి చేప ఎక్కడ ఉన్నదీ గమనించుకొని చేప గిన్నెలో నీరు, ఆహార పదార్థాలు మిళితమై రుచిగా ఉండడం గమనించింది. కొద్ది కొద్దిగా త్రాగడం ఆరంభించింది.

అకాస్మాత్తుగా లిజి స్కూలు నుండి వచ్చి బ్లాకీతో ఆడుకోవాలని చూసే సరికి గిన్నె దొర్లిపోయి చెత్త బుట్ట ప్రక్కగా బ్రతికిన బ్లాకీ కనిపించింది. వెంటనే మరొక గిన్నె లోనికి మార్చింది. ఎంతో ఆనందంగా మార్పును అంగీకరించింది, బ్లాకీ. కొంత కాలానికి బ్లాకీకి తెల్లని మచ్చలు ఏర్పడ్డాయి. బత్తాయి రంగు చెదిరి పోయింది. అతి తాత్కాలికం అనుకున్నారు గాని, ఒక సంత్సరం వరకు అదే రంగు. ఆరోగ్య లోపం లేదు. రాబర్టు గారికి లిజితో సహా బ్లాకీ పై ప్రేమ ఉప్పొంగింది. ప్రతి రోజు క్రమంగా ఆహారము అందిచడం, గిన్నెలలో నీరు మార్చడంతో అధిక శ్రద్ధ కనపరచేవారు. బ్లాకీ వారి జీవితానికి విలువైన గొప్ప ఆత్మీయ ప్రబోధం చేసింది. బ్లాకి ఉనికి వారి ఆధ్యాత్మిక అభివృద్ధికి దోహదమయింది. ఒక ఆత్మీయ ఎదుగుదల అతని ప్రార్థన సమయాన్ని బట్టి వుంటుంది.

బ్లాకీ రాబర్టు కుటుంబానికి నేర్పిన జీవిత పాఠాలు దేవునితో సత్సంబంధాలు. చేపను పెంచడానికి దేవునితో సహజీవనానికి పోలికలు స్పష్టంగా తెలిసాయి.

1) లాటరీలో ఉచితంగా దొరిగింది బ్లాకీ. దేవుడిచ్చే రక్షణ ఉచితం. ఆయన నామము ఘనమైనది. క్రీస్తు రక్తంలో కడుగబడి స్వీయ రక్షకునిగా అంగీకరిస్తే ఇహ పరాల జీవితం ధన్యం. పరలోకం తథ్యము.

2) రక్షణ ఖర్చులేని పని. చేప కూడా ఉచితం. బ్లాకీకి ఆహారాన్నివ్వడం చాలా సార్లు మర్చిపోవడం జరిగింది. ఆహారం అందుకొనే బ్లాకీ మనము దైవ పఠన ఆధ్యాత్మిక ఆహారాన్ని అందుకొవడంలో లోపం ఒక్కటే.

3) చేప ఆహారం నీటిలో కరిగి రుచినిచ్చినట్లు దేవుని వాక్యం ఉప్పువలె

సారాన్ని మన జీవితాలకు రుచినిస్తుంది. చేప ఆహారాన్ని అందుకొని ఆనందంగా ఎగురుతూ లిజికి యిచ్చే సంతోషం, దేవునితో ప్రార్థన ద్వారా సహనంలో దేవునికిచ్చే ఆనందం ఒక్కటే.

4) విహార యాత్ర సమయంలో ఆహారాన్ని గురించి బ్లాకీ మర్చిపోవడం, యిహలోక వ్యామోహాలలో, డబ్బు సంపాదనలో మన దేవుని మర్చిపోవడం ఒక్కటే.

5) బ్లాకీ ఉనికిని ఉపేక్షించి 10 రోజుల తర్వాత పలుకరించగనే ఆహ్వానించిన బ్లాకీ, నన్ను మర్చిపోవద్దు సుమా, నాకు దూరంగా ఎందుకున్నారని నిష్టూరంగా లేకుండా సౌమ్యంగా దరి చేరిన బ్లాకీ, మన దేవుడు కూడా మన నిర్లక్ష్యాన్ని క్షమించి, ఎప్పుడు దరి చేరినా చేతులు చూచి గుండెలకు హత్తుకొని ప్రేమతో ఆదరించే దేవుడూ ఒక్కటే.

6) చేపను బాధించే పిల్లి ఉనికి, పిల్లి అకస్మాత్తు దాడి, అది చేపను పెట్టిన ప్లాస్టిక్ గిన్నెలో నీరు త్రాగడం, గిన్నె నేల మట్టము చేసి ముక్కలు చేయడం యిది సాతాను ఒకని జీవితంలో ప్రవేశించి మెల్లగా దేవునితో సంబంధాన్ని ముక్కలు చేస్తూ అసహాయులనుగా క్రిందకు పడ ద్రోసేసి కృంగదీసేయడం లాంటిది. కొన ఊపిరితో ఉక్కిరి బిక్కిరి అయ్యేటట్టు సాతను చేస్తాడు.

7) యోహాను 10:10 – దొంగ దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చును గాని మరి దేనికిని రాడు. శాంతిని దొంగిలించి, మనస్సాక్షిని హత్య చేసి, మన పేరు, కీర్తిని నాశనము చేస్తాడు. జాగ్రత్త పడాలి.

8) ఒక గిన్నె నుండి మరొక గిన్నెలోకి చేరాలంటే బ్లాకీ స్వశక్తి చాలదు. దానికి మరొక దయగల హస్తం నేర్పుగల వ్యక్తి కావాలి. దేవుడు కూడా ఆయన చల్లని గాయపడిన హస్తంతో క్రింద పడిన వారిని లేవనెత్తి అరవడానికి చేతకాక చచ్చిపడిన వారిని కొన ఊపిరితో

ఆక్రోశించే వారిని దొంగ ఊబిలో కూరుకున్న వారిని లేవనెత్తి క్రొత్త బ్రతుకు చూపిస్తాడు.

9) చేప బ్లాకీకి మచ్చలు తెల్లగా ఏర్పడినా ఆరోగ్య స్థితిలో మంచిగా వున్నట్లు శ్రమలు, గాయాలు గుర్తులు మచ్చలు క్రీస్తు చేతిలో, కాళ్ళలో గాయాల గుర్తులు క్రీస్తు శిలువ మరణాన్ని, ఒక గోడలో మేకు దింపిన తరువాత దానిని తొలగిస్తే, ఆ స్థానంలో రంధ్రం గుర్తుగా తెలుస్తుంది. లోపల ఆత్మీయ స్థితి మంచి ఆరోగ్యంగా వున్నా సరే ఈ తెల్ల మచ్చలను పోలి మనకు జరిగిన కన్నీటి లోయలు, కష్టాలనిశిని గుర్తుకు తెస్తూ, గతంలో చావు బ్రతుకుల మధ్య అసహాయంగా గిన్నె పడి దొర్లిపోయిన స్థితిని జ్ఞాపకం చేస్తుంది.

10) బ్లాకీ గిన్నె వలె మనము చాలా మలినముతో నిండినవారంగా వుంటాము. గిన్నె కడుగడానికి నీరు మార్చడానికి జాప్యం చేసినట్లే మన దేవునితో సన్నిహిత బాంధవ్యాలు శుభ్రంగా వుంచుకోవడాన్ని అశ్రద్ధ చేస్తాము. కొన్ని సార్లు గిన్నె అడుగు భాగంలో పేరిన మలినాలు, అవి పాపాలకు గుర్తు, బలహీనతలకు గుర్తు. గిన్నెలోని మకిలి కడిగి క్రొత్త నీరు పోసిన రీతిగా మనలోని పాపాన్ని కడుక్కొని క్రొత్త జీవ జలాన్ని నింపుకుంటూ వుండాలి.

రాబర్టు గారు బ్లాకీ పెంపకంలో అనుభవాల్ని దైవ పఠనం, ప్రార్థన, పశ్చాత్తాపము, సైతాను ఉనికి పట్ల జాగ్రత్తలు మొదలగు మెళుకువలన్నీ గ్రహించి పరిశుద్ధ జీవితము జీవిస్తూ క్రీస్తుకు సాక్షిగా నిలిచారు.

పువ్వు వికసిస్తుంది. పూజ కోసం క్రైస్తవేతరులకు మనస్సు పరుగెడుతుంది, స్నేహం కోసం మనస్సుతపిస్తుంది. చేయూత కోసం ఆత్మ వేచియుంటుంది, కాని దైవం కోసం ప్రతి రేయి ఎదురు చూస్తుంది.

# దేవుని యింటిలో వంట - పరలోక ప్రార్థన

ఒక పాస్టరు గారు తన పిల్లలకు పరలోక ప్రార్థన, దాని అర్థం ఎలా వివరించాలా అని ఆలోచించారు. ఒక ఉదయాన్నే వంట గదికి పిల్లలందరినీ ఆహ్వానించి పళ్ళాలుపరచి, అందులో రకరకాల ఆహార పదార్థములు పెట్టి, వారి ముఖ కవళికలు గమనించారు. ముందుగా కొంత రొట్టె, పచ్చి కూరగాయలు, పండ్లు, పండ్ల రసాలు, కొన్ని గట్టి పదార్థాలైన నట్స్ పెట్టారు. తేలిగ్గా మ్రింగగల్గేవి ఎన్నుకొని, గట్టి పదార్థములు, పచ్చి కూరగాయలు మ్రింగలేక సతమతమగుట గమనించారట.

ఇక ప్రసంగించడం ఆరంభించారట పాస్టరు గారు. రుచి, పచి లేని ఆహార పదార్థాలు, నమిలి మ్రింగుట కష్టమయ్యే నట్స్, యివన్నీ దేవుడు మనకు విచారాలు, బాధలు, కష్టాలు రానివ్వడం, క్రమశిక్షణతో మనలను ఉత్తమ స్థానాలకు చేర్చడానికే. కొన్ని అవకాశాలు, కొన్ని ఆపదలు భుజింపజేస్తారు. ఒక్కొక్క రోజు ఆహ్లాదమైన, రుచికరమైన మెత్తని పండ్ల వంటి సంతోషాలు మెప్పుకోళ్ళు, బంధువుల, స్నేహితుల ఆప్యాయత యివన్నీ అందిస్తారు. మన అనుదిన ఆహారంలో మన ఆత్మల పెంపుదలకై కొన్ని అనుభవాల్ని గొంతుదిగని గట్టి పదార్థాల రూపంలో యిస్తారు. శరీరానికి భోజనమెట్లు ఆవశ్యకమో, ఆత్మ ఎదుగుదలకు అనుభవాలనే దేవుని పాఠాలు అవసరము. ఎవరు ఎంత భరించగలరో అంతమాత్రమే అందిస్తారు.

రోమా 8:28 దేవుని ప్రేమించు వారికి ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి మేలు కలుగుటకై సమస్తము సమికూడి జరుగుచున్నవని యెరుగుదుము. పేదరికమునైనను, ఐశ్వర్యమునైనను నాకు దయ చేయకుము.

సామెతలు 30:8 తగినంత ఆహారము నాకు అనుగ్రహింపుము.

దీన స్థితిలో నుండనెరుగుదును. సంపన్న స్థితిలో వుండనెరుగుదును.

ప్రతి విషయములోను అన్ని కార్యములలోను కడుపు నిండి యుండుటకును, ఆకలిగొని యుండుటకును, సమృద్ధి కలిగి యుండుటకును,

లేమిలో వుండుటకును, నేర్చుకొనియున్నాను.

గొంతుదిగని గెత్సెమెనె అనుభవం వస్తే ఈగిన్నె నా నుండి తొలగించు. అయినా 'నీ చిత్తమే' అని ప్రార్థించాలి. ఇక దేవుని వంట గదిలో వంట చేసేది, వడ్డించేది పరమ తండ్రి, పరలోకపు తండ్రి.

ఇంటిలో అన్ని గదులను తారుమారు చేసి సర్దుకోగలం గాని వంట గదికి ప్రత్యేకత అత్యవసరము. దేవుడు గుండెల్లో ఆకలి మంటల్ని లేపగలడు. కడుపులో ఆకలిని తీర్చగలడు. నిత్య నిరీక్షణ, నిత్య భోజనము ఆయన నుండే రావాలి. దేవుని వంట గదిలో బల్ల చాలా పొడవైనది. కుర్చీలు చాల వుంటాయి. ఇక భోజనానికి కొరత లేదు. గోడ మీద వ్రాత "అనుదిన ఆహారము మాకు దయ చేయుము". కొన్ని ప్రశ్నలు సందేహాలు తప్పక వస్తాయి. నిజంగా ఇస్తావా ప్రభూ! రొట్టె మాత్రమేనా? రేపు సంగతేంటి?

ఆ పరలోకపు తండ్రి హృదయం ఎట్టిదంటే ట్యూషన్ కోసం అధిక వ్యయం అవుతుందని భయపడుతున్న కుమారునికి తండ్రి ఏం చెప్పారంటే నీవు గర్భంలో వున్నపుడే నీ కెంత ఖర్చు అవుతుందో బ్యాంకులో దాచాము. నీ అవసరాలన్నిటికిగల సొమ్ము నా దగ్గరుంది. అన్ని దేవుని నుండే కల్గుతున్నాయి.

మార్టిన్ లూథరు గారన్న మాట "మనకు సమస్తాన్ని సమకూర్చడం దేవుని ప్రధాన కర్తవ్యము. అనుదిన ఆహారంలో, ఆరోగ్యకరమైన శరీరము, ఇల్లు, గృహము, భార్య, పిల్లలు అంతా కలిసి వుంటాయి. ఈ దేశంలో నివసించి సత్యముననుసరించాలని యెహోవాను బట్టి సంతోషించాలనీ, ఆయన హృదయ వాంఛలన్నీ తీరుస్తారని దావీదు చెప్పారు".

తిమోతి 5:8లో స్వకీయులను విశేషముగా తన యింటి వారిని సంరక్షించాలి అని పాల్ చెప్పారు

దేవుని వంట గదిలో పాటించే నియమాలు.

1) సిగ్గుపడకు. అడుగు, యివ్వబడుతుంది.

2) వంట వానిని నమ్ము.

3) వంటవానిపై ఆధారపడు.

మత్తాయి 6:10 ప్రభువు ప్రార్థనలో మొదటి మూడు మాటలు దేవునితో ఆవరిపబడినది స్వార్థపరంకావు

1. పరలోకమందున్న మా తండ్రి.
2. నీ నామము పరిశుద్ధపరచబడునుకాక.
3. నీ రాజ్యమువచ్చుగాక.

దేవుని ఇంటిలో మొదటిగా వాడుక గదిలో కన్పించేది పరలోక మందున్న మా తండ్రి అనే మాట. దీని అర్థం మనము దత్త పుత్రులము. ఆ ఇంటి పునాది సుస్థిరమైనది. అది పరలోకం నా దేశం అని జ్ఞాపకం తెస్తుంది. రెండవ గది మందిరము. దీనిలో పరిశుద్ధపరచబడునుగాక అంటే ఆరాధనలోనికి వస్తాము. మూడవ గది సింహాసనపు గదిలో గొప్ప ప్రార్థన ఏమనంటే నీ రాజ్యం వచ్చుగాక. నాల్గవ గదిలో అదే చదువుకొనే గదిలో మన కోరికలు వివరించుకుంటాము. నీ చిత్తము పరలోకమందు నెరవేరచున్నట్లును, భూమియందును నెరవేరును గాక. ఐదవ గదిలో చలికాచుకొనే గదితో పూర్తవుతుంది. ఈ ప్రార్థనకు పరలోకం మౌనంగా స్పందిస్తుంది.

ఈ పై గదుల్లో మన ప్రార్థనలో అవసరాలు చెప్పకముందే దేవుని గూర్చి అవగాహన కల్గుతుంది.

ఈ ప్రార్థన దేవుని మార్చేదికాదు. మనలను మార్చేది. ఇక నీ రాజ్యం వచ్చుగాక అనే మాటలో ముందే స్వంత ఆలోచనా సౌధాలను నిర్మించరాదని, దేవుని చిత్తానికి ప్రధమ స్థానాన్నిచ్చి మన చిత్తము రెండవ స్థానము కావాలని, ఈ అనుభూతితో దేవుని సన్నిధి మనలను నిశ్చేష్టులనుగా చేస్తుంది.

అను దిన ఆహారానికి తగిన వనరులు, విత్తనాలు, భూమి, సూర్యరశ్మి, నీరు, గాలి, జంతువులు, ఖనిజాలు మొదలగు పదార్థాలన్నీ దేవుడే కదా సమకూర్చేది. సమస్త సృష్టి సృష్టికర్తదే. అన్ని అవసరాలకు మనము

ఆధారపడేది ఆ దేవుని మీదే.

వంటగది హోటలు కానేరదు. ఇంటి యజమాని అనామకుడు కాదు. మన పరలోకపు తండ్రి కఠిన నియమాలు, సమయాలులేవు. అన్ని వేళలా ద్వారాలు తెరిచే ఉంటాయి. దేవుని వంటగదిలో భోజనం తయారీ, భోజనము వడ్డన రెండు పనులు ఒక్కరే చేస్తారు.

బల్ల క్రింద పడే రొట్టె ముక్కల కోసం బయట నిల్చి దేవురించే స్థితేలేదు. నీ కుర్చీలో నీవు కూర్చుంటే చాలు తగిన ఆహారాన్నిస్తారు. అనుదినము క్రమము తప్పకుండా ఆహారముంటుంది.

1. అనుదినఆహారము మాకు దయచేయుము ఈ మాట వర్తమానాన్ని తెల్పుతుంది.
2. మా అపరాధాలు క్షమించు గతంలో చేసిన తప్పులు గతాన్ని తెల్పుతుంది.
3. శోధనలోకి తేకుము అనే మాట భవిష్యత్తులో దేవుని పనిని అర్థించడం.

చివరి మూడు విన్నపాలు మన జీవితానికి సంబంధించినవి. అనుదినఆహారము కావాలని, మా ఋణాల్ని తప్పక క్షమించాలని, శోధన, దుష్టుని, బాధల నుండి తప్పించాలని, రాజ్యము శక్తి మహిమ నిరంతము దేవునివే అని దేవునికే స్తుతి స్తోత్రము చేస్తాము. ప్రత్యేక గది వంట గదిలో వడ్డనలో ఒక్కొక్కసారి మన గిన్నె నిండి పొర్లి పోయేస్థితి ఉంటుంది. అదే మనకు ఉన్నతమైన మరో అంతస్తు ఆహ్లాదకరమైన గొప్ప అనుభవం. మంచి స్నేహం, మంచి ప్రశంస, మంచి కృప, చిరకాలానందము శత్రువులముందాహారం, శాంతి జలాలు, సేదతీరడం ఇవన్నీ అనుభవిస్తూ ఆ దేవుని దయకు తబ్బిబ్బయిపోతాము. ఇంత గొప్ప భోజనానికి అనుదినము ఆ పరలోకపు తండ్రి వంట ఇంటికి మనలను ఆహ్వానిస్తున్నారు.

క్రీస్తు రక్తంతో కడుగబడి, వాక్యంచే నిత్యం భద్రపరచబడితే నిత్యము ఆయన మందిరంలో నేడు, రేపు నిత్యత్వంలో ఎల్లపుడూ తృప్తిపడేలా ఆత్మీయ భోజనాన్ని అందుకుంటాము.

# అవాంఛనీయమైన సంఘటన
# యేసుతో ముచ్చట్లు

యెషయా 54:7 - నిమిష మాత్రము నేను నిన్ను విసర్జించితిని, గొప్ప వాత్సల్యముతో సమకూర్చెదను.

సెప్టెంబరు 2004లో ఒకరోజు సోఫాలో పడుకొని సరిగ్గా అమెరికాలో తేజా వార్తలు చూస్తున్నాను. మా పాప కేన్సరు డాక్టరుగా పనిచేస్తుంది. ఆమెకు నా చెవి వద్ద కణితి కన్పించి "అమ్మా నీ చెవి వెనక్కి జరిగి ఉంది. కణితలు కేన్సరుకు సంబంధించినంత గట్టిగా పెద్దవిగా ఉన్నాయి" అంటూ ఆస్పత్రిలో చూపించడం, అవి నిజంగానే పెద్దవి అని మరొక డాక్టరు అన్నారు. చెవి డాక్టరు పరీక్ష చేసి, ఆపరేషన్ చేసి నిర్ధారణ చేయాలి అన్నారు.

గుండె సరి లేదు అందుకే నిర్ణయించిన రోజు ఆపరేషన్ ఆపారు. గుండెల్లో స్వల్పంగా బ్లాకులు, ఎంజియోగ్రాము పరీక్షలు ఈ అనారోగ్యాలలో అవాంచనీయమైన అనుభవాల్లో ప్రభువుతో రోజూ ముచ్చటించిన అనుభవాలు నాకీప్రేరణ, పుస్తక రూపంలో దేవుని ప్రేమను దేవుని అత్యంత అద్భుత కృపనుచాటే ధన్యత నిచ్చారు.

మన దేహం దేవుని ఆలయం. శరీరాన్ని క్రమ పద్దతిలో కాపాడే బాధ్యత మనదే. నా జీవితంలో అది నిర్లక్ష్యం చేసిన ఫలితం సమయానికి అహారము తీసికోలేక పోవడం ఏదైనా సరే అనాలోచితంగా భుజించటం క్రమ ఆహార నియామాల నిర్లక్ష్యం నన్నీ స్థితికి తెచ్చాయి. కొన్ని రోగాలు హస్తకృతాలు, దేవుడు నాకు విలువైన పాఠాలు నేర్పిన అనుభవము మీకు మేలుకొలుపు కావాలి. ఆరోగ్యమే మహాభాగ్యం. నాకు సన్నిహితంగా ఉన్న స్నేహితురాలి సందేశం నాకు ఆదర్శం.

# నీ ఆరోగ్యము నీ చేతిలోనే...

## (సహోదరి కె. మేరి ప్రసాదమ్మ, రిటైర్డు టీచరు రచన)

మంచి అలవాట్లు, మంచి ఆరోగ్యానికి, మంచి జీవితానికి, తోడ్పడతాయి. నీ అలవాట్లు నీవేర్పరచుకున్నవే. మంచి అలవాట్లతో, శరీరాన్ని పోషిస్తూ శ్రద్ధ కలిగివుండు. “మీ శరీరం మీ యందు వసించు పవిత్రాత్మకు ఆలయమని మీకు తెలియదా?” (1 కొరింథి 6:19)

చేసే వ్యాయామం, నిద్రించే సమయం, పొందే ఉద్వేగభారం, మానసికానందం, జీవితం పై మక్కువ, ఇవన్నీ నీవు చేసికొనే అలవాట్లు వీటన్నిటి ప్రభావం, నీ శరీరారోగ్యం పై పడుతుంది. కనుక, తెలివిగా నీ అలవాట్లను సరిదిద్దుకో... “నీవు తినినను, త్రాగినను, ఏమి చేసినను దానిని అంతటిని దేవుని మహిమ కొరకై చేయుము (1 కొరింథి 11:31)

చిరుతిండ్లకు దూరంగా వుండు;

- నరాలకు ఉద్వేగం కలిగించకు;
- ఇంద్రియాలను మలిన విషయాలపై మరల్చకు;
- అనవసరమైన పనులలో తలదూర్చకు;
- చేయదగిన చేయగల పనులనే చేబట్టు;
- సదుద్దేశాలు, సదవగాహన సక్రమమైన ఆలోచనలు కలిగివుండు;
- సజ్జన సాంగత్యం చెయ్యి;
- బలం, జవం, సుఖం, సంతోషం, ఆరోగ్యం, ఆయువులను పెంపొందిచే పౌష్ఠికాహారాన్ని స్వీకరించు;
- అన్నింటినిమించి, నీలోని ప్రతి అణువును సృజించిన నీ సృష్టికర్తను ప్రతి దినం, స్మరించు, స్తుతించు, ఆ దైవ వాక్కును అనుదినం పఠించు, ధ్యానించు, పాటించు, ప్రార్థించు.

# నీ తప్పులను ఒప్పుకో

(సహోదరి కె. మరి ప్రసాదమ్మ, రిటైర్డు టీచరు)

తప్పులను చేయడం సహజం. ఎప్పుడూ ఒప్పులే చేయడం సాధ్యం కాకపోవచ్చు. ఇవ్వాళో, రేపో, ప్రతి ఒక్కరు పొరపాటు చేస్తారు. అది చిన్నది కావచ్చు, పెద్దది కావచ్చు. తప్పు చేయడం తప్పే, కానీ చేసిన తప్పును ఒప్పుకోవడం వలన ఎక్కువ తప్పులు చేసిన వాళ్లు కూడా నీ త్రోవలోకివస్తారు. మనం మానవులమనీ, అనాలోచితంగా అప్పుడప్పుడూ తప్పులు చేస్తామని తెలుసుకొని ఒప్పుకోవడం అలవరచుకోవాలి. కానీ తెలిసి తప్పులు చేయకు. తప్పును సమర్థించకు. సాకులు చెప్పకు. ఇతరుల పై నెట్టకు. నీవు ప్రపంచంలో పదిమందిలో ఆనందంగా జీవించాలంటే చేసిన తప్పులు ఒప్పుకో.

తప్పులు తగ్గించుకో
తప్పులు చేయకుండా వుండాలని కోరుకో
క్రమేణ తప్పులు చేయడం మానుకో!
అలాంటి వ్యక్తిగా మారాలని ప్రభువుని వేడుకో!

నిర్గమా 15:26

మీ దేవుడైన యెహోవా వాక్కును శ్రద్ధగా విని, ఆయన దృష్టికి న్యాయమైనది చేసి ఆయన ఆజ్ఞలకు విధేయులై ఆయన కట్టడలన్నిటిని అనుసరించి నడిచిన యెడల నేను ఐగుప్తీయులకు కలుగ జేసిన రోగములలో ఏదియూ మీకు రానీయను.

నిన్ను స్వస్థ పరచు యెహోవాను నేనే. వాక్కును వినాలి ఆషామాషీగా వింటున్నాను. కొంచెం వాక్యం చదువుతున్నాను. సమయం ధ్యానము, నెమరు వేసుకోవడానికి తీసుకోలేని నిర్లక్షం దేవుని ఆజ్ఞలకు పూర్తి విధేయత లేదు. ఎందుకో ఒంటరిగా ఉన్నాను. సహవాసం కరువు. రోజువారీ పనులు మామూలుగా తప్పవు. దేవునిలో నిజమైన ఆనందం, ఆయనతో ముచ్చటించాలన్న తపన కరువైంది.

క్రీస్తు విశ్వాసికి ఆత్మీయ కరువు. నీరు కట్టని తోట వలె, చిల్లు పడిన తొట్టె వలె నా ఆత్మీయ స్థితి నాయీ అనారోగ్యము ద్వారా ప్రభువు నాకు స్పష్టంగా చూపించారు. "నీకు సమయము లేదు. కాన్సరు వ్యాధి వస్తుంది నా సన్నిధిలో యదార్థత, క్రమం లేదు" అని కలలో చూపించారు. హిజ్కియా వలె ప్రార్థించగ కనికరించి కాపాడారు. మూడవ డాక్టరు గారు భయంలేదన్నారు.

యింతలో నా బిడ్డలు నా జీవిత శైలి గూర్చి సూటిగా హెచ్చరించారు. "అమ్మా, నీకు అరవై సంవత్సరాలు వచ్చాయి చిన్న పిల్లవుకావు. లోపల అవయాలన్ని పాడయ్యే వయస్సు, 30 సంవత్సరాలు కాదు నీ వయస్సు. వృద్ధాప్య బాధలు అంగీకరించడం నేర్చుకో. ఏనాడు క్రమంగా మందులు సమయానికి వాడడం చూడలేదు. యిప్పటికైనా శ్రద్ధగా ఉండు" అని ఒకరు, "నీవు గానీ నేను గాని ఎంత పాపము చేస్తామో అంతే అనుభవించాలి. తప్పదు ఈ లోకంలోనే" అన్నారు. ఆ మాటను బట్టి నా పాపాలన్ని హిమము కంటె తెల్లగా కడుగు ప్రభువా నా తప్పులన్నీ క్షమించు అని కన్నీటితో వేడుకున్నాను.

దేవుని సన్నిధి కాంతిని ధ్యానిస్తూ రాత్రి పడుకొన్న సమయలో కాంతి వంతమైన ఆకారము మెరుస్తున్నది పాదాలు మాత్రమే కాంతిమయంగా చూచాను. అదే ప్రభుని కాంతి, ఆయన సన్నిధి నాలో ఉందని ఆదరణ పొందాను. నాకీ శ్రమ, బాధ, రోగం కేవలము దేవుని చిత్తానుసారమని గ్రహించాను.

కీర్తనలు 119:71 శ్రమనొందుట కేవలము దేవుని కట్టడలు నేర్చుకొనుటకే. మరలా సైతాను నన్ను అనుమానంతో కృంగదీసింది. రెండవ రోజు కలలో విపరీతమైన పాములు, మాడిన గారెలు కలలో నిదుర నాశ్రయించాను. నీకు కేన్సరు లేదు. గుండెలో వ్యాధి వుంది. ఇంత ఆనందగా నిబ్బరంగా ఎలా వుంటున్నావు. అని సైతాను నిరుత్సాహ పరుస్తుంది. ఆ రోజు టివిలో ఒక భక్తుని ప్రసంగము నన్ను ధైర్యపరచింది.

"నీకు డాక్టరు గారు చాల బాధకరమైన సందేశాన్నిచ్చారా? ఈ అకస్మిక బాధ నుండి నివారణ పొందుటెట్లు అని ఆలోచనలో కృంగియున్నారా?

1 సమూయేలు 30 అద్యాయములో దావీదుకు కూడా శ్రమ కల్గింది. భార్య, బిడ్డలు చెర పట్టబడ్డారు. ఆస్తి అంతా దగ్ధమైందని మగవారు అసలు ఏడ్వు బహిరంగంగా ఏడ్వడానికి సిగ్గుపడతారు. కానీ వీళ్ళంతా ఎలుగెత్తి బిగ్గరగా ఏడ్చారు. ఆత్మీయ అర్ధాలు తెల్పారు.

పట్టబడుట = ఇది శరీర అస్వస్థత, ఆస్తి ద్వారా ఘోర విపత్తులు.

భార్య పట్టబడుట = మన బంధువులు, బంధాల మధ్య ఇరుకునపడుట.

పిల్లలు పట్టబడుట = ఆశాజనకం లేని భవిష్యత్తు గూర్చిన ఆందోళన బాధతో కృంగుట

వీరికి లోపల బాధ పైకి మామూలుగా ఉన్నట్లు నటన జీవితం లేదు. ధైర్యం నటించ లేదు. గుండె పగిలేలా, మనస్సు విప్పి ఏడ్వాలనిపిస్తే ఏడ్చెయ్యాలి. గుండెలు పూర్తిగా కరుడగట్టిన బాధంతా కరిగిపోయే దాకా కన్నీరురానీయి. అది మనస్సుకు నెమ్మదినిస్తుంది". ప్రభూ మీ పాదాలు నేకడగనా, కన్నీటితో కడిగి పన్నీరు పూయనా అని మరియ వలే కన్నీటితో దేవుని ప్రార్ధించాలి.

ఇక ఈ ప్రసంగం నా కోసమే అనిపించి, భక్తుని సలహా మేరకు గుండెలవిసిపోయేలా ఏడ్చుకున్నాను. "ప్రభువా ఇప్పుడు నా మరణం నీకిష్టమయితే నీ చిత్తమే. కానీ నేను నీకు సాక్షిగా వుంటాను. ఆత్మలో పచ్చగా లేని స్థితిలో వద్దు. నీలో మరలా ఉజ్జీవంగా ఉండనీ, అమ్మ నాన్నల విజయోత్సవ మరణం, తెలిసి బంగారు వీధులలో తిరగాలని ప్రభువు ఆహ్వానం అందుకుని అందరికీ ఈ వార్త తెల్పి ఆనందంగా నీ దగ్గరకు వచ్చే కృపనీయి ప్రభువా" అని సమయమనక, అసమయమనక ఒకటే ముచ్చట్లు. ప్రభువుతో మాట్లాడుకోవడం ఎంతో ఆదరణనిచ్చింది. గతంలో

వాగ్దానాలన్నీ పట్టుకున్నాను.

యెషయా 41:10 - పురుగు వంటి యాకోబూ, గ్రేసీ, కీర్తనలు 91లో చివరి ఏడు వచనాలు చదువుకో అన్నట్లు భావించాను. మొరపెట్టుము. ఉత్తరమిస్తాను, దీర్ఘాయువుతో తృప్తిపరుస్తాను. అదే నాకు చాలు ప్రభూ అన్నాను. నా కిష్టమైన ప్రార్ధన.

1 దినవృత్తాంత 4:10 - ఆ యెబ్బేజు ప్రార్ధనలో దేవుని గూర్చి మొఱ్ఱపెట్టి

1) నీవు నన్నునిశ్చయముగా ఆశీర్వదించి

2) నా సరిహద్దును విశాలపరచి

3) నీ చేయి నాకు తోడుగా వుండనీయి

4) నాకు కీడు రాకుండా దానిలో నుండి తప్పించు. అతను ప్రార్ధించగా దేవుడు అతడు మనవి చేసిన దానిని అతనికి దయచేసెను.

అవును ప్రభువా, నేను అడిగిందే నీవు నాకిస్తావు. నీ కొరకు నమ్మకమైన సాక్షిగా వుంటాను. నా సమయాన్నిక మిగిలిన శక్తిని నీ మహిమార్ధం వినియోగిస్తాను. ఇక తిరుగు లేదు. వెనుదీయను".

అని ప్రభువుతో ముచ్చట్లు ప్రార్ధన. ఇంటిలో నా బిడ్డలు, నా భర్త నా ఆరోగ్య స్థితి పై ఆందోళనపడడం, వారు చూపిస్తున్న క్రొత్త ప్రేమ ఇదే. కొంత కాలముగా నన్ను ప్రేమిస్తున్నారనే గుర్తింపు కోసం గుండెల్లో బాధతో కనిపెట్టేదానిని. ఈ వ్యాధి వలన వారిలో స్పందన, మనస్సు విప్పి ప్రేమను కనపరచే అవకాశాన్ని ప్రభువిచ్చారు. అనేక ఆత్మీయ బిడ్డల ఆదరణ, దేవుని వాక్యాలు నన్ను ధైర్యపరచాయి.

మా పెద్దన్నయ్య గొప్ప భక్తుడు. సేవలో వుంటున్నాడు. మొదటిగా అన్నయ్యకు రహస్యంగా నా ఆందోళనను ఫోను ద్వారా తెల్పాను. ఎందుకంటే ఆ రాత్రి అన్నయ్య నాకు కన్పించి, "ఎలా ఉన్నావే, విజ్జీ, బాగున్నావా?

నిన్ను చూడాలని వచ్చాను. ఇల్లు తీసి వుందా? తాళం నా దగ్గర కూడా వుంది. రాలోనికి వెళ్దాం అన్నాడు. కలలో కన్నీరుకార్చాను. ఏమీ బాగోలేదన్నా చాలా దుఃఖంలో ఉన్నాను" అన్నాను. నన్ను భుజము పై తీసుకొని తలనిమిరి ఆదరించాడు. ఆ ఉదయాన్నే ఫోనుచేసి అన్నా నీవు కనిపించావు అన్నాను. ఇది మూడవ సాక్ష్యం. కలలో నేను కన్పించి ఇంజక్షన్ యిచ్చినట్టు ఒకామె తెల్పి స్వస్థత పొందింది. ఫోనులో ప్రార్థించగా దయ్యం వదిలింది. నీవు మూడవ వ్యక్తివి. నీకేమీ అపాయం రాదు, లేదు అన్నాడు.

అమెరికాలో అమ్మ బంధువు ప్రఖ్యాతిగాంచిన దైవ సేవకులు డాక్టరు చిగురుపాటి డేవిడ్ అన్నయ్య స్థానిక తెలుగువారి మధ్య విశేష సేవలందిస్తూ ఎందరో ప్రముఖులను ఆహ్వానిస్తారు. సంవత్సరంలో అన్ని ప్రాంతాల్లో గ్లోబల్‌గా సమావేశాలు పుస్తకాలలో ఉజ్జీవాన్నిస్తూ మంచి సావనీర్ పాఠాలు జోసఫ్ గారి సహచర్యంలో వెలువడిన పుస్తకం నా కిష్టం. రెండు అంశాలు నేను వ్రాసిన రచనలలో అందుకున్నావే. ముఖ్యంగా ముగ్గురు జ్ఞానులు నేర్పిన ఏడు పాఠాలు, ఆత్మీయ ఫలాలు తాజాగా వుంచుకోవాలి అనే మాట నన్ను ప్రభావితం చేసాయి. నన్ను ఉద్వేగిస్తూ "అమ్మా నీకేహాని కలుగదు, నీ వున్నావు. యేసు చేతిలో దాచుకున్నాడు. కంటి పాపలాగ ఎందుకంటే నీవు దేవుని బిడ్డవు. పర్వతానుభవాలు, లోయను భావాల్లో కూడా యేసే రక్షకుడు. స్వస్థపర్చు యెహోవా ఆయనే. నమ్ము ధైర్యంగా వుండు" అని నన్ను ఆదరించారు. వారి చెల్లి డాక్టరు సుశీలక్క చనిపోయిన వసంతక్కతో సన్నిహితంగా ఉన్న అనుభవాలు నాతో పంచుకుంటున్నారు. గతంలో నా ఇద్దరి బిడ్డలూ సిజేరియన్ ఆపరేషన్ సమయంలో తానే దగ్గరగా వుండి విలువైన నాకు గొప్ప ప్రేమ చూపారు. ఆమె పలుకరింపు ఆలంబన. మా వసంతక్క భర్త అక్కగారి పిల్లలు భాస్కరు అన్నయ్య చెల్లి రత్న కుటుంబాలు. అమ్మ ప్రేమను మరిపిస్తాయి. బంధు సాక్షి సమూహాలు ప్రేమ సందడిలో నన్ను నేను చాలా ఆదరింపబడ్డాను. ఇక కృపానిధి సంఘ సాక్షలు 1,2 విజయా సిస్టర్సు వారి బిడ్డలంతా అమెరికాలో ఉన్నారు. కొందరు తప్ప అందరూ ఆరాధనలో పాల్గొంటూ ఆత్మీయంగా ఎదుగుతూ నన్ను నా బిడ్డలను

పలుకరిస్తూ నా వ్యాధి సమయంలో విలువైన జ్ఞాపకాలు పంచుకున్నారు.

ఒక్కసారిగా నేను ఆలోచనలలో పడ్డాను. ప్రభువా, గతంలో అనాలోచితంగా నా కుటుంబ పరంగా, బంధువుల పట్ల వారి అభిప్రాయాలపట్ల నా స్వంత వైఖరి, చిరాకులు, అసహనాలు, ఇవన్నీ నీ కిష్టం లేక, నీవు కోరినట్లు నా జీవితం లేనందు వల్ల నా బిడ్డల రూపంలో నీవు నన్ను సూటిగా హెచ్చరించితే, ప్రభువా నన్ను నీకు సంపూర్ణంగా సమర్పించుకుంటున్నాను. నన్ను హిమము కంటె తెల్లగా కడుగు. నాకో క్రొత్త అవకాశాన్ని జీవితాన్నీయి. ఇహ లోక వాంఛలకు, గుర్తింపుకు, ప్రేమకు అతీతంగా నీ ధ్యానంలో నీ సేవలో గడిపే ఉన్నతమైన స్థాయికి నన్ను చేర్చు. నీ రక్షణానుభావాన్ని మరలా మరలా దయ చేసి సమ్మతిగల మనస్సుతో ధృఢపరచు అని కన్నీటి ధారలకు విరామము లేని స్థితిలో కొన్ని రోజులు ప్రక్షాళన చేసుకున్నాను.

ఆ రోజు వాక్యం "నేను సృజంపబోవు క్రొత్త ఆకాశము క్రొత్త భూమియు లయముకాక నా సన్నిధిని నిలయునట్లు నీ సంతతియు, నిత్యము నిలిచియుండును ఇదే యెహువా వాక్కు". నన్ను బలపరిచింది ఇ–మెయిలు ద్వారా ఎందరో గొప్ప ఆదరణ వాక్యాలు పంపేవారు.

అదే రోజు 1188 అధ్యయాలు బైబీలులో ఉన్నాయి. బైబిలులో మధ్యలో అద్యాయము

కీర్తనలు 118, 8వ వచనము – "మనుష్యులను నమ్ము కొనుటకంటే యెహువాను ఆశ్రయించుట మేలు". యెహువా నిన్ను ఆశీర్వదించి కాపాడుగాక. ఆయన తన సన్నిధి కాంతి ఉదయింప జేసి నిన్ను కురుణించుగాక.

నా గుండె స్ట్రెస్ పరీక్ష సమయములో ఉదయం 8 గం॥ నుండి పన్నెండు గంట వరకు ఒంటరిగా ఉన్నాను.

కీర్తన 91 ధ్యానం నన్ను ఆదరించింది. రెక్కల క్రింద ఆశ్రయము. నా

కోట నా దుర్గము నన్ను కాచు దేవుడవు నీవే.

సామెతలు 18:10 – యెహోవా నామము బలమైన దుర్గము. నీతిమంతుడు అందు లోనికి పరుగెత్తి సురక్షితంగా ఉంటాడు.

నాకు నా భారాలు, వ్యాధులు, ఒంటరి తనము తరుముతూ వుంటే ఆయన బలమైన రెక్కల చాటుకు మానసికంగా పరుగెత్తాను.

కీర్త 91:3, కీర్త 83:7 – తెగులు రాకుండా రెక్కలతో కప్పుతారు.

కీర్త 83:7, కీర్త 62:7 – ఆయనే ఆధారము. రెక్కలే ఆశ్రయము.

మౌనంగా అనేక పాటలు పాడుకున్నాను. "ఆయన నాలో వచ్చును. ఆయన నాకాధారము. ఆయన ప్రేమ కృపల నుండి, నేను తొలగనెన్నడు. ఎతైన కొండలపై, చీకటైన లోయలలో పరమ గృహము చేరువరకు.... ఆయన నాతో వచ్చారు... ప్రస్తుతము ఎంత ఒంటరినయ్యాను. ప్రభువా ఆదరించు. పరులెవ్వరు సహాయము చేయనప్పుడు....ఒంటిరినై పరనిందలు పాల్పడినప్పుడు....ప్రేమించు ప్రేమే...ద్వేషించునప్పుడు...ఏమో నీకెట్టి కనికరమేమో తలచి పిలువంగానే పలికేవు...నన్ను చూడవస్తావు, నా యేసునాథా..యేసు నీవు చాలును...నీవు చాలును...శరీరము కృంగి కృషించినా నరులెల్లరు నన్ను విడిచిననూ యేసూ నీవు చాలు...చాలు..చాలు యేసుయ్య" ఇవే నా ముచ్చట్లు.

నిర్గ 19:4 – "మిమ్ములను గద్ద రెక్కల మీద మోసి నా యొద్దకు ఎట్లు చేర్చుకొంటినో మీరు చూచితిరి" ఆ వాక్యము నన్ను ఆ ఉదయాన్నే ఆదరించింది.

ఒక్కొక్కసారి ధైర్యంగా వుండేది. వెంటనే ఒంటరితనం బాధ కృంగదీసేది. దేవునితో ముచ్చట్లు ఆదరణ నిచ్చేవి. "ప్రభువా, శక్తి చేకాదు, బలము చేకాదు, నా ఆత్మ ద్వారా దీని చేతునని యెహోవా దేవా నీవు జకర్యాలో సెల విచ్చావు. అధైర్యం రాకుండా సహాయం చేయి. గుండె పెద్ద ఆపరేషన్ స్థితి రానీయకు".

ప్రభువా, దయతో నన్ను క్షమించు. కృపతో నన్ను కాపాడు. హిజ్కియా వలె నీ తట్టు తిరిగి ప్రార్ధిస్తున్నాను. ఎన్నో విలువైన సంవత్సరాలు వ్యర్ధంగా బిడ్డల ప్రేమ కోసం, భర్త గుర్తింపు, ఆప్యాయతల కోసం, సన్నిహితుల ఉత్తరాలు, ఇ-మెయిల్స్ కోసం కనిపెడ్తూ, ఆలోచిస్తూ దుఃఖిస్తూ వ్యయపరిచిన కాలాన్ని పురుగులు తిని వేసిన పంట నిస్తానని యోవేలులో చెప్పావు. నన్ను రక్షించి మరొక జీవితాన్నిమ్ము. ఈ సారి నీవు కోరుకున్నట్లు నిన్ను ప్రేమిస్తాను, సేవిస్తాను, ఆరాధిస్తాను. ఈ శిక్షల ద్వారా పరీక్ష పరిశోధనల ద్వారా నీవు హెచ్చరిస్తున్నావని నేను నమ్ముతున్నాను.

నా గత నిర్లక్ష్య వైఖరి, ఇతరుల ప్రేమను నీ ప్రేమకంటే ఎక్కువగా ఆశించాను.

విసుగుదలలో, సణుగుడులో ఇతరులు నన్ను, నా ప్రేమను గుర్తించడం లేదని లెక్క చేయక సంప్రదించడం లేదని, గుండెల్లో వ్యధ, బిడ్డలు, నా ఉద్వేగ ప్రకారము జీవించడానికి సమయం తీసుకోని చిరాకు వల్ల సైతాను ప్రభావము ఎక్కువై లోకాశచే నేను ఉప్పొంగుచూ మార్గంబునే తప్పితిని. మనుషేచ్ఛలన్నియు స్థిరమనుచు మనస్సాక్షి కోల్పోయాను. పనికిరాని పాత్రగా పారవేయకు. పొంగి పొరలే పాత్రగా నన్ను మార్చు దేవా. కృప చూపుదేవా, అపరాధిని యేసయ్యా" అని ప్రార్థించాను.

పరీక్ష బల్ల పై నా ప్రార్ధన అదే. గైడ్ పోస్టులో ముఖ్య వ్యక్తి మేరీ అనీ గారు మంచి ఇ-మెయిల్ పంపేవారు. "ప్రభువే తన చేతుల్లో నిన్ను బంధించి హత్తుకొని నిన్ను ఆదరించాలి" నిజంగా పెద్దన్న కలలో అలాగే బంధించి ఆదరించారు.

మరొక రోజు మా నాన్న గారు కలలో కన్పించి నన్ను పొదివి పట్టుకొని, కన్నీరు కార్చారు. మౌనంగా రోదించడంలో గొప్ప ఆదరణ పొందాను. ఆయన ప్రార్ధన రెండు గొప్ప దర్శనాలను చూచే ధన్యతగా దేవుని ఎంతగానో స్తుతించాను. ఈ బాధ లేకపోతే ఈ అనుభవాలన్ని ఎక్కడివి?

కృపావరం టీచరుగారు ఫోను ద్వారా ప్రార్థించారు. సాక్షిగా వుంటానని ధైర్యమిచ్చారు. మొదటి సాక్షి విజయ లక్ష్మి అమెరికాలో బిడ్డల వద్ద వుంటూ గత 8 నెలలుగా ఫోను సహవాసిగా ప్రార్ధనలు, చేసుకుంటూ ఆత్మీయ విషయాలు ముచ్చటించుకుంటూ ప్రతి వైద్య పరీక్ష సమయంలో ఫోనులో ప్రార్ధన చేసి ధైర్యం చెప్తూనన్ను చాల ఆదరించింది. నా బలహీనతలో విజ్ఞాపన అవసరమని రెండవ సాక్షి విజయ కుమారి అమ్మాయి కల ద్వారా బయలుపర్చారు. కృపానిధి సంఘం అంతా కన్నీటితో ఉపవాసంతో ప్రార్థించారు.

ఒక రోజు మా ఇంట్లో దొంగలు పడ్డారట. చాల నల్లగా, లావుగా ఉన్నారట. ఆంటీ దొంగలు మీ ఇంట్లో ఉన్నారు, లేవండి అని అరిచినా నేను లేవలేదు. ఈ అరుపుల గోలకు చుట్టు ప్రక్కవారంతా దొంగల్ని పట్టుకున్నారట. కృపానిధి సంఘం ప్రార్ధనలో అరిచి గోలపెట్టి మీ రక్షణార్ధం ప్రార్థిస్తున్నారని తెలిపారు.

మరొక కలలో అందమైన పరలోకం లాంటి వనం. సమాధులంతా పూలతోట, స్తుతిగానాలు. నాకు సన్నిహితంగా వుండే హిందూ టీచరు గారు దుర్గ చేతితో పరలోక దర్శనం అనే వ్యాసాన్ని అందించారు. తప్పక నా పుస్తకంలో ప్రాముఖ్యమైన అంశం అదే అన్నాను.

మరొకసారి పరీక్ష. అందరూ పేపరులో వ్రాస్తే నేను పుస్తకంలో వ్రాసాను. అధికారులు ఎర్రని పెన్నుతో సంతకము చేసి సీలు మధ్య వేసారు. నేను పుస్తకం వ్రాయడంలో దేవుని ఉద్దేశ్యం స్పష్టంచేసారు అని భావించాను.

ఏంజియోగ్రాము ఆపరేషన్ మూడు రోజుల ముందుగా కృపానిధి సంఘంలో ఉషకు దర్శనంలో గ్రేస్ టీచరుగారి ముఖం నల్లగా ఉంది. వారిని స్వస్థత ప్రార్ధనలకై మీదగ్గరకు తీసుకొని వచ్చాను అని పనిమనిషి చెప్పినట్లు కల. రెండవ కల ఇల్లు ఊడ్చినట్లు. మూడవ కల సూదితో రక్త నాళాన్ని త్రిప్పినట్లు సరిచేసినట్లు .

పరమ గీతా 1:5,6 – నేను నల్లని దాననైనను సౌందర్య వంతురాలినైనను చిన్న చూపులు చూడకుడి.

నేను ఎండ తగలినదానను. లోయలో పుట్టిన పద్మము వంటిదానను. సరిగ్గా నా కొరకు మంచి మాటలు ప్రభువిచ్చారు. మరొకసారి రెండవ సాక్షి విజయ కుమారికి దర్శనములో ఎవరిదో గుండె తీసి వెలుపలికి తీసి శుభ్రపరచి మరలా తిరిగి అమర్చినట్లు చూపారు. నా ఆపరేషను సమయంలో నా గుండె నేనే తీసి పెట్టినట్లు చూడగల్గాను.

తోబుట్టువులు, బంధువులు చాల ఆదరించారు. ఈ శ్రమలో నా ప్రభువు యిచ్చిన జీవితం చాల చిన్నది. కాని అద్భుతమైనాయి.

ఎన్ని సంవత్సరాలు జీవించావు కాదు, ఎంత ఆనందంగా, సుఖంగా, ఎలా జీవిస్తున్నామో ప్రభువుతో సాగిపోతున్న అనుభవం ముఖ్యము. ప్రతి వ్యక్తికి జీవితంలో దేవుని పై పూర్తిగా ఆధారపడి ఎవరికి కష్టం కల్గ కుండా ఇష్టంగా జీవించాలి. నా శేష జీవితంలో దేవునితో యివే నా ముచ్చట్లు. మహిమపర్చాలని నా ఆకాంక్ష.

# సంతస క్రిస్మస్ వేడుకలు - ఆచారాలు

క్రిస్మస్ నాడే కదా దైవ పుత్రుడు అవని పై అవతరించింది. ఆనాడే పామరులైన గొర్రెల కాపరులకు దేవదూత గణం శుభవార్త అందించింది. ఆనాడే కదా తూర్పు దేశపు జ్ఞానత్రయం దివ్య శిశువును వెతుక్కొంటూ వచ్చి కానుకలు సమర్పించి తరించింది. ఆ భవ్య దివసాన్ని తలచుకొనే కదా నేటికీ కాలం ఆనందించేది. క్రీస్తు మానవులందరివాడున్నూ.

క్రిస్మస్ పర్వదినం ఆనందోత్సవాల పంట. దేవుడు ఇమ్మానుయేలుగా నిలిచిన గొప్ప దినం. మరియకు దూత పవిత్ర అభయ వాక్కు, "భయపడకు" లూకా 1:30. దూత, యేసేపుతో ముచ్చటించిన మాట "భయపడకు" మత్తయి 1:20. జకర్యా వృద్ధుడై భక్తుడై బాప్తిస్మ మిచ్చు యోహాను తండ్రిగా దీవించిన దూత చెప్పిన మాట "భయపడకు" లూకా 1:13. చీకటి క్రమ్మిన రాత్రి గొర్రె మందల కాపలాలో లీనమైన గొర్రెల కాపరులకు దూత అభయమిచ్చిన గొప్ప మాట "భయపడకు" లూకా 2:10. ఇటీవల విద్రోహుల మారణహోమముతో భయభ్రాంతులైన యావత్ప్రపంచానికీ యిదే సందేశం "భయపడకు". మత్తయి 28:20. సదా కాలము మీలో వుంటాను. దేవుని ఆధీనంలో వుంటే భయమెందుకు? అంధకారము చుట్టుముట్టినా ఆదుకొను యేసు వుంటే భయమెందుకు. క్రైస్తవుడు చావుకు కూడా భయపడి దిగులుపడరాదు. ఏడాదిపాటు గత 365 రోజుల భయపడకూడదనెడి పలుకు జయము కలుగుటకే విధించబడ్డాయి. ఒక తల్లి మరణిస్తూ అక్కడికి వెళ్ళాలి అందట. ఎక్కడా? నా కోసం కనిపెట్టు వారి కోసం మరలా తిరిగి రావాలి అని అనిపించని చోటుకు అట్లు కొన్ని రోజులకాస్థలం చేరిందట. అదే పరలోక రాజ్యం. ఆ రాజ్య వారసులకు భయము లేకుండా మరణించడానికే క్రీస్తు పుట్టాడు. క్రీస్తు మరణమై మనలను రక్షించడానికే పుట్టాడు. మీటేవాళ్ళుంటే గట్టి రాయి కూడా సరిగమలు పలుకుతుంది. అనువైన వాతావరణం వుంటే నల్లటి బొగ్గు కూడా రత్నంగా మారి తెల్లటి కాంతిని విరజిమ్ముతుంది. నీటి నుండి నిప్పు పుట్టడం లేదా? దేవుడు తలచుకుంటే జరగనిదేదైనా వుంటుందా?

1) ***క్రీస్తు ఎప్పుడు పుట్టాడు:*** క్రీస్తుకు సంబంధించిన విషయాన్ని కేవలము చరిత్రకారులుకాక, ఆయన జన్మ పరామార్ధాన్ని చాటి చెప్పే భక్తులున్నూ వ్రాసారు. లూకా సువార్త 2:1-71లో పేర్కొనబడిన జనాబా లెక్కల సేకరణకు కురేనియా, సిరియా మండల అధిపతిగా వున్న కాలములో జరిగి యుంటే అది కీ॥శ॥ 6 లేదా 7 జరిగి వుండాలి. కాబట్టి క్రీస్తు జననం క్రీ॥పూ॥ 5వ సంవత్సరంలో.

2) ***జన్మ స్థలము:*** క్రీస్తు బెత్లెహేంలోని ఒక పశువుల పాకలో పుట్టాడని బైబిలు చెప్తున్నది. బెత్లెహేంలో గుహలు చాల వున్నాయి. ఆ గుహల్లో పశువుల్ని వుంచేవారు. ఏ గుహలో పుట్టాడు? కీ॥శ 160లోనే జస్టిన్ అనే భక్తుడు పాలస్తీనా దేశంలో బెత్లెహేంలో గుహ గూర్చి వ్రాసారు. రోము చక్రవర్తులలో ఒకడైన కాన్‌స్టన్ టైను క్రైస్తవులను హింసించడం మానివేసి తనే క్రైస్తవ మతాన్ని స్వీకరించాడు.

3) ***తొలి చూలు కుమారుడు:*** లూకా 2:22 ప్రతి తొలి చూలు మగ బిడ్డ దేవునికి అర్పించబడవలెను. క్రీ॥పూ॥ 5 సంవత్సరానికి చెందిన యూద స్త్రీ సమాధి పై ఫలకంలో ఈమె తన తొలిచూలు కుమారుని ప్రసవిస్తూ చనిపోయింది అని వ్రాసి వుంది. ఇది యూదా సాంప్రదాయం.

4) ***తూర్పు జ్ఞానులు:*** తూర్పు దిక్కు నుండి బాల యేసును దర్శించడానికి వచ్చిన వీరిని 'మాగి' అని పిలుస్తారు. ఇది హిబ్రూ భాషలోనిది కాదు. ఇండో జర్మనియన్ భాషలోనిది. మాగి అంటే మహా అని అర్ధము. మహా జ్ఞానులు. సమస్త శాస్త్రాల్లో ఆరితేరినవారు. కీర్తనలు 72:10 యెషయా 60:3:61. రాజులు కాంతివంతమైన నీ అభ్యుదయమును చూడవత్తురు. వారు షేబా నుండి బంగారమును, సాంబ్రాణిని గొనివత్తురు. బైబిలు మానవుని ఆధ్యాత్మిక జీవితానికి సంబంధించిన ఒక పవిత్ర గ్రంధం. ఇందులో మానవ చరిత్ర వుంది. ఇక చరిత్ర కాదు. ఇందులో తొలి మానవుని గురించి భూమ్యాకాశాలను గురించి, జీవరాసులను గురించి వివరాలు వున్నాయి. ఇది మానవ శాస్త్రమో, భౌగోళిక శాస్త్రమో, వైజ్ఞానిక శాస్త్రమో కాదు. ఇది మానవుని ముక్తిని గురించి వివరించే గ్రంధము. కాబట్టి బుద్ధితో పరిశీలిస్తేనే గాని మనకు అవగాహనకాదు. అందాన్ని,

సత్యాన్ని ప్రేమనూ బుద్ధితో గ్రహించలేము అట్లే దీనిలోని పరమార్థాన్ని మేధా శక్తితో గ్రహించలేం. హృదయానికి సంబంధించిన ప్రేమ భాషలో ఈ గ్రంథం వ్రాయబడింది. హృదయంతోనే ప్రతి అంశాన్ని చదవాలి. ధ్యానించాలి. అప్పుడే బైబిలు లోని విశేషాలు ముక్తికి సోపానాలవుతాయి.

5) ***క్రిస్మస్ చెట్టు:*** పూర్వం క్రిస్మస్ సందర్భంగా జర్మనీలో చర్చి ప్రాంగణంలో ఆదాము హవ్వల కథలతో పాటు ప్రారంభించిన క్రీస్తు జననం వరకు మావన రక్షణ చరిత్రను నాటకంగా ప్రదర్శించే వారు. ఆ కథలో ఫర్ చెట్టుకు పండ్లు వ్రేలాడదీసేవారు. క్రీస్తు జననానికి చిహ్నంగా ఒక ఎత్తైన కొయ్య స్తంభం మీద ఒక జ్యోతిని వెలిగించేవారు. క్రమంగా ఫర్ చెట్టుకు యాపిల్ పండ్లను అలంకరించడం మానివేసి జ్యోతిని చెట్టు మీద ఉంచారు. రెండు చిహ్నాలు ఒకటై క్రిస్మస్ చెట్టు.

6) ***క్రిస్మస్ కేకులు:*** మన పూర్వీకులు మసాలా భోజనం లేని పాలస్తీనా దేశాన్ని చేరుకున్న సంఘటన. యూదులకు క్రీస్తు రొట్టెల్ని పంచిపెట్టిన సంఘటన. క్రీస్తు పరలోక రాజ్యం చేరుకోవడానికి భోజనంగా వున్న సత్యం. కేకు మనమంతా ఒకటే అనే సంఘీ భావానికి ప్రత్యేకత కూడా వుంటుంది. అందరూ కలిసి దాన్ని పంచుకోవడం ఆనందానికి దోహదం చేసి పేదలను గుర్తుకు తెస్తుంది. ఉదారంగా ఇచ్చే అన్నాన్నీ, లేని వాళ్ళతో కలసి అనుభవించడంలోనే వుంది అసలైన క్రిస్మస్.

7) ***గృహతోరణాలు:*** క్రైస్తవులయిన మీరే దీపాలు. మీరే దేవునికి తోరణాలు. మీ ఇళ్లను అన్య దేవతల గృహాలుగా మార్చవద్దు. అధి టెర్టుల్లియన్ క్రైస్తవులను హెచ్చరించడు. నిజమే, మీరు ఉప్పయివున్నారు. వైలుగై వున్నారు.

8) ***క్రిస్మస్ గీతాలు:*** క్యారల్ అనే పదం గ్రీకుల భాషలో కోర్‌లెయిన్ నుండి వచ్చింది కోరస్ అంటే నృత్యం. అవులెయిస్ అంటే వేణుగానం. పూర్వం గ్రీసు రాజు దేశాలల్లో కోర్నెలియిన్ డిసెంబరులో జరిగేది. యిలా బృందంగా కలిసి పాడేపాట లాటిన్ భాషలో క్రీ॥శ॥ 4వ శతాబ్దంలో వెలవడ్డాయి.

9) ***నోయెల్స్:*** అర్థము వార్త యిది పల్లవిగా మాటమాటికి వస్తుంది. క్రీస్తు జన్మమే లోకానికి జీవంపోసే ఏకైక శుభవార్త.

10) ***క్రిస్మస్ స్టార్:*** అటు క్రీ॥పూ॥ యిటు క్రీ॥శ॥ మానవజాతి చరిత్ర సమస్తం ఆయన జీవన నాటకంతో ప్రభావితం అయింది. విశ్వదీపం వెలిగింది. దర్మం సగౌరవంగా తలయెత్తుకొని నిలబడింది. సుఖశాంతి వాయువులు ప్రపంచం నాలుగు చెరగులకూ ప్రసరించాయి. యేసు క్రీస్తు మానవ జాతికి అతులిత మార్గదర్శి, రారాజు, రక్షకుడు, ఆరని జ్యోతి, అమృత కలశం, తూర్పుజ్ఞానులు వెంబడించిన వింత నక్షత్రానికి గుర్తుగా రంగుల రంగుల కాగితంతో చేసిన బొమ్మల నక్షత్రం ఉంచుతారు.

11) ***క్రిస్మస్ తాత – శాంతాక్లాస్:*** సెయింట్ నికోలస్ క్రీ॥శ॥ 4వ శతాబ్దానికి చెందినవాడు. గొప్ప సంపన్న కుటుంబములో జన్మించాడు. బాల్యంలోనే తల్లిదండ్రులను కోల్పోయాడు. తన జీవితాన్ని ప్రజాసేవకై వాడాడు. ఒక పేద వ్యక్తికి ముగ్గురు ఆడ పిల్లలు. పెండ్లిండ్లు చేయలేక వ్యభిచార వృత్తికై మళ్ళించాలనే ప్రయత్నాలలో ఉన్నప్పుడు చీకట్లో కాలి మేజోడులో బంగారు నాణెములు, ఉత్తరంలో మీ పెద్దమ్మాయి పెండ్లి చేయి అట్లే రెండవ సారి చేసాడు మూడవ సారి చీకట్లో దొరికాడు ఎవరో కాదు నికోలస్ మారువేషంలో పిల్లలకు బహుమతులు పంచడం వాత్సల్యంలో నిరాశ్రయులైన చిన్న పిల్లలకు కానుకతో తృప్తి పర్చేవాడు. డిసెంబరు 6వ తేదీ గుర్తుంచుకుంటారు.

12) ***క్రిస్మస్ గ్రీటింగ్స్:*** అమెరికాలో మొట్టమొదట 1875లో యిాయిాస్ ప్రాంగ్ అనే జర్మనీ దేశస్తుడు క్రిస్మస్ గ్రీటింగ్‌లను ప్రవేశపెట్టాడు. 1842లో విల్లియం మా ఎన్లి చిత్రకారుడు స్వయంగా క్రిస్మస్ బొమ్మలు గీసి మిత్రులకు పంపించాడు. 1846లో కొల్ క్రిస్మస్ విందుపటం క్రింద మెర్రి క్రిస్మస్, హేపీ న్యూయిర్ వాక్యాలన్నీ పొందుపరచాడు. 1860 సం॥ క్రిస్మస్ గ్రీటింగ్స్ అమ్మకానికి వచ్చేసింది. యిది ఎందరినో ఆనందభరితుల్ని చేసి ఏకత్వాన్నిస్తుంది.

# క్రిస్మస్ భావాలు, ముగ్గురు జ్ఞానులు నేర్పు పాఠాలు ఉన్నతము నందున్న దేవునికి మహిమ

భూలోకములో ఇష్టులకు సమాధానము హృదయంలో సమాధానము విరిగిన బంధాలకు స్వస్థత, స్వపరీక్షలో సవరింపు, చీకటికి వెలుగు అది సరిగ్గా క్రీస్తు పుట్టుకలోనే సాధ్యము.

కొంత మందికి క్రిస్మస్ డబ్బు ఖర్చు, డబ్బు సేకరణ. కొందరికి పండుగ పిండివంటలు, అలంకారాలు, సంగీతాలు, బహుమతులు, ఉత్సాహాలు, బంధువుల స్నేహితుల కలయిక. దేవుని స్వంత రక్షకునిగా స్వీకరించువారు దేవుని యిష్టపడు వారికి కూడా క్రిస్మస్ ఒక ఆచార వేడుక. ప్రయోజనాల పండుగగాన, ప్రవక్తను ఆరాధించే పండుగ కాదు. డబ్బు గలగల శబ్దాల ధ్వనిలోగల ఆనందం, దూతలు, గొర్రెలకు శుభవర్తమానంతో తెచ్చిపెట్టే ఆనందానికి మించినది. కొందరికి క్రిస్మస్ ఆనందం వారు పుచ్చుకున్న సంతోషం కన్నా యితరులకు యిచ్చుటలో పరమానంద భరితులగుటయే.

బట్టలు, సి.డి.లు డబ్బు దాచుకొని బజారులో వస్తువులు కొనుక్కొనుట క్రిస్మస్ కొనుగోలు ఒక సరదా. ఎక్కువ సొమ్ము వ్యయం చేయడమొక సరదా కాలము క్రిస్మస్ కాలము. డబ్బుతో కొనలేని క్రిస్మస్ ఆనందం పేదవారిని ఏమీ కొనలేని, సంతోషానికి దూరంగా వున్న కొందరికి క్రిస్మస్ ఆనందం అందించేందుకు తమ వస్త్రాల్ని, ఆహారాన్ని, సంతోషాన్ని పంచగలిగితే అదే సంతస క్రిస్మస్.

కొందరు వినోదాలకి, వేడుకలకు వెచ్చించే ఖర్చు విరామంగా హాలిడే రోజుల్లో వ్యతిరేక భావంతో గడిపే క్రిస్మస్ కాలము ఆ సందర్భానుభవం చరిత్రలో ప్రత్యేకత సంతరించుకొన్న దేవుని కుమారుని మానవావతరణ మన మధ్య నివసించే దేవుని ఉనికి ఎంత ప్రత్యేకతతో ఎంత ఘనంగా వేడుక జరపాలో క్రీస్తును ప్రేమించేవారికి తెలుసు.

యోహాను 1:14 – వాక్యం శరీరధారియై కృపాసత్య సంపూర్ణుడుగా మన

మధ్య నివసించెను. కృప గల దేవుడు కృపలతో బలపర్చాలనే క్రిస్మస్ ఆనందాలనిచ్చారు.

దేవుని నోటిమాట గమనిస్తే లూక 19:20 నశించిన దానిని వెదకి రక్షించడానికి మనుష్య కుమారుడు అవతరించాడు. ఇది కేవలం క్రిస్మస్ ద్వారా మహిమాన్విత సత్యాన్ని అనుభవిస్తున్నాము. ఆ రోజుల్లో, ఈ రోజుల్లో సమస్యలలో తేడా లేదు, మానవ నైజంలో తేడా లేదు. అందుకే మత్తయి 11:28లో ప్రయాసపడి భారాన్ని ఎప్పుడూ మోస్తూనే వున్నాము. రమ్మనుచున్నాడు. వాంఛతో కరము చాచి కన్నీరంతా తుడిచేందుకు సిద్ధంగా వుండే క్రీస్తును చేరడానికి జాప్యం చేస్తున్నాము.

యోహాను 10:10 – గొర్రెలకు జీవము కల్గుటకు అది సమృద్ధిగా కలుగుటకు నేను వచ్చితిని.

క్రిస్మస్ అర్ధం క్రీస్తు రాక ద్వారా సమృద్ధి జీవనం అందించడం ఒక భావం. యేసు వద్ద స్వస్థతా వాక్కు వుంది. జీవితం భారంగా వుండి, జీవిత పరమార్ధం అర్ధంకాని స్థితి, గుండెలు ఖాళీగా బాధతో భారంగా ఉత్సహాభరితంగా వుండవలసిన క్రిస్మస్ కాలంలో ఆరోగ్యం కోల్పోయి, ఆప్తులను కొల్పోయి, కావలసిన తిండి బట్టలేక వ్యధలో ఒంటరితనంతో నలిగి కృంగిన వారెందరికో దేవుని అభయ వాక్కు వుంది. హృదయపు తలుపు వద్ద యేసు నాధుడు. నిలిచి సదయుడనుచు తట్టుచున్నాడు. సకల విధములుగా.

ప్రకటన 3:20 – మరో విధంగా క్రిస్మస్ నీతో అనుభవించడానికే క్రీస్తు జన్మించారు.

యెషయా 9:2 – చీకటిలో నడుచు జనులు గొప్ప వెలుగును చూచుచున్నారు.

మరణచ్ఛాయలుగల దేశ విదేశ నివాసుల మీద వెలుగు ప్రకాశించును. గొప్ప వెలుగు చూచెదరు.

మత్తయి 1:23 – ఇమ్మానుయేలు అనగా దేవుడు మనకు తోడు అని

శుద్ధ రాత్రి సద్ధణంగా అందరూ నిద్ర పోవ నక్షత్రాలు చీకట్లోనె వెలుగు నిస్తాయి. మన చీకటి జీవితాల్లో వెలుగు నింపడానికి దారి చూపడానికి మన భాదలు భరించడానికి, క్రీస్తు మరణించడానికే పుట్టారు. క్రిబ్ లేనిదే క్రాస్ లేదు. అనగా పుట్టుక లేనిదే శిలువ మరణం లేదు. క్రీస్తు రక్తమే మనలను దేవుని కుటుంబంలో సభ్యులుగా చేసి పరలోక వారసుల్ని చేయడానికే క్రిస్మస్.

ప్రతి క్షణం, అనేక ఒత్తిడికిలోనై, భీకర హింసానక ఘట్టాలను ఎదుర్కొంటున్న ప్రజలకు క్రిస్మస్ ఒక ఆలంబన, ఊరట, క్షమ, ఒంటరితనాన్ని, భయాల్ని మటుమాయం చేసే గొప్ప నిరీక్షణ క్రిస్మస్‌లో క్రీస్తుచే రక్షణలో ఆనందించే వారికి అది నిత్య జీవాన్ని, జీవకిరీటం ప్రసాదించే గొప్ప క్రిస్మస్ బహుమతి.

క్రిస్మస్ కథలో ప్రాముఖ్యమైన భాగం – చీకటిలో నక్షత్రపు వెలుగులో తమ్ముతాము సమర్పించుకొని సాగిపోయి ప్రభువును చూచి, మ్రొక్కి, కానుకలర్పించిన ధన్యులు, జ్ఞానులిచ్చే సందేశం అపురూపం, ఆదర్శం. దేవుని ఆరాధించిన జ్ఞానులు ధన్యులు. ఎవరు వీరు? ఎంత మంది? ఎక్కడ నుండి వచ్చారు? ఈ ప్రశ్నలన్నింటికి సరైన జవాబు తెలియక పోయినా వారు కొన్ని ఆత్మీయ సత్యాలనందించారు. డా॥ పి. సామ్యెల్ గారి రచనలో నాకు నచ్చిన కొన్ని గొప్ప సత్యాలు మీతో వివరిస్తాను.

1) ***వారు చూచిన వ్యక్తులు:*** అసాధారణ నక్షత్రాన్ని చూచారు. ఎంతో మంది గమనించలేక పోయినా వారు గుర్తించి శ్రమ తీసుకొని శారీరక నేత్రాలతోపాటు ఆత్మీయ నేత్రాలు అన్వేషణలో చూడాలని ఆశించారు. కళ్ళతో వాళ్ళు చూస్తారు గాన మీ కన్నులు చూచుచున్నవి గనుక ధన్యములైనవి అని నమ్మి నీ ధర్మ శాస్త్రమందు ఆశ్చర్యకరమైన సంగతులు చూచునట్లు నా కన్నులు తెరువుము అని క్రీస్తును ప్రార్థించాలి.

2) ***వారు వెతికే వ్యక్తులు :*** నక్షత్రాలను చూచుట మాత్రమే కాదు అది ఎటు దారి చూపుతుందో వెంబడించి వెదకి సాధించారు. ఆయనను వెదికిన ఎడల ఆయన ప్రత్యక్షమగును అని దావీదు కుమారుడు హెచ్చరించారు. దేవుడు ఉన్నాడు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడు అని నమ్మాలి.

విశ్వాసవీరులు చేసింది అదే. అదే మనం నేర్చుకోవాలి.

3) **వారు నమ్మిన వ్యక్తులు:** మీకాలో చెప్పినట్లు లేఖనాలు నమ్మి మెస్సీయా బత్లెహేములో జన్మించాడని రూఢీగా నమ్మారు. దిక్సూచీ, రోడ్డు చూపే పటంలో వాక్యాన్ని దివారాత్రం ధ్యానిస్తే నీ మార్గమును వర్ధిల్ల చేసుకొని చక్కగా ప్రవర్తిస్తావు. అంతేకాదు ప్రతి లేఖనము ఉపదేశించుటకు, ఖండించుటకు, తప్పు దిద్దుటకు ప్రయోగకరమై యున్నది. వాక్యం పాదాలకు దీపం, త్రోవకు వెలుగై నక్షత్ర రూపాన నడిపిస్తుంది. మనకు అదే త్రోవ కావాలి.

4) **వారు సంతోషించిన వ్యక్తులు:** వారు ఆ నక్షత్రమును చూచి అత్యానందభరితులైరి. పౌలుసీలలు చెరసాల గీతాలతో స్తుతించేవారు క్రీస్తు విశ్వాసి ఎల్లపుడూ స్తుతించాలి, ఆనందించాలి, విశ్వాసంవల్ల చెప్పిన సత్యమును మహిమాయుక్తమైన సంతోషము గలవారై ఆనందించుచున్నారు. క్రీస్తును కనుగొనిన విశ్వాసముతో ఆనందించడం వీరు నేర్పిన పాఠం.

5) **వారు ఆరాధించిన వ్యక్తులు:** జ్ఞానులు ఆరాధించారు. విరిగినలిగిన ఆత్మతోను హృదయపూర్వక ఆరాధనతో సత్యముగా, నా ప్రాణప్రియుడ, యేసురాజా అర్పింతును నా హృదయార్పణ క్రిస్మస్ కాలములో జ్ఞానులు ఆరాధన నేర్పారు.

6) **వారు దాతృత్వం గల వ్యక్తులు:** పుచ్చుకొనుటకన్నా యిచ్చుకొనుట ధన్యత. జ్ఞానులు క్రీస్తుకు విలువైన బహుమతులు బంగారము భోళం సాంబ్రాణి అర్పించారు. మన కాలాన్ని మనతలాంతుల్ని, మన సర్వస్వాన్ని క్రిస్మస్ కాలములో క్రీస్తుకు ఉదార స్వభావముతో అర్పించాలని జ్ఞానులు బోధించారు.

7) వారు విధేయతగల వ్యక్తులు: దేవుని ఆజ్ఞ మేరకు హేరోదును కలుసుకోక తిరిగి వారి ప్రాంతాలకు తరలి వెళ్ళిపోయారు. ఆత్మీయ పాఠము విధేయత వినడం మాత్రమే కాక క్రియా రూపంలో చూపాలి. బలులు అర్పించుట కంటే ఆజ్ఞలను గైకొనుట శ్రేష్టము క్రిస్మస్ కాలములో జ్ఞానులు అనుసరించిన అనుభవాల్ని అనుకరిస్తూ విశ్వాస యాత్రలలో సాగిపోదాము. క్రిస్మస్ శుభాకాంక్షలు.

# ముగ్గురు జ్ఞానస్త్రీలు - క్రిస్మస్

ప్రాచీన కాలంనుండి తూర్పు దేశపు జ్ఞానులు చుక్కవెంబడి కానుకలలో బంగారు సాంబ్రాణి భోళం సమర్పణ విషయాలన్నీ వింటూనే ఉంటాము. జ్ఞానులు ముగ్గురు మనకు క్రీస్తు పుట్టిన రోజు ప్రాముఖ్యత సంతరించుకొంటున్న తలంపులు ఆకర్షనీయం, ఆచరణయోగ్యం.

మరొక బృందం జ్ఞాన స్త్రీలను వెంబడిస్తే ఆధ్యాత్మిక పరిపక్వతతో క్రీస్తు పాదాల చెంతకు చేర్చే వీరి ఆదర్శ జీవితం గణనీయమైనది.

క్రీస్తు తల్లి మరియ, ఆమె బంధువు ఎలిజబెత్తు, మూడవ వ్యక్తి అన్నమ్మ. ముగ్గురు వేర్వేరు వనితలు విభిన్న వయస్సుగల వారు వేర్వేరు జీవిత స్థాయిలో ఉన్నవారు.

వీరిలో ఉమ్మడి స్వభావంలో ఒక ప్రత్యేకత ఉంది. దైవభయంగల స్త్రీలు. ఈ ప్రాధాన్యత గల క్రిస్మస్ కథలో వారికి ప్రశంసనీయమైన పాత్ర ఉంది. ప్రతి ఒక్కరూ వారి పద్ధతిలో శక్తివంతమైన మాదిరిని నేటి తరాలకు అందించారనేది వాస్తవం.

## 1) మరియ, క్రీస్తు తల్లి:

మరియ పరువంలో ఉన్న పడుచు కన్య. సరిగ్గా పెండ్లికి సిద్ధంగా ఉండి ఎన్నో మధుర భావనలతో భవిష్యత్తు గూర్చి నిండైన నిరీక్షణలో కలలు కంటున్నది. చాలా సమయము పెండ్లి కొరకు సిద్ధబాటులో ఉంది. దేవదూత ప్రత్యక్షం కావడంతో తన జీవితం శాశ్వతంగా తారుమారైంది.

దయా ప్రాప్తురాలా అని పల్కింది దూత. దేవ కుమారునికి తల్లిగా ఎన్నికైంది. తరతరాలు ఆమెను ధన్యురాలంటారంది.

ఎంత వింతైన సదవకాశం! ఎంత అమూల్యమైన బాధ! కన్యక గర్భవతి అగుట!

ఆ క్షణంలో మరియకు తన భవిష్యత్తు జీవితం ఎలా ప్రభావితం

అవుతుందో అవగాహన కాలేదు. ఆమె సహజంగా సౌమ్యంగా ప్రశ్నించింది. "యిది ఎలా జరుగుతుంది"? దూత జవాబునుబట్టి మరియు సందేహములో నమ్మలేని అందోళన కనపరచలేదు. గుర్తుగా ఏమీ అడగలేదు అదనంగా ఋజువులు చూపమని శాసించలేదు. జీవితాశయాలన్నీ చెదిరిపోయినవని నేరారోపణ చేయలేదు. వ్యతిరేక భావం లేదుగాని సున్నితమైన తీయని సాధారణ అంగీకారాన్ని చూపింది. దేవుని పవిత్ర చిత్తానికి తలయొగ్గి తలవాల్చింది సంపూర్ణంగా తన్నుతాను సమర్పించుకొంది.

లూకా 1:38 – "నేను దేవ దాసురాలను. మీ మాట తప్పక జరుగును గాక" అంది

దీని సారంశం ఏమిటనగా మేరి దూతతో పల్కిన పలుకులలో దేవుడు తనకు ఆయన కోరిన మార్గంలో సంపూర్ణం చేసి చిత్తంలో ఉపయోగించు కోగలరని నిశ్చయంగా విశ్వసించింది. అందుబాటులో ఉన్న ఇష్టపూర్తిగా సమర్పించుకొన్న ఘనమైన పాత్రయిది. ఇట్టి హృదయం దేవుని హృదయాన్ని ఎంతగా రంజిప జేసిందో!

నిజమే, అతి విలువైన అపూర్వమైన యవ్వన వనితను దేవుడు తన ప్రియ కుమారుని తల్లిగా ఎన్నుకున్నారు. దేవుడు నాటి నుండి నేటి వరకు మరియ వంటి ఉత్తమ స్త్రీలకై ఎదురుచూస్తున్నారు. అందుబాటులో ఉంటూ, సంపూర్ణ సమర్పణలో ఆత్మార్పణ చేసుకోగల వనితలకై చూస్తున్నారు. నిండు హృదయం, నిరీక్షణ, విలువైన ఆశాభావంగల కలలు యివి సమర్పించాలనుకొని దేవుని ఉత్తమ పిలువు నందుకొని అత్యున్నతమైన అసాధారణ కార్యాలు తలపెట్టి క్రీస్తు కొరకు త్యాగం చేయ్యాలి. అంకిత భావంలో దేవుని మహిమ పర్చి స్తుతించి ఆరాధించే స్త్రీలు కావాలి. నీవు నేను సిద్ధమేనా!

## 2) **ఎలిజబెత్తు:**

నాటికి నేటికి గొడ్రాలుగా ఉన్న స్త్రీకి విలువ తక్కువ. ఏ స్త్రీకన్నా ఎంత మంది బిడ్డలు కన్న తల్లి అని ప్రశంసించే ప్రజలు గల ప్రపంచమిది.

దేవుని న్యాయ తీర్పు శాపం వల్ల పిల్లలు కలుగలేదనే భావన గల రోజులలో దంపతులిరువురు  భక్తితో ఎడతెగక బిడ్డల కోసం ప్రార్థించే వారు ఇక బిడ్డలను పొందే వయస్సు దాటింది మనస్సు వికలమై దేవునికి విముఖత చూపగలిగే పరిస్థితే మరి దానికి బదులుగా ఎలిజబెత్తు దేవుని ఆజ్ఞలు నిందారహితంగా పాటిస్తూ విశ్వాసంతో విధేయతతో దేవుని చిత్తంలో సాగిపోయిన వనిత – లూకా 1:6

దేవుడు తన మనవి వినినా వినక పోయినా తన గోడు ప్రభువు పాదాల వద్ద విన్నవించుకోవడంలో జాప్యం లేదు.  అచంచల ప్రేమ, విశ్వాసం నిబ్బరమైన ఓర్పు, నిరీక్షణ ఆమెలో కొనసాగాయి.  అద్భుత రీతిగా ఆమె ప్రార్ధనకు జవాబు లభించింది.  వృద్ధాప్యంలో ఆమె సంతాన బాగ్యాన్ని పొందింది.  దేవుని హస్తం ఆమె జీవితంలో అసాధ్యమైన కార్యాన్ని సాధ్యపరచి తన జీవితాన్ని ఫలభరితం చేసి అద్భుతాన్ని చేసినందుకు ఎంతగానో స్తుతించి కృతజ్ఞతతో ఆరాధించింది.  దేవుని స్వరాన్ని అందుకొని పరిశుద్ధాత్మతో ఏకీభవించిన భక్తురాలు. లూకా 1:45

ఎలిజబెత్తు ప్రేమగల గంభీర వ్యక్తిత్వము గల ప్రియబాంధవి ఆత్మీయ తల్లిగా మరియను ఆదరించింది.  ఒంటరిగా అలసి, సొలసిన మరియను ఆప్యాయంగా (మానసికంగా, శారీరకంగా) అక్కున చేర్చుకొని ఆపేక్షతో ఆదరించింది.  దేవుని వాక్యాన్ని దృఢపర్చి స్థిరపర్చింది.  ఆ ఆత్మీయ అనుభవాన్ని మరియతో పంచుకొంది.  దేవుని ప్రేమను, విశ్వసనీయతను పదే పదే తెలియచెప్పి ఏమైన సంశయము, భీతి మనసులో ఉంటే వాటిని పటాపంచలు చేసి మరియను పరమానంద భరితురాల్నిగా రూపొందించింది.

ఎలిజబెత్తు అనుభవం మనకు ఆదర్శం కావాలి.  మన హృదయం బ్రద్దలయ్యే చేదు అనుభవాలు, కష్టాలు, శోధనలు, ఆవాంచనీయమైన దుర్ఘటనలు సంప్రాప్తమైనపుడు దేవునికి దూరంగా జరిగిపోక, దేవుని చిత్తానికి లోబడి మరింత సన్నిహితంగా ప్రభువు పాదాన్ని ఆశ్రయించాలి.  దేవుని నడిపింపు కొరకు దేవుని మెల్లని స్వరాన్ని వినవలసిన అవసరం ఉండి దానికై సంసిద్ధత కావాలి.  అల్పవిశ్వాసులకు చేయూతనిచ్చి బలపర్చడానికి

ప్రతి అవకాశాన్ని అవగాహనతో గమనించి ఆదుకోవాలి, ధైర్యపరచాలి ఆత్మీయ మెలుకువలను నేర్పాలి. మన పట్ల దేవుని ప్రేమ ఎంత శాశ్వతమైనదో, అత్యున్నతమైనదో, నమ్మకమైనదో మన జీవితానుభవ పాఠాలు యితరులకు సాక్షాన్నిచ్చి ఆత్మల ఎదుగుదలకు తోడ్పడాలి. అలా చేద్దామా?

3) **అన్నా:**

అన్నా తన ఎనభైనాల్గవ ఏట క్రీస్తును దర్శించింది. అది ఆమె జీవితానిక ముగింపు సమయం, అన్నీ సన్నిహితులకంటే వయస్సులో పెద్దది కావచ్చు, వారందరిని, కోల్పోయి ఉండవచ్చు అమెకు భర్త 60 సం॥ క్రితమే దూరమయ్యాడు. ఆమెను సంరక్షించే బిడ్డలు లేరు. మరల ఆమె పెండ్లి చేసుకోలేదు. ఆమెకు తన సొంత జీవిత కాలము బోలెడుంది.

గతంలో జీవిస్తూ, యింటింటికి తిరుగుతూ కొండెము లాడుతూ అందరి జీవితాల్లో వ్రేలు పెట్టి చూపిస్తూ అసభ్యమైన అల్లరి కబుర్లతో చిచ్చు పెడుతూ, కొంపలు కూలుస్తూ సణుగుడు గొణుగుడుతో కాలాన్ని గడిపే ఎందరో స్త్రీలను చూస్తాము. అనారోగ్య కారణాలన్నా నొప్పి బాధలు ఏకరుపెట్టి వినిపించే వారు లేకపోలేదు. అన్నా, అట్లు లేదు. ప్రేమగల దేవుని ఆశ్రయించింది.

కీర్తన 52:8 – నేనైతే దేవుని మందిరములో పచ్చని ఒలీవ మొక్కనై.

దీనుల్ని దేవుడు తప్పక ఘనపరుస్తారు. ఎందరో మెస్సీయ్య కొరకు కనిపెట్టారు గాని అన్నాకు మాత్రమే ఆ ఆధిక్యతనిచ్చారు. దేవుని ఆలయంలో నివసిస్తున్న వృద్ధ స్త్రీ క్రీస్తు బాలుడుగా దేవాలయలో ప్రతిష్ఠ చేసే సమయములో అన్నా అదే ఆలయములో కనిపెట్టుకొని వుంది.

లూకా 3:38

ఆమె కృతజ్ఞత తెలిపింది. అక్కడ కూడిన అనేకులకు, అన్నా, దేవుని మంచితనాన్ని గూర్చి దేవుని గొప్ప తనాన్ని వినిపించింది.

పగిలిపోయిన పాత్ర అని పారవేయవలసిన స్థితి దీన స్థితి నుండి అతి మంచిని పొందుకొన్న స్త్రీ అన్న ఆశీర్వాదాన్ని గణనలోనికి తెచ్చుకోగలది. దేవునిపట్ల కృతజ్ఞతా భావం పొంగి పొర్లింది. దేవునితో నడవడానికి వయోభేదం లేదు.

ఏ వయస్సులో ఉన్నప్పటికి దేవుని వెంబడించడానికి అనువైన తరుణాలు అనేకం. కృపా సహితంగా వృద్ధాప్యాన్ని ఎదుర్కోవాలి అన్న మాదిరి ప్రశంసయోగ్యం. పదవీ విరమణ అంటూ దేవుని సేవకు తమ చేదు అనుభవాలు దురభిప్రాయాలను వదలి సద్భావాలతో ఉన్నత స్థాయి చేరాలి.

పగిలిన గుండెలోని గుండెగాయాలు లెక్క చేయక ఆశీర్వాదాలు లెక్కించాలి ఒక్కక్క ఆశీర్వాదాని లెక్కించాలి. సంవత్సరాలు, నెలలు లెక్కించేకన్నా దినాలు లెక్కిస్తూ ప్రతి రోజు దేవుని అపురూపంగా భావిస్తూ ఆశీర్వాదకరంగా ముగ్గురు జ్ఞానంగల స్త్రీలు ఆదర్శంగా జ్ఞానంగల స్త్రీ తన ఇల్లు కట్టుకుంటుందని నిరూపించాలి. అమెరికాలో తల్లిని గౌరవిస్తూ మే నెలలో ఒక రోజు నిర్ణయించి చాలా ఘనంగా ఆచరిస్తారు “మదర్స్ డే”. రూతమ్మగారు సరిగ్గా ఒక్కగానొక్క కుమారుని అకస్మాత్తుగా కారు ప్రమాదంలో కోల్పోయింది. సరిగ్గా ఒక సంవత్సరము దాటింది. గుడిలో ప్రత్యేక కార్యక్రమానికి ఆహ్వానం వచ్చింది. రూతమ్మ గారికి ఏ బిడ్డ లేదు. కోడలు కూడా లేదు. తల్లి బిడ్డలు ఆరాధనగా కృతజ్ఞతా ఆరాధన సమయములో ఒంటరిగా ఏం చెయ్యాలి? పోనీ ఒకరోజు వరకు ఎవ్వరినైనా దత్తత తీసుకొనగలనా అని తలంచి ఫోను ద్వారా కొందరిని సంప్రదించింది.

యిద్దరు క్రొత్త వ్యక్తులు దొరికారు. ఒక తల్లి, యిద్దరు మనమ సంతతి. ఆ రోజు రానే వచ్చింది చనిపోయిన కుమారుడు చివరిగా నచ్చిన బ్రోచి, (చొక్కా పిన్ను) అందంగా, ఆకర్షనీయంగా ఉంది యిష్టంగా ధరించింది. వాళ్ళ అబ్బాయి అతి సన్నిహితంగా నిలిచిన స్పర్శానుభూతిని పొందింది. అమ్మా, నీవు మరలా నేనిచ్చిన బహుమతి ధరించావని చాలా అనందంగా ఉంది అన్నట్లు భావించింది. తన కుమారుడు చనిపోయాక ఆరోజు మరలా దగ్గరైన రోజిదే.

పార్టీ సమయములో రూత్ కోసం ఒక రోజు పెంపుడు కుటుంబము సంసిద్ధంగా ఉన్నారు. ఒక కుమార్తెకు పిల్లలు లేరు. ఎన్నడూ మదర్స్ డే సంబరాలలో పాల్గొనలేదు. ప్రకాశవంతమైన చిరునవ్వు రూత్ హృదయాన్ని వెలుగు వేడిమిలో నింపింది. మరొక అమ్మాయికి అమె కనుచూపు దగ్గరలో లేదు. ఈ కలయిక ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. నాకు సమీపంలో ఇద్దరు వృద్ధ స్త్రీలు విధవలు. వారి మనుమ సంతతి కూర్చున్నారు. అందరూ కలసి ఉత్సాహంతో ఆహ్లాదంగా గడిపిన సమయము ఒక చక్కని దృశ్యం.

రూత్ గుండె భారం తగ్గింది. కుమారుల మరణం జ్ఞాపకాల గాయము స్వస్థపడడం ఆరంభమైంది. సరిగ్గా యిరవై ఏండ్లు తర్వాత రూత్ క్రొత్త ప్రాంతములో కాపురం, కొత్త సంఘం, కొత్త ప్రణాళికలు, పరిస్థితుల్లో రూత్ మదర్స్ డే కార్యక్రమాన్ని కొత్తగా ఆరంభించాలని సంఘాన్ని ప్రోత్సహించింది.

అన్నావలె వృద్ధాప్యంలో దేవుని సేవ చేయడం సంతోషాన్నిస్తుంది.

# స్వకీయుల జ్ఞాపకాల్లో పరలోక ధ్యానం

యెషయ 35 – స్వకీయులసేవా భావం దేవుని చిత్తానుసారంగా నెరవేర్పు.

నా స్వకీయుల పరలోక ధ్యానము ఈ అధ్యాయంలో చివరి భాగం స్థిరపరుస్తుంది. యెహోవా విమోచించిన వారు పాటలు పాడుచూ తిరిగి సీయోనుకు వచ్చెదరు. వారి తలల మీద నిత్యానందముండును. వారు ఆనంద సంతోషములు గలవారై వచ్చెదరు. దుఃఖము నిట్టూర్పును ఎగిరిపోవును.

ఎంతసేపు చెప్పినా విసుగు పుట్టించని ప్రసంగము ఒకని రమ్య జీవితమే.

ప్రజలను దేవాలయానికి పిలవడానికి మ్రోగించే గంటలన్నింటిలో ఎక్కువ దూరం వినబడేది మంచి మాదిరి. గణగణ మ్రోగే గంటలుగా ఈ తరంలో మాదిరి జీవితాన్ని జీవించి చిరు గంటలుగా కన్న బిడ్డలందరూ ప్రభువు కొరకే బ్రతకాలని ఆఖరు వీలుగా మధుర సృతుల్ని మిగిల్చిన ఘనత మా అమ్మ, నాన్న గారైన గంటా జాను సంతోషమ్మ గార్లదే.

కేవలము సెకెండరీ గ్రేడ్ టీచరుగా వృత్తి ఆరంభించి స్వయముగా బి.ఎ., బి.ఇడి. చదువుకొని క్రైస్తవ సంస్థ – సిబియం స్కూలు ప్రధానోపాధ్యాయునిగా, కరస్పాండెంటుగా, ప్రముఖ వ్యక్తిగా, కీర్తి గాంచిన నాన్న గారు మేధావి, సంపూర్ణ క్రీస్తు చరిత్ర రచయిత. వ్యాసాలు, గేయాలు వ్రాసేవారు.

తప్పు తెలియని జీవితం, ఏ బండ నుండి చెక్కారో ఆ దేవుని నిరంతం స్మరిస్తూ తన వారి పై, పేదలపై అపరిమితమైన ప్రేమాభిమానాలు కురిపించి గొప్ప మనస్సుగల వారు.

తన అన్నయ్యలిద్దరి బిడ్డలను మాతో సమానంగా పైకి తెచ్చి వివాహాలు జరిపించిన మహానుబావుడు. ఉద్యోగ నిర్వహణలో అకుంఠిత దీక్షతో అచంచల ఆత్మ స్థైర్యంతో మంచి సుమాత్రికనిచ్చిన నాన్న గారు

చనిపోకముందు వ్రాసిన లేఖ మాకు శిరోధార్యం. "దేవుడు క్షమించు దయామూర్తి. ప్రేమ స్వరూపి. వ్యసనాలకు, పాపానికి దూరంగా వుండండి. దుఃఖాలు, శ్రమలు తప్పవు. ప్రతి బాష్ప బిందువు తుడిచే దేవుడు మన దేవుడు. దుఃఖం, నిట్టూర్పు దేవుని తేరిచూస్తే ఎగిరిపోతుంది. మీకు సాక్షి జీవితం కావాలి" అని వ్రాసారు.

మా అమ్మకు 8వ ఏట క్రీస్తులో విశ్వాసం ఆరంభం. దైవ భక్తి, పాపభీతి, సంఘనీతిగల ధీర మహిళ. గొప్ప ఆత్మల జాలరి. ప్రార్ధనాత్మగలది. ప్రధమ సంతానాన్ని దేవునికి అంకితం చేసారు.

మా తల్లిదండ్రులు పరలోకపు శిల్పిని ధ్యానించేవారు. వారాశించిన రూపానికి తమ బిడ్డలందరినీ వివిధ పద్ధతులతో తలంతాలుతో దీవించారు. సమస్యలు లేనిదే భక్తిరాదని నేర్పారు. దేవుని ప్రేమ అందరినీ వెంటాడుతునే వుండేది. మా తల్లిదండ్రుల మనమల సంతతిలో 20 మందిలో 14 మంది విదేశాల్లో స్థిరపడి మనుష్యుల దయతో, దేవుని దయతో వర్ధిల్లే ధన్యతనిచ్చారు. వారి అనామక జీవితాలలో నాటిన జీవిత వృక్షాలకు పూచిన పుష్పాల సువాసన అంతటా పరిమళించే కృపనిచ్చారు. వారి కన్నీటి ప్రార్ధనాత్మ అచంచల విశ్వాసము పర లోకము నా దేశము, నేను పరదేశిని అనే భావంతో జీవించే కృపనిచ్చారు.

దేవుడు తనను ప్రేమించే వారికి సిద్ధపరచిన మేలు గొప్పది. అది కంటికి కనబడవు. మనుష్య హృదయానికి గోచరము కాదు.

అమ్మ తన జీవితంలో ఎందరికో రక్షణానుభవానిచ్చారు. లంబాడీ వారి మధ్య సేవ చాల గణణీయమైనది. కాటూరు, ఇందుపల్లి, గన్నవరం, ఉయ్యూరు, అవనిగడ్డ హిందువుల మధ్య దగ్గుబాడులో సేవ, సమీప గ్రామాల్లో సేవాఫలితాలు మా అందరిలో పునాదిగా నిలిచాయి.

నాన్న గారు పరలోక యాత్ర ఒక్క రోజులో గుండె ఫెల్యూర్ వల్ల ప్రభువు చెంత ప్రశాంతంగా చేరుకున్నారు. ఆ తరువాత రెండు సంవత్సరాలకు అమ్మతో 22-12-1988 రాత్రి ప్రభువు స్పష్టంగా మాట్లాడారు "అమ్మా, ఒక నెల రోజులలో నీవు నా సన్నిధికి వస్తున్నావు.

సిద్ధంగా వుండు". 29 తేదీ ఉదయాన్నే పెద్దన్నయ్యతో తన దర్శనం గురించి తెల్పి, సమాధి చేయవలసిన స్థలం చూపి, తన పొదుపు ఖాతాలో దాచుకున్న 3 వేల రూపాయలు చేతిలో పెట్టి సమాధి ఖర్చులకై వాడమని చెప్పారు.

అంతిమ యాత్రలో పాడవలసిన మూడు ప్రత్యేక గీతాలు (1) "రాకడ సమయంలో కడ బూర శబ్దంతో యేసును చేరుకునే విశ్వాసంనీకుందా" (నేడు ఈ పాట అమెరికాలో డేవిడ్ అన్నయ్య అధ్వర్యాన పెద్దన్నయ్య పాట చాలమంది నేర్చుకొని పాడుతుంటే నాకు అమ్మ జ్ఞాపకం వస్తారు); (2) పరలోకము నా దేశము - పర దేశినేనిలా మాయలోకమేగా నేను యాత్రికుడను. ఎంతో అందమైనది పరలోకము అసమానమైనది నా దేశము; (3) రవి కాంతిని మించినదే అహహ...త్వరలో .... నేను చేరెద నా స్థలము.

పూర్తిగా పరలోక ధ్యానంలో ఒక నెల సిద్ధపడి వసంతక్కకు దగ్గరగా మధిరలో ఒక రాత్రి గుండెపోటు రాగా ఆఖరిగా అక్కతో మాట్లాడారు "అమ్మా, నేను ప్రభువు చేరు సమయము ఆసన్నమైనది. ప్రభువు దూతలు పిలుస్తున్నారు. ధైర్యంగా ఉండు, సేవా సదనము ప్రారంభించు. దైవ దూతల కాపుదల ఉంటుంది. అందరూ ప్రభువు కోసం బ్రతకాలి" అని చెప్పి మమ్ములను దుఃఖ సాగరమున ఉంచి ప్రభువు చెంతకు చేరినారు. అరుణోదయపు కాంతి కిరణాలు, అమ్మ మరణంతో నిరాశలో నుండి నిరీక్షణకు మమ్ములను తీసుకొని వెళ్ళాయి. అమ్మ వాక్యం+ఆహారం కలిపి మాకు తినిపించారు. ఎందరో భక్తుల జీవితాలు, ఆత్మీయ జీవిత మందలి తర్ఫీతులు ప్రతి విషయంలో దేవుని చిత్తాన్ని నేర్చుకోవడం నేర్పించారు. అమ్మా, నాన్న మరణాలు పరలోకాన్ని గూర్చిన గంభీరమైన తలంపులు నాకు పరలోక ధ్యానాన్ని నేర్పించాయి.

మన పౌరస్థితి పరలోకంలో ఉన్నది. అమెరికా పౌరస్థితి ఎంతో ఔన్నత్యముగలదని ప్రతీతి. ప్రతి ఒక్కరూ ఎన్నో అడ్డంకులు దాటి స్థిరపడిన వారే ఖర్చుతో పని. కాని పరలోక ప్రవేశానికి వీసా ఉచితం. బంగారు వీధుల్లో పయనానికి నిరంతరము స్తుతి గీతాలతో విరామం లేని నిత్యత్వ జీవనానికి వీసా ఏమిటంటే యేసుని రక్తము నందు కడుగబడి రక్షణానుభవం. ఎంత సులువు! నీకు నాకు వీసా వుందా? పనుల భారాలలో గందరగోళంగా

గడిపే అమెరికా జీవితాలలో వృద్ధులమైన మేము నడక నేర్చిన శవాలుగా, మాటలాడే మూగవారిగా వుంటున్నాము. చెవులుగలవారు వింటారు గాక. అయితే చెవులుండి వినలేని వారుగా మిగిలివున్నాము. కారణం

1) ఉద్యోగంలో వుండే సందడి వుండదు.

2) మా వయస్సుగల స్నేహితులు తక్కువగా వుంటారు.

3) మా ఆఖరి మజిలి పరలోకాన్ని ధ్యానించే సమయం దేవుడే ఇచ్చాడని అంగీకరించడం.

4) మా ప్రియమైన బిడ్డలపై మమత, సమస్తాన్ని సమర్ధించుకుని సర్దుకునే కృపనిస్తుంది.

## <u>పరలోకం ఎట్లుండును?</u>

1) పరలోక బౌతిక వర్ణన ఉనికి ప్రకటన 21:16-20, అది చచౌకము. 750 కోసుల చదరము. సూర్య కాంతము శుద్ధ సువర్ణముగా వున్నది.

2) హెబ్రీ 11:10,16. దేనికి దేవుడు శిల్పి నిర్మాణకుడైయున్నాడో అది పునాదులుగల పట్టణము.

3) యోహాను 14:2 అది అనేక నివాసములు కలది.

4) ప్రకటన 14:13 ప్రభువు నందు మృతి నొందు మృతులు ధన్యులు.

## <u>పరలోకంలో ఏమి లేవు?</u>

కన్నీరు లేవు, కష్టాలు లేవు, ఆనంద గాన తరంగాలు, కన్నీరు దుఃఖము, మరణము రాత్రి పగలు లేదు

ప్రకటన 21:4,27-దేవుడు తానే వారి దేవుడైయుండి వారికి తోడైయుండును. ఆయన వారి కన్నుల బాష్ప బిందువులను తుడిచివేయును.

ప్రకటన 22:1-3 - ఇక మీదట శాపగ్రస్తమైనదేదియూ దానిలో వుండదు.

ప్రకటన 7:16-17 : ఇక మీదట ఆకలి అయినను, దాహము అయినను వుండదు. సూర్యని ఎండ అయినను, ఏ వడగాలి అయినను వారికి తగులదు. గొర్రె పిల్ల కాపరియై జీవ జలముల బుగ్గ యొద్దకు వారిని నడిపించును. దేవుడే వారి కన్నుల నుండి ప్రతి బాష్ప బిందువును తుడిచివేయును.

## ఏమి ఉంటుంది పరలోకంలో?

బోరు లేదు, ఖాళీ లేదు, దేవుని స్తుతించడం

1 పేతురు 1:3,4 - మృతులలో నుండి యేసుక్రీస్తు తిరిగి లేచుట వలన జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలుగునట్లు అనగా అక్షయమైనది నిర్మలమైనది వాడబారనిదియునైన స్వాస్థ్యము మనకు కలుగునట్లు, రక్షణ కలుగునట్లు విశ్వాసము ద్వారా దేవుని శక్తి చేత కాపాడబడు మీ కొరకు ఆ స్వాస్థ్యము పరలోకమందు భద్రపరచబడినది.

## పరలోకంలో ఎవరుంటారు?

ప్రకటన 21:27 - గొర్రె పిల్ల యొక్క జీవ గ్రంధము నందు వ్రాయబడినవారే దానిలో ప్రవేశింతురు.

ఒకసారి నేను కలలో నాన్నగారితో మాట్లాడాను. "నాన్న, నాకు ఈ జీవితం చాలా భారంగా వుంది. నాతో సహకరించేవారు లేరు అని ఏడ్చాను. దూరంగా నిలిచి మా నాన్నగారు జవాబు ఇచ్చారు. "అమ్మా! నీ Complaints (చాడీలు) నాకు వద్దు. అక్కడి బాధలు ఇక్కడికి తేవద్దు. నేను హాయిగా బంగారు వీధుల్లో తిరుగుతున్నాను" అన్నారు. పరలోకంలో ప్రవేశిస్తే నాన్నను చూడచ్చుకదా అనిపించింది.

ఈ మధ్య మా వసంతక్క పరలోక యాత్ర జ్ఞాపకాలతో నేను అక్కయ్య అంతిమ యాత్రకు దూరమయ్యానని దుఃఖిస్తున్న రోజులలో నా భర్త సుందర రావు గారికి ఒక కల వచ్చింది. ఆ కలలో గొప్ప కాంతి, ధన నిధులు కనిపించాయి, స్తుతి గానాలు వినిపించాయి. బంగారు వీధులను చూచారు. ఎవరో అపరచిత వ్యక్తి "నీవు వెళ్ళి నీవు చూచిన పరలోక అనుభవాన్ని

భూలోకంలో వివరంగా చెప్పు" అని హెచ్చరించారు. ఆ ఉదయాన్నే నాతో చెప్పారు. మేము ఇద్దరమూ ప్రభువు ప్రేమలో స్థిరపడి ఆ పరలోక ప్రవేశము కోసము ఆశతో నిరిక్షిస్తున్నాము.

మా బంధు వర్గంలో పరలోక యాత్రలో విలువైన జ్ఞాపకాలను ఇచ్చింది గుణదలలోని తెరిస్సా ఆంటీ. చాలా సమర్ధవంతమైన ఆదర్శ మహిళ. ఆమె నోటి పలుకులు తేనెలూరేవి. నా పెండ్లి చూపులు, నా బిడ్డల పుట్టుక బాల్యం ఆమెతో అపురూపమైన ప్రేమగల జ్ఞాపకాలు మిగిల్చాయి. నేడు ఆమె భర్త మారియో అంకుల్ వారి బిడ్డలందరూ మమ్ములను చాలా ప్రేమగా చూస్తారు. ఇక మా అమ్మ ఒకే ఒక తమ్ముడు జీవానందం మామయ్య (అనకాపల్లి) వారి భార్య సరోజిని అక్క మరపురాని పెన్నిధి. నేను అమ్మ రూపంలో వుంటానని నన్ను చాలా ప్రేమిస్తూ కవితలవంటి ఉత్తరాలతో ఆదరించేవారు. అమ్మ బంధువుల ప్రేమ అమెరికా వరకు ప్రాకింది. అమ్మ చిన్నాన్న గారి మనుమ సంతతి అమెరికాలో నేటికి నన్ను, నా బిడ్డల కుటుంబాలను ఎంతో ప్రేమిస్తారు. మేమంతా మాకు దూరమైన మా ప్రియులంతా పరలోకంలో ఆనందిస్తున్నారని పరలోకం దగ్గరైందని తలుస్తాము.

## <u>నా స్వకీయుల విశేషాలు</u>

మా స్వకీయులలో పెద్దన్నయ్య పేతురు (Peter Singh Anna) నేటికి ఆత్మల జాలరిగానే దైవ సేవలో 400 పైగా గీతాల రచన, స్వర కల్పన చేసారు. భార్య ఎల్సి వదిన సాధ్వి. ఆదర్శ మహిళ. "ఓ స్త్రీ నీ భర్తను రక్షించుకొందువేమో" నిజంగానే అన్నయ్య రక్షణకై ముఖ్య పాత్ర వహించి సాక్షి జీవితాన్ని జీవించి అకాలమరణం పొందింది. ముగ్గురు బిడ్డలు సుజాత, శశి, సునీతలు కుటుంబాలతో రక్షణానుభవంలో నిజ క్రైస్తవులుగా జీవించడం ఆనందాన్నిస్తుంది. ముగ్గురు బిడ్డలు విశ్వాసులు. క్రీస్తు ప్రేమలో జీవిస్తున్నారు.

దైవ సేవకై అర్పించిన ప్రధమ పుత్రుడు (పీటర్ సింగ్ అన్నయ్య) :

అన్నయ్య రచనలో భావాలు అర్ధవంతంగా వుంటూ అనేకులకు మేలుకొలుపుగా నిద్రిస్తున్న ప్రజల్ని తట్టి లేపేవిగా వుంటాయి.

ఆయన రచించిన పాటలు అమృతం చిలికినట్లు తీయని భావాలు. ఆయన రచనలలో మచ్చుకి నేను మూడింటిని ఇక్కడ పొందుపరచాను.

## 1) ముకుళించిన చేతులా? మొండి చేతులా?

ఉంటాయి అందరికీ రెండు చేతులు....
ఉంటాయి కొందరికి మొండి చేతులు...
ఉంటాయి కొన్ని చేతులు.....
కష్టాల్లో ఆదుకోడానికి.....కన్నీరు తుడవడానికి
చిత్రాలు గీయడానికి....గేయాలు వ్రాయడానికి!!
జారేవారిని పట్టుకోడానికి....పట్టెడన్నం పెట్టడానికి!
లేపడానికి – లేచినవానిని మోయడానికి!
పుండును కోయడానికి...ప్రాణాలు పోయడానికి
వాక్యము చేత పట్టడానికి, ప్రార్ధనా స్థలము చూపడానికి...
ప్రార్ధనకు పిలవడానికి
ప్రేమతో చేయి కలపడానికి....సిద్దెలో నూనెనింపడానికి...

## 2) కలతలేక నీకు క్రీస్తు వాడా!

వ్యర్ధంబుకాదది విలువైన రుధిరంబు
పాపికై కార్చిన ప్రేమధార!
వ్యర్ధంబుకాదది విత్తు పుడమిలోన
పడకున్న ధరపెట్టు ఫలము నిచ్చు?
అర్ధంబులేనిది యేసు రక్తపు బాట
వేరుదారిని నాకమున్న చోట!
క్రీస్తు ప్రభుని ప్రేమ కమనీయ చూపులు
కునుకకుండ నిన్ను కాయుచుండ
కీడుకోరి నిన్ను కబళించి వేయునా కలతలేల నీకు క్రీస్తువాడ!

## 3) వాక్యమనే స్కానింగ్‌లో 7 ఆత్మీయ జబ్బు లక్షణాలు

1. *విపరీతంగా సెల్ఫ్ డబ్బా కొట్టకోవడం:* నేను బోధ చేశానంటే

నేను పాడితే ఇక చూసుకో ఇదే 'I' Sickness నేను అనే జబ్బు ఇది!

*మందు:* చాలా సీరియస్ కండిషన్ ఎమర్జన్సీగా 'I' ఆపరేషన్ చేయకపోతే చాలా డేంజర్!

2. *కొందరి పర్సుకు విపరీతంగా వాపు జబ్బు:* దేవుని అవసరాలు కోసం పర్సును వాడి వాపు తగ్గించుకోరు! దానివల్ల ఉదరకోశ వ్యాధులు (దేవుని) పని చేయబుద్దికాదు. ఎప్పుడు నిద్ర, కంటి చూపుతగ్గి కంటిపోటు గవర్నమెంటు వారి 'పన్ను' పోటు చివరకు గుండె పోటుతో రోగి మంచమెక్కును!

మందు: పర్సు పలచబడితే పల్స్ నార్మల్ కొచ్చేస్తుంది.

3. *సణుగుడు గొణుగుడు వ్యాధి:* రోగలక్షణాలు – ఆహారం సహించదు, నోరు చేదు. దానికి మందు కడుపులో చేదు (వేరు) చెత్త కక్కించాలి.

4. *పక్షవాతం చేతులు బిగుసుకుపోతాయి:* ఇతరులకు ఏదైనా ఇద్దామంటే గుప్పెళ్ళు తెరుచుకోవు.

మందు: చేతులు పైకి లేచే వ్యాయామం చెయ్యాలి. ఒకసారి మోషేకు ఈ జబ్బు చేస్తే ఇద్దరు మనుష్యులు భుజాలు కాపి చేతులు పైకి లేచేలా చేశారు. (చేతులు పైకి లేపే మందు ప్రార్థనా జీవితం అంటారు).

5. *వికారం:* ఈ వికారానికి మందు కామా కాదుగాని (కామ అని పెట్టుకోవాలి). ఈ జబ్బు కంటి ఇన్‌ఫెక్షన్ వల్ల కలుగుతుంది.

మందు: మీ ఇంట్లో వున్న టి.వి.ని బద్దలుగొట్టండి. జబ్బు పోతుంది.

6. *అజీర్తి:* కొన్ని ఆత్మీయ ఆహారాలు అరగవు. మంచి సలహాలు కూడా అరగవు. సాక్ష్యం చెప్పాలంటే నోరు బిగుసుకుపోతుంది. పూత రేకుల్లాంటి పొగడ్తలైతే కమ్మగా కరిగికడుపులోకి దిగిపోతాయి.

మందు: ఉపవాసం, కన్నీటి ప్రార్థన రెండు డోసులు ప్రతివారం ఇస్తే రోగి చక్కగా కోలుకుంటాడు.

7. పాలిపోయిన ముఖం: ఎవరైనా రోగిని క్రీస్తు కోసం ఎన్ని ఆత్మలు ఈ సం॥ సంపాదించావు? ఎంత వరకు సంఘ పనుల్లో పాల్గొంటున్నావు బ్రదర్ అంటే చాలు ముఖము పాలిపోతుంది. ముడుచుకుపోతుంది. కళ్ళు కూడా ఎర్రబడతాయి.

మందు: పశ్చాత్తాపం, సమర్పణ ఇంజెక్షన్లు 2 ఇస్తే రోగి ముఖము తెప్పరిల్లుతుంది.

మా అన్నయ్య, ఎల్సీ వదిన మరణానంతరము ప్రభువు చిత్తంలో ఫిన్‌లాండ్ మహిళను వివాహం చేసుకున్నారు నేడు షాలోమ్ మినిస్ట్రీస్‌లో పాటల సేవ, 700పైగా సంఘ సేవ, 70 పైగా అనాధన సేవ ఒక చిన్న స్కూలు, వివిధ ప్రాంతాలలో మంచి స్పీకర్‌గా దేవుని సేవలు అందిస్తూ మా తల్లిదండ్రుల ఆశయాలమేరకు జీవిస్తూ దేవుని మహిమ పరుస్తున్నారు.

తర్వాత చిన్నన్నయ్య సుధలు కురిపించే అందం తేనెలూరే మాటలు, అమ్మ నాన్నల బరువు బాధ్యతలను భరించిన సుధాకర్ రావు అన్నయ్య గొప్ప వ్యక్తి. బాల్యం నుండి ప్రభు ప్రేమ ఎరిగినవాడు. నిండైన సేవలో ఎందరికో తన పుస్తకాలు అందిస్తూ, సంఘాలలో వాక్యపరిచర్య ద్వారా ఎమ్.టెక్., ఇంజనీరుగా రిటైర్ అయి ప్రభువు సేవ చేస్తున్నారు. వారి సతీమణి డాక్టరు రత్న వేణి వదిన మా అక్క బాల్య స్నేహితురాలు. ముగ్గురు సంతానాన్ని విదేశాల్లో ఉద్యోగాలు చేసే ఆశీర్వాదాన్ని పొందారు. ప్రసన్న ఇంజనీరు, సురేష్, సునీత డాక్టర్లు. వారి కుటుంబాలు విదేశాలలో ఆనందంగా దేవుని ప్రేమలో జీవిస్తున్నారు. నమ్మకమైన ప్రేమలో దేవుని సేవిస్తే బిడ్డలకు దీవెన ఖాయం. సరదాగా మాట్లాడే అన్నయ్య నాతో అంటూ వుంటాడు. "విజ్జీ, పుస్తకాల పురుగువు కదా, అమెరికాలో మంచి పుస్తకాలు, "అడుక్కొ, దొంగిలించు లేదా అప్పడుగు" నాకు కావాలి అంటాడు నవ్వుతూ. అలాగే తెచ్చి యిచ్చి సంతోష పెట్టడం నా కిష్టం. అన్నయ్య చిన్న కవిత.

**తొలి కోడి కూసింది**

అదొక సాంకేతిక సందేశం బహిరంగంగా తెల్లవారుజామున

ఎముకలు కొరకే చలిలో వెన్నులో వేడిపుట్టించే "ఖబర్"
సందేశం పంపినాడు - యేసయ్య
అందుకున్నాడు - మన ప్రధాన శిష్యుడు వార్తాహరుడు - కోడిపుంజు
ఆయన ఆజ్ఞ ప్రకారం నిర్ణీత సమయంలో రెండు సార్లు - కోడి కూసింది.
ఉలిక్కిపడి నిద్ర లేచింది కోడి, నీతి సూర్యుని ముఖం చూచింది
ఊ అని! ఆజ్ఞ ఇచ్చాడు యేసయ్య తెల్లారిందనుకొని
కొక్కరో-కో అంది మూగ జీవి
పేతురూ - లే! అని వినబడింది ప్రధాన శిష్యునికి
అది కోడి స్వరం కాదు! దేవుని స్వరం!!!

నా స్వకీయంలో అమ్మ నాన్న జీవితాల్లో వసంతాన్ని చిగురింప జేసిందని, వసంతకాలంలో ఇద్దరి మగ బిడ్డ తర్వాత మొదటి ఆడపిల్ల అనిమురిపెంగా వసంతమ్మ అని పేరు పెట్టుకున్నారు. వృద్ధాప్యం వరకు అమ్మ నాన్నల జీవితాల్లో అవసరాలు తీర్చి వైద్య సేవలందించి నవ రత్నాల బిడ్డలలో గొప్ప మేలిమి రత్నంగా ఘనమైన సేవలందించి ప్రేమ చూపి, వసంత సుధలు కురిపించింది మా అక్క వసంతక్క.

వ = వర్ణించలేని విపుల జ్ఞాన సమ్మేళన భరితమైన సాధనలుగలది.

సం = సజ్జనావళి సౌహార్ద్ర భావనలలో అనేకుల ప్రేమ అందుకుంది.

త = తరతరాలు గుర్తింపుగల జీవితంలో తరించింది.

ప్రభువు చెంత చేరిన అక్క దన్యురాలు.

నాకు ఊహ తెలిసిన అర్ధ శతాబ్దం పైగా మరువ లేని, మరపురాని ప్రేమామృతాన్ని పంచిన ఆదర్శ మహిళ మా అక్క వసంతక్క. మాతోబుట్టి ఊరందరికీ రమణీయమైన రమ్యమైన జ్ఞాపకాలు మిగిల్చి ఎక్కడో ఎవరూ తిరగని చోట చీకట్లో శాశ్వతంగా పండుకుంది. ఆత్మ బంగారు వీధుల్లో పయనిస్తూ అమ్మనాన్నలను ప్రభువును చేరింది.

అక్క నాకు ప్రియ బంధువు నెచ్చెలి. ఎన్నో సుదీర్ఘ రాత్రులు ఎన్నో అనుభవాల కబుర్లు పంచుకుంటూ "మరే, విజ్జిగా" అని ఊరించే మాటలతో

అలరించిన అక్క లేదనే భావం గుండెలు పిండేస్తూ నలిగిన నాకు పరలోక భావాలు దగ్గరై శృంగార నగర మదీ. నా ఆత్మ చూస్తూంది, కన్నీరే లేవు, కష్టాలు లేవు, ఆకలి బాధలే లేవు. ఆ రాజ్యన్ని చేరాలని ఆశతో జీవించే కృపనిస్తుంది.

అక్కకిష్టమైన వాక్యం యెహోవా నా కాపరి. అంతిమ యాత్రకు ముందు కాలంలో ఈ అధ్యాయాన్ని వర్ష ధారగా రావా పాటను నాతో పంచుకుంది. నేను ఆ పాట పాడిన స్వరాన్ని విని ఆనందించానని గుండె ఆపరేషన్ మగతలో నన్ను జ్ఞాపకం చేసుకుంది. "బెంగగా వుంది విజ్జిగా" అదే ఆఖరి మాట. బెంగలు వద్దు అక్కా, పైకే చూద్దాం. ధైర్యంగా వుండు అని ఫోనులో ప్రార్ధన నా ఆఖరి మాట. ఆఖరిగా కోమా చేరే ముందు తన ఇంటిని దీర్ఘంగా కలియచూచి "వెళ్తాను" అందట. పెద్దన్నతో ఆస్పత్రిలో పడక మీద వుంటూ, నా అంత్యక్రియలు, నీవు చేయించిన సమాధి పెట్టె కావాలి అని, అన్న ప్రార్ధన చివరిగా విన్నది. బ్రతికిన జ్ఞాపకంలో అమెరికా నుండి జానీ వచ్చాడు. కుమార్తె డాలీ ఆమె భర్త డా॥రామ్ గారు తోబుట్టువులు, బంధువులు, స్నేహితులు ప్రార్ధన వాతావరణములో చల్లగా ప్రశాంతంగా పరలోకం చేరింది. చివరగా చిన్నన్న ప్రార్ధిస్తూ వుండగనే కుమార్తెకు విమాన ప్రయాణంలో విమానం మెట్లు ఎక్కుతూ టాటా చెప్పినట్లుగా పై నుండి దూతలతో కలిసి టాటా చెప్పిన దృశ్యం కన్పించింది. నేను అమెరికాలో ఉన్న రోజుల్లో ఫిబ్రవరి 4వ తేదీ 2004లో అక్క నాకు దూరమైంది. నాకు దూరమైన అక్క కొరకు దుఃఖంతో గుండె బరువెక్కిన గుండెతో బాధతో ప్రభువు నాతో ఈ అనుభవాలన్నీ వెలికి తెచ్చి పరలోక ధ్యాసంతో నన్ను నా స్వకీయుల్ని నింపారు.

నిజక్రైస్తవ జీవితం ప్రసంగం అవసరం లేనిది ప్రార్ధించే చేతులకన్నా సాయపడే చేతులు మిన్న అని నిరూపించింది. గంటా వారి ఇంట గణనీయ రత్నమై కానుకొలను ఇంట జై గంట మ్రోగించింది. తన ఇష్టతతో బంధువైన మామయ్య ప్రభాకరుని భర్తగా చేపట్టి, అపురూప కళలలో బుద్ధి కుశలతగల డాలీ, (షీలా డాక్టరు) జానీ (అమెరికా ఇంజనీరు) బిడ్డలుగా పొందింది.

ఒక బాబు డానీ మెదడు ఎదగని స్థితిలో 35 సంవత్సరాలుగా తన

వాత్సల్యంలో అపూర్వ సేవలు చేసి. తనలాంటి తల్లిదండ్రుల బాధ అర్థం చేసుకొని ఎంతో ఖర్చుతో సేవాసదనం స్థాపించి విలువైన సేవలలో మధిర మదర్ తెరిసాగా బిరుదు పొందింది. నేడు ఆమె కుమార్తె డా॥ శీలా, ఆమె భర్త డా॥రామ్ (ఆమె భర్త అక్క మా ఆంటీ కమలమ్మ గారు డాలీని ఆదరిస్తు ఇంటి బాధ్యత చూస్తున్నారు.

అనురాగమాసంచే అపురూప వ్యక్తి అతిశయ మెరుగకె వనిత తోబుట్టువులను యిరువైపు బందువర్గాన్ని అదరాభిమానాలు పంచిన అనురాగమయి.

రుచికర భోజనాలు, బహుమతులు అందమైన చిరునవ్వులు లోతైన మా జీవితాలలో శూన్యాన్ని నింపింది.

అకుంటిత దీక్ష, పట్టుదల కార్యాచరణ విధినిర్వహణలో నేర్పు, ఓర్పు, ఉత్సాహం, హాస్యం, దైవభక్తి భక్తులను పేదవారికి ఎముకలేని చేయిగల వసంతమ్మగా పేరు ప్రఖ్యాతులార్జించింది.

అక్క తర్వాత నాల్గన సంతనాము శ్రీకరదత్త బాబు అన్నయ్య 4 సంవత్సరాల వయస్సు వరకు జీవించి ప్రభువు చెంత చేరాడు.

ఆ తర్వాత నేను, నా బాల్యం విద్య క్రైస్తవ సంస్థలే. బిషప్ అజరయ్యె హైస్కూలు, గుంటూరు ఎ.సి. కాలేజీ, బి.ఇడి. అన్నీ గుంటూరు. ఇంగ్లీషు లెక్చరరు గారైన సుందర రావు గారితో వివాహం. ఉద్యోగం లెక్కల టీచరు. విజయవాడ కాన్వెంటు. ప్రభువు దీవెన, బిడ్డలు ముగ్గురు, డేవిడ్ రవి కుమార్ ఇంజనీరు, భార్య కవిత ఇంజనీరు, కుమార్తె బ్యూలా డాక్టరు, భర్తగారు హేమంత్ డాక్టరు. చివరబ్బాయి సామ్యులు కిరణ్ డాక్టరుగా అమెరికాలో స్థిరపడ్డారు. అది ప్రభువు కృప. సోనాలి షీబా, ప్రణయ్ ఫిలిప్పు, సోహన్ సైమన్ మనుమ సంతతిలో వారి బోసి నవ్వులు చిలుక పలుకుల సందడిలో వృద్ధాప్యాన్ని అనుభవించేధన్యత నిచ్చారు. స్తుతించే భాగ్యాన్నిచ్చారు.

సోమరి మెదడు దయ్యాల కర్మాగారం. చురుకుగా వుండాలనేవారు

అమ్మ, నాన్న. కష్టాలు ఎదురు దెబ్బలు, హేళనలు, నిరాదరణ ఒంటరితనం అనే కళాశాలలో మా కుటుంబాలన్నీ అనుభవలనే కోర్సుతో పట్టభద్రుల య్యాము. ఏ పుస్తకాల్లో దొరకని జ్ఞానం దేవుడందించారు. ఒక భక్తుని జీవితంలో మాట నా కిష్టం. పెద్ద తొట్టి నిండా సబ్బు నీళ్ళు ఎన్నో బుడగలు అందు ఒకొక్క బుడగలో ఒక వాక్యం కన్పించేదట. నిత్యం వాక్యం మనముందుండాలి.

6వ నా సోదరి దైవకృపావరము అమాయకురాలు, ప్రేమకు పెన్నిధి.

అతి గొప్ప, ఓర్పు, నేర్పుగల చెల్లి భక్తికి మారుపేరు. ఇద్దరు బిడ్డలకు ఉన్నత విద్యనిచ్చి భక్తిగల కుటుంబాలకు చేర్చిన అభినందనీయురాలు.

దైవానుభవాలు, సాక్షాలు మాముచ్చట్లు. పరలోక ధ్యానం మా ఊపిరి. ప్రథమ కుమార్తె వాణి ఐఐటి ఇంజనీరు ఆస్ట్రేలియాలో నుండి వచ్చే క్రమమైన ఇ-మెయిల్స్ నాకు ప్రాణం. తల్లికి అండ దీప, ఎమ్.ఎ., వారి పాప కీర్తన. నా చెల్లి పుట్నీ భర్తగారైన సుందర రావు గారికి విధేయత చూపు భార్య.

ఆ తర్వాత సంతానం మా తమ్ముడు దేవానందబాబు. వాడికి పేరు పెట్టింది కీ॥శే॥ దానియేలు అయ్యగారు LEF స్థాపకుని మామగారైన దేవానందంగారు భక్తుడు వారి దీవెన ఫలితం అంతటి గొప్ప భక్తుడయ్యాడు.

నా రక్షణకు ప్రేరణ తమ్ముడు. డాక్టరు సీటు పొంది ఎస్.సి. సర్టిఫికేటు కావాలని అధికారులు కోరగా సీటు తిరస్కరించి ప్రభువును ఎరుగనని అనక దేవుని నామాన్ని ఘనపరచి గల్ఫ్ దేశాలలో ఇంగ్లీష్ లెక్చరరుగా స్థిరపడి దైవ ప్రేరణ మేరకు సతీ సమేతంగా దేవుని సేవకు అంకితమై గణనీయసేవ బైబిలు సొసైటీ అంతర్జాతీయ డైరక్టరుగా ఎన్నొ దేశాలు దర్శిస్తూ ప్రభువును ఘనపర్చుచున్నారు. భార్య రంజనీ బిడ్డలతో యిటీవల కుటుంబ సమేతంగా పాప బ్యూలా యింటి గృహప్రవేశం పిట్స్‌బర్గ్‌లో పాల్గొని వాక్యపరిచర్య చేసి తెలుగు సభలో పీటర్స్‌బర్గ్‌లో తన సేవను గూర్చి వివరించి అందరినీ ఆనందపర్చారు.

ప్రభువా, చర్చి గంట కంటె గట్టిగా మ్రోగే నీ గంటను ప్రయోగించు. ప్రజలు నీ గంటవిని గుడికి వచ్చి వాక్యం వినాలి.

నిజంగా అమ్మకోరినట్లు దేవుని కొరకు గంటా పుట్టినింటివారము చిరు గంటలుగా దేవునికి వాడబడాలనే కోరిక నెరవేర్చాలని మా తపన.

దేవుని నిరంతరం స్తుతిస్తే ఆయనకు సమీపంగా జీవించగలము. కాకపోతే ఆనందించలేము. ఇతరులు సరిగ్గా లేరని విమర్శిస్తాము. మన మెంత సరిగ్గా ఉన్నామో గ్రహించము. కారు నడపడానికి పెట్రోలు ఎంత అవసరమో విశ్వాసికి పరిశుద్ధాత్మ అంత అవసరము.

మన పక్షంగా దేవుడిని యుద్ధం చేయనిస్తే ప్రతి యుద్ధంలో గెలుపు దేవునిదే.

అనవసరపు మాటలు మాట్లాడ కుండా తుప్పు పట్టిన మోకాళ్ళ వంచి ప్రార్థిస్తే హృదయంలో విశ్వాసాన్ని చూచి పరిచర్యలో ఫలితాలనిస్తాడని మా కుటుంబములో సభ్యులు వివరంగా, సద్విమర్శ చేసుకోవడం, తిట్టు కుంటూ, హెచ్చరించుకుంటూ, ప్రేమించుకుంటూ ప్రభువులో ఆందరమూ సాగిపోతున్నాం.

ఎనిమిదవ సంతానం - నిర్మలా చెల్లి

నిర్మలమైన హృదయంలో చెరగని చిరునవ్వుతో 10 సంవత్సరాలు సాధారణ ఆరోగ్యంతో పాడుతూ తృళ్ళుతూ తిరిగే వయస్సులో ఫిట్స్ వ్యాధితో మంచంపట్టి 33 సంవత్సరాల వయస్సులో ప్రభువు పిలుపు అందుకుంది. 23 సుదీర్ఘ సంత్సరాలు, అమ్మ మరపురాని సేవ, దేవుని ప్రేమ అపరిమితమని బోధించేది.

నవరత్నాలలో ఆఖరి రత్నం సుశీల జోయాస్ తెల్లగా బొద్దుగా అమ్మనాన్న మేమందరమూ మురిసిపోయే బలంతో పుట్టి మా అందరికి ముద్దొచ్చేది.

యిప్పటికీ మా అందరిప్రేమ గారంగా చూసే చూపు ఆమెకు కావాలి.

భక్తిగల భర్తతో వివాహం, ఇద్దరి బిడ్డలకు తల్లిగా మంచి వ్యక్తిత్వంతో పెద్ద కోడలుగా సేమ్‌భల్లా యిల్లాలుగా ఆసక్తితో భక్తిలో జీవిస్తుంది. బిడ్డలతో ఒకరు (అమెరికా) ఒకరు (ఇంజనీరు) దేవుని దీవెనలందుకొంటున్నారు. ఆరతి, అపూర్వ అపూర్వ సోదరీమణులు.

సంఘ సేవలో, దైవ సేవలో నిపుణతలో బొంబాయిలో స్థిరపడింది.

మా కుటుంబాలన్నీ నేర్చుకున్న సత్యాలు దేవుని శక్తి నిలచి ఉండాలంటే నిత్యం ప్రార్థనాత్మ కల్గి ఉండాలి. ఉజ్జీమ బలము వేదిక కావలెను వేదనలో కన్నీటిలో చేసే ప్రార్థనే దేవుని వెంబడించే వారిలో క్రీస్తు వ్యవహార శైలి, దేవుని ఆజ్ఞలు నమ్మకంగా పాటించాలి.

## స్వకీయులతో నా బాల్య జీవితం రక్షణానుభవం

నేను ఒక అనామకురాల్ని, సాక్ష్యము వ్రాయగల ఔన్నత్యంలేదు కాని ప్రభువు నాకిచ్చిన రక్షణ గొప్పది. గొప్ప దేవుడు నాకున్నాడు. పరలోకంలో స్థానం నాకున్నదనే ఆ ఒక్క అధిక్యత నన్ను ఈ పుస్తక రచనకు ప్రభువు కృపనిచ్చింది. మాది మధ్య తరగతి కుటుంబం, గంపెడు సంతానము. గంటా జాన్, సంతోషమ్మ గార్లు మా అమ్మా నాన్నలకు నవరాత్నాలు బిడ్డలుగా మధ్య గతంగా, నేను 5వ సంతానము నా పై నలుగురు నా తర్వాత నలుగురు వీరందరి జీవితాలు చదవడం నేర్చుకున్నాను.

రక్షణానందంలో పరవశించే రోజుల్లో పుట్టానని కృప విజయా తెచ్చిన ఆనందలో గ్రేస్ విజయ అను నామకరణ చేసారు. విద్య, చదువు, వివాహం, బిడ్డలు, ముగ్గురు. సిజేరియన్ ఆపరేషన్లు, బాధను భావాలు బంధువుల ఆటుపోట్లు, సద్విమర్శలు రక్షణ ఉంది అనే పిచ్చి భ్రమ, అశాంతి నన్ను ఎప్పుడూ అసహనంలో నింపేవి.

ప్రతి సెలవులకు అమ్మా నాన్నను ఆశ్రయించేదాన్ని. మా తోబుట్టువులంతా చేరేవారు. అటలు పాటలు, పిండి వంటలు, రుచికరమైన కూరలతో అమ్మమమ్ములను ఉక్కిరి బిక్కిరి చేసేది. ఆధ్యాత్మిక హెచ్చరికలు పాటలు ప్రార్థనతో హోరెత్తిపోయేది. నాకు నచ్చిన భావాలు మా తమ్ముడు

దేవానందబాబు చిన్న వాడైన ఆత్మీయ గురువు. ఎన్నో పుస్తకాలు, ప్రసంగాలు సాక్షాలు నన్ను ఆవరించేవి. వాడి హెచ్చరికలు నాకు అమూల్య సంపద. లెక్చరర్ హోదాలో భర్తగారు, పెద్ద స్వంత యిల్లు, కారు, బలగం, ఎన్ని ఉన్నా సముద్రమంతా నీటిమయంగా ఉన్నా త్రాగే నీరు కరువైనట్లు తెలియని దిగులు ఒంటరితనం, ఏదో అనుభవం శాంతి కావాలనే తీరని తపన బాధించేది. పుస్తక పఠనం నా ప్రాణం. ఒక రోజు హోమర్ డంకన్ గారి 'ప్రార్థన, విజ్ఞాపన' అనే పుస్తకము చదవడం ప్రారంభించాను. ఆ ముందు రోజే మా తమ్ముడి హెచ్చరిక నన్ను ప్రభావితం చేసింది.

"అక్కా, నీలో సరియైన నిశ్చలమైన భక్తి లేదు. రక్షణ స్థిరత్వం లేదు. పర్సులో బైబిలు పెట్టుకుంటే చాలదు. అలవాటు ఉపవాసాలు కట్టిపెట్టు కన్నిటిలో నీ పాపక్షమాపణకై ప్రభువును ఆశ్రయించు. రక్షణలో స్థిరానుభవం పొంది సాక్షిగా ఉంటూ, నీ వెధవ ఏడ్పులు, చాడీలు, సణుగుడు ఆపేసి ఆనందంగా దేవుని సేవించు" అన్నాడు. నాకు యీ మాటలు యిప్పటికీ టేపురికార్డులాగా రివైండ్అయి వినిపిస్తూనే ఉంటాయి.

ఇక పుస్తకంలో సారాంశము నన్ను నిలదీసింది. "సోదరి, కష్టాలలో స్తుతించు. స్తుతిలో శక్తి ఉంది. యిప్పుడే పుస్తకం మూసివేసేయి. మోకరించు" నన్నేదో శక్తి ఆవరించి వెంటనే మోకరించి గుండె పగిలేలా దుఃఖావేశంతో ఎన్ని గంటలు ప్రార్థించానో నాకే తెలీదు. తెలియని మగత ఆవరించి దూతలగానాలు వినిపించాయి. నా చిన్న నాటి స్నేహితురాలు కొన్ని దశాబ్దాలు మంచం పట్టి ప్రభు మాటలో స్వస్థత చెంది సజీవ సాక్షి సాత్వీకం నా చేయి పట్టి దగ్గరగా తీసుకుంది. ఇదే రక్షణానుభవం అని భావించాను.

అమ్మనడిపింపుతో భక్తుల మాటల్లో రక్షణ అంటే సాక్షము చెప్పగలగాలి అని వినేదాన్ని. ఒక రోజు ఒక సంఘటనగా ఉండాలి. అందుకే మరలా ప్రార్థిస్తునే 24 గంటల తేడాతో మరొక దర్శనము. చిన్న నాటి సండే స్కూలు మిస్సమ్మ గారు కన్పించారు. చిన్న చీటీలు లాటరీకి పంచినట్లుగా యిచ్చారు. దానిలో వాగ్దానము అని వ్రాసి వుంది. వెంటనే

పాట అందుకున్నాను. నిజంగా మెళుకువచ్చింది. ఆపాట పాడుతూనే ఉన్నాను.

"వాగ్దానంబులన్నియునావే. ప్రతి వరుస వచనము అన్నీదైవ ప్రేమ దీవెనలో బైబీలు వాగ్దానమ్ములన్ని నావే". ఒక్క వాక్యం అడిగాను. వాగ్దానాలన్ని యిచ్చారు. రక్షణ ఆనందంలో తేలియాడాను. దైవ సేవకుడు బందరు గంటా ఏ బెల్ అన్నయ్యకు, తమ్ముడు దేవానంద్‌కు, సాత్వీకము ముగ్గురికీ ఉత్తరాలు వ్రాసాను. "ఆమెన్ పరలోకంలో తప్పక కలుద్దాము అక్కా" అన్నాడు తమ్ముడు. ఆ నాటి నుండి నేటి వరకు ఆయన కృప నన్ను విడవ లేదు. ఆయన నిబంధన తొలిగిపోలేదు.

ఆత్మీయాభివృద్ధికి ఎందరో ఆత్మీయ స్నేహాలు ఎన్నో జీవిత చరిత్రలు కొన్ని వేల పుస్తకాల పఠనంలో నన్ను నేను నిలబడే కృపనిచ్చారు. కథోలిక్ స్కూలులో 35 సం॥ల ఉద్యోగ జీవితంలో ఎందరో నన్ను ప్రభావితం చేసారు. ఎన్నో త్యాగమయుల అభ్యున్నత ఆశయాలు, ప్రసంగాలు వారి జీవితాలు అధికారుల గుర్తింపు తోటి వారి ఆప్యాయతలు గణనీయమైన గణిత సేవలు, అవార్డులు ఉత్తమ మరియు ఆదర్శ ఉపాధ్యాయ ప్రశంసలు, చప్పట్లు అనుభవాలనిచ్చారు. అన్నీ తీయని జ్ఞాపకాలున్నా అవి పరలోక వారసురాల్ని చేయవు. గత అనుభవాలు కాదు. నేడు నా స్థితి ఆత్మీయ పుష్పాలలో తాజాగా వుండాలి కదా! నేటీ ఆత్మీయ ఫలాలు కూడా తాజాగా ఉండాలి.

ఇంట్లో ఈగల మోత బయట పల్లికీల మోత. నా ఈ ప్రగతిని అభిమానించలేక ఇంటిలో, బంధు వర్గంలో అమానుషంగా బాధలు, విమర్శలు నన్ను విపరీతంగా కృంగదీసాయి. జీవితం నాది. నన్ను నేనే ధైర్యపర్చుకోవాలి. ప్రాణమా నాలో నీవు ఎందుకో కృంగియున్నావు. యెహువా యందే ఇంకను నిరీక్షణ వుంచుము నీవు. ఈతి బాధల్ కఠిన శ్రమలూ...అవమానములు కల్గిన వేళ యెహోవా యందే ఇంకనూ... నిరీక్షణ వుంచాలి. <u>**ఇంకనూ**</u> మాటనన్ను ధైర్యపరిచింది. నాకు అత్త మామలు, బావగారు, ఆడపడుచులు ముగ్గురు. వారి బాధ్యతలు, ప్రేమగా స్వీకరించాను. వారి ప్రేమ ఇప్పుడు అపారంగా అనుభవిస్తున్నాను. బావ

గార్కి అత్త మామలకు అంత్యక్రియలు మా ఆధ్వర్యాన మేమే చేసాము. ఆడపడుచులు భారతి, వర్జి, హేమ నన్ను తోబుట్టువు కంటే ప్రేమగా చూసే రీతిగా ప్రేమనందుకోగల్గాను. నాకు దుఃఖం కల్గించింది మా వర్జి నేను లేని సమయంలో ప్రభువు చెంత చేరడం. వారి బాబును అమెరికాలో దర్శించి ఆదరించాను.

మరొక ఆడపడుచు హేమ కుటుంబాన్ని అమెరికాలో దర్శించి దేవుని దయవలన మా భర్త కుటుంబీకుల్ని చూడగల్గాను.

శ్రమ పడని క్రైస్తవుడు శిక్షణ పొందలేడు. మనుష్యులపట్టు జాలరులు కావాలి పొలము నాట్లు తేడాలు కన్పిస్తాయి. పంట పచ్చిక పైరు వల్ల విభేదాల కనుమరుగైనట్లు రాకడ సమయంలో అన్ని రకాల విభేదాలు నుడి కలసి పంట కోయాలి.

వినయం కృతజ్ఞతగల వైఖరి కావాలి. ప్రతి చోట నీ సాక్షిగా ప్రభువా మేముండు నట్లు ఆత్మాభిషేకం మాకు మీకు అందరికీ కావాలని దేవుని ప్రార్థిస్తూ సెలవు.

# బాధలో ఆశావాద భావం ఆత్మీయ జీవనానికి శక్తి

థెస్సలొనీక 5:16

ప్రతి విషయమునందును కృతజ్ఞతా స్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసు క్రీస్తు నందు మీ విషయములో దేవుని చిత్తము.

మాత్యు హెన్రీ గారు 17వ శతాబ్ధము నాటి ఇంగ్లాండు దేశంలో పాస్టరుగారు. గొప్ప బైబీలు వివరణ కర్త. గొప్ప భక్తుడు. ఒక రోజు వారిని దొంగలు దోచుకున్నారు. ప్రతికల వారు ప్రశ్నించి వారి జవాబులు ప్రచురించారు.

1) మొదటిగా నేను నిజంగా కృతజ్ఞత కల్గి ఉండేది దేవునికి. ఎప్పుడు గతంలో నేను దొంగతనానికి గురి కాలేదు. దేవుడే రక్షించారు.

2) రెండవదిగా నా పర్సును మాత్రమే దొంగలు తీసికొన్నారు. నా ప్రాణం తీయలేదు.

3) మూడవదిగా నా దగ్గరున్నదంతా తీసికోగల్లారు. అయితే అది చాల తక్కువ సొమ్ము.

4) నాల్గవదిగా నేను దొంగిలింపబడ్డాను. కాని నేను దొంగను కాను. హెన్రీ గారిని దొంగలు బెదిరించి హీనపరిచి దోచుకున్న సంఘటనలో చెడును బాధను చూడక ఆ గొప్ప విశ్వాసి మంచినే చూడగల్గారు. హెన్రీ గారు నష్టాన్నికి బదులు లాభం పొందారు. అదే ఆత్మీయ ఆశీర్వాదమైన దేవుడిచ్చే ప్రశాంతత, నిబ్బరమైన మనస్సు ఆహ్వానించలేని, తట్టుకోలేని కలవరాన్ని కల్గించే సంఘటనలను అనేకము నిత్యము ఎదుర్కుంటూనే వుంటాము.

వివాహ బంధాల్లో ఘర్షణలు, విచ్చిన్న కుటుంబ స్థితి, ఉద్యోగరీత్యా అవాంఛనీయమైన ఇబ్బందులు తల్లిదండ్రులు కృంగిపోయే బిడ్డల అంగ వైకల్యము, బుద్ధి మాంద్యత లేదా మందమతిగల అజ్ఞానంగల బిడ్డల పెంపకాలు, చావు భయాలు, దీర్ఘకాల వ్యాధులు, విఫలమైన బంగారు కలలు,

నిందానేరంపై జైలుశిక్ష నెదుక్కుంటున్న స్థితి ఒంటరితనం, నేరభావన, వీటన్నింటిని ధైర్యంగా ఎదుర్కొని నిర్ణయాలు చేసుకోవడం చాల అవసరం.

అవగాహన, తెలివి తేటలు, జ్ఞానంలో తగిన పరిష్కారాన్ని ఎన్నుకోగల్గితే సవివరంగా ఆలోచించగల్గితే జీవితంలో ఎదుర్కునే కష్టాలన్నీ మనలను పైకి లేపుతాయి. దిగజారి కృంగే స్థితి ఏనాటికీ రాదు.

ఈ విశ్వాస యాత్రలో ఒక్కొక్క సోపానాన్ని నిదానంగా అధిరోహిస్తూ విజేతలుగా గమ్యాన్ని చేరుకోగలము. వారంలో చాల ప్రాముఖ్యమైన రోజులు రెండే. బాధలతో బలికాకుండా బందీలు కాకుండా చూచుకోవాలి. అదే, నిన్న, రేపు. నిన్న అనే భావనలో తప్పులు, పొరపాట్లు అవాంఛనీయ నిర్ణయాలతో నిండి వుంటుంది. మన స్వాధీనంలో లేని రీతిగా చేసిన పనులుగాని, పలికిన మాటగాని తిరిగి రప్పించడం అసాధ్యము. అది చెరిగి పోయింది. అందుబాటుకు దూరంగా తరిగిపోయింది పోనియ్యాలి.

ఒక ఊరిలో యిద్దరు మంచి స్నేహితులున్నారు. ఏదో ఒక వ్యక్తి గూర్చి ఒకామె చాల వదంతులు చేప్పేస్తూ చాల బిజీగా వుండిపోయింది. మొదటి వ్యక్తి కొంచెము బాధపడింది. మూడవ వ్యక్తిని గుర్చి మాట్లాడరాదని ఆమె భావన. మూడవ వ్యక్తి లేనప్పుడు చెడు ఆలోచించి మాట్లాడం, ఆధారం లేకుండా వదంతులు ప్రచారం చేసే గాసిప్, చెత్త వాగుడు అరికట్టడానికి ఒక ప్లాను తయారు చేసుకొని స్నేహితురాల్ని కోడి ఈకలు కొన్ని తెమ్మంది. అలాగే తర్వాత రోజు కోడి ఈకలతో రాగా, దారి పొడుగునా ఒక్కొక్క ఈక వదలిపెడ్తూ నీ ఇంటకి వెళ్ళు. రేపు వచ్చే సమయంలో నీవు వదిలిన ఈకల్ని సేకరించి నాకు తెచ్చివ్వాలి అంది. అదే మన మధ్య పందెం అంది.

రేపు రానే వచ్చింది. ఈకలు ఏవి? అని అడిగింది. అవి లేవు. ఎగిరిపోయి చెదిరిపోయాయి అంది. అయితే నీవు నాతో చెప్పిన వదంతులు ఇలాగే వ్యాపించిపోతాయి అవి మరలా చేతి కందనట్లే సరి చేసికోలేనంత దూరంగాపోతాయి. మన మాటల్లో చెడు కూడా అంతే వ్యర్ధంగా మాట్లాడి ఇతరుల పేరును చెడగొట్టడం గొప్ప పాపం. జరిగిన అనుభవాల్ని తిరిగి

తెచ్చుకోలేము అంది. మంచి పాఠాన్ని నిన్నటి గూర్చి నేర్చుకోగల్గానని దేవుని పశ్చాత్తాపం అడిగి ప్రభువు యిచ్చిన సమాధానాన్ని పొందింది.

రేపు, రేపటి గూర్చిన ఆతృతలు, చేయవలసిన బాధ్యతలతో కూడిన భారాలు, సాధ్యమయ్యే కష్టాలు, నిన్నటివలె రేపు కూడా మన స్వాధీనములో లేని సమయం. ఒక బూర (Balloon) వుందనుకోండి. గాలిలో ఎగుర వేసిన స్థితి. తెగిన గాలిపటం కనుచూపుకు దూరంగా పోయిన స్థితిగా నిన్న, రేపు వుంటుంది.

ఇక నిశ్చలంగా వుండేది రేపు, నిన్న కాదు, నేడే.

నేడు అనే సమయంలో ఎవరైనా సమస్యలను సమన్వయించగలరు. సవాళ్ళను ఎదుర్కోగలరు. సంశయాలను నివృత్తి చేసుకోగలరు. అందుకే అందుబాటులో వున్న నేడు ప్రాముఖ్యత గ్రహించి వాస్తవంలో సమర్ధవంతంగా గడిపేలా నిర్ణయించుకోవాలి. నీ జీవిత ప్రయాణాన్ని ఒక్కొక్క రోజు ఒక్క సారిగా గడపడం నేర్చుకోవాలి.

రేపటిని గూర్చి చింతించకుడి. ఏ నాటి కీడు ఆ నాటికి చాలు. ఆశావాదిగా వుండడానికి ఎన్నుకోండి లేదా నిర్ణయించుకోండి. జీవితం అనేక కఠిన జఠిల సమస్యల నిలయము. నీలో నీవే మాట్లాడుకుంటూ నిర్ణయాలు తీసుకోవాలి.

సకారాత్మక భావాలు నిలుపుకోవాలి. అంతా ఒక్కసారిగా చేయక పోయినా కొంచెముగా చేయి. అమెరికాలో బ్రక్‌లిని వంతెన నిర్మాణం 1883 సంవత్సరములో జాన్ రోబ్లింగ్ అనే గొప్ప పేరుగాంచిన ఇంజనీరు ఆధ్వర్యాన నిర్మింపబడినది. అది ప్రారంభించిన సమయంలో ఇతర ఇంజనీర్లు అది అసాధ్యమని తేల్చారు. తన స్వంత కుమారుడైన వాషింగ్‌టన్, రోబ్లింగ్‌తో కలసి ఆటంకాలు అధికమించే ప్రణాళికలు తయారు చేసుకొని బ్యాంకు ఋణాల ద్వారా అద్దె సామానులు, తగిన వ్యక్తుల సేకరణ, వీటి సహాయంలో అనుకున్న రీతిగా బ్రిడ్జి నిర్మాణానికి పూనుకోగల్గారు.

1869లో తండ్రి జాన్ మరణించారు. కుమారునిపై భారంపడింది.

జబ్బుపడ్డాడు. చేయి మాత్రమే ఊపగల్గాడు. భార్యకు చేతితో సైగలు చేసి పనులు పని వారికి పురమాయించేవాడు. డా, డిడ్, డిడ్, డా వంటి మోర్స్‌కోడుతో సమాచారం అందించేవాడు. ఎలాగో 1883లో బ్రిడ్జ్ పూర్తయింది. ఆటంకాలను అధికమించి గురి చూస్తూ పని చేసే నేర్పు, ఓర్పు దేవునివల్ల కల్గుతుంది.

నిరాశలో ఆశావాదంగా జీవించాలంటే దైవస్తుతితో ప్రతి రోజు ప్రారంభించాలి.

కీర్త 104:1 – నా దేవా నీవు అధిక ఘనతవహించినవాడవు.

కీర్త 51:15 – ప్రభువా, నా నోరు నీ స్తుతిని ప్రచురపరచునట్లు నా పెదవులు తెరువుము

కీర్త 47:1,2 – జయధ్వనులతో దేవుని గూర్చి ఆర్భాటము చేయుడి.

బైబిలులో చెప్పబడిన రీతి స్తుతిలో సిద్ధపడుతూ సాగిపోవాలి. దేవుని ఆత్మ మనలో వుంటే మనము వాడబారము. తాజాగా వుంటాము. అపనమ్మకము, నిరాశ, నీరసము, అసంతృప్తి, ఆందోళన, ఒత్తిడులు, ఆవేదనలు, నిత్యము మనలను వెంటాడుతునే వుంటాయి.

ఎఫెసి 6:13లో విధంగా సైతాన్ శక్తులను ఎదుర్కోడానికి సంసిద్ధంగా వుండాలి. అప్పుడే మనము ఎదుర్కోబోయే నిందలు, బాధలు, ఇరుకులు, గాయాలు వీటిలో నలిగిపోక క్రీస్తు యిచ్చే క్షమతో, ఆత్మను తాజాగా వుంచుకోగలము.

గలతి 5:22–ప్రేమ సంతోషము, సమాధానము లోపల నుండి కల్గే కృపలు దీర్ఘ శాంతము దయాళుత్వము మంచితనము బయటకు చూపే కృపలు. చివరి మూడు పై నుండి దేవుని కృపలు విశ్వాసం, సాత్వీకము, ఆశా విగ్రహము.

ఆత్మీయ జీవితంలో మనము తాజాగా వుండాలంటే అనుదినము ఆత్మ పరీక్ష చేసుకొని వాక్యానుసారంగా జీవించడానికి ప్రయత్నించాలి.

అలవాటుగా స్వాపేక్షలో అవసరాలకు చేసే ప్రార్ధనలు, స్తుతి, ఆరాధనలలో లోపంగా వుంటూ హడావుడితో బ్రతుకరాదు.

రోమా 10:17 - వినుట వలన విశ్వాసం కల్గుతుంది. వాక్యం చదివి, అనుభవంలోకి తెచ్చుకొని ఏకాంతంగా ప్రార్ధనలో ఆయన స్వరాన్ని వింటూ ఏమి జవాబు ఇస్తారో పట్టుదలతో మౌనంగా దేవుని చిత్తాన్ని గ్రహించడం ఉద్యోగాలు, భోజనాలకన్నా ప్రాముఖ్యం.

యెషయా 58:11 - నీవు నీరు కట్టిన తోటవలె ఎప్పుడూ ఉబుకుచుండు నీటి ఊటవలె వుండాలి.

యోహాను 7:37 - జీవజల నీటి బుగ్గగా వుండాలి. నిత్యము పారుతూ వుండాలి.

ఆత్మఫలాలు తాజాగా, పరిశుద్ధాత్మ అభిషేక అనుభవాలు తాజాగా నిత్య జీవితంలో తాజా కూరలు, పిండి వంటలు తాజాగానే కోరుకుంటాము, భుజిస్తాము.

అట్లే ఆత్మీయ అనుభవాలు నిత్య నూతనంగా వుండాలి. తాజాగా నీ సమయాన్ని ప్రతి దినము సమర్పణ చేయాలి. హృదయ తరంగంలో నుండి సంపూర్ణ ప్రార్ధన సమర్పించాలి. నీ జీవితం, నీ భవిష్యత్తు, నీ కలలు, నీ భావాలు, మనసా, వాచా అర్పణ కావాలి. అప్పుడే రూపాంతర అనుభవంలో దైవిక శక్తి అనుభవమవుతుంది.

## పెద్దలను గౌరవించడం ద్వారా కృతజ్ఞత - అభినందన అర్ధవంతం కాగలదు

*క్రైస్తవం భద్రపరుచుకోగల విలువైనదైతే అది ఇతరులతో పంచుకోవడం ఐశ్వర్యం.*

ఎఫిసి 4:2 - ప్రేమతో ఒకరినొకరు సహించుచూ దేవుని పిలుపుకు తగినట్లుగా దీర్ఘ శాంతముతో, సంపూర్ణ వినయతతో, సాత్వీకముతో నడుచుకోవాలి.

రవి ఒక ప్రముఖ పాఠశాలలో విద్యార్థి. అతని ఉపాధ్యాయని అన్న మరియ గారు క్రమశిక్షణ, ఆప్యాయతకు పుట్టిల్లుగా ఎందరినో ఉన్నతులుగా తీర్చిదిద్దిన మహా మనిషి.

గతంలో ఒక రోజు ఆమె విద్యార్థులను ఒక మనవి అడిగింది. "వచ్చే శనివారం, తెల్లవారే సమయంలో ఢిల్లీ ప్రయాణం చేయాలి నన్ను స్టేషనుకు తీసుకొని వెళ్ళగలరా? రవి వెనక ముందు ఆలోచించే సమయం తీసుకొనక నేనున్నాను మేడం అన్నాడు.".

ఇంటికి వచ్చి విషయం చెప్పాడు. తల్లి విజయ గొంతు చించుకొని గోల పెట్టింది. తగుదునమ్మా అని మాట ఇచ్చావు. నాన్న గారు వారంలో 70 గంటలు గొడ్డు చాకిరి చేసే వ్యక్తి విశ్రాంతి కావాలి ఎలా సాధ్యం? అని తల్లి నిరుత్సాహపరిచింది. అంతలో తండ్రి ప్రసన్న గారు ప్రసన్నంగా జవాబిచ్చారు. నేను సహాయ పడతాను. నీవేమి చింతించవద్దు అని రవికి అభయమిచ్చారు.

ఉత్సాహంగా శనివారం తండ్రి కొడుకులు అన్నమరియ గారిని స్టేషనుకు తీసుకొని వెళ్ళారు. ప్రసన్నగారు మరియ మేడమ్‌గారిని పలుకరిస్తూ ఎందాకా ప్రయాణం? టికెట్టు తీసుకున్నారా అని అడిగారు మౌనంగా లేదని తల వూపడం చూచి మీరు డబ్బు ఇస్తే టికెట్టు తెచ్చిపెట్టగలనండి అన్నారు. "ప్రసన్న గారు దేవుడే టికెట్టు కొని పెట్టగలరు. నా దగ్గర డబ్బు లేదండి" జవాబు పలికింది. ఆశ్చర్యపడుట ప్రసన్నగారి వంతయింది. చేసేదిలేక "మంచిది మేడం మీకు శుభం కలగాలి దేవుడే మీకు కొని పెట్టాలి?"

అని మౌనం వహించారు.

ఇంతలో రవి నోరు తెరచి "నాన్న గారండి నాదగ్గర ఒక రూపాయి ఉన్నది నీకన్నా దురదృష్టవంతులకు నీ వీపు చూపించవద్దు అని మీరే అన్నారుకదా" అన్నాడు.

ప్రసన్నగారు కారు నడపడానికి స్టీరింగు వద్దకు చేరారు. ఇంజను శబ్దం భీభత్సంగా ఉంది ఏదో ఆలోచనలో మునిగిపోతూ హఠాత్తుగా కారు దిగి పరుగున వెళ్ళి మేరీ మేడం కొరకు ఢిల్లీ వరకు ఒక టికెట్టు కొని ఆమె చేతిలో పెట్టి "మీరు దేవుని గూర్చి, టికెట్టు గూర్చిన అంచనా చాల సరియైనది ప్రయాణ శుభాకాంక్షలు, క్షేమముగా వెళ్ళిరండి" అని ప్రసన్న గారు ఆప్యాయంగా వీడ్కోలు తెలిపారు.

"నా నిండు కృతజ్ఞత ప్రసన్నగారు మీరు ఎంత మంచి వారో, మీ అబ్బాయి రవి కూడా అంత మంచివాడు. మీరు చూపిన దయగల కార్యం విలువైనది. దేవుడే ప్రతిఫలం మీకు ఇస్తారు సుమా" అని అభినందించి, తీయని ప్రేమపూర్వక నిండు కృతజ్ఞతలతో కూడిన చిరుమందహాసం ప్రదర్శించింది.

వెంటనే రవి నాన్న గారు గొప్ప విషయాన్ని అప్పుడే కనుగొనినంత సంతోషముతో బాబు రవి, మేరీమేడం ఒక అందమైన సత్యాన్ని వెలికి తెచ్చి చూపించారు. ఆమె భావం సరైనదే. దేవుడు నీవంటి మంచి కుమారుడిని నాకు బహుమతిగా ఇచ్చారు అన్నారు. మేరీగారి ప్రయోగాత్మక విశ్వాసం ఒక తండ్రికి మంచి కుమారుని, ఒక కుమారునికి మంచి తండ్రిని నిత్యము ఈ సత్యాన్ని గుర్తుంచుకునే విధముగా దేవుడే యిట్టి గ్రహింపు మేడం గారి ద్వారా బయలు పరిచిన విధానాన్ని బట్టి దేవునికి కృతజ్ఞత చెల్లించారు.

కొన్ని సార్లు దేవుడు మన సమస్య అనే పర్వతాన్ని తొలగించగలడు అని నమ్మినట్లే నటిస్తాము కాని అవసరాలు గ్రహించి ఆదుకొనే హస్తం కాస్త మరుగైతే అల్పవిశ్వాసులమయిపోతాము. తెలియని భవిష్యత్తు కొరకు

మనము సర్వమెరిగిన దేవుని నమ్మడానికి సాహసించాలి. క్రీస్తు ప్రేమ ఇంత వరకు ప్రదర్శించడానికి అవకాశాలన్ని ఉపయోగించడం నేర్చుకోవాలి. విశ్వాసం అంటే దేవుడు చెప్పింది చేస్తాడు అని నమ్మటము. మేరీ మేడం గొప్ప విశ్వాసం జార్జిముల్లరుగారు అనాథలను పెంచే అనుభవాన్ని గుర్తుకు తెస్తుంది.

ప్రసన్న గారు తన బిడ్డ రవిలో బాల్యం నుండి పెద్దల యెడల గౌరవం, సహాయం చేయాలన్న మంచి మనసు, అవసరంలో వెన్ను చూపరాదు అనే సత్యాన్ని తండ్రికి సున్నితంగా తెలిపి గొప్ప కార్యాన్ని చేయడానికి ప్రేరేపించాడు. ప్రతిఫలంతో మేరి మేడం కళ్ళలో కృతజ్ఞత అభినందనలు కనిపించాయి. మంచి బిడ్డగా రవిని దేవుని బహుమానంగా గుర్తించి, కృతజ్ఞత భావంతో దేవున్ని స్తుతించాడు తండ్రి. కృతజ్ఞతా సద్భావాన్ని పెంపొందిచుకోవడం అత్యవసరము అది శక్తిగలది. మరెన్నో బహుళ ఆశీర్వాదాలకు నిలయం మన కృతజ్ఞతను మనస్సు విప్పి చెప్పగలగాలి.

1) ప్రతి ఆశీర్వాదాన్ని ఒక్కొక్కటి లెక్కించడం నేర్చుకోవాలి. ఇతరులను అభినందిస్తే మరెన్నొ ఆశీర్వాదాలు బదులిస్తుంది. నీ జీవితాన్ని చూసే విధము, నీ పరిసరాల్లో ఉన్న మనుషులను చూచే తీరు, నీవు సాధించిన విజయాలు ఇవన్నీ గుర్తింపుగా వ్రాసుకోవాలి. ఫ్రెడ్‌డీల్ అనే వ్యక్తి 90 సంవత్సరములు జీవించారట, 38,850 అంశాలు కృతజ్ఞత తెలిపేవిగా ప్రతి రోజు వ్రాసేవారట. కొన్ని అనుభవాలను సంఘటనలుగా గ్రహిస్తాముగాని ఆశీర్వాదాలుగా తలంచము.

కీర్తనలు 34:1-2 - నేనెల్లపుడు యెహోవాను సన్నుతించెదను, నిత్యము ఆయన కీర్తి నానోట ఉండును

కీర్తనలు 103:2 - ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము

2) కృతజ్ఞతా భావాన్ని తెలియజేయాలి. ఎన్నో పరిశోధనలలో తేలిన ఫలితము కృతజ్ఞతా పూర్ణులు పరమానంద భరితులుగా ఆరోగ్యంతో తృప్తితో జీవిస్తారు. కృతజ్ఞతా భావాన్ని సాధారణంగా వెలిబుచ్చుటకు

బిడియపడతాము కాని చిన్నగా కరచాలనము చేయడం అక్కున చేర్చుకోవడం, దగ్గరవారికి ముద్దుతో ముచ్చటగా ప్రేమను వ్యక్తం చేయడం, భుజము తట్టి అభినందన తెలపడం, ముఖ్యంగా ఇంటి వారికి, మేలు చేసిన వారికి, సన్నిహితులకు, స్నేహితులకు, బంధువులకు తెలియజేయడం శ్రేయస్కరము.

విలియం స్టిజ్జరి అనే ప్రముఖ వ్యక్తి వారి చిన్న నాటి జ్ఞాపకాలను వ్రాస్తు నరాల బలహీనతతో ఒక స్నేహితుని సలహా మేరకు తనకు మేలు చేసిన వ్యక్తులను జ్ఞాపకం చేసుకొని కృతజ్ఞత తెలియచేసి వారికి ఆనందింపచేస్తే అది వారికే మేలు చేస్తుందన్నారు. గతంలో పాఠశాల ఉపాద్యాయిని, ఆయన వ్రాసిన వ్యాసాన్ని అభినందించిన జ్ఞాపకంలో ఆమెకు ఎన్నో సంవత్సరాల తరువాత కార్డు పంపి అభినందించాడట. ప్రతిగా ఆమె కన్నీటితో ఉక్కిరిబిక్కిరయిపోయి నా హృదయాన్ని రంజిప చేసిన మొదటి వ్యక్తివి నీవే. నా మరణ పర్యంతము నీవు నాపై చూపిన ప్రేమా కృతజ్ఞత గుర్తించుకో గలనందట యిలా ఐదు వందల ఉత్తరాలు వ్రాయడంతో అత్యానందంగా జవాబులు పొంది శేషజీవితం ఉల్లాసంగా గడిపారట.

మరోకామె సరుకులమ్మే వ్యక్తికి, ఉత్తరాలు అందించే తపాలా వ్యక్తికి, మందులమ్మే వ్యక్తికి కృతజ్ఞతా కార్డులు పంపేదట. ప్రభు ప్రేమను కనపరిచే బైబీలు వాక్యాలు వ్రాసేదంట.

ఫిలిప్పీ 4:6 – ప్రతి విషయములోను ప్రార్ధనా విజ్ఞాపనము చేత కృతజ్ఞతా పూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయండి.

3) కృతజ్ఞతా భావం స్వస్తతనిస్తుంది. చిన్న చిన్న ఉపకారాలకు కృతజ్ఞత చూపడం ద్వారా ఆనందభరితులుగా, విజేతలుగా మిగులుతారు. ప్రతి దినం ఆశీర్వదింపబడినదే కృతజ్ఞతను విరజిమ్మే జీవితం లేకుండా దేవునికి నీ కృతజ్ఞతను మాటలతో తెలియజేయలేవు. దేవునిపట్ల కృతజ్ఞతగల జీవితమే ఫలభరిత జీవనం.

# రుచిగల మంచి మాటలో మాధుర్యం

సామెతలు 25.11 – సమయోచితముగా పలుక బడిన మాట చిత్రమైన వెండి పళ్ళెములో నుంచబడిన బంగారు పళ్ళ వంటిది.

సామెతలు 15.23 – సరిగా ప్రత్యుత్తరమిచ్చిన వానికి దాని వలన సంతోషము పుట్టును

సమయోచితమైన మాట ఎంత మనోహరము! నిజ క్రైస్తవుడు గుడిలో వున్నా, ఇంట్లో వున్నా, పనిలో వున్నా, ఎక్కడున్నప్పటికి తన సంభాషణ స్వాధీనంలో వుంచుతాడు. వేగిరపాటుతో కూడిన మాటను, పరుష వాక్కును, సొల్లు కబుర్లు అరికట్టడం నేర్చుకుంటాడు. క్రీస్తును గూర్చి మాట్లాడడానికి యిష్టపడతాడు. ఎప్పుడూ సంసిద్ధంగా సాక్షమివ్వడానికి త్వరపడతాడు.

దేవుని మాటకు శక్తి వుంది. నోటి వాక్కు ద్వారా సర్వాన్ని సృష్టించిన దేవుని బిడ్డల వాక్కుకు కూడా శక్తి వుంది. క్రీస్తు కొరకు ధైర్యంగా సువార్తను ప్రకటించడానికి అవకాశములు తోడైతే, దేవుడిచ్చిన సదుపాయాలు, తలాంతులలో విలువైన గమ్యం చేరడానికి మనపట్ల దేవుని చిత్తం నెరవేరడానికి మనలను మనము దేవుని చేతులలోని అప్పగించుకోవడమే. ఆ నిత్య జీవానికి పరలోక వారసులుగా, భళా నమ్మకమైన మంచిదాసుడా అని ప్రశంస అందుకొనే సుదినం కొరకు కొంత ప్రయత్నం, ప్రయాస, క్రైస్తవునికి అవసరం.

ఒకనాడు కాథరిన్ అనే ప్రసిద్ధ గాయకురాలు ప్రపంచంలో నలుమూలలలో తన సంగీత కచేరీ కార్యక్రమాలకై సంచరిస్తూ, తన కుటుంబ సభ్యులతో సెల్ ఫోన్‌లో మాట్లాడుకుంటుంది. ఆ సమయంలో బోరున వర్షం పడుతుంది. దూర ప్రాంతంలో వున్న భర్త, తన చిన్నారి పసి బాబు ఆ రోజే తప్పటడుగులు వేసిన వైనం భార్యతో ముచ్చటిస్తుంటే కాథరీన్ బస్సు కోసం కనిపెడూతూ, చేయవలసిన పనులు బేరీజు వేస్తూ, తన కచేరీ ముగించి స్వస్థలం చేరాలనే తపనతో నిల్చుంది.

ఆమెతో పని చేస్తున నోబుల్ కూడా ఆ బస్సు కనిపెట్టే సమయంలో

సమీపంగా నిల్చాడు. సెల్ ఫోన్‌లో కాథరీన్ మాటల ధ్యాసలో వున్నప్పటికి అలసటతో నిల్చిన నోబుల్‌ను ఆప్యాయంగా చిరు నవ్వుతో పలుకరిస్తూ శుభోదయం, క్షేమమా అంది. కాథరిన్ పలికింది ఒక్క మాట. అయితే నేమి? నీ చిరు నవ్వుకైనా నిండు కృతజ్ఞత అని ఆశ్చర్యముగా చూస్తూ నోబుల్ అన్నాడు.

"నీవు కూడా నావలె కుటుంబ సభ్యులకు దూరంగా రావలసి వచ్చింది. అనేక ఒత్తిడులకు గురై, అసహనంగా, నిరాశతో ఉంటూ కూడా నన్ను గమనించి ఆప్యాయంగా పలుకరించి ఉల్లాస పర్చావు".

నిజమే క్రైస్తవునిగా ప్రతి నవ్వు, ప్రతి మాట, ప్రతి క్రియ మరొకరికి స్ఫూర్తినిస్తూ, ధైర్యపరుస్తూ, అభినందిస్తూ వుంటే ఎంత ధన్యత!

యెహోవా 3:18 – చిన్న పిల్లలారా, మాటలతోనూ, నాలుకతోనూ, క్రియతోనూ, సత్యముతోను ప్రేమింతము.

కాథరిన్‌ను గొప్ప కళాకారణిగా తీర్చిదిద్దిన ఘనత యిద్దరు గాయకులిది. వీరి గొప్ప ప్రావీణ్యత అంతర్జాతీయంగా విస్తరించింది. బాల్యంలో వీరిద్దరి నుండి నేర్చుకొని గమనించిన ముఖ్య విషయాలు ఆమె సంపాదించిన కీర్తి, అనేకులకు గానంలో మెళుకువలందించే కార్యక్రమంలో తరుచుగా ప్రస్తావించేది. కాథరీన్‌కు పాఠాలు నేర్పిన వారిలో ఒకరు తనను ప్రోత్సహించేవారు. మరొకరు నిరుత్సాహ పర్చేవారు. ఒకరు ఆమె శక్తి సామర్ధ్యత ప్రశంసిస్తూ "నీ రిధం, క్రమం అమోఘము. యింకా మెరుగ్గా ప్రయత్నించగలవా? అంటూ, నేను నీ కళ్ళల్లో ఒక గొప్ప కళాకారినికాగలవన్న అభిలాషను చూస్తున్నాను". ఆమె ఇచ్చిన స్ఫూర్తితో నేను అదే ఆశతో ప్రగతి సాధించే ప్రయత్నంలో గెలుపుకు ఒక్కొక్క మెట్టు పైకెక్కాను. అదే అనుభవాన్ని ఎందరికో తెలిపాను.

ఎఫెసి 4:29 – వినువారికి మేలు కలుగునట్లు అవసరమును బట్టి క్షేమాభి వృద్ధికరమైన అనుకూల వచనమే పలుకుడిగాని దుర్భాష యేదైనను మీ నోటరానియకుడి

ఒక క్రైస్తవునిగా ఇతరులకు సంప్రదించే మన మాటలు సకారాత్మక భావాన్ని, ఆశాభావాన్ని సూచిస్తూ, అర్ధవంతమైన జీవిత సౌధాన్ని నిర్మాణాత్మకంగా నిర్మించువారికి చేయూత నివ్వాలిగాని నిరుత్సాహంతో అడ్డుపడరాదు. కొన్ని ప్రోత్సాహకరమైన మాటలు కొందరిని విలువైన నిర్ణయాలు తీసుకొని జీవితాన్ని సరిచేసుకొనుచూ జీవితానికి పునాదులు వేస్తాయి.

కొన్ని అభినందనతో కూడిన ప్రసంశలు:

1) "మా అబ్బాయి నిన్ను పెండ్లి చేసికుంటున్నందుకు నేను చాల పరమానందం పొందాను". ఇట్టి మాట ఒక తల్లికి మంచి కోడలిగా మిగులుతుంది. కొడుకు ఆనందపడే అవకాశం. అత్తగారు మంచి వారు అనే ప్రశంస మిగుల్తుంది.

2) "ఒక మాటలో చెప్పాలంటే మా అమ్మ అపురూపమైన ప్రేమ స్వరూపి". ఒక విలువైన తల్లికి గుర్తింపు వృద్ధాప్యంలో గొప్ప ఆదరణ.

3) "నీ సృజనాత్మక శక్తి ఈ బైబుల్ తరగతికి ఉజ్జీవాన్ని తెచ్చి పెట్టింది సుమా!". ఒక మంచి సంఘ సేవికగా నిల్పుతుంది.

4) "నీవు మా బృందంలో కలిసి వుండడము మా కెంతో గర్వకారణంగా వుంది". ఈ అభినందనల వల్ల ఒక మంచి జతపనిగా వారితో సుఖ జీవనం మిగులుతుంది.

మంచి అవగాహనతో జ్ఞానము గలిగి నోరు తెరిస్తే సామెతలు 31 అధ్యాయములోగల ప్రశంసలన్నీ అనుభవంలోకి తెచ్చుకోవచ్చు. ఆదర్శమైన జీవితాన్ని గడపవచ్చు.

క్రీస్తు ప్రేమను ఇతరులకు ప్రదర్శించడానికి అవకాశాలన్నిటినీ ఉపయోగించుకునే వీలు నీ నోట మంచి మాట వుండాలి.

19వ శతాబ్ధంలో కథలు వ్రాయాలన్న ఆకాంక్షతో ఓ పన్నెండు సంవత్సరాల బాలుడుండేవాడు. పేదరికంలో బహు హీనమైన పనులు

చేయవలసి వచ్చేది. చిన్న కథలు వ్రాసేవాడు. ఒక పత్రికా సంపాదకుడు ఆ బాలుడు పంపిన కథ ప్రచురించాడు. డబ్బు పంపలేదు గాని ఒక చిన్న ప్రశంసా పత్రాన్ని పంపాడు. "చాల అందంగా వ్రాసావు. నీ శైలి నాకు నచ్చింది. మంచి గొప్ప రచయిత తప్పక కాగలవు. మరి కొన్ని వ్యాసాలు పంపగలవా? నేను డబ్బు చెల్లించే స్థితిలో లేను. నీ విలువ గుర్తించగలను". ఆ గొప్ప మాట ఒక గొప్ప ప్రపంచ ప్రఖ్యాతిగడించిన 'ఆలివర్ ట్విస్ట్', 'ఒక క్రిస్మస్ కారల్', 'టేల్ ఆఫ్ టు సిటీస్' రచయిత అయిన 'చార్లెస్ డికెన్స్'ను లోకానికి అందజేసింది.

1) ప్రశంసలో అభినందించే విలువైన మాట: "ఎంత గొప్పగా నైటింగేలుగా పాడావు సుమా".

2) సహకారంతో కూడిన మాట: "నీ కష్టాలలో నీతో ఎల్లప్పుడూ తోడుంటాను. నీ కన్నీరు తుడిచే హస్తం నాకుందని మార్చిపోకు నేస్తం".

3) కృతజ్ఞతతో కూడిన మాట: "అవసరంలో నీ విచ్చిన ధైర్యం, నీ విచ్చిన ఆర్థిక సహాయం నన్ను తిరిగి బ్రతికించింది. కృంగిన నన్ను లేవనెత్తావు. నీకు నా కృతజ్ఞత".

అన్నింటికన్న మిన్నగా దేవుడు మనలను ప్రేమిస్తూ అభిమానిస్తూ పలికే మాట

యిర్మియా 29:11 – "నేను మిమ్మును గూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును. రాబోవు కాలమందు మీకు నిరీక్షణ కలుగునట్లుగా అది సమాధానకరమైన ఉద్దేశముంటెగాని హాని కరమైనవికావు. ఇదే యెహోవా వాక్కు".

మత్తయి 5:48 – "దేవుడు పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా నుండవలెను".

పరిపూర్ణంగా ఎదగాలంటే రక్షణానుభవాన్ని క్రీస్తు రక్తంతో కడుగబడి క్రీస్తును అంగీకరించుట ద్వారా పొందాలి. సందేహపడరాదు.

జీవితంలో దేవుని ఆజ్ఞలు నెరవేర్చుటలో సంతృప్తి, సమాధానం వెంటవస్తాయి. కన్నులు వెలుగుతో నింపబడాలి. పై నున్న వాటి మీదనేగాని, భూ సంబంధమైన వాటి మీద మనస్సు పెట్టకుడి. మీ మనో నేత్రములు వెలిగింపబడినవో లేదో గమనించండి. మాట ఇచ్చి నెరవేర్చుట కూడా ప్రాముఖ్యము. మీ మాటలో అప నమ్మకముండరాదు. స్వచ్ఛంగా ఔనంటే ఔను, కాదంటే కాదన్నట్లు నిఖచ్చిగా ఉండాలి. మాటలో యదార్ధత శ్రేష్ఠత వుండాలి. జాగ్రత్తగా మాట్లాడాలి. పరలోకపు తండ్రి మన మాటలన్ని పరలోకంలో నమోదు చేస్తాడు. మాటలో మాధుర్యం వుంచుకో.

# పదవీ విరమణ - ఆత్మీయ ఫలాల పంట

1 కొరింధి 13 అద్యాయము ప్రేమ ప్రేమ సహించును. అపకారాన్ని మనస్సులో ఉంచుకోదు త్వరగా క్షమిస్తుంది. అన్నింటిని తాళుకుంటుంది.

ఎన్ని ధనధాన్యాలున్నా ఎంత ప్రగతి సాధించినా ప్రేమ లేనివాడనైన వట్టివాడను. ఇదే క్రీస్తు కల్వరిలో చూపిన ప్రేమ.

ఒకరినొకరు ప్రేమించడంనే ప్రబోధం విలువైనది. పదవీ విరమణ విసుగు కల్గించేదనే భావం. ఒంటరితనము, నిరాదరణ అనే భ్రమ. కాని అది దేవుడిచ్చిన గొప్ప సమయం. జీవితాన్ని ఆస్వాదించే తరుణం.

జో గారి పదవీ విరమణ సన్మాస సభ కడు గంభీరంగా, ఘనంగా అభినందనలు, పొగడ్తలు, పూల దండలు, చప్పట్లు, గణనీయ సేవల గుర్తింపు, ప్రసంగాలు మాములే. ఆ తర్వాత తుఫాను తర్వాత ప్రశాంతత లాగ, విరామం రోజు గడపడం ఎలా? భవిష్యత్తు అగమ్యగోచరంగా తోచని స్థితి ఎదుర్కోవడం తప్పదు.

దేవుడు మన అవయవాలలో ప్రతి దానిని తన చిత్త ప్రకారము ఉంచారు యెహోషువా 1:8 ధైర్యంగా ఉండాలి నిబ్బరంగా ఉండాలి. నీ దేవుడైన యెహోవా తోడుగా ఉంటారు. సంవత్సరాది నుండి అంతము వరకు యెహోవా కనుదృష్టి మనపై ఉంది. గర్భంలో పుట్టింది మొదలు ముదిమ వచ్చు వరకు ఎత్తుకొను దేవుడే మన దేవుడు. మన జీవితాన్ని ఎంతకాలము జీవించాము అని కాదు, ఎలా జీవించామో తెలిసికోవాలి. ఎందరికి ఉపకారులుగా ఉన్నాము? దేవుడు మనకిచ్చిన సమయాన్ని, విలువైన బిడ్డల్ని స్నేహితుల్ని, బంధుజనాన్ని ఉద్యోగంలో సహచరులను, అధికారులను అందరి ప్రేమను ఎందుకిచ్చారు? వారిలో అందరూనాలో, మనలో క్రీస్తును చూడగల్గిన ఆత్మనింపుదల కావాలని పాడగలము కాని జీవిస్తున్నామా? ఒక రోజు ఉదయాన్నే అనుదినద్యానాన్ని చదివాడు. డోడోలు, టర్కీల ఉనికి నిజప్రకృతి జీవుల్లో దేవుని హస్తం నన్ను చాలా, ఆశ్చర్యపరిచి ఆలోచింపజేసింది డోడోలు ప్రత్యేక దీవుల్లో నివసిస్తాయి పనికి

మాలిన బుద్ధి హీనమైన మూర్ఖుని, ఈ పక్షి పేరుతో పిలిచే వారు. "ఒరే గాడిదా" అన్నట్లు బూడిద రంగులో 50 పౌన్లు బరువుతో బొద్దుగా మెలికలు తిరిగిన ఈ కలతో హాస్యాస్పదమైన చిన్న పిలకతో తమాషాగా ఉంటుంది 3 లేక 4 మోడైన రెక్కలుంటాయి. వంపు తిరిగిన ముక్కు పొడుగు కాళ్ళు బరువైన పాదాలు గలది. మనష్యులు వేటకై వచ్చి, రక్షణ లేని వీటిని తుడిచిపెట్టే వరకు హిందూ మనహాసముద్రము మూడు దీవుల్లో మరుగున జీవించేవి. వండితే గట్టిపడే మాంసాన్ని గలది. ఇవి చీదర పక్షులు.

1977 సం॥లో కల్వాలియా వృక్షము ప్రాధాన్యత అవగాహనలో ఈ పక్షి చాల ప్రముఖ పాత్ర వహించినట్లు పరిశోధనలలో తేలింది.

ఈ చెట్టు విత్తనము పైపొట్టు దళసరిగా ఉండేది. ఈ విత్తనాలు ఈ డోడో పక్షుల జీర్ణకోశాల్లో నలిగి బయటకు వస్తే గాని మొలకెత్తేవికావు. ఈ దీవిలోని చెట్లన్నీ చనిపోయి శేషించిన 13 చెట్లు నశించి పోకముందే టర్కీ కోళ్ళను దిగుమతి చేస్తున్నారు.

ఈ సృష్టి మర్మం మనకేమి బోధిస్తుందంటే ప్రతి ఒక్కరము ఒక ప్రత్యేక ఉపయోగానికి, దేవుని మహిమ పర్చడానికి దేవుని నిత్యత్వంలో గడపడానికి సృష్టించబడ్డాము. ఆయన కుమ్మరి తన చిత్త స్వరూపంలోకి మలుస్తాడు.

సాధారణంగా మనుష్యుల దృష్టిలో సామాన్యులు దేవుని దృష్టిలో అసమాన్యులు. జీవితంలో ప్రాముఖ్య భాగం చాలా అనాలోచనలలో గడిపేసి పదవీ విరమణ కాలంలో గతాన్ని భవిష్యత్తును, దేవుని గూర్చి ఆలోచించే అవకాశాలను చూడడం చాలా మందిలో పరిపాటి. డోడోలు కల్యారియాకు అవసరం వృద్దాప్యంలో మనిషికి దేవుని వాక్యం ఇంకా అవసరము.

జోగారి భార్య నిర్మల ఆమె భర్తతో అనుభవాల్ని వింతగా క్రమపరచింది. అది నిజంగా సందేశమే. పదవీ విరమణ కాలంలో జో స్నేహితుడు

"నీ విరామ కాలం ఎలా చేయ్యాలని నిర్ణయిచావు? అని అడిగితే,

జవాబుగా శూన్యంలోకి చూస్తూ విసుగ్గా అశాంతితో మౌనందాల్చాడు. నిర్మల మాత్రం భారంలో నిట్టూర్చింది.”

1 కొరింధి 13:6

ప్రేమ అన్నింటిని ఓర్చును నిర్మలకు ఓర్పుకావాలి. గతంలో జో కష్టించి పని చేసిన వ్యక్తి ప్రస్తుతం జీవితం చాలా శూన్యం అది బాధిస్తుంది. నిర్మల ఒక రచయిత్రి గొప్ప ప్రసంగిని. తరుచుగా ఆమె వేర్వేరు ప్రాంతాలలో చాలా ఒత్తిడిగల పనులు, బాధ్యతలు నిర్వహించాలి. ఉదయం 8-00 గం।। మొదలు సాయంత్రం 6-00 గంటల వరకు జో ఒంటరి తనం ఎవరు భర్తీ చేయగలరు? నిర్మల భర్తకు కనీసం టీ స్వయంగా చేయలేదు. ఏ వస్తువు ఎక్కడుందో తెలీదు. గతంలో పదవీ విరమణ కాలంలో ఏఏ ప్రాంతాలు చూడాలి? ఏఏ స్నేహితులను దర్శించాలి అని ఆలోచించాముగానీ, ప్రతి రోజు ప్రతి గంట, ప్రతి నిమిషాన్ని ఎలాగడపాలో ఆలోచించలేదు. నిర్మలకు కాస్త కోపం వచ్చింది.

1 కొరింధి 13:5

ప్రేమ త్వరగా కోపపడదు నిర్మల కాస్త స్థిమితపడింది. భర్తకు సహకరించి అతని విరామము ఆనందంగా ఉంచాలని “పార్టీ ఎప్పుడిస్తావు జో? నీ అలవాట్లకు కూడా వీడ్కోలు యివ్వాలి సుమా” అని నిర్మల ప్రశాంతంగా చెప్పింది.

1 కొరింధి 13:4

ప్రేమ మత్సర పడదు నిర్మలకు భర్తపై చిరాకు తగ్గింది. జో కూడ నిర్మల కూడా తోడుగా ఉండి, వంట యింట్లో పాత్రలు శుభ్రం చేసారు. యింటి సామానుల స్థానాలు తెలియని జో అన్ని వస్తువుల స్థానాలు తారుమారుగా అమర్చాడు. నిర్మలకు మరలా ఆవేశం వచ్చింది.

1 కొరింధి 13:5

ప్రేమ అమర్యాదగా నడువదు, స్వప్రయోజనం విచారించదు. జో

ఒంటరిగా ఆలోచిస్తున్నాడు. దేనిపై ఏకాగ్రత లేదు. భర్తను గమనించింది నిర్మల, భార్యను ప్రసన్నం చేసుకొనే ప్రయత్నము కావాలి.

1 కొరింధి 5:4

ప్రేమ ఢంబముగా ప్రవర్తించదు. ఇక నిర్మల తలుపు మూసి రచన చేసుకోవాలని కూర్చుంది. డబా, డబా తలుపు శబ్దంతో నిర్మల నిలబడింది. "ఏంచేస్తున్నావు నిర్మలా? నాకేమి తోచడం లేదు" అన్నాడు జో. యుద్ధమూ, శాంతి అనే వ్యాసాన్ని వ్రాస్తున్నాను. ఆటంకం చేసే వారిని చూస్తే చెడ్డ చిరాకు నాకు అంటూ కోపంగా చూచింది.

1 కొరింధి 5:4

ప్రేమ దయ చూపించును దీర్ఘ కాలము సహించును, నిర్మలకు బైబీలు వాక్యం మనసులో పనిచేస్తుంది. దీనంగా కుక్క పిల్లలా తలవంచుకొని నిల్చిన భర్తను చూచింది. ఏదో నేరభావన ప్రేమ స్వప్రయోజనమును విచారించుకొనదు.

నిర్మల బాగా ఆలోచించింది. ఏదోరీతిగా జో, నిర్మల, కలసుకొని నిర్ణయాలు చేసుకోవాలి. వారి మొదటి ప్రేమ ఆప్యాయత మనస్సులో మెదిలింది. దగ్గరగా చేరి జో చేతిని ఆప్యాయంగా స్పర్శించింది. జో కళ్ళలో కాంతి. కొంత కాలం గడిచింది. వృద్ధాప్యంలో ప్రేమానుభవాల్లో శాంతి కరమైన జలాల వద్ద నడుస్తున్న అనుభూతి పచ్చిక గల చోట్ల పరుండే అవసరం వస్తుంది. పసితనంలో పిల్లలను స్కూల్లో వదిలిపెట్టారనే వారి ఏడ్పుల గోల వదిలిపెట్టలేక అసహాయత గుర్తుకువచ్చింది.

జో పసిపిల్లాడిలా "ఆకలిగా ఉంది నిర్మలా" అన్నాడు. "ఏదో గడ్డి తినలేవూ? లేదా తయరు చేసుకో" అంది. నాకు చేతకాదు, అయినా, నీవు నీ చేతితో వండిపెడితేనే నాకు రుచిగా ఉంటుంది నిర్మలా" అన్నాడు జో.

ఒక విధంగా ఆ ప్రశంస నిర్మలకు ఆనందంగా తోచింది. ఆ ఆనందంలో మరోకొన్ని వంటకాలు జో కిష్టమయినవి ఓర్పుతో తయారు చేసింది.

1 కొరింధి 13:7

ప్రేమ అన్నిటిని తాళుకొనును లేదా కప్పును.

నిర్మల భర్త బలహీనతలను ఉపేక్షిస్తూ తనపని మీద బయటకు బయలు దేరేసరికి జో "మళ్ళీ ప్రయాణమా?" అని ప్రశ్నించాడు. "నీకిష్టం లేకపోతే ఇంట్లో ఉండి టివిలో స్త్రీల ప్రత్యేక కార్యక్రమాల తీరు చూస్తూ ఉంటాను. నీవు ఏదో పని చేసుకోవాలని చెప్పావు. నీ పని చూచుకో జో" అంది నిర్మల.

1 కొరింధి 13:7

ప్రేమ అన్నింటిని నమ్మును. నిర్మల మనస్సు జో పని చేస్తే బాగుండునని నమ్మింది. మాట ఇచ్చాడుగాని నిలబెట్టుకోలేదు. నిర్మల దేవుని సన్నిధిలో మౌనంగా జో కొరకు ప్రార్ధించింది.

అద్భుతమైన మార్పు. ఆ సాయంకాలము భోజనము తయారీలో కూరగాయలు అందంగా తరిగాడు. బ్రెడ్ కూడా చాకచక్యముగా చాకుతో ముక్కలు కోసాడు. వార్తల సమయంలో నిర్మలకు దగ్గరగా జరిగి ఆప్యాయంగా భుజము పై చేయి వేసి "నిర్మలా అలసిపోయావా? నీకేమయినా సహాయం చేయగలిగానా" అన్నాడు జో.

1 కొరింధి 5:8

ప్రేమ నిరర్ధకము కాదు. ప్రేమ శాశ్వత కాలముండును.

గతంలో నిర్మల ఇంటి విషయాల్లో ఎంత జాగ్రత్తగా మెళుకువలు తెలిసికొని ప్రతి వస్తువు పై తగ్గింపు రేట్లు ద్వారా ఆదా, కూపన్లుతో చవగ్గా కొనుగోలు ఆహార పదార్థాలు జాగ్రత్తగా అమర్చుకోవడం. ఇవన్నీ ఒక్కసారిగా గుర్తుకు తెచ్చుకొని భార్య పై ఎంతో ప్రేమాభిమానాలు ఉప్పొంగాయి.

1 కొరింధి 13:3

ఆస్తి అంతా యిచ్చినా, శరీరము అప్పగించినా, ప్రేమలేనిచో

వృద్ధుడను. అపకారము లేదా అకారణ నష్టాలు మనస్సులో వుంచుకోరాదు, స్వల్ప చిరాకులను మనస్సులో వుంచుకొనరాదని జో, నిర్మల అనుకున్నారు.

సరిగ్గా రెండు నెలలు గడిచాయి. ఉదయాన్నే నిర్మల లేచేసరికి జో అల్పాహారం తయారు చేసి ట్రేలో వుంచి అందించాడు. ప్రేమ దయ చూపించును. అదే మాట గతంలో నిర్మలకు జో బహుమతిగా యిచ్చిన ఉత్తరాల పెట్టె పై వ్రాసిన మాట. ఇద్దరూ నవ్వుకున్నారు.

నిర్మల వంటగది చేరే సరికి గుప్పున సువాసన. తయారు చేయబడిన కప్పు కేకులు, నిర్మల ఆశ్చర్య పడింది.

"నిర్మలా, నీవు లేనప్పుడే నీ స్నేహితురాలు విజయ తనపార్టీకి కప్పు కేకులు తయారు చేసికొని తెమ్మంది. పుస్తకంలో చూచి ఎలా తయారు చేయాలో తెలుసుకొని, అవసరం గనుక చేసి పెట్టాను. తప్పా?"

నిర్మల హృదయం ఆనందంతో ఉప్పొంగింది. సరిగ్గా ఇదే మార్పు కోసం దేవుడిని ప్రార్థించింది. మృదువుగా చేతిని తీసుకొని ఆప్యాయంగా నొక్కింది. జో కూడా ఆనందంతో ఉక్కిరిబిక్కిరయ్యాడు. ఎంత ఆస్తి ఉన్నా, సంతానమున్నా, బలగమున్నా, ప్రేమ గొప్ప ఆస్తి. విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ వీటిలో శ్రేష్ఠమైనది. ప్రేమ, సత్యము నందు ఆనందిస్తుంది. పదవీ విరమణ దేవుడిచ్చిన ప్రేమ వరం.

# వృద్ధాప్యము ఒక ప్రత్యేక ఆశీర్వాదము - అనుభవించటం ఒక కళ

యెషయా 46:3 - గర్భమున పుట్టినది మొదలుకొని నా చేత భరింపబడినవారలారా, తల్లి ఒడిలో కూర్చుండినది మొదలుకొని నేను చంకన పెట్టుకొనిన వారలారా, ముదిమి వచ్చు వరకు నిన్ను ఎత్తుకొనువాడను నేనే. తల వెంట్రుకలు నెరియు వరకు నిన్ను ఎత్తు కొనువాడను నేనే.

వృద్ధాప్యం వచ్చాక ఆలోచించక, ముందుగనె చిరు ప్రాయం నుండి సంవత్సరాలు పెరిగే కొలది చిన్న ప్రార్ధన భవిష్యత్తు కొరకు చేయడం చాల అవసరము. వయస్సులో వున్న రోజుల్లో, శక్తివంతులై సంతోషంగా తుళ్ళుతూ వుంటాము. తీరిగ్గా ఆలోచించే సమయాలు తక్కువ. అయితే వృద్ధాప్యంలో ప్రతి ఒక్కరికి బోలెడు తీరిక. అది సద్గుణ సంపన్నుల్ని చేస్తూ, నిలకడగా ప్రశాంతంగా ఆత్మీయంగా గొప్ప అనుభవాల తేనెతుట్టు నిధిలాగా అనేక పుష్పాల అనుభవాల నుండి సేకరించిన తేనె వంటి తీయని జ్ఞాపకాల వల్ల వివేకులవుతాము.

యవ్వనంలో ఎన్నో కలలుంటాయి. అల్లరితో కూడిన ఆనందాలు, లోక భ్రమలు, విలాసాలు. వీటిని అధికమించి యౌవనంలో దేవుని కాడిమోసే అచంచల విశ్వాసం మంచి కుటుంబంలో పెంపకాన్నిబట్టి, చక్కని సంఘారాధన, సండే స్కూలు, బైబీలు స్టడీ, వి.బి.ఎస్. వంటి దైవ కార్యక్రమాలు ఒక మంచి క్రైస్తవునిగా నిలబెడతాయి. అదే జీవితంలో వృద్ధాప్యం కొరకైన ప్రార్ధన ఫలించి, ఎందరికో ఆశీర్వాదకరంగా జీవించి మంచి జ్ఞాపాకాన్ని ఈ జీవితంలో మిగిల్చి చిరస్మరణీయులై పరలోకంలో గొప్ప బహుమానాన్ని అందుకోగలరు.

ఉద్యోగ భారాలు, వివాహ వ్యవస్థలో పర్వతానుభవాలు, లోయాను భవాలు, బంధువుల ఆటుపోటూ మాటలు, కొన్ని సార్లు చప్పట్ల హోరులో అభినందనలను, అవార్డులు, కొన్ని సార్లు దుప్పట్లు కప్పుకొనే లోయానుభవాలు. మన నైజ స్వభావాల ప్రభావంలో మాట పట్టింపులు, పంతాలు, పట్టుదలలు, బిడ్డల పెంపకంలో ఒత్తిడులు, ఆర్ధిక క్షోభలు,

కుటుంబీకుల, వృద్ధ తల్లిదండ్రుల, అత్తమామల అనారోగ్యాలు, అవాంఛనీయిమైన బాధ పూర్వ సంఘటనల జ్ఞాపకాలు ఇలా జీవితం సాగిస్తూ వుండేసరికి పదవీ విరమణ, గతం జ్ఞాపకాలు, దూరమైన వ్యక్తులను గూర్చి ఆలోచన పరంపర, వృద్ధాప్యంలో ఆర్థిక అస్వతంత్రత కొందరిని బాధిస్తుంది. క్రమబద్ధంగా పనులు చేసుకోలేని అసహాయత, ఇతరులపై ఆధారపడాలనే ఆత్మాభిమానం. ఒంటరితనం, అనారోగ్యం యివన్నిటిని అధికమించే ప్రశ్నలకు జవాబు దేవునితో సన్నిహితంగా వాక్యాభ్యాసంతో ప్రార్ధనలో దేవుని భక్తుల సహవాసంలో ఒక్కొక్క రోజు ఒకే సారిగా గడపడం ఉత్తమము. నిజంగా వృద్ధాప్యంలో వుండే విరామము అదొక దైవ దీవెన. అది అందుకొని జీవితంలో రుచులను ఆస్వాదించడం ఒక ప్రత్యేక కళ. దేవునితో రోజూ నడుస్తూ, మాట్లాడుతూ వాక్యాన్ని ధ్యానిస్తూ, నెమరవేస్తూ గడిపేస్తే విరామంగా ఆలోచిస్తే చెవులు గలవాడు వింటాడు. ఆత్మీయ నేత్రాలు తెరిస్తే అందాల్ని చూస్తారు.

1) పక్షుల కిలకిలరావాలు మధురంగా వుంటాయి.
2) పిల్ల తెమ్మెరలు మధురంగా వీస్తాయి.
3) సూర్యుడు ముందు కంటే ఇప్పుడు సముజ్వలంగా ప్రకాశిస్తాడు.
4) ప్రతి వ్యక్తి నవ్వులో స్పర్మలో దేవుని హస్తాన్ని అనుభవిస్తూ వింతైన అనుభూతి పొంద గలరు. బాహ్య పురుషుడు క్షీణించినా ఆంతర్యంలో ఆత్మకు బలంగా పోషణనిస్తూ ఐహిక విచారాలకతీతంగా జీవించే కళ, దేవుని వరం. అది పొందాలి.

సుజానమ్మ గారు ఎనబై ఏడేళ్ళ వృద్ధురాలు. అయితేనేమి, తెల్లని జుట్టు, అందమైన పిన్నుతో ముడిపెట్టి, వయస్సు వల్ల కాస్త వంగి మెల్లగా నడిచినా ఆమె ఉత్సాహంతో పడుచుదనం ఉట్టిపడేలా జీవిస్తుంది. నలగని వస్త్రధారణ, ముఖానికి మెరుగులు దిద్దుకొని, శుచిగా, అందంగా, ఆనందంగా కనిపించే అపురూప స్త్రీ. ఆమె కళ్ళల్లోకి తేరి చూస్తే, ఆమె కళ్ళు మెరుస్తూ, ప్రశ్నార్థకంగా వుంటాయి. ఎదుటివారి నుండి వారి బాగోగులు, ఇష్టాలు, అభిరుచులు తెలుసుకోవాలనే ఆపేక్ష స్పష్టంగా కన్పిస్తుంది. ఎందుకని ఈ వృద్ధ స్త్రీకంత ప్రత్యేకత? పదునైదుగురు మనుమ సంతతికి మామ్మగా, నానమ్మగా, ప్రతి ఒక్కరిపట్ల ప్రత్యేక శ్రద్ధ, ప్రేమ కల్గి వుండడమే. ఏ

ఒక్కరైనా ఆమెను దర్శించడానికి, ముచ్చటించడానికి ఇష్టపడితే అర్ధ రాత్రి వరకు అపురూపమైన బాతాఖానీతో సమయం ఇట్టే గడిచిపోయేది. రెండు తరాల వ్యక్తుల పై ఆమె చూపే ఆప్యాయత ఆదరణ అసాధారణమైనది.

ప్రతి ఒక్కరి ఆలోచనా వైఖరిలో ఆమె నిఘా వేసే వుంటుంది. వారి ఆలోచనా సరళి, అభిరుచులు, అలవాట్లు, వారి కలలు వారు ఎదుర్కొనే సవాళ్ళు అన్ని తెలుసుకొని అవసరమైతే ప్రభువు పాదాల వద్ద విజ్ఞాపన చేయాలనే ఆకాంక్ష. ప్రతి ఒక్కరి ప్రత్యేకత దేవుని అపురూప బహుమతిగా స్తుతిస్తూ ప్రార్ధిస్తూ మంచి రోల్‌మోడల్‌గా జీవించే ఆమె అందరికీ ఇష్టం. తన మనమరాలు రోజీతో అహ! నీ కనుబొమలు తీర్చిదిద్దిన తీరు చాలా ముచ్చటగా వుంది. ముద్దొస్తున్నావు అని దగ్గరగా తీసుకొని చిన్ని చిన్ని ప్రశంసలతో సలక్షణమైన ప్రత్యేకత సున్నితంగా గమనించే తీరు ప్రశంశనీయం. మరొక మనుమ సంతతి యిలా చెప్పింది. "నానమ్మతో నేనేదైనా నిర్భయంగా చెప్పుకోగలను. ఆమె తగిన సలహానిస్తుంది. నా కోసం ప్రార్ధిస్తుందని నాకు తెలుసు. నాకు అత్యవసరమైన ప్రార్ధనావసరతలో ఆమె నా పై చేతులుంచి నన్ను హత్తుకొని నా మనస్సులో భావాలకు అనుగుణంగా ప్రార్ధిస్తుంది. ప్రతి వ్యక్తి కోసం పేరు పేరున కొన్ని గంటలు ఏకాంత ప్రార్ధనలో గడిపే అలవాటుంది.

కొందరికి అమ్మమ్మలు, నానమ్మలు లేకపోవచ్చు. కొందరికి దూరంగా నివసించే పరిస్థితులు కావచ్చు. కొందరు బిడ్డలు లేకుండా వృద్ధులుగా వుండవచ్చు. కొందరు పెండ్లి లేని వృద్ధులు కావచ్చు. ఐతే వయస్సును బట్టి అందరూ అమ్మమ్మ, నానమ్మలే. స్వంత బిడ్డలు లేనివారు ఇంటి ప్రక్కవారి బిడ్డలను, సంఘంలోని బిడ్డలను చేరదీస్తూ విడవడని బంధాలుపెంచుకొనే వృద్ధులెందరో వుంటారు. వారి జ్ఞానావగాహనలో సలహాలు ప్రోత్సాహాలు అందుకొనే వారు కూడా వుంటారు. అన్ని బంధాలు ఆశావాదంగా, సకారాత్మకంగా మార్గ దర్శకమవుతాయి. తరాలు అంతరాలకు మధ్య వ్యక్తులుగా భావాలు ఇరు పక్షాల వారికి నచ్చజెప్పి అంద జేసేవారుగా వుంటారు. కలిసి వుంటే కలదు సుఖం అనే భావాల్ని కల్గి దానికై తాపత్రయ పడతారు. పసి బిడ్డలకు పెద్ద వారి పట్ల గౌరవమర్యాదలు పెంపొందిం చాలంటే బిడ్డల తల్లిదండ్రులు

సదభిప్రాయము ప్రాముఖ్యము.

ఒక తల్లి యిలా చెప్పింది "చిన్న తల్లీ, మీ తాతగారు చాల బాధ్యతగల వ్యక్తి. అదేకాదు చాల నమ్మదగిన వ్యక్తిత్వంగల గొప్ప మనస్సు. వారంటే నాకెంతో గౌరవం. నాన్నమ్మకు హాస్యము పాలెక్కువ. నన్ను తెగ నవ్విస్తుంది. వారితో ప్రేమగా మెలగాలి. వారినెప్పుడూ ఆనందంగా వుంచాలి సుమా". మంచి భావాలు ఆనందంతో ఆహ్లాదంగా సాగే ధనాత్మక భావాలు పసి హృదయాల్లో నాటితే, వారి పూరేకు పెదాలలో ఉచ్చరించే ఆప్యాయతతో నిండిన ప్రేమ పల్కులు వృద్ధుల హృదయాలకు పన్నీటి జల్లులే. పసి హృదయాలు దున్నిన మాగాణి పొలాలు. నీరుకట్టి సాగు చేసి ఆధ్యాత్మిక తలంపులతో కూడిన ప్రేమభావాలను మొలకెత్తే అవకాశమిస్తే, అందలము అందుకునే గొప్ప వృక్షాల వంటి మహోన్నత వ్యక్తులై ఎందరికో చల్లని నీడ నిచ్చే రీతిగా కీర్తి విస్తరింపజేస్తారు. పసి బిడ్డలకు దేవుని కథలు, పాటలు వారి ప్రశ్నలకు జవాబులు వారి కిష్టమైన రీతిగా తెల్పడం ఒక కళ.

నాలుగు సంవత్సరాల వయస్సుగల చిన్నారి సోనాలికి దావీదు కీర్తన 23 అధ్యాయము నేర్పాలని యెహోవా నా కాపరి, నాకు లేమి కలుగదు అని చెప్పగానే, కాపరి అంటే ఏమిటి? అంది. నడిపించే వాడు. అని జవాబిస్తే యెహోవా నా డ్రైవరు. నా కేమీ కలుగదు. కాపరి బదులు స్వంత మాట అదే అర్థం. లేమి మాట అర్థం కాలేదు ఏమికాదు. ఆ ముచ్చటైన మాటల్లో అర్థముంది. అమెరికాలో రోడ్డు మ్యాప్ చూస్తూ ఎన్నో అన్య ప్రాంతాలకు సునాయాసంగా ప్రయాణిస్తారు. వారి కేమి కాదు. గొప్ప కాపరి మన దేవుడు. పెద్ద వారు కొందరు అసహనంగా సమస్యలు కల్పించే వారుగా వుంటారు. అప్పుడు పిన్నలు మనస్సు విప్పి పెద్దవారికి నిర్మొహమాటంగా తెలియజెప్పాలి. శారా అత్తగారు కోపిష్టి. తెగ విసిగిస్తుంది. ఐనా తన పిల్లలతో ఎలా చెప్పిందంటే నానమ్మ కాస్త విసిగించినా ఆమె మీకు నానమ్మ. మీరు తప్పక ప్రేమించాలి. ప్రేమిస్తూనే ఉండాలి. అదెలాగో మనమంతా ప్రయత్నిద్దాం. చాల తెలివితో సమర్థించుకొని శారా, అత్త గారి చాదస్తానికి తేలిగ్గా నవ్వేస్తూ, ఆ అపస్మృతిని ఎదుర్కొని ఘర్షణరానీయక, కఠిన భావాలు వెలితీయక గలతి 5:22లో ఆత్మ ఫలాలను సమృద్ధిగా అందించగల్గింది. క్రియాత్మకంగా ఆచరణలో మంచిని పెంచే

మృదు స్వభావి శారా. అత్త గారిని అవగాహనతో ప్రేమిస్తూ అవకాశాలు దొరికినప్పుడు ఆమెను ప్రశంసిస్తూ ఆప్యాయత వ్యక్తం చేయాలి కూడా అని ఆమెకు బాగా తెలుసు.

కొన్ని సార్లు బిడ్డల పెంపకాన్ని, వృద్ధాప్యంలో వున్న పెద్ద వారిని వదలి ఉద్యోగ ధర్మాలలో తెగ హడావిడిపడుతూ తక్కువ సమయం బిడ్డలతో పెద్దలతో గడిపే వారు వారి జీవితాశయాలలో ప్రధానంగా మనస్కరించేది ఏదో గ్రహించాలి. దేవుని గూర్చిన ఆలోచనలుగా ఉంటే ఆ ఇంటికి క్రీస్తు అధిపతి. లేదా అశాంతి, గొడవల నిలయము. పెద్దలకు వారికంటూ స్వంత సమయము, విరామము తప్పక కావాలి. గతంలో జీవిస్తూ మనస్సు విప్పి మాట్లాడే వారు వారికి కావాలి. కొంత సమయం పెద్దలకిష్టమైన భోజనం, ఆత్మీయ, శారీరక ఆకలి తీర్చే అవకాశాలు గమనించి వారిని సంతృప్తిపరచాలి. పెద్దలకు పండగలు, పుట్టిన రోజు కార్యక్రమాల్లో కృతజ్ఞతాభావనతో కార్డులు పంపడం, బహుమతులందిండం నేర్పాలి. వారు పెద్దయినప్పుడు మర్చిపోరు. వృద్ధాప్యంలో పసి బిడ్డలతో క్రియాత్మకమైన చిన్న చిన్న సహాయాలు, సలహాలు అందిస్తూ సమయాన్ని సద్వినియోగం చేయాలి. గత అనుభవాలల్లో మెళుకువలన్నీ రెండు తరాల వారితో సంప్రదించి వారిని ఉత్తేజవంతులుగా సమర్ధమైన భావి పౌరులుగా తీర్చిదిద్దాలి. యుక్త వయస్సు వారి జీవిత సరళి గమనిస్తూ పెద్ద వారు సక్రమ పద్ధతిలో వారిని తీర్చిదిద్దాలి. వారు పరద్యానంలో వుండే సమయాల్లో కర్తవ్యాన్ని బోధిస్తూ హెచ్చరిస్తూ వారి స్నేహితులతో సంప్రదింపులు, ఫోన్లు, చదివే పుస్తకాలు, యిష్టమైన ఆటలు దేవునిపట్ల భక్తి భావాలు ప్రతి అంశంలోను ఒక భాగంగా వారిలో ఒకరిగా కలసిపోతూ ప్రేమ భావంలో మెలగాలి. అది ప్రత్యేక కళ. అపురూపమైన దేవుడిచ్చిన సమయము వృద్ధాప్యం.

వృద్ధాప్యంలో యేసును మంచి స్నేహితుడుగా భావించాలి. కాపరితో పరిచయంగా ఉంటూ, నిశ్చయతతో నిబ్బరంగా జీవించాలి. ఆశావాదంతో జీవించాలి స్థిరమైన సిద్ధ పాటైన మనస్సు కల్గి వుండాలి. ఆదరణనిచ్చే దేవుడు మనకున్నాడని, నమ్మదగిన దేవుడు మన దేవుడని ఓర్పుతో జీవితాన్ని కొనసాగించాలని కొన్ని సమయాల్లో యితరులను సంతోష పెట్టడానికి

త్యాగాలు చేయాలని, లోకమిచ్చే శాంతి కాదు గొప్ప శాంతిని దేవుడే యిస్తారని శక్తివంతమైన విశ్వాస వీరులుగా ప్రతి వ్యక్తి వుండాలని క్రీస్తు ప్రేమలో ఈ లోకంలో అవతరించి మంచి సుమాత్రిక నిచ్చి జీవించి సిలువ మరణంలో కార్చిన రక్తధారలలో రక్షణ, మోక్షభాగ్యం దాగి వున్నాయని నమ్మాలని మంచి మాటల పొందికలో తెలియజేసే కృపను వృద్ధాప్యం అందిస్తుంది. దేవుడిచ్చే నూతన హృదయం, నూతన స్వభావం, నూతన జీవం, నూతన క్రియలు, నూతన బలం యివన్నీ అన్ని వయస్సుల వారికి ఉచితం.

ఏకాంత ప్రార్ధన, రహస్య ప్రార్ధన, ఏకీభవించి చేసే ప్రార్ధన, కుటుంబ ప్రార్ధన, సంఘ ప్రార్ధన, మనస్సులో ప్రార్ధన, కన్నీటి ప్రార్ధన, బహిరంగ ప్రార్ధనలు వీటి ప్రాముఖ్యత రెండు తరాల వారికి నేర్పాలి.

వృద్ధాప్యంలో వేదనతో, కన్నీటితో, ఉపవాసంతో, అత్యాశక్తితో, హృదయం కుమ్మరించి, ఏక మనస్సుతో పోరాడుతూ, విసుగక, తగ్గింపుతో చేయు ప్రార్ధనలు వారి బ్రతుకులో చేతలు పెదవులతో తమకు కావలసిన వారి పేర్లు ఒక్కొక్కటి ఉచ్చరిస్తూ ప్రార్ధించే ప్రార్ధన జీవితాలు రెండు తరాల వారికి అపూర్వ వరం. ఆశీర్వాదాలనిచ్చేది ప్రార్ధించే పెద్దల ప్రార్ధనే.

యోవేలు 2:25 పురుగులు తిని వేసిన పంటను మీకిస్తాను అనే అర్ధము గతంలో తెలసి తెలియని పొరపాట్ల వలన అనాలోచనతో ఎదుర్కొన్న కష్టాలు, నష్టాలు, దేవునితో సంప్రదింపు లోపం దేవుని చిత్తాన్ని గ్రహించలేని ఆశక్తత, ఎదుర్కొన్న పర్యవసానం, ఈ అనుభవ పాఠాలు రెండు తరాలకు సలహాలిచ్చే వృద్ధాప్యం విలువైన సమయం. బిడ్డలు సరియైన రీతిన ఆదరించకపోయినా ప్రేమించడంలో లోపాల్ని పెద్ద మనస్సుతో క్షమించాలి.

1 కొరింథి 15:58 మీ ప్రయాస స్వంత వారిపట్ల వ్యర్ధంగా కన్పించినా ప్రభువు నందు వ్యర్ధం కాదని స్థిరంగా వుంటూ దేవుని కార్యాభివృద్ధిలో ఆసక్తిగా వుండాలి.

క్రీస్తు నందు మీ విశ్వాసం దేవుని వాక్యం మీ స్మృతుల్ని నింపి మీ హృదయాన్ని పాలించి చదవరులపాదాల్ని నిత్యత్వంలోకి నడిపించాలి.

# ఒంటరితనమా? నివారణ సాధ్యమే

యెహోషువా 1:8–నిబ్బరముగలిగి ధైర్యముగానుండుము. దిగులుపడకుము. జడియకుము. నీవు నడుచు మార్గమంతటిలో నీ దేవుడైన యెహువా నీకు తోడైయుండును.

కీర్తనలు 91:15–అతడు నాకు మొఱ్ఱ పెట్టగా నేనతనికి ఉత్తర మిచ్చెదను. శ్రమలో నేనతనికి తోడై యుండెదను. గుండె నిండా క్రీస్తు వుంటే కన్నీరే ముత్యాలు.

రాణి జీవితంలో కన్నీరు ముత్యాలుగా మార్చుకోగల్గింది. రాణి, కిరణ్‌లది ప్రేమ వివాహము. వివాహ జీవితం మూడు పువ్వులు, ఆరు కాయలుగా మొదటి సంవత్సరం ఆహ్లాదకరంగా సాగింది. వీరి సుఖ జీవనంలో అకస్మాత్తుగా తుఫాన్లు చెలరేగాయి. కిరణ్‌కి ఉద్యోగము విదేశాల్లో దొరకడం, పసి పిల్లలతో రాణి బాధ్యతలతో నలిగిపోయింది. రాణి, తన ఒంటరి పోరాటంలో అనుకోని రీతిగా మరొక అవాంతరం ఎదుర్కొంది. భర్త దూర దేశాలలో వ్యసనాలకు గురై, అనారోగ్యంతో అలసిపోయి భార్య పంచన చేరాడు. సంతోషించాలో, దుఃఖించాలో తెలియడంలేదు రాణికి. దేవునిపట్ల విశ్వాసం సన్నగిల్లింది. శ్రమలో దేవుని నిందించడం ప్రారంభించింది. రాణి ఉద్యోగము చేసే స్థలంలో ప్రభువుని ప్రేమించి ఘనపరిచే అధికారులలో ఒకరు ఆమె పరిస్థితిని గ్రహించి ప్రభువు ప్రేమలో ఆశావాదంగా జీవించే జీవిత సరళిని ప్రభోదించారు.

1) నిరాశలో వున్నప్పుడు దేవుని మంచితనాన్ని గుర్తుంచుకోవాలి. యేసేబు చెరసాలలో ఒంటరిగా వుంటూ ఎవరినీ నిందించలేదు. దేవుని నమ్మకంగా సేవించాడు. చంపాలని యత్నించిన సోదరులకు ఉపకారం చేసాడు. మోషె, దానియేలు ఒంటరిగా, ధైర్యంగా దేవుని సేవించారు. గొప్ప విశ్వాసాన్ని నమ్మకత్వాన్ని చూపాడు. యెహోవా కొరకు కనిపెట్టుకొనియుండుట ప్రతి విశ్వాసి కర్తవ్యం.
కీర్తనలు 27:14–ధైర్యము తెచ్చుకొని నీ హృదయమును నిబ్బరముగా నుంచుకొనుము.

2) ఓటమిలో దేవుని గొప్పతనాన్ని గుర్తించాలి.
కీర్తనలు 147:5–మన ప్రభువు గొప్పవాడు. ఆయన అధిక శక్తిగలవాడు. ఆయన జ్ఞానమునకు మితి లేదు.

3) అంధకార సమయంలో దేవుని నిరంతర సన్నిహిత భావాన్ని తలంచుకోవాలి. వారి హృదయము యేహోవాను ఆశ్రయించి స్థిరముగా వుండును వాడు దుర్వార్తకు జడియడు.
కీర్తనలు 112:7 – దేవుని దృష్టి నీతిమంతుల మీద వున్నది
కీర్తనలు 34:5 – ఆయన చెవులు వారి మొరలకు ఒగ్గియున్నవి

కాలమే మానసిక గాయాలకు స్వస్థత నిచ్చేది. శరీరం ఆకలిగొంటే ఆహారంతో పోషించుకొన్నట్లు, ఆత్మకున్న ఆకలి, సంతోషము, సంతృప్తి, శాంతి అది దేవునితో చెలిమి వల్ల లభిస్తుంది. ఆత్మకు అనుదినాహారం, వ్యాయామము కరువైతే ఆత్మ శుష్కించిపోతుంది. ఆత్మను ఆర్పకూడదు. దానికి ఆరాధన, నెమ్మది ధ్యానము కావాలి.

4) ఇతరులతో మనస్సు విప్పి కొందరితోనైనా ఆత్మీయులతో సత్సంబంధాలు కలుపుకోవాలి. స్వార్థం వదలి, మంచి తలంపులను ఇతరులతో నిర్భయంగా పంచుకోవాలి. అప్పుడే ఆనందం నీలో వెల్లివిరుస్తుంది. వ్యతిరేక భావాలు దుష్ట ఫలితానిస్తాయి. ఆశావాదంతో సకారాత్మక భావాలు మనస్సులో నింపుకోవాలి.

5) వివిధ సంఘ కార్యక్రమాల్లో సత్కార్యాలు చేయుటలో నిమగ్నం కావాలి. అన్నిటికన్నా మిన్నగా వాక్య పఠనము, ప్రార్థన, దేవునితో సహవాసం ఎడతెగక వుండాలి.

నీ కన్నీరు నీవే తుడుచుకోవాలి. ఏ హస్తము ముందుకు రాదు. దేవుడే నీ ప్రతి బాష్ప బిందువును తుడుస్తారు. ఎన్నడు విడువను. ఎడబాయను. సదాకాలము నీతో వుంటానన్న దేవుని నమ్మాలి. ధైర్యంగా సమస్యలను ఎదుర్కోవాలి. సముద్రములో ప్రయాణం చేస్తూ చుట్టూ నీరున్నా త్రాగడానికి మంచినీరు కరువైనట్లు ఎంతో మంది మధ్య జీవిస్తున్న మనకు

మంచి ప్రేమకరువైనట్లు, ఆ శూన్యమైన హృదయ భాగంలో మంచి స్నేహితుడిని, గొర్రెలకు ప్రాణం పెట్టే మంచి కాపరి అయిన క్రీస్తు మనకు ఆత్మీయ దప్పిక తీర్చి ఉజ్జీవపరచి, ఆశావాదంతో జీవించే కృపనిస్తారని నమ్మాలి. భర్త పరిస్థితిని అంగీకరించి, దేవుడిచ్చిన శక్తితో అధికారి అయిన ప్రభు చిత్తాన్ని గ్రహించి జయ జీవితం జీవించే మెళకువల ద్వారా ప్రభావితమై తన్ను తానుగా నిలబడి ప్రభువుని అంగీకరించి సాక్షిగా జీవిస్తూ తన శైలిలో సేవ చేయడం ప్రారంభించింది. ఇక ఒంటరితనానికి తావు లేదు.

శ్రమలు తప్పించుకోవడానికి కిటుకులు సందేశ రూపాంలో తనతో పని చేస్తున్న అన్ని తరగతుల వారికి (కనీసం 3,500 మందికి ఆయాచోట్ల) అందిస్తూ ఆదర్శ మహిళగా పేరుపొందింది.

1) దేవుని రాజ్యాన్ని మొదటిగా వెదకాలి.

2) సున్నితంగా మాట్లాడాలి. ఉప్పు, వెలుగైయున్నాము. కృపసహితంగా మంచి మాటలు ఉచ్చరించాలి.

3) శ్రమలో దాగిన సిరులను వెదకాలి

4) శ్రమ తనదారిలో అదే వెళ్ళిపోయేలా చూచుకోవాలి.

5) వెనక్కి చూచి వేదనలో జారిపోరాదు. యేసు చేతిని ఆశ్రయించాలి.

క్రొత్త నిబంధనల్లో నీతి అనే మాట 100 సార్లు
సత్యం అనే మాట 120 సార్లు
జీవం అనే మాట 185 సార్లు
ప్రేమ అనే మాట 210 సార్లు
లిఖించబడి ఉన్నాయి. ఈ 4 మాటలు అమూల్యమైనవి. క్రైస్తవ విశ్వాసం దాగి వుండి. క్రీస్తు ప్రబోధ సారాంశం యిమిడి వుంది.

6) నాకు దారితెన్నూ తెలియడం లేదు. అయోమయ స్థితిలో ఉన్నాను అంటున్నారా?
సామెతలు 3:5-6 - నీ పూర్ణ హృదయములో యెహోవా యందు నమ్మిక

యుంచుము. నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము. అప్పుడు ఆయన నీ త్రోవలను సరళము చేయును.

7) నేను అసహాయురాల్ని. సమర్థత లేదు. నేనేమీ చేయలేను. ఎలా? అని సందేహమా?

ఫిలిప్పి 4:13 –నన్ను బలపరచు వానియందే సమస్తము చేయగలను.

యెషయ 40:29 – సొమ్మసిల్లిన వారికి బలమిచ్చువాడు ఆయనే. శక్తిహీనులకు బలాభివృద్ధి కలుగ చేయువాడు ఆయనే.

8) నన్ను నేను క్షమించుకోలేక, ఇతరులను క్షమించలేకపోతున్నాను అంటున్నారా?

యోహాను 1:9 – మన పావములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులుగా చేయును.

రోమా 8:1 – కాబట్టి క్రీస్తు యేసునందున్న వారికి ఏ శిక్షా విధి లేదు.

9) నా దగ్గర తగిన వనరులు లేవు. నేను సమర్థించుకోలేని అశక్తుడ్ని అంటున్నారా?

ఫిలిప్పి 4:19– కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తు యేసు నందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును.

10) నాకు చాలా భయంగా వుంది. ప్రతి అనుభవం నన్ను భయానకంగా కంగారు పెట్టేస్తుంది. చేసేదెలా అని అనుకుంటున్నారా?

1 తిమో 1:7 – దేవుడు మనకు శక్తియు, ఇంద్రియ నిగ్రహముగల ఆత్మనే యిచ్చెనుగాని పిరికి తనముగల ఆత్మ నియ్యలేదు.

11) నేను అల్ప విశ్వాసిని. గొప్ప విశ్వాసిగా మారుట ఎలా అంటున్నారా?

రోమా 12:3–దేవుడు ఒక్కొకనికి విభజించి యిచ్చిన విశ్వాస పరిమాణము ప్రకారము.... ఎంచుకొనవలెనని ప్రతి వానితో చెప్పుచున్నాను అని పౌలు అభయమిచ్చాడు.

12) నేను ఊరకనే దిగాలు పడి నిరుత్సాహ పడిపోతున్నాను. నన్ను కనిపెట్టి చూచేవారెవరున్నారు అంటున్నారా?

పేతురు 5:7 ఆయన మిమ్ములను గూర్చి చింతించుచున్నాడు. గనుక మీ చింత యావత్తు ఆయన మీద వేయుడి.

13) నేను పరమ అజ్ఞానిని. నాకు దారేది అంటున్నారా?
సామెతలు 2:6 యెహోవాయే జ్ఞానమిచ్చువాడు. తెలివియు, వివేచనము ఆయన నోట నుండి వచ్చును.

14) నేను చాలా ఒంటరిగా వున్నాను. నాకు దిక్కెవరు అనుకుంటున్నారా?
హెబ్రీ 13:5 – నిన్ను ఏ మాత్రము విడువను నిన్ను ఎన్నడును ఎడబాయను అని ఆయనే చెప్పెను.

నిరాశా జీవనం విశ్వాసికి తగదు. మరలా చెపుతాను. ఆనందంగా వుండండి. మీరు ఒంటరిగా లేరు. దేవుడు తోడున్నారు. అనేకులు మనకన్నా అదృష్ట హీనులకు ఆలంబనకావాలి. ప్రతి రోజు, దేవుని బహుమానం అని గ్రహించాలి. ఈ రోజు కారుచీకట్లో నిలచిన ఒకరికైనా కాంతి రేఖకాగలనా? దుఃఖితులకు చిరు నగవు కాగలనా? కారు మబ్బులో వెండి తీగనై వెలుగు నీయగలనా? మానసికంగా గాయపడిన వారికి చేయూత నీయగలనా? ప్రార్ధనా విజ్ఞాపనలతో నాకు చేతనైన సహాయం అందించగలనా? విశ్వాసీ, అర్ధవంతంగా, ప్రభువుపట్ల కృతజ్ఞతతో జీవించడానికి సిద్ధపడు.

# బంగారు పతకము - దేవుని జ్ఞానము

సామెతలు 16:16 - అపరంజిని సంపాదించుట కంటే జ్ఞానమునకు సంపాదించుట ఎంతో శ్రేష్ఠము వెండిని సంపాదించుట కంటే తెలివిని సంపాదించుట ఎంతో మేలు

అమెరికాలో టెక్సాస్ ప్రాంత నివాసి బ్రాండన్‌స్లెకు ఆటలంటే ప్రాణము. పసితనం నుండి అటలలో ప్రావీణ్యాన్ని పొందాలనే తపన. పదహారు సుదీర్ఘ సంవత్సరాలుగా తన శరీరాన్ని, హృదయాన్ని, ఆత్మను మల్లయుద్ధము ఆటకై అంకిత భావంతో తర్ఫీదు తీసుకొనేవాడు. 21వ శతాబ్దములో సిడ్నీ, ఆస్ట్రేలియ ఒలింపిక్స్ క్రీడలలో ఏడువేల మంది ప్రేక్షకుల మధ్య మల్ల యుద్ధ పోటీదారుడుగా నిలిచాడు.

అప్పటికే నలుగురిని ఓడించాడు. గత ఆరు సంవత్సరాలలో ఓటమి లేనివానిగా ఉంటూ బంగారు పతకాన్ని గూర్చి కలలుకంటూ ఉండేవాడు. ఆ బంగారు పతకం గుండెలపై బరువుగా వ్రేలాడుతున్న అనుభూతితో ఒక ఆటలో పోటీదారుగా ఉత్సాహంతో పాల్గొన్నాడు. కోచ్ ప్రోత్సాహంతో చాలా చక్కగా ఆట ఆడుతూ మనస్సులో దేవుని ప్రార్థిస్తూనే ఉన్నాడు. "ప్రభువా నా శక్తినంతటిని ఉపయోగిస్తాను దానికి ఫలితంగా అనుగ్రహానియ్యి. గెలుపు ఓటమి భారము నీదే ప్రభూ" అని ప్రార్థించాడు.

బ్రాండన్ తండ్రి యవ్వనంలో ఆటగాడు. పసిబాలుడుగా ఆరవ ఏట బ్రాండన్‌ను తల్లిదండ్రులు ప్రోత్సాహించేవారు. తండ్రి ఆశయాలు నెరవేర్చాలని ఆట చాలా గొప్పగా ఆడాలని ఉర్రూతలూగుతూ రంగంలో దిగాడు. విధివశాత్తు బంగారు పతకం స్వల్పంలో కోల్పోయి ద్వితీయ స్థానమైన రజిత పతకాన్ని పొందు కొని విజేతగానె నిల్చాడు. కాని గుండెల్లో కొంత బాధ దాగింది. బంగారు పతకం కోల్పోయిన అనుభవం తనలో దాచుకొని తనను ప్రోత్సాహించి ప్రేమతో నిలిచిన స్వకుటుంబీకులు, సన్నిహితులు, స్నేహితులు, తన దేశస్తుల మధ్య చిన్నబుచ్చుకొన్న మోముతో, అమ్మ అమ్మమ్మ, సన్నిహితులతో వెనుదిరిగి ఇల్లు చేరాడు.

బ్రాండన్ ప్రత్యర్థి అలగ్జాండర్ జర్మనీలో నాలుగు సార్లుగా విజేత బ్రాండన్ ఆలెగ్జాండర్ ఆటలో నేర్పరితనం వీడియో ద్వారా గమనించి ఆటలో మెళకువులను నేర్చుకొనే వాడు. తప్పక బంగారు పథకం పొందే ఆశక్తితో ఎన్నో విధాలుగా శ్రమించాడు.

ఒక్కసారిగా ఆటలో రజత పతకం వచ్చిందేమిటి? నీ సన్నిధి నాకు తోడుగా ఉంచు అని పదేపదే ప్రార్థించానుకదా అని తలంచాడు. బంగారు పతకం పొందిన అలెగ్జాండర్ ఆట అన్యాయమని బ్రాండన్ కోచ్ (ఆట నేర్పువాడు) ఆట పూర్తి అయిన వెంటనే బ్రాండన్‌ను సమీపించి అభినందించి చిటికెలో నీకు దక్కవలసిన పతకం అతనికి చిక్కింది. నీ ఆట చాలా న్యాయముగా ఆడావు. నీకే గెలుపు రావలసినది. వాదించి మరలా గెలుపు పొందవచ్చు గాని అది కుదిరేపనిగా లేదు అని బాధ వెలిపుచ్చాడు.

బ్రాండన్ కలలు కరిగిపోయాయి 1984లో అతనికి 3 సంవత్సరాల వయస్సు నుండి ఒలింపిక్స్ ఆట కోసం వాళ్ళ అమ్మ అతనిని నిద్రలేపి ఆట చూపించింది టివీలో. వచ్చీరాని మాటలలో ఆ బంగారు పతకం నాకు కావాలి అన్నాడట. తల్లి మురిపెంగా నిజంగానే నీవు అందుకోగలవు బంగారు పతకాన్ని. దేవునిపై అచంచల విశ్వాసం గురివైపు చూస్తూ గట్టి కృషి, సంకల్పం ఉంటే తప్పక సాధిస్తావు, నాన్నకు పేరుతెస్తావు అని ముద్దాడిందట.

బంగారు, రజిత పతకాల పంపిణీ చాలా ఘనమైన ఉత్సాహంతో జారీ చేస్తారు. ఘనమైన స్థానాల అధికారులు, గొప్ప క్రీడాకారులు, క్రీడాభిమానులు మధ్య ఎంతో సంబరంగా రజిత పతకాన్ని అందిస్తూ ప్రశంసలతో ముఖ్య అతిథి ప్రసంగించారు. వీరి గౌరవార్ధం గొప్ప విందు జరిగింది. ఆ గొప్ప రోజుకు ప్రత్యేకతనిస్తూ ఆట కార్యకర్తలు పోటీ ఆట పేరున చొక్కాలు అనేకులకు బహూకరించారు. దానిపై దేవుని వాక్యం వ్రాయబడింది అంతగా బ్రాండన్ గుర్తించుకోలేదు. సామెత 16:16

ఆ తర్వాత రోజు ఎందరో అభిమానులు ఇ-మెయిల్ పంపారు.

ఒక వ్యక్తి అభినందన సందేశంతో పాటు సామెత 16:16 మరలా పంపారు. బ్రాండన్ ఆలోచనలో పడ్డాడు. "నిజమే ప్రభువా. జ్ఞానం కంటే గొప్పది ఏముంది? ఒలింపిక్‌లో మహా ఘనత బంగారు పతకం కంటే జ్ఞానమే విలువైనది. నా శక్తి లోపం లేకుండా కష్టించాను. నీ వెట్లు నిర్ణయాలను ఇచ్చినా స్వీకరిస్తానని ప్రార్థించాడు. ఫలితము నీకే వదిలాను.

"ఈ రజత పతకం నీ విచ్చే జవాబైతే అంగీకరించే మనస్సు నియ్యి" అని ప్రార్థించాడు. ఆ తర్వాత రోజే ప్రత్యేక ఉద్యోగ పిలుపు–చిన్న పిల్లలను క్రీడాకారులుగా తీర్చిదిద్దనివ్వాలి. ఉత్తమ ఆశయాలుగల సామర్థ్యముతో ఆశాజనక చరితార్థులుగా జీవించే జీవిత సత్యంతో కూడిన తర్ఫీదు ఇవ్వాలని ప్రత్యేక ఆహ్వానము వచ్చినది. అంత విలువైన ఉద్యోగానికి బ్రాండన్ తనను వ్యక్తిగా నిర్ణయించారని కూడా తెలిపారు. ఫిలప్పి 4:13 నన్ను బలపరచు వాని యందే సమస్తము చేయగలను. వాక్యం ద్వారా ధైర్యం తెచ్చుకొని తల్లి అనుమతితో ఉద్యోగంలో చేరి సంతృప్తిగా, ఆనందంగా జీవితాన్ని కొనసాగించసాగాడు.

ఒక రోజు వింతైన ఆశ్చర్య కార్యం జరిగింది. ఫోనులో క్రీడాశాఖ అధికారి నుండి అనే సరికి ఉలిక్కి పడ్డా. బ్రాండన్ ఫోను సమాచారంలో ముఖ్యాంశము "బంగారు పతకము విజేతవు నీవు బ్రాండన్. అలెగ్జండరు మోసగాడు. మాదక ద్రవ్యాలు ఉపయోగించి ఆట ఆడడం వల్ల బంగారు పతకం రద్దు చేసి నీకే యివ్వాలని నిర్ణయమయింది" అని శుభాకాంక్షలు తెలిపారు. మరలా వేడుక జరిపారు. బంగారు పతకం విజేతగా దేవుని అనుగ్రహం పొందిన గొప్ప వ్యక్తిగా అందరూ అభినందిస్తుంటే చాలా నిర్లిప్తంగా వుండిపోయాడు. "ప్రశంసల మధ్య ఎన్నో ప్రశ్నలు జవాబులు. మీ కింత మంచి అవకాశం జీవితంలో వస్తుందని ఊహించారా?" అని ఒకరు పశ్నించారు. ఇది మీ జీవితానికి ఒక అపురూపమైన ఘటన. ఔనా?

"నిశ్చయంగా కాదు "చక్కగా జవాబిచ్చాడు బ్రాండన్. అందరూ ఆశ్చర్యంగా చూసారు. బుద్ధి, జ్ఞానములు బంగారము కంటే, వెండి కంటే

విలువైనవి. ఈ ఓటమి గెలుపుల మధ్య దేవుడు నాకిచ్చిన జ్ఞానము బహుమతి ముందు ఈ బంగారు పతకము ఎన్నదిగినది కాదు. దేవునికి ప్రధమ స్థానమిస్తూ, కుటింబీకులు, స్నేహితుల మధ్య నిజాయితీగా జీవించడం నీతికి నిలబడడం అది గెలుపైనా ఓటమైనా దేవుడిచ్చింది అందుకోవడం యిదే జీవితంలో ఆడే మంచి ప్రముఖ ఆట. యిదే చిన్నారులకు నేనిచ్చే సలహా కూడా అని ఆవేశంతో, ఉద్రేకంతో పరవశంతో పలికాడు బ్రాండన్.

సామెతలు 13 నుండి 26 – జ్ఞానము యొక్క ప్రాముఖ్యత సొలొమోను భక్తుడు వివరించారు.

బంగారు పతకం ఓటమా? గెలుపా? దేవునిలో పొందిన అనుభవంలో జ్ఞానం విలువైనది. ఆశాభంగంలో ఆశాభావాన్నివ్వగలరు. నిరుత్సాహంలో నిరీక్షణనివ్వగలరు. అపజయాల్లో జయభేరిని మ్రోగించగలరు. ప్రతికూల పరిస్థితుల్లో అనుకూలతనిస్తారు. అసహన ఘట్టాలలో అనంత ఆనందాన్ని ప్రసాదిస్తారు. అవ్యస్థ పరిస్థితులలో ఆదరించే సందేశంగా మార్చగలరు. ఎదుర్కొనే పరీక్షలు పరమాత్ముని గూర్చి సాక్ష్యము పలికే సాధనాలుగా శ్రమలగోడు శృంగార నాదంగా మార్చగలరు. భయాలన్నిటిలోనూ అభయమిచ్చేరీతిగా మార్చగలరు. విచారాలన్నీ విజయాలుగా మార్చగలరు. పాపాత్ములను పావనులనుగా మార్చగలరు. విచారాన్ని వినోదంగా మార్చగలరు. నేరభావన నుండి నిజాయితీపరునిగా మార్చగలరు. బాధలన్ని ప్రబలముగా ప్రస్తుతించే స్థితిగా మార్చగలరు. యిహలోక బంగారు పతకాలపై శ్రమించే బదులు దేవుడు ఇచ్చే బుద్ధి జ్ఞానము కోరదగినవి.

# నిన్ను వలె నీ పొరుగువానిని ఎంత బాగా ప్రేమించాలి?

లూకా 10:17 – నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించవలెను.

కొలసి 3:13 – ఎవడైనను తనకు హాని చేసెనని యొక దనుకొనిన యెడల ఒకని ఒకడు సహించుచూ ఒకనికొకడు క్షమించుడి.

గలతీ 5:15 – ఒకని నొకడు క్షమించుడి ఒకనినొకడు భక్షించుకొంటే నశించిపోతాడు.

రావు గారు, అయన సతీమణి, వారి ఏకైక పుత్రుడు కుమార్, లతల వివాహానాకి హజరయ్యారు. తిరిగి వస్తూ కారు ప్రమాదంలో రావుగారు మాత్రం మరణించారు. ఆ గాయం మానక ముందే రావుగారి సతీమణికి, తన ప్రియమైన యౌవన కుమారుడు క్రొత్తగా పెండ్లి అయిన కుమార్‌కు అకస్మాత్తుగా మెదడులో కణితి తీవ్ర పరిమాణంతో కొద్ది రోజుల్లోనే మరణించారు.

రెండు మరణాలు తట్టుకోవడం రావు గారి భార్యకు చాలా దుఃఖతరమైంది. ఆ ఆవేశం కోడలు లతపైకి మళ్ళింది. లత మంచి విశ్వాసి. భర్త గుండెను, మూత్ర పిండాలను మరొక అభాగ్యునికి దానం చేసింది. ఇట్టి దానకార్యం అత్తగారిని క్రోధంతో రెచ్చిపోయేలా మార్చి దూరం చేసింది.

లత చేసింది అమానుషంగా ఖండిస్తూ క్షమించ లేని స్థితిలో మాటవరసకు, మర్యాద కొరకు, వేషధారణగా "లతా ధైర్యంగా వుండు, దేవుడు తోడుగా వుంటాడులే" అని ముక్త సరిగా పలికింది.

1 కొరింధి 13:1 – ప్రేమ లేని వాడ నైతే మ్రోగెడు కంచును గణగణలాడు తాళమునై యుందును. అనే కుల స్థితి గణగణ శబ్దంతో ప్రేమ అని భ్రమపడ్తారు. పెదవులపై మాట, నొసటిపై వెక్కిరింత. గుండెల్లో దాగిన ద్వేషాన్ని దాస్తారు. అందుకే హృదయం ఘోరమైన వ్యాధి కలది. దానిని గ్రహించడం చాలా కష్టం.

ఈ బాధ స్వంత అన్నయతో రావు గారి భార్య లీల చెప్పుకొని

ఆదరణ పొందాలని చూచింది. అన్నయ్య సుధీర్, లత చేసింది సబబేనని తేల్చి, యవ్వనంలో దుఃఖంలో వున్న లతపై కోపంమాని ప్రేమించి ఆదరించు చెల్లీ అన్నాడు. లీల మౌనంగా దేవుని ప్రార్థించి క్షమా హృదయం కోసం అర్థించింది. ఇంతలో శ్రమ వెంబడి శ్రమతో లీల వాళ్ళ నాన్న గారి అకస్మాత్తుగా అందిన మరణ వార్తతో కృంగిపోయింది. వీలు వ్రాయడానికి సిద్ధమైన తల్లి, భర్త మరణంతో నలిగిపోయి గుండె పోటుతో ఆమె కూడా మరణించింది.

ఇన్ని మరణాలు ఎదుర్కొనే ధైర్యముగల వ్యక్తిత్వంలేని లీల శోకంతో దేవుని సన్నిధిని వెదకడం చేతకాలేదు. పాస్టరు గారు క్రీస్తు మరణము పునరుద్ధానం అంశంపై విలువైన ప్రసంగాన్ని ప్రసంగించి గొప్ప రీతిగా ఆదరించారు.

నిరాశాభరితమైన పరిస్థితులలో అధైర్యపడరాదు. మన సమస్యల్లో, కష్టాల్లో, దుఃఖాల్లో, అంతము వరకు అండగ, తోడుగా, నీడగా శాంతి సమాధాన మిచ్చే ప్రియ స్నేహితుడు క్రీస్తు మనకున్నారని నిండు హృదయంతో విశ్వసించాలి. పునరుద్ధారణ శక్తిని ఆశ్రయించి నిత్యత్వంలో మనము క్రీస్తును చేరగలమని నమ్మాలి.

క్రీస్తు మరణించి తిరిగి లేచాక నాలుగుసార్లు సమాధానం మీకు కలుగుగాక అన్నారు. ఆవేదనలో, ఆశాభంగంలో, అవివేకంలో సమాధానమిచ్చే గొప్ప దేవుడు.

***ఆవేదనలో సమాధానము:*** ఎమ్మాయిగ్రామము దారిలో లూకా 24:17లో వారు దుఃఖముఖులైరి. వారితో క్రీస్తు నడిచారు, భోజనము చేసారు, వారిని హెచ్చరించారు, వారితో బస చేసారు. గతంలో క్రీస్తు మాటల్లో ఆయన రాజ్యం వస్తుందని రాజ్యాధికారాన్ని ప్రదర్శించి, సమస్యలకు పరిష్కారాన్నిస్తారన్న ఆశ, నిరాశ అయింది. క్రీస్తును గుర్తించలేని వారి ఆవేదనపూరిత హృదయాలకు సమాధానము కలుగుగాక అన్నారు.

యెషువా25:8 ప్రస్తుతము నీ జీవిత పరిస్థితులను బట్టి నిస్పృహాలో నిరుత్సాహంగా వున్నావా? నైతిక అపజయాల బట్టి బెంగతో వున్నావా,

సంసార కలహాలు, కలతలను బట్టి నలిగిపోయి వున్నావా? కుటుంబ సమస్యలు శక్తికి మించి భారమయ్యాయా? అనారోగ్యం, నీరసం, అసహాయత నిన్ను కృంగదీస్తున్నాయా? దేవుడిచ్చే గొప్ప ఆదరణ వాక్యము ఆయనిచ్చే శాంతి సమాధానము అతిశ్రేష్ఠమైన మాట వినడానికి కృషి చేయాలి.

ప్రభువైన యెహోవా ప్రతివాని ముఖము మీద బాష్ప బిందువులను తుడిచివేయును. భూమి మీద నుండి తన జనుల నిందను తీసివేయును. ప్రతి దుఃఖాన్ని తీసివేయగల శక్తిగల దేవుని ఆశ్రయించాలంటే ప్రార్ధనతో, దైవారాధనతో, బైబిల్ పఠనముతో ముఖాముఖ దేవునితో సన్నిహితంగా సత్సంబంధాల్ని పెంచుకోవాలి. గొప్ప సమాధానం నదివలె హృదయములో ప్రవహించి పొంగి పొర్లు తేనెగా నెమ్మది పొందగలము.

## ఆశాభంగంలో సమాధానము

లూకా 24:21 మూడు రోజులుగా కనిపెట్టారు. ఇశ్రాయేలు విమోచకుడు మెస్సియా అని, రక్షించగలడని అనుకున్నారు.

క్రీస్తువారి హృదయములు తెరిచారు. ప్రభువు మన హృదాయల్ని తెరవాలి. ఆయనతో నడవాలి. వ్యక్తిగత జీవితంలో, దాంపత్య జీవితంలో, కుటుంబ జీవితంలో, ఉద్యోగాల్లో, చదువు భారంతో ఆశలు, ఆశయాలు నిరాశపూర్తిమైతే అధైర్యపడరాదు. అనుకూలతకన్న ప్రతికూలత ప్రయోజనకరం. ప్రతి ఆశాభంగాన్ని విజయానికి సాధనంగా వాడుకోవాలి. అది అందించే అందమైన అనుభవం గొప్ప బహుమతిగా స్వీకరించాలి. ప్రతికూలంలో మెళుకువలను స్వీకరించి యెదగాలి. సంపూర్ణులుగా, పరిపూర్ణులుగా స్థిరపడడానికి సాధనాలుగా వాడుకోవాలి.

యోషువా 5:4 లోకాన్ని జయించిన విజయము మన విశ్వాసంగా నిలవాలి

అవివేకులారా, మందమతులారా అని గద్దించారు. చాల అనుభవాల్లో అన్ని తెలిసినట్లు నటిస్తాము. తెలిసినా సరే ఆ విషయం ఒప్పుకోము. తగ్గింపు విధేయత చూపని మూర్ఖులుగానే జీవిస్తాము. రోషంతో వ్యర్ధ

డాబుసరి జీవితానికి అలవాటుపడ్డాము.

మన అసహాయక అవివేకాన్ని తప్పక ఒప్పుకొనితీరాలి. రొట్టె విరిచిన క్రీస్తును గుర్తుపట్టారు? ఆధ్యాత్మిక విషయాలు అర్ధముకాని స్థితి నుండి హృదయంలో మంటరగిలిన స్థితి అర్ధం అయింది. పునరుద్ధాన శిరులతో నిండిపోయిన హృదయాల్లో శాంతి నెలకొంది.

కొన్ని గాఢాంధకార పరిస్థితుల్లో సమస్యలు అవగాహనకాని పరిస్థితుల్లో దైవ ప్రేమ అనుభవించ లేని దుస్థితిగల పరిస్థితుల్లో బలహీనులు, మందమతులుగా నిలచే స్థితిరావచ్చు. కాని ప్రార్ధన ద్వారా ఆరాధన ద్వారా వాక్య పఠన సహవాసం ద్వారా సమయాన్ని సద్వినియోగం చేసుకోగల్గితే వివేకము కలవారంకాగలము. పాస్టరు గారి హెచ్చరికలన్నీ శ్రద్ధతో ఆలకించిన లీల, తెప్పరిల్లి తేరుకుంది.

క్రీస్తు రక్తధారలలో శ్రమలలో తన శ్రమలు ఎన్నదాగినవికాదని గుర్తించింది. రక్షణానందంలో సమాధానం అందుకొని, కోడలు లతను అన్నయ్య ఒక పొరుగువానిగానైనా కోడల్ని క్షమించలేవా అన్న అన్నయ్య సలహాబట్టి సుధా గార్ని క్షమాపణ అర్ధించి నిర్మల ప్రేమ కనపరచి క్రీస్తు ప్రేమలో అంతా కలసి స్తుతి గీతాలాలపించారు. పాత సామాను గదిలో పడి వున్న తన కుమారుడు, లత వివాహ పటాన్ని గుండెల పై చేర్చుకొని ఆత్రుతతో ఎక్కడో నా బిడ్డ గుండె ఎవరికో ప్రాణం పోసింది అని గుర్తించింది లత చేసినది ఉత్తమ కార్యం. పొరుగు వానిని ప్రేమించడం అంటే లత చేసినది గొప్ప ప్రేమగల త్యాగం అని లతను అభినందించింది.

లీల వలె చాల సార్లు స్వంత వారిపై ఎన్నో అభాండాలు వేస్తాము. తోచిన విధంగా నిందిస్తాము. మన స్వంత ఆలోచనలలో వారు మనలను ఉపేక్షిస్తూన్నారనే భ్రమలో పిచ్చి మాటలతో బాధిస్తాము, క్షమించలేము. గుండెల్లో కుంపటి రగిలే బాధ. అయితే 1 కొరింధి 13లో ప్రేమ అనేక దోషాలు కప్పుతుంది. అపకారాన్ని మనస్సులో వుంచుకోదు అని కంఠస్తంగా చెప్పగలము కాని కార్యాచరణ శూన్యం.

మేకు దిగిన గోడలో మేకును తీసివేస్తాము ఆ మచ్చ గుర్తు అలాగే

వుండినట్లు, మర్చిపోగలం అని తలపోస్తాం. కాని పూర్తిగా క్షమించే ఔదార్యం తక్కువ. క్రీస్తు గాయపడిన హస్తంతాకితే, చంపిన వారిని సహితం వీరేమి చేస్తున్నారో వీరికి తెలియదు, వారిని క్షమించు అనే స్థితికి ఎదగగలము. క్రీస్తు అనుకరణ మనస్తత్వాన్ని అభ్యాసం చేయాలి. క్రీస్తు అనుచరులుగా మిగలాలి. పొరుగువార్ని పూర్తిగా క్షమించి ప్రేమించాలి అదంతే. ఆదివారం నాటి వైరాగ్యం కన్నా సోమవారం నాటి సాక్షము దేవునికి ప్రీతి.

# ఇచ్చే మనస్సు కల్గియుండు
# దాతృత్వంలో బ్రతకడానికి నిర్ణయించుకోవాలి

సామెతలు 11:25 - ఔదార్యముగలవారు పుష్టినొందుదురు. నీళ్ళుపోయువారికి నీరుపోయబడును.

అపోక 20:35 - పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యం.

టీనా అనే స్త్రీ, యిద్దరు బిడ్డలతో కెనడాలో నివసిస్తూ వుండేది. చాల పేద స్థితి. ఆదివారం తన ఫ్రిడ్జిలో వస్తువులు శూన్యం. వారమంతా గడవాలి. చాల తక్కువ అద్దెగల ఇంటిలో వారి నివాసం. క్రొత్తగా ఇల్లు మారారు. గుడి క్రొత్త. సాంప్రదాయ పద్ధతిగా కృతజ్ఞత పండుగదినాన్న ఎవరికి తోచిన ఆహార పదార్ధల్ని గుడిలో కానుకగా తెచ్చే ఆనవాయితీ. బిడ్డలు జ్ఞాపకం చేసారు "అమ్మ మనమేమి తీసుకొని వెళ్ళగలము?"

మనమే పేదవారం. ఆ మాట ఎలా చెప్పుకోగలము? మౌనంగా రోదించింది టీనా. మూడేళ్ళ పాప అమెండా మెల్లగా ప్రిడ్జి తెరిచి ఒక్క కారెట్టు తీసుకొంది. దుమ్ముతో ఎక్కడో దాగి పడివున్న రేకు డబ్బాలో బటానీలు కొడుకు తీసుకొన్నాడు.

ఇక గుడికి బయలుదేరారు. అప్పటికే బారులు తీరి, సంఘ సభ్యులు విలువైన ఆహార పదార్ధములతో ఆలయ ఆల్టర్ నింపేసారు. టర్కీ కోడిమాసం, చేప, గొర్రె మాంసము, రొట్టెలు, పండ్లు యింకా ఎన్నో ఆహార పదార్ధములు పెట్టి వున్నాయి.

మెల్లగా నిబ్బరంగా క్రొవ్వొత్తిలాగా కారెట్టు పట్టుకొని అమెండా, బటానీ డబ్బాతో జార్జి నిండు హృదయంతో సమర్పిస్తున్న వైనం చూపరులను ఆకర్షించింది. తదేకంగా పేద బిడ్డల దాతృత్వానికి సన్నని చిరునవ్వుతో ఆమోద భావాలతో వారిని మనస్సులోనే అభినందించి, దీవించారు. తల్లి టీనా కొంత సిగ్గుపడింది. తన చేతిలో ఏమి లేదు. ఏమి ఇవ్వాలో తోచలేదు. ఆమెకు కనబడినది గ్రహించలేనిది బిడ్డలు దేవునికివ్వడానికి రెండు

పదార్థాలను కనుగొని సంతోషంలో యివ్వగల్గారని ఆనందించింది. వారు చూపిన చిన్న కృతజ్ఞత భావానికి సంఘస్తులు దయతో చలించిపోయారు. ఎన్నో విలువైన ఆహార పదార్థములు పట్టుకొని టీనా యిల్లు కనుక్కొని ఇంట్లో ఫ్రిజ్జు నింపేసారు. కృతజ్ఞత పండుగ రోజు అపురూపంగా ఆనందంగా గడిచింది. ఇవ్వండి మీకు ఇవ్వబడుతుంది. దేవుని సృష్టిలో తోటి మానవులను, ప్రకృతిని గమనించాలి. దేవుని స్తుతిచాలి.

మత్తయి 6:26,28 – ప్రకృతితో కొంత కాలాన్ని గడపాలి.

ఆకాశ పక్షులను చూడండి. అవి విత్తవు, కోయవు, కొట్లలో కూర్చుకొనవు. అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించుచున్నాడు. మీరు వాటికంటె బహు శ్రేష్టులుకారా? బైబిల్ బయట ప్రపంచాన్ని చూపేది కూడా. క్రీస్తు అనేక ఉపమానాల్లో గాలిలో ఎగిరే పక్షులు, అడవిలో కాచే లిల్లీ పుష్పాల గూర్చి ఎత్తి చెప్పే సందర్భాలు వున్నాయి.

సాత్వికుడైన మోషె దేవునితో ముఖాముఖిగా మాట్లాడిన వైనము కేవలము గొర్రెలను ఆరు బయట అరణ్య ప్రాంతంలో దావీదు తీరిగ్గా కాపలాకాస్తున్న వేళ, మండుతున్న పొద సమీపంలో నిర్గమ కాండము 3వ అధ్యాయము వర్ణనలలో ఉంటుంది.

కీర్తన 98:8 – కీర్తనాకారుడు చాలా సందర్భాల్లో ఆశ్చర్యకరమైన, ఆనందదాయకమైన ప్రకృతి వర్ణలలో భూమి అనాదిగా, ఆకాశము, సముద్రము, సకల జీవులను గొంతెత్తి స్తుతిగానాలు చేయండి అని ప్రోత్సహించేవాడు. సకల ప్రాణులు యెహోవాను స్తుతించుడి అనేవాడు. సమస్త నదులు, గుట్టలు, పర్వతాలు అన్నీ స్తుతించబద్ధులు.

ఆయన సన్నిధిన నదులు చప్పట్లు కొట్టునుగాక. కొండలు కూడి ఉత్సాహ ధ్వని చేయునుగాక, ఒంటరితనం, ఏకాంత జీవితంలోనే దేవుని సన్నిధి దగ్గరవుతుంది. గొప్ప ప్రవక్త క్రీస్తు కూడా కొండలు, పర్వతాలలో ఒంటరిగా వుండేందుకు, ప్రార్థించేందుకు ఎన్నుకునేవారు.

ఎందుకంటే ప్రకృతిలో దేవుడు వుంటాడు కేవలము అంతా దేవుని

సృష్టే కదా. మనుష్యుని అర్థానికి అన్వేషణ అనే పుస్తక రచయిత డాక్టర్ విక్టర్ గారు తన రచనలో వ్రాసారు. నాజీయుల జైలులో బందీగా వున్న ఒక స్త్రీ జైలు ఊచల నుండి శూన్యంలోనికి చూస్తూ ఉంటే ఆమె దృష్టి ఒక్క చెట్టును ఆకర్షించిందట. కొన్ని రోజులకు చనిపోయే ముందు ఆమెను డాక్టరుగారు దర్శించారు. భోరున విలపిస్తు నిస్పృహతో, నిరాశతో వుంటుందని తలంచిన ఆమె చాలా ప్రశాంతంగా, సంతోషంగా కనిపించిందట. ఎంతో ప్రసన్నవదనంతో వుండగల్గిన కిటుకేంటమ్మా అని డాక్టరు గారి ప్రశ్నకు జవాబుగా నా ఒంటరి జీవితంలో ఈ కిటికిగుండా రోజూ చూస్తున్న ఈ చెట్టు నా నేస్తం. ఆ చెట్టు కొమ్మకు రెండు పువ్వులు పూచాయి. ఆ కొమ్మ తనకు స్పూర్తినిచ్చిందని చెప్పిందట. ఎలాగంటే ఆ పుష్పించిన కొమ్మ కేవలం తన జీవితంలో దేవుని ఉనికిని అవగాహనతో గుర్తు చేసిందట. దేవుడు ఆమెతో స్పష్టంగా చెప్తున్నట్లు, ఏమనంటే, నేను యిక్కడే వున్నాను. నేను సత్య జీవాన్ని. నేను యిక్కడే నీముందు వున్నాను.

ఒంటరిగా జైలులో వుంటూ ఆమెను దర్శించే బోధకులు ప్రార్థన గురించి చెప్పిన విషయాలు హృదయములో దాచుకొని బలపడ్డానంది. ప్రార్థన, జయము, ప్రార్థన జీవం, శోధనలో ప్రవేశింపకుండునట్లు, శ్రమ సంభవించినప్పుడు ఒకరి కొరకు విజ్ఞాపన ప్రార్థన ఎడతెగక పరిశుద్ధాత్మతో ప్రార్థించాలి.

1) వ్యర్థమైన మాటలు.
2) పాపపు తలంపులు.
3) ఇతరులతో పోల్చుకొనే సంకుచిత ప్రార్థనలు వదలిపెట్టాలి.

పాపము దాగి ఉంచుకుంటే, దైవ వాక్యం రాతి నేల పై పడినట్లు లోతు లేకపోతే, ప్రేమ లోపిస్తే గర్వ భావంతో వుంటే, దురాశతో గొంతెమ్మ కోరికలు ఇవన్నీ హృదయంలో దాగితే ప్రార్థన ఫలించదు. విశ్వాసంతో, ఏక మనస్సుతో ఆసక్తితో దైవ చిత్తానుసారంగా కృతజ్ఞతతో ప్రార్థించాలి.

దేవుని ఆశీర్వాదానికి వారసులవ్వాలని, పరిశుద్ధులుగా నిలవాలని, మేలు చేసి బాధనొందాలని, పరిశుద్ధాత్మ పూర్ణులుగా వుండాలని, దేవుని

వాక్యం నమ్మి సమాధాన సువార్త నమ్మి, క్రీస్తు కొరకు నమ్మకంగా ఏ పరిస్థితుల్లోనైనా సాక్షంగా జీవించాలి అని నేను నేర్చుకొన్న సత్యాలు. ఒంటరిగా ఆనందంతో శ్రమ భరించగల శక్తి నిచ్చిన దేవునికి సదా కృతజ్ఞత్నలంది.

కీర్తిన 19:

ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి.
అంతరిక్షము ఆయన చేతి పనిని ప్రచుర పరచుచున్నది.
వాటికి భాష లేదు, మాటలు లేవు. వాటి స్వరం వినబడదు.
లోక భూది గంతము వరకు వాటి ప్రకటనలు బయలు వెళ్ళుచున్నవి.
మన హృదయంలో కృతజ్ఞతా భావము జీవితాన్ని శక్తితో నింపుతుంది.

ఎందుకనంటే హృదయంలో వున్న జనరేటరు కృతజ్ఞతా భావంతో ఆనందాన్ని అందుకునేలా, సృజనాత్మకంగా స్పందించి సమర్ధులుగా జీవించేలా అద్భుత ఉత్తేజాన్ని జనింపజేస్తుంది. దేవునికి స్తుతి, కృతజ్ఞత, స్తోత్రం హల్లెలూయా. (గ్రైడు పోస్టు ప్రచురణలో నవంబరు 2004).

# మన జీవితంలో నమ్మదగిన దేవుడు నేర్పు ఆత్మీయ సత్యాలు

యిర్మియా 29:11

1) <u>*జీవితంలో దేనికి ప్రధమ స్థానమివ్వాలో తెలుసుకోవాలి:*</u>

యేసు క్రీస్తును స్వీయ రక్షకునిగా అంగీకరించక పూర్వము ఎట్టి స్థితిలో ఉన్నాము? ఎంత గొప్పగా క్రీస్తు మనకు అవసరము అని ఎలా గ్రహించగల్గినాను? దేవునికి నా జీవితాన్ని ఎట్లు సమర్పించను? దేవునిలో నిత్య సహవాసం ఎంతటి తేడాను, మార్పును నా జీవితంలో తెచ్చి ప్రభావితం చేస్తుంది? ప్రతి విశ్వాసి గుర్తుంచుకోగల నాలుగు విషయాలు ప్రతి ఒక్కరి జీవితంలో సంభవించే అపజయాలు, బాధలు, కనిపెట్టే స్థితి, నిరుత్సాహాలు లోపాలు, యిందు సభ్యులు, సంఘము మన సన్నిహితులు, మన విమర్శకులు వీరందరూ జీవితాన్ని ప్రభావితం చేసిన ప్రాముఖ్యులు. క్రీస్తును నా జీవము, నా సమస్తము, నా సర్వం అయనే అంటాము. అయితే క్రీస్తు తర్వాత ఆయన పరిచయం కొనసాగించాలి ప్రతి క్రైస్తవుడు. నీ సాక్షములో ఒక కధ ప్రారంభమయింది. అదే దేవుని నిత్య సన్నిహిత సంబంధబాంధవ్యాలు. క్రీస్తు నేర్పిన జీవిత పాఠాలు, ఏమి ఖ్యాతి గలవో, ఏమి మాన్యమైనవో గ్రహించే నేర్పు ఓర్పు, క్రీస్తు కొరకైన తపన, రక్షణ సాక్షాన్ని మంచి సువార్తతో సమన్వయించి ప్రతి చోట నీ సాక్షిగా ఉండేలా ఆత్మాభిషేకాన్ని యివ్వమని నేర్పిస్తాయి.

యేసుజీవితంలో దేవుడు, మంచివాడు, ప్రేమ గలవాడు, శక్తి గలవాడు. ప్రతి చర్యలో నా ఉనికిని గమనించే దేవుడు నన్ను రక్షించి నడిపించే ప్రత్యేక సంకల్పాన్ని దేవుడు కల్గియున్నాడని గ్రహించాలి. జీవితాన్ని సక్రమంగా ఉపయోగించగల శక్తి ప్రేమలో ఉంది. ప్రేమను స్పష్టంగా బహిర్గతం చేసేది సమయము. ప్రేమించడానికి సదవకాశము నేడే. శ్రమలో ధైర్యంగా నిలవాలి, శ్రమలనేవి పాతిపెట్టబడిన పెన్నిధి ఉన్న పొలము లాంటిది. ఎందుకంటే శ్రమల వెనుక నిజమైన ఆనందం, దివ్యత్వం దాగి

ఉన్నాయి. వెదికితే అవి దొరుకుతాయి భూమి లోపలే ముడి వజ్రాలు సాన బెట్టినట్లు మన జీవితాలు క్రమంగా సానపెట్టబడి దేవుని కోసం శ్రమించి దేవుని చేరడానికి ఉపకరిస్తాయి.

2) *శ్రమలు అంటే ఎలా ఉంటాయి?*

ఆందోళనలు, విభిన్న బంధాలు, అనారోగ్యం, అలసట, ఒంటరితనం, అంతరంగంతో సంఘర్షణ వ్యక్తిత్వ లోపాలు జవాబురాని ప్రార్ధనలు, అసమర్ధత, అవసరాల కొరతలు, చావు భయం, అన్యాయము, ఇతరులపై ద్వేషం, నిందలను భరించడం, దేవుడు నిర్దేశించిన బాధ్యతలన్నింటిలో ఏమి చేయగలను? ఏమి చేయాలని దేవుడు నా జీవితాన్ని కోరుచున్నాడో స్పష్టంగా గ్రహించాలి.

3) ప్రతి అనుభవాన్ని నిక్కచ్చిగా, సున్నితంగా శోధించాలి. (1) కుటుంబపరంగా అనుభవాలు, (2) విద్యరీత్యా సంఘటనలు, (3) వృత్తి విద్యలు, సేవలో ఎదుర్కునే సమస్యలు. గాయపడ్డ అనుభవాలు నీకు అడ్డుగా వచ్చే యిక్కట్లు ఇబ్బందులు యివన్ని గమనిస్తూనే సేవకు నిలబడాలి. దేవుడు చెప్పింది మనం చేయాలి అనే అవసరం గుర్తించాలి. విధేయతతో, నీ పూర్ణ ఆత్మతో బలంతో, శక్తితో సేవించాలి. నేను దేవుని పని వాడిని అనే భావన నీకు రాకపోయిన నీవు దేవుని పనివాడిగానే ఉండాలి. దేవుడు నేర్పిన పాఠాల జాబితా వ్రాసుకోవాలి. దేవుని కార్యాలపట్ల ఓర్పు, నేర్పు, నీ పట్ల నీవు నిరుత్సాహం, నిరాశ చెందక ఠీవిగా నిలవాలి.

4) *క్రీస్తులో నిరీక్షణ ఆయన సేవకే:*

దేవుని రాజ్యంలో నీకొక నిర్ధిష్ట స్థానము, ఒక ఉద్దేశ్యము, ఒక ప్రత్యేక పాత్రగా దేవుడు గుర్తిస్తారనీ, నీ జీవితాన్ని విలువైనదిగా, అసాధారణమైనదిగా శోధించి, సాధించే ప్రత్యేక ఉనికితో దిగ్విజయముగ జీవించాలి. దేవుని పరిశుద్ధాత్మ సహాయంతోనే అది సాధించగలవు. దేవుని పరిశుద్ధ వాక్యంచే నిత్యం బద్రపరచబడుతూ నిష్కళంకంగా పరశుద్ధ సహవాసం సంఘ కూడికలు, ఆత్మీయ హెచ్చరికలతో నీ జీవితాన్ని తప్పక ప్రభావిత చేసుకోవాలి.

యేసువలే నీ జీవితము ఎదగాలంటే చాలా వ్యవధి కావాలి. గాబరాగా, త్వరితంగా సాధించలేం. అది నెమ్మదిగా రావాలి.

సామెత 16:4 - యెహోవా ప్రతి వస్తువును దాని దాని పని నిమిత్తము కలుగజేసెను.

ప్రతి జీవి దేవుని మహిమ తెచ్చే రీతిగా జీవించేది కేవలం దేవుని ప్రేమ పంచుకోవడంతో, క్రీస్తు స్వరూపంలోకి ఎదగడంతోనే. మన తలంపులతో ఆరాధన సంగీతాలతోనే కాదు విరిగినలిగిన ఆత్మతోను హృదయ పూర్వక ఆరాధనలతో సత్యముగా ఆరాధించాలి.

దేవుని నిజ సేవకులుగా నిలవాలంటే

1. సేవకులు తమ్ము తాము మంచిదేవునికి సమర్పించుకోవాలి.
2. అధిపతులుగాకాక నమ్మకస్తులుగా ఉండాలి.
3. తమ పని తాము చూచుకోవాలి. వేరేవారేమి చేస్తున్నది అంతగా పట్టించుకోరాదు.
4. సేవచేయడం భారం, బాధ్యత అనుకోరాదు కాని అవి సదవకాశాలని భావించాలి.
5. తమ బలహీన స్థితులన్ని తెలిసి తృప్తిగా జీవిస్తారు. భయాలు, భావాలు, అపజయాలలో అతిశయిస్తారు. దేవుని కృప నాకు బలం బలహీనతలో అది పరిపూర్ణంగా చేస్తుందని నమ్మాలి.

నా జీవిత లక్షణాలేమి? నా జీవితంలో నేను సమర్పించేది ఏమిటి? నా అంకిత భావాలేమిటి? ఎలా ఆలోచించాలి? ఎలా ఎదగాలి?

ఎఫెసి 4:14 ప్రేమ కలిగి సత్యము చెప్పుచు, క్రీస్తు వలె ఉండుటకు మనమన్ని విషయాలలో ఎదుగుదుము.

నా జీవితంలో దేవుని పాత్ర ఏమిటి, నా పాత్ర ఏమిటి అని

ఆలోచించాలి. నీ ఆలోచన సరళిలో మార్పు రావాలి. ఇతరులను సంతోష పెట్టే అవకాశాలన్ని వెదకాలి. ఈ రోజు ఎవరికి ఆశీర్వాదకరంగా ఉన్నాము? ప్రతి ఉదయాన్నే నిర్ణయించుకోవాలి. నీవు ఆశీర్వదింపబడ్డావు అందుకే నీవు ఆశీర్వాదముతో ఉండాలి.

నిజమైన ప్రేమకు మంచి పనులు చేసే నేర్పు ఉంది.

బాధలో ఒంటరిగా ఉండే వారికి తోడుండు. దేవుని అనుగ్రహం ఎక్కువగా ఎప్పుడుంటుందంటే కనబడకుండా ఎవరూ గుర్తించలేని చిన్న పనులు గొప్ప మనసుతో చేయటం మంచి విత్తనం ఫలంకోసం నాటినట్లుగా. హోటల్‌లో బేరర్ ఆలస్యం చేస్తే కనిపెట్టటం, బాధపడే అనుభవాలు తప్పించుకోకు. మేలు చేత కీడును జయించాలి. ఒక మైలు రమ్మంటే రెండో మైళ్ళు తోడుగా రావాలి. తోడు నిచ్చే ప్రేమ హస్తం చాచి ఉంచాలి.

ప్రతి ప్రోత్సాహకరమైన మాటకు శక్తి ఉంది. నీకు నా కృతజ్ఞత అని దేవుడు చూస్తాడు. వంట గది సర్ది పెట్టటం కూడా గొప్ప కార్యం, సేవ. దయ అనే విత్తనం నాటు. రహస్యంగా చేయి. నివసించేందుకు ఏదో మంచి చేయడానికి అనువైన ప్రాంతమే ఈ ప్రపంచము. ఏదోరీతిగా రోజూ, మనుష్యులకు సహాయము చేయడానికి సమయము తీసుకో. సేవలకి చేయూతనివ్వాలి. ఈ చిన్నవారిలో ఒకరికి చేస్తే నాకు చేసినట్లే అని ఏసు అన్నాడు. కొందరు మన సహాయం కోసం కనిపెట్టుకొని ఉంటారు. సహాయం చేయడంలో పనికల్గి ఉండు.

నిజమైన దైవసేవకులు:

తీతుకు 1:8 – అతిథి ప్రియుడును, పవిత్రుడును, ఆశా నిగ్రహము గలవాడున్నైయుండి, తాను హితబోధ విషయమై జనులను హెచ్చరించుటకును, ఎదురాడువారి మాట ఖండించుటకును శక్తిగలవాడగు నట్లు ఉపదేశమును అనుసరించి నమ్మదగిన బోధను గట్టిగా చేపట్టుకొనువాడునై యుండవలెను.

# సంపూర్ణ కుటుంబ జీవనం - దేవుని వరం

సామెతలు – యెషయా 61:1,2,3 : దుఃఖాక్రాంతులందరిని ఓదార్చుటకు... ఆయననన్ను పంపియున్నారు.

మనిషికి, మనిషికి ఉన్న సంబంధం, దేవుని మనిషికి గల బంధం విలువైనది. జీవితంలో ఎంతైనా సంపాదించుకో, పోగొట్టుకో, కాని బంగారం లాంటి హృదయాన్ని మాత్రం పదిలంగా ఉంచుకో. అలా ప్రశాంతగా ఉండే హృదయం బంగారమే.

రే అనే దైవ భక్తునికి బంగారంలాంటి మనస్సు. కాలిఫోర్నియాలో 1987లో పాస్టరు పట్టాపుచ్చుకొని 1989లో సేన్‌ఫ్రాన్సిస్‌కోలో సంభవించిన భూకంప బాధితులను సంప్రదించే పాస్టరుగా సేవలు అందించారు. 1995లో ఓక్లో హోమాలో ఒక స్కూలు కాల్పులు జరిగిన సమయములో సహాయపడ్డారు. ఈటీవల 2000 సం॥ సెప్టెంబరు 11 న్యూయార్క్ వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో విద్రోహుల విమానదాడుల ఫలితంగా అమెరికాని కదలించిన రోజు బాధతో, శ్రమతో ప్రార్ధన ఉజ్జీవము పునరుద్దీకరింపబడిన రోజు. క్షణంలో ఆ ప్రాతం మరుభూమిగా మారిన రోజు. మరెందరో ఆప్తులను కోల్పోయిన రోజు. ఊహించలేనంతగా నష్టపడిన రోజు.

2004, సెప్టెంబరు 11 తేదీన పోలీసు దళాలు అమెరికా వీధులలో సైరన్ శబ్ధముతో వీధులంతా తిరిగిన రోజు. మంచి దైవ సేవకునిగా క్షతగాత్రులకు సహాయన్ని అందించే ఆశతో వెంటనే ప్రయాణమై వెళ్ళాలని భార్య బిడ్డలకు అప్పగింతలు తెలిపి తన స్నేహితుడైన జోన్ ఆదేశాలకోసం కనిపెట్టాడు. ఏదైన సంస్థ వారు పిలిస్తే వెళ్లే అనుకూలం ఎక్కువ. రే, భారంతో కుటుంబాలు విచ్ఛిన్నమైన వారికై రోదిస్తూ గడిపాడు. దేవుని మహిమార్ధము ఫలభరితమైన సేవ లభిస్తుందని గొప్ప విశ్వాసముతో గోజాడి ప్రార్దించిన తరువాత ఆ రోజే దేవుడి అనుగ్రహంతో జోన్స్ గారి ఆహ్వానం అందింది. సెప్టెంబరు 16వ తేదీ, అంటే 5 రోజుల తరువాత ఇంకా మంటల బూడిదెలో శవాల వెలికితీత, రోదన, నరకాన్ని గుర్తుకు తెస్తుంది. గొర్రెల కోసం ప్రాణం పెట్టే గొప్పకాపరి గాయ పడిన గొర్రెలను వెతికి

రక్షించి అక్కున చేర్చుకొనే కాపరి అడుగు జాడలలో ఆయన ఆదేశాలకు అనుగుణముగా అబ్రహం లాగా స్వకీయులను వదిలి దూర ప్రాంతాలకు పయనము నేటి దైవ సేవకులు చేస్తున్న త్యాగమే. రేగారు తన భార్య బిడ్డలకు వీడ్కోలు తెలిపి వారికి దూరంగా, ఆహారనియమాలు సరిగ్గా అందుబాటులో ఉండని, సుఖమెరుగని ప్రభు సేవకై అంకిత భావంతో సాగిపోయారు. "ప్రభూ, నీదు ప్రేమ నన్ను తొందర చేస్తున్నది. అర్పింతునే నా సమస్తము, నాకు జీవితంలో గాయపడిన వారికి సంపూర్ణ కుటుంబాలతో ఆనందం కరువై చితికిన బ్రతుకులో భారమైన వారికి, దుఃఖితులకు ఓదార్పునిచ్చే నీ బిడ్డగా నన్ను అభిషేకించు ప్రభూ". అని దారిపొడుగునా కన్నీటి ప్రార్థనతో గడిపాడు.

తన జీవితం, సంపూర్ణ కుటుంబము చెదిరిపోయిన వైనం, కన్నీటి పొరలు 2000 సం॥ సెప్టెంబరు 11వ తేదీ దుర్ఘటన, అనేక ఆర్తనాదాలు తలుస్తూ, ఎందుకో తెలియని ఆవేదన కాల నిర్ణయమా? దైవ శాపమా? దైవమేల్కొలుపా? ఎందరి తల్లిద్రండులు బిడ్డలపై ప్రేమ తుంచుకోగలరు? తాము నాటిన విత్తనం తాము లోకంలో చూపిన మొలక తపించి తల్లడిల్లి అశలన్ని కోటలు చేసుకొని, అనురాగాల ఉహలలో బరోసాతో బందించుకున్న ప్రేగు బందాలు ఏ పాపం చేస్తే ఈ ఫలితం ఒడుదుడుకుల ముళ్ళ జీవితాల ప్రమాదాలలోగాయం తెలియని అరటి ఆకులాగా పెంచిన తల్లిదండ్రుల ఆక్రందన ఆకాశములో బిడ్డల ప్రగతి చూడాలని తలెత్తి చూసే రోజులలో ఎదుర్కొనే ఈ దుర్ఘటన హృదయాన్ని కలిచివేయ సాగింది. కొన, మొదలు లేని ఆలోచనల తెరలు తెరలుగా మనుషులచుట్టూ తిరుగుతున్నాయి, హృదయాన్ని మెలిపెడుతున్నాయి. ఇక మరలా ఈ సంఘటన జరగదనే హామీ ఏది? పరిస్థితి చూస్తే బాధ కంటే భయము ఎక్కువ మనసంతా రోదనతో తల్లడిల్లి పోయింది.

ఈయన న్యూయార్క్ చేరారు. బందోబస్తు తీవ్ర రూపంగా ఉన్నది. విమానశాఖ వారి తనిఖీ జరిగింది. పాస్టరు గారని తెలిపే మెడలో కాలరు చూచి ఎందరో గౌరవాభిమానాలు చూపించారు. రే గారు కాస్త కుదుట పడ్డారు. పాస్టరు గారి ప్రార్థన మాకు కావాలంటూ అనేకులు వెంటపడ్డారు.

సెక్యూరిటీ గార్డులు కూడా ప్రార్ధన అవసరత గ్రహించి ఎటు చూచిన ప్రార్ధనా వేదిక ఆ పెడబొబ్బల ఘోషతో రక్షణ కోసం ప్రార్ధించే ప్రజలతో నిండింది. యోనా హెచ్చరిక గొనిపట్టా ప్రార్ధన, ధూళిలో ప్రార్ధనను మరిపించాయి. క్రీస్తును మోసిన గాడిదకు చప్పట్ల ధ్వని ఆప్యాయముగా స్వీకరించిన అనేకుల మధ్య ఒక స్త్రీ కనబడి "మీరు దైవ పరిచారకులా? బాదితులతో మాట్లాడి ఆదరించడానికి సిద్ధముగా ఉన్నారా" అని అడిగారు కౌన్సిలర్స్. అమెరికాలో కోకోల్లలు దైవాంశాలకు వ్యాధికి, మానసిక రోగులకు, నిరాశాపూరితులకు, వీని ఆవశ్యకత ఎంతో ఉంది. దానికి ప్రత్యేక కోర్సుల తర్ఫీదులో రేగారు ఇష్టపూర్వకముగా ప్రావీణ్యులయ్యారు. మనలో చాలా మందికి ఇవ్వడములో ఆనందం, అనుభూతులు తెలియవు. డబ్బు గాని, ప్రేమాప్యాయతలు తీసుకోవడంలో జోరు, ఇవ్వడములో సూన్యం. అది సరి చేసుకోవాలి. ఒక స్త్రీ రేగారితో మాట్లాడుతూ తెలిపిన సత్యం "మాలో కొందరికి సకల సమృద్ధి వుంది. మంచి ఆహారము, వసతి, డబ్బు, కంప్యూటర్లు. అయితే దేవునికి నివాసయోగ్యముగా ఆతిధ్యాన్ని ఇవ్వనేలేదు. మా హృదయాలు మకిలిలో యిహలోక తాపత్రయాలతో నిండిపోయాయి ఇక ఖాళీ లేదు. తలుపు దగ్గర యేసును నిలబెట్టి తలుపు తట్టినా వినలేనంత హడావుడిగా ఉన్నాము. ఆ ప్రాంత దళాధికారి, రే గారి స్నేహితుడు. గతంలో కలసి సహాయ కార్యక్రమములో పాల్గొన్నారు. దారి సరిలేక ఆయనను వెతికే సమయములో పెళ్ళున విరిగి పడుతున్న శిధిలాల మధ్య మనుషులు జాడ కోల్పోతూ, అతి భయంతో ఆక్రందనలతో చెదిరి, బెదిరిపోయే జనాలు ఎన్నెన్నో దుఃఖ గాధలు వింటూ, తమను సంరక్షించే ఒకరినైన కోల్పోయిన వారు లెక్కించ లేనంతగా ఉన్నారు.

గాయ పడిన శోకసముద్ర ప్రజలు అశ్రువుల ప్రవాహములో నిలిచిన వారికి తన గోడు వినేవారు స్పందించి ఆదరించే వారు కావాలిగానీ, చలికాచుకో అని దూరము నుండి పాటాలు వల్లించే వారు, స్టేజీపైకెక్కి ప్రసంగాలు చెప్పేవారు కాదు. ఇదిగో నీ గమ్యం అలదూర ప్రాంతములో ఈ మలుపులు తిరుగు, సాగు అనే ఉత్తర్వులకన్నా, పదండి అని చేయూతనిచ్చి, చేయిపట్టి గమ్యం చేరేవరకు అదనపు మైలు నడిచే వారు నేడు చాలా అత్యవసరం.

రే గారు చేసింది అదే. ఎడారిలో సెలయేరులా, వేసవి తాపంలో పిల్లతిమ్మెరలా తియ్యని ఆప్యాయతతో తడిపేసే తేనెలూరే పలుకుల నిధి. సుదీర్ఘ ప్రసంగాలు వినే ఓర్పు లేనివారికి బాధలో చేయూత కావాలి. ఇక రే గారి పరిచర్య సాగితే కొంత వ్యవధిలో ఒకరు మాతో వస్తారా అంటూ క్రేన్‌లో చాలా శిధిలమైన స్థలాల మధ్యకు తీసుకొని వెళ్ళగా, ఆ భీభత్సములో భయానక శబ్ధాలతో, అగ్ని జ్వాలల వేడిమిలో, కాలి బుగ్గయిన శవాలు, సగం కాలని శవాలు, బ్రతికిన శవరూపాలు, దట్టమైన పొగల దారిలో యిరుకున పడి కొనవూపిరితో కొట్టుకుంటున్న వారిని వెలికి తీసివేసే జనసందోహం గాబరాగా చేస్తున్న ఆర్తనాదాల తీవ్రతలో నరకంలో మంటల దాటికి ఆ బాధితుల ఆక్రందనలు యివేనా అనిపించాయి. ఆ దుర్ఘటన జరిగిన 30 గంటల వ్యవధిలో బైట పడ్డ బాధితుడితో రే గారు ముచ్చటించాడు. అత్యధిక వేడిమి గల ప్రాంతములో ఉక్కిరి బిక్కిరైపోతూ రోజు 12 గంటల డ్యూటీ నిర్వహించి, శిధిలాలలో వ్యక్తులను వెలికితీతలో లీనమై, గతములో దళాధికారి గూర్చి అన్వేషిస్తే దేవుని సన్నిధికి చేరిన వివరాలు తెలిశాయి. దుఃఖంలో గుండె పిండినట్లు బాధతో కృంగిపోయారు.

సినిమా షూటింగులో హెడ్‌లైట్ల కాంతిని పోలి ఆ ప్రాంతమంతా వెలుగుమయమైన ఎన్నొ వేల లైట్లు. ఆ దీప కాంతిలో రాత్రి పగలు బేధమేలేదు. అక్కడ తన ఇద్దరి పిల్లలను కోల్పోయిన తండ్రిని చూచాడు రే గారు. సిపాయి ఒకరు సంరక్షించే దళములో ముఖ్యుడు ఒకడు. ఇద్దరూ దేశానికి సేవకులుగా ఆ తండ్రి త్యాగ ఫలాలే ఈ బలైన వారు. కేవలం భవనాల కూలివేతా ఫలితం కాదుకాని వారిని ఆదుకునే వారు కూడా స్నేహితుని కొరకు ప్రాణము పెట్టినచో ఆ ప్రేమకన్నా వేరే ఏముందని యేసు చెప్పారు.

“సంపూర్ణ కుటుంబముగా జీవించే అర్హత లేని నన్ను దయామయుల ఆలనా, పాలనలో రక్షించుచున్నావు. నన్ను స్వస్థ పరిచి నన్ను నీ సేవకునిగా ఎన్నుకొని సేవకు పిలిచావు. నన్ను ఈ స్థలానికి ప్రత్యేక ఉద్దేశముతో నీ సేవకై పిలిపించావు. నన్ను నీకు సమర్పించుకుంటున్నాను ప్రభూ” అని ప్రార్ధన. ఆ సాయంత్రం రే గారు బ్యాటరీ పార్కు చేరారు. దగ్గరగా ఒక

మహిళ కనిపించింది. పక్కనే ఒక చిన్న అబ్బాయి 11 సంవత్సరాల వయస్సు నల్లని చెత్త నిండిన సంచి చేతులో ఉన్నది. మీకు ఏమైనా సహాయము కావాలా అని అడిగారు రే. మీ ప్రయాణము ఎటువైపు అని అడగగానే స్టాలిన్ ఐలాండ్ అని జవాబు చెప్పగానే వారి వద్ద గల నల్ల చెత్త సంచి రే గారు అందుకున్నారు. రే గారిని దేవుని పరిచారకునిగా గుర్తించి తన గోడు చెప్పడం ప్రారంభించింది.

"అయ్యా, నా కుమార్తె మాదకద్రవ్యాల బానిస. తన బిడ్డను ఇంటి బైటకు నెట్టింది. వెన్నెముక గాయ పడింది. వీడి పోషణ భారం నాదే. ఈ చీకటి జీవితం నన్ను వదిలేది లేదు." తక్షణం చేయిచాచి బిడ్డను అందుకొని గుండెలపైకి హత్తుకొని చుంబించి తండ్రి ప్రేమను వ్యక్తం చేశారు. రేగారికి తన బాల్య జీవితంలో సంపూర్ణ కుటుంబముతో అమ్మా, నాన్న, బిడ్డలతో కలసి సుఖ శాంతులతో జీవించే భాగ్యం రే గారికి లేదు. అయినా దేవుడు శ్రద్ధ తీసుకొని తనను ఎలా నడిపించి దైవ సేవకునిగా తీర్చి దిద్దారో వివరించారు.

రే గారు 1960లో జన్మించారు. తండ్రి ఎవరో తెలియదు. కాని ట్రక్కు డ్రైవరుగా ఉండే వారు. పచ్చి త్రాగుబోతు. జీతమంతా తాగేవారు. 9 మంది సంతానము. బాధ్యత లేని దేశదిమ్మరి. తల్లి లోకం వేరు. త్యాగమయి కాదు. తండ్రి జైలు పరమయ్యాడు. రొట్టి తెస్తానని బయలుదేరిన తల్లి తిరిగి రాలేదు. నాన్న లేడు-అమ్మ రాదు. పెద్దక్కకు 10 సంవత్సరాలు వయస్సులో వారి అందరి కోసం రొట్టె అడుక్కోవడానికి పక్కింటికి వెళ్ళగా, ఆ కుటుంబీకుల పర్యవేక్షణలో 9 మందికి ఆశ్రయం దొరికింది. అనాథ శరణాలయములో ఉన్న వారిలో కొందరిని పెంపకం తీసుకున్నారు. రే గారు బాల్యములో ఆహార లోపం వల్ల ఆస్పత్రిపాలై చిక్కి శల్యమైయ్యారు. లివర్ చెడి వాళ్ళ నాన్న చనిపోయాడు. దేవుని గొప్ప సంకల్పముతో పిల్లలు లేని ఒక దంపతులు రేని ఆదరించగా సంపూర్ణ కుటుంబముగా 27 సంవత్సరాలు ఆనందముగా సాగింది. భక్తిగల భార్య వివాహము, భార్య గర్భవతి కావడము ఇవన్నీ అమెరికా పద్ధతిలో బిడ్డ క్షేమము కోసం తల్లిదండ్రుల గత జీవితాలు, వారి రక్తములో దోషాలు, దీర్ఘవ్యాధి ఫలితాలు ఇవన్నీ

సేకరించే విలువైన పద్ధతులున్నాయి.

పసిపిల్లలు ఆహుతిగాగల వ్యాధుల గూర్చి విచారిస్తారు. నేరస్తుల వివరాలు సేకరించే ఉద్యోగములో స్థిరపడిన రే గారి బిడ్డ చరిత్రకొరకు రే గారి స్వంత తండ్రి, తల్లి బిడ్డల వివరాలన్ని 1960లో పుట్టిన రోజు నమోదు అయిన వివరాలను బట్టి సంగ్రహించారు.

ఈ తిరగతోడిన పయనం వల్ల రే గారి ఇంటి పేరు లానిగాన్, తండ్రి బంధువుల వివరాలు, 1986వ సంవత్సరము నాటికి తీగ లాగితే డొంకంతా కదిలినట్లు తొమ్మిది మందితో వింతైన అపురూప సమన్వయం అందమైన అనుబంధాల తోరణాల సౌకుమార్యాన్ని అనుభవించారు.

రేకన్నా పెద్ద వాళ్ళ గుండె పగిలిన అనుభవాలు, భయాలు, ఒంటరితనాలు, తల్లిదండ్రుల ఎడబాటు వీటితో గుండె బద్దలైయ్యే బాధ, వ్యధాపూరిత గతమంతా సినిమా రీలులాగా మెదిలింది. దగ్గర నిలిచిన పసివాని నడక మందగిల్లింది. అసహాయ స్థితిలో అమ్మ నిరాదరణ, హింస అమ్మమ్మ దయనీయ స్థితి గుండె చెదిరిన సంపూర్ణ కుటుంబముతో సకల సమృద్ధి ఆనందాలకు దూరంగా నిలిచిన ఆ పేద కుటుంబము పట్ల సానుభూతి పెరిగింది. రే గారిని దేవుని ప్రసన్నత ఆవరించింది. దేవుని ప్రత్యక్ష సన్నిధి, దేవుని చిత్తము పట్ల అవగాహన కలిగినది. ఈ చిన్నారి బాబును ప్రోత్సహించి ఆదరించడానికే, విచ్చిన్న కుటుంబ భారములో నలిగిన వీరిని దృఢపర్చడానికే, గుండె చెదిరిన వారిని బాగు చేయటానికి దేవుని ఆత్మ రే గారికి అభిషేకమిచ్చిందని పూర్తిగా గ్రహించారు.

యెషయా 43:1 – భయపడకము పేరుపెట్టి నిన్ను పిలిచియున్నాను. నీవు నా సొత్తు.

ఒకబ్బాయి ఉన్నాడు. తల్లిదండ్రులిద్దరూ గతములో ఆ బిడ్డను వదిలి పెట్టారు. ఆ అబ్బాయి ఏమయ్యాడో, ఏమి చేస్తున్నాడో తెలుసా? న్యూయార్క్ మారణ హోమానికి బలియైన క్షతగాత్రులను రక్షించే పనిలో ఉన్నారు తెలుసా అని రే గారు చెప్పగా ఆబాబు వెంటనే మీకెలా తెలుసండి అన్నాడు. "ఆ అబ్బాయిని నేనే గనుక". రే గారి జవాబు. ఆశ్చర్యముతో

నోరు తెరచి చూచే సరికి రే గారి ఆలింగనం చేసుకున్న చేతులు కనిపించాయి. అది ప్రేమోద్రేకం. "వారిద్దరి గొంతు దుఃఖంతో పూడుకుపోయింది. నీ బాధ, దుఃఖము నాకు తెలుపు. నేను కూడా అలాగే ఏడ్చాను కదా. కాని బాబు, దేవుడే నీ కోసం నన్ను ఇక్కడికి తెచ్చాడు. దేవుడు నిన్ను ప్రేమిస్తున్నారని మరువవద్దు నీ కొరకు నన్ను పంపారు. నన్ను ఆదరించిన పెంచిన తల్లిదండ్రులు నిన్ను కూడా ఆపేక్షతో మంచి భవిష్యత్తుకై శ్రమించే వారిని దేవుడు ప్రేరేపిస్తారు. నీకు నిశ్చయంగా సహాయం లభిస్తుంది". అని రే తెలిపారు.

నిరీక్షణ లేని స్థితిలో దేవుడే అందరిని కలిపారు. ఈ కలయిక అపురూపం, అసాధ్యం. మన జీవితాన్ని పునరుద్ధీకరించేది ప్రభువే. దేవునిలోతైన అమూల్య ప్రేమ అంచుల్ని తాకుతాయి. ఆ మహా శక్తి గల క్రీస్తు ప్రేమను ఇతరులకు పంచాలని రే గారు డిటెక్టివ్ ఉద్యోగాన్ని తక్షణం వదలి అవ్యస్తంగా ఉన్న పరిస్థితులలో వారికి సంపూర్ణకుటుంబాలుగా లేని అసహాయులకు చేయూతనిచ్చి గిన్నెడు చన్నీళ్ళు త్రాగనిచ్చి దేవునితో చాలా నమ్మకమైన దాసుడా అని ప్రశంస కోసం కనిపెట్టుకున్నారు రే.

# నాకై చీల్చబడ్డ బండ క్రీస్తు

రాజు ఒక పేద యౌవనస్తుడు, తల్లి ఒక పేద విధవరాలు గొప్ప విశ్వాసి పరిశుద్ధాత్మను నిత్యం, సహవాసంగా కొరుకుంటుంది. దేవుని వాక్యం, ప్రార్ధన ఉజ్జీవాన్నిస్తుందని దేవుని ప్రేమ ఘనీభవించనినది, ఎండిపోని నీటి ఊట, అస్తమించని సూర్యుని వంటిది. ఇవన్నీ ఆమె నమ్మకాలు.

యెహుషువా 4:24 - మీరు ఎల్లపుడు మీ దేవుడైన యెహువా యందు భయభక్తులు నిలుచుటకును......... యొర్ధాను నీళ్ళను ఎండజేసినట్లు రాళ్ళను ఎండ జేసెనని.......తెలియపర్చవలెను.

దేవుని సత్యాల్ని వివరించడానికి తగినంత వ్యవధి తల్లిగా ప్రతి ఒక్కరూ తీసికోగల్గితే భావి జీవితాన్ని మార్చడానికి దేవుడు ఆ అనుభావాల్ని ఉపయోగిస్తారు. నీవు చేయగల మంచినంతా చేయగలగినన్ని విధాలలో చేయగల మనుష్యులందరికీ చేయగలిగినప్పుడే చేయి క్రీస్తుపట్ల సుముఖత విశ్వాసం.

పాపానికి విముఖత పశ్చాత్తాపం. పాపభీతి, సంఘనీతి, దైవ ప్రీతి మూడింటిని మర్చిపోరాదని తల్లి బోధన గుండెల్లో దాచుకున్నాడు. ఒక రోజు రాజు తల్లి "ఆశీర్వాదాల స్ధాయి నాలుగు రకాలుగా వుంటాయి. జీవితంలో అర్ధము కావలసిన గొప్ప ఆత్మీయ సత్యాలు జాగ్రత్తగా విను" అంటూ కొన్ని ముఖ్యాంశాలు వివరించింది.

1) సంచి స్ధాయి ఆశీర్వాదము: యిర్మియా 2:13 నా జనులు రెండు నేరములు చేసియున్నారు. జీవ జలములు ఊటనైన నన్ను విడిచియున్నారు. బద్దలై నీళ్ళు నిలవని తొట్లు అంటే సూచించేది చిల్లు సంచి క్రైస్తవులు. ఎంత ఉన్నా చాలదు చాలదు అనే క్రైస్తవులు. సంపాదనంతా సంచిలోనింపితే, ఒక ప్రక్క చిల్లు ఉన్న సంచిలా ఖాళీ అయ్యే స్థితి మరియు క్రీస్తు పాదాలు కడిగిన విలువైన అత్తరు ఖర్చును గూర్చి విమర్శించిన వారి మనస్సు ఇదే. డబ్బు ఖర్చు మనస్తత్వం స్వార్ధంలో పేరాశగల వారి బుద్ది దేవునికి ప్రాధాన్యత నివ్వం వారికి పరోక్షంగా ఆస్పత్రి బిల్లులు, కారు రిపేర్లు ఏదో ఖర్చుతగిలి

నిలువలేని వారై ఉంటారు సంచి స్థాయి స్థితిలో ఉన్నవారు. సరిగ్గా సరిపోయింది బారెల్‌స్థాయి ఆశీర్వాదం

2) తొట్టె స్థాయి, చిన్న గిన్నె స్థాయి ఆశీర్వాదము 1 రాజులు 17:12: తొట్టెలో పట్టెడు పిండియూ, బుడ్డిలో కొంచెము నూనె ఉందని సారెపతు విధవరాలు ఏలియాతో చెప్పింది. సరిగ్గా సరిపోయింది అని చెప్పే అనుభవం. సరియైన స్థలంలో నిలిచి వుంటే దేవుని చిత్తమైతే కాకుల ద్వారా ఆహారం లభిస్తుంది. లేమిలో నింపగల దేవుడు చాలదు అనే పరిస్థితి నుండి సరిగ్గా సరిపోయిన స్థితి, విశ్వాసంతో ముందుగా వున్న కొంచెము పిండి వుంది అని ఆశాభావం కల్గుట. అదే ఆమెను ఆశీర్వదించింది తొట్టిలో పిండి ఆశీర్వాదము.

3) బుట్ట (బాస్కెట్) స్థాయి ఆశీర్వాదము బుట్టస్థాయి ఆశీర్వాదము మార్కు 6:38,43. చాలినంత కంటే ఎక్కువ ఆశీర్వాదము. క్రీస్తు చేసిన అద్భుతాలతో ఐదు రొట్టెలు రెండు చేపల నిచ్చిన బాలుడి త్యాగం. పన్నెండు గంపలు మిగులుగ. ఆ స్థితి చాలా మంది క్రైస్తవులలో వుంటుంది. మనము చేసే చిన్న సహాయము త్యాగాలు తెలియని రీతిలో ఇతరులకు, సమాజానికి ఎంతో ఉపకరిస్తాయి. యోవేలు 2:25. మీ దేవుడైన యెహోవా నామమును స్తుతించునట్లు నేను పంపిన మిడుతలును, గొంగళి పురుగులును, పసరు పురుగులును అనే మహాసైన్యము తినివేసిన సంవత్సరముల పంటను మీకు మరలా యిస్తాను.

4) గిడ్డంగి స్థాయి ఆశీర్వాదము: ఆదికాండము 41:48 చాలినంత కంటే మరింత సమృద్ధి పొంగిపొరలే స్థితి. యేసేబు గొప్ప అధికారిగా గిడ్డంగులలో ఆహారాన్ని దాచి సమృద్ధిగా అనేకులను పోషించే స్థాయి. ఎంతో మంది క్రైస్తవులు అనాథ బాలలను పోషిస్తూ కొన్ని వేల డాలర్లు ఖర్చుతో భక్తి కూటాలలో ఎందరికో రక్షణ భాగ్యాన్నిస్తూ గిడ్డంగి స్థాయి క్రైస్తవులుగా నిలిచే భాగ్యం కొందరికే వుంటుంది. రాజుకీ నాలుగు స్థాయి జీవితాల్లో చివరి రెండు స్థాయికి ఎదగాలనే ఆత్మీయ దృష్టిలో తన పనిని అతి నమ్మకంతో దైవ భక్తితో చేసుకొనేవాడు.

రాజు ఒక డిపార్టుమెంటు స్టోరులో అల్ప వేతనంతో చిన్న ఉద్యోగం చేస్తూ అమ్మను పోషిస్తూ జీవనాన్ని సాగిస్తున్నాడు. ఒక రోజు జోరున వర్షము. వ్యాపారము మందకొడిగా సాగుతుంది. ఒక స్త్రీ స్టోరులోకి ప్రవేశించి ఏదో వస్తువులు కావాలని వేచి వుండడం ఎందరో పనివాళ్ళు చూచి కూడా, బద్ధకంతో పట్టించుకొక, తప్పించుకున్నారు. రాజు మాత్రం ఆమెను సమీపించి, మేడం నేను మీకెలాగైనా సహాయ పడగలనా? అంటూ మర్యాదగా సమీపించి ఆమె కోరిన వస్తువులన్నీ, వాటి వివరాలు, ఖరీదులు, ఆ వస్తువుల పనితనాన్ని చాలా సవివరంగా ఓర్పుతో, నేర్పుతో ఆమెకు చెప్పిన విధం ఆ స్త్రీని ఎంతో ఆనందింపజేసింది. కృతజ్ఞత తెల్పి ఆమె వెళ్ళిపోయింది. కొంత కాలం గడిచింది. అకస్మాత్తుగా ఆ షాపు యజమానికి ఒక ఉత్తరం అందింది "ఒక వర్షం రోజు నాకు సహాయపడిన రాజు చాల సభ్యతగల గుమస్తా" స్కాటులాండులో రాజ భవనంలో ప్రముఖ ఉద్యోగస్తునిగా, సలహాదారునిగా నియమిస్తున్నాను. నేను ఒక రాణిని. విలువైన బాధ్యతగల ఉద్యోగం చేయగల సామర్థ్యం రాజులోనే చూడగల్గాను. క్రీస్తు యేసుకు కల్గిన ఓర్పు, సాత్వీకం రాజులో నేను చూచాను అని రాణి వ్రాసింది. కొంచెములో నమ్మకముగా ఉంటే గొప్ప ఆధిక్యతలో అభినందన పొంగలరు.

ఒక సువార్తికుడు సేవ పూర్తి చేసుకొని అడవి మార్గాన పయినిస్తూ ఎలుగుబంటి బారిపడ్డాడు. పరుగెత్తి అలసిపోయి ఒక బండ, అందులో చిన్న సందు కనుగొని దాగుకొనెను. బండను ఢీకొని లోపలికి రాలేని ఎలుగుబంటి రక్తదారతో కొన్ని గంటల తర్వాత నిరాశతో వెళ్ళిపోయింది. అది సాధారణమైన బండ కాదు. నా కొరకు చీల్చబడిన బండలనే గీతాన్ని రచించి ప్రఖ్యాతిగాంచాడు. బండ సందు, మరుగై జీవించు ఏకాంత అంతరంగ ప్రార్ధన జీవితాన్ని సూచిస్తుంది. అక్కడే సంరక్షణ. భూమి క్రింద బలమైన దుర్గములను కట్టించుకొనవద్దు గొప్ప కట్టడాలు కూలిపోక మానవు. బండపై క్రీస్తు వైపు పునాది వేసుకోవాలి. 1 కొరింథి 3:11 ఈ పునాది యేసుక్రీస్తు ఎవడైనను ఈ పునాది మీద వెండి. వెలగల రాళ్ళు, కఱ్ఱ గడ్డి కొయ్యకాలు మొదలగువాటితో కట్టిన యెడల వాని వాని పని కనబడును.

క్రీస్తు బండ పై యిల్లు కట్టుకోవాలి. అపో 10:1 శతాధిపతి యిల్లు.

1) సువార్త నిలయమైన ఇల్లు: పేరుకు దైవజనుని పిలిపించుకున్నారు. బంధువులు, స్నేహితులు తప్పక వుంటారు. దైవ వాక్యం పై ఆకలిగల గొప్ప వ్యక్తి.

2) ప్రార్ధనలో నిండిన యిల్లు: అపో 12:22 మరియ ఇల్లు పార్ధనా యిల్లు. ప్రార్ధన లేని ఇల్లు దయ్యాల కొంప రొదె పేతురును ఎదుర్కొన్న యిల్లు. అసాధ్యమైన అంశాల కొరకు, సమస్యలు, రోగాలు, అప్పులు, వివాహం కొరకు ప్రార్ధించే ప్రార్ధనా యిల్లు. పేతురు కోసం ప్రార్ధిస్తే జవాబుగా దూత సహాయంలో విడుదలై చేరిన ఇల్లు. నీ ఇల్లు మరియ ఇల్లుగా వుందా?

3) ఆతిధ్య మిచ్చిన ఇల్లు: 1 రాజు 4:4 ఘనేమియురాలైన షుకేవీయురాలు దైవజనునికి ఆశ్రయ మిచ్చి ఆదరించిన ఇల్లు సంతానాన్ని అడగకుండానే అందుకున్న స్త్రీ భక్తునికి ప్రత్యేకించి యిచ్చిన యిల్లు.

4) క్రీస్తు బసచేసిన యిల్లు - క్రీస్తు కేంద్రీకృతమైన యిల్లు: మరియ మార్తలు క్రీస్తుకు ఆతిధ్యమిచ్చి సేదదీర్చిన ఇల్లు. మరణం నుండి జీవాన్ని పొందుకున్న ఇల్లు. బండ మీద కట్టబడిన గృహం స్థిరమైనది. ఆశీర్వాదాల నిలయము. స్వంత నిర్ణయాలు, జ్ఞానము సమసిపోతాయి. యిసుక పై కట్టిన గృహం, బండ మీద గృహానికి ఒకే పరిస్థితి. వాన, వరద వచ్చింది. శ్రమలు అందరికీ తప్పవు. గాలి విసరుట, సైతాను తంత్రాలు ప్రతి దినము ఎఫెసి 6:13 సర్వాంగ కవచాన్ని ధరిస్తూ స్థిరమైన విశ్వాస జీవితం జీవిస్తూ మనకై చీల్చబడిన క్రీస్తు అనె బండపై యిల్లు కట్టుకోవాలి.

సామెతలు 30:25 - చిన్న కుందేళ్ళు బలములేని జీవులు అవి పేటు సందులలో నివాసము కల్పించుకొనును. బలము, శక్తి లేనివి, మిగిలిన జీవులతో పోటీపడి జయించలేని బలహీన ఘటములు. కాని స్వయం రక్షణ కొన్ని జంతువులు చేసుకొనగలవు. కాని బండ సందులలో నివాసము కల్పించుకొనుచున్నవి.

1 కొరింథి 10:4 – ఆ బండ క్రీస్తు! ఆత్మ సంబంధమైన ఒకే పానీయము చేసిరి. ఏలయనగా తమ్మును వెండించిన ఆత్మ సంబంధమైన బండలోనిది త్రాగిరి ఆబండ క్రీస్తే.

కీర్తనం 104:18 – గొప్ప బండలు కొండ మేకలకు ఉనికిపట్లు. కుందేళ్ళకు బండలు ఆశ్రమ స్థానాలు. మన ఆశ్రమ స్థానాలు ఆస్తిపాస్తులా? పలుకుబడా? లేక బండయేసు క్రీస్తా? అన్ని వైపులా ప్రమాదము ఆవరించినప్పుడు బండ సందులలో దాగి. యుక్తముగ తప్పించుకోవాలి. ఏ శత్రువు వచ్చి మీద పడినా ఆ బండను ముందుగా డీకొనిన శత్రువుకే కష్టము. క్రీస్తు అను బండ మీద ఢీ కొనువారు నాశనమగుదురు. దేవుని బిడ్డ క్రీస్తు అను బండ సందులో జీవిస్తే మరుగై జీవిస్తే ఏ శక్తి ఏమి చేయజాలదు. బండ యేసు క్రీస్తులో మరుగైన జీవితము కావాలి. మోషెతో "ఇదిగో నా సమీపమున ఒక స్థలమున్నది. నీవు ఆ బండ మీద నిలువవలెను. నా మహిమ నిన్ను దాటి వెళ్ళుచుండగా ఆ బండ సందులో నిన్ను వుంచి నిన్ను దాటి వెళ్ళు వరకు నా చేతితో నిన్ను కప్పెదను" నిర్గ 33:21,22 యెషయా 33:2 "మన ప్రభువు మనుష్యులు గాలికి మరువైన చోటువలెను, ఎండిన చోట నీటి కాల్వ వలెను, అలసట పుట్టించు దేశమున గొప్ప బండ నీడవలెను ఉన్నాడు. యెహోవా శైలము, నా కోట, నన్ను రక్షించుకేడెము. నా రక్షణ శృంగము, నా ఉన్నత దుర్గము, నా దేవుడు, నేనాశ్రయించియున్న నా దుర్గము కీర్తన 12:2.

ఆ శ్రయ దుర్గము బండ క్రీస్తే.

# అభాగ్యులపై అనంతప్రేమ చూపు అద్భుత దేవుడు

యెషయా 53:5- అతడు పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలుగుచున్నది

నలుగురి సంతానంలో అవాంచనీయమైన అనారోగ్యాలను ప్రభువు ప్రేమతో అంగీకరించిన భక్తి గల పుణ్యదంపతులకు 1996వ సం॥లో వినయకుమార్ జన్మించిచాడు. తరువాత సంవత్సరంలో జిమి, జోయ అనే విభిన్న కవలల ఉనికి వారిని చాలా ఆనందంతో దేవుని స్తుతించి ఘనపర్చు భక్తులుగా రూపొందించింది.

దేవుని సృష్టి వల్ల మానవునికి మరొక సృష్టికి వారసులయ్యే ధన్యత ఎంత గొప్ప సంగతి? వీరిముగ్గురి బిడ్డలు రూపాలు, భావాలు దేవుని ప్రత్యేక వరాలని గ్రహించి మరెక్కువ సంతానము కావాలని కోరుకున్నారు. తొమ్మిది సంవత్సరాల నిరీక్షణలో మూడు సార్లు గర్భవిచ్చినత తర్వాత అల్ట్రా సౌండు పరీక్ష ద్వారా కవల బిడ్డలు గర్భంలో ఉన్నారని తేలింది.

మూడు వారాల తర్వాత ముగ్గరు బిడ్డలు (ట్రిపిలెట్సు) అన్నారు. ముగ్గురు కాదు నలుగురు బిడ్డలు గర్భంలో రూపుదిద్దుకుంటున్నారని 14 నెలల తర్వాత పరీక్షల ద్వారా తేలింది.

డాక్టరు గారు చెప్పిన వివరాలలో యిద్దరు ఒకరకం కవలలు గాను, మరొక జంట విభిన్న కవలలుగా బహుగా బలహీన స్థితిలో వున్నందువల్ల కనీసము యిద్దరు బిడ్డలు క్షేమంగా ఉండాలంటే మరొక యిద్దరిని గర్భ విచ్చన్నము కావించే అవకాశాలు అవసరమున్నదన్నారు. తల్లి ఆవేశం, ఆవేదనతో తల్లడిల్లి పోయింది. గర్భఫలము యెహోవా యిచ్చు బహుమానము. దేవుని కృపను దూరం చేసే మానవ ప్రయత్నం పాపమంది.

మరోమూడు నెలల తర్వాత 12 వారాలు గడువుండగనే బిడ్డలు పుట్టారు. నలుగురు బిడ్డలొక్క రోజులో జన్మించగా మొత్తము ఏడుమంది సంతతికి మాతృత్వాన్నిచ్చిన తల్లికి అనేక సవాళ్ళు ఎదుర్కొనే కృప ప్రభువిచ్చారు. ఆమె దేవుని బిడ్డ. దేవుడు మర్చిపోడు. గాడాంధకారపు

లోయలో భయంలేని స్థితిలో లోయానుభవం తర్వాత పర్వతానుభవాలు కాచుకొని ఉంటాయి. తోటమాలి దేవుడు. ప్రతి బిడ్డను నాటిన లక్ష్యం నెరవేర్చాలంటే ప్రేమ అనే పువ్వు సమయం అనే తోటలో వికసిస్తుంది. మన కష్టాలు ఉపయోగించుకొని మనలను మంచి వారుగా చేస్తాడు.

మనోనిబ్బరం, కృషి వికలాంగులను కూడా విజేతలుగా మార్చగలదు. తల్లి పాలు త్రాగి కౌగిలిలో ఆనందిచే అర్హత ఏ ఒక్కరికీ లేదు. బలహీనంగా జన్మించిన వారిని వెంటిలేటర్లలో ఆస్పత్రి యాజమాన్యంలో పోషించడం తప్పులేదు. స్వకీయులు ప్రార్థనాపరులైన సంఘస్తులు, యింటివారు స్వచ్ఛంద సేవా ప్రార్థన బృందాలు దూరంగా నిల్చి ప్రార్థించడం మాత్రమే గాని స్పర్శించే అవకాశం లేదు. మానసిక ఒత్తిడిలో భారంగా కొన్ని వారాలు నడిచాయి.

కొన్ని ప్రార్థన జవాబులకు మన ప్రార్థన కోసమే కనిపెట్టే దేవుడు మనకు ఎదురయ్యే కష్టాలు మనము మరింత పెద్ద ప్రమాదములో చిక్కుకోకుండా కాపాడతాడు.

సమస్యలలో దేవునిపై ఆధారపడే స్థితి, నమ్మకము యిస్తూ ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని ధృడపరుస్తాయి. సహనాన్ని అభివృద్ధిపరుస్తాయి. మంచి కలప ఎదగడం తేలికకాదు. ఎంతగాలిలో తేలితే, అంత దృఢమవుతుంది. ఎండ తగిలి వానకు తడిచి, మంచు ముంచితే మనిషికైనా, మానుకైనా మంచిది.

నలుగురి సంతతిలో సుమంత అనే పాప పుట్టిన నాలుగు వారాలుగా కంటిలోపం ఉందని గమనించి నాలుగు గంటల శస్త్రచికిత్స చేసారు. తల్లి సకారాత్మక భావాలలో గుడ్డిపాపను దేవుడెవుడూ నాకివ్వరు. మంచి బిడ్డగా మార్చే అద్భుత దేవుడు సమస్తము నూతనముగా మార్చే స్తుతికి పాత్రుడని నిబ్బరంగా ప్రార్థించిన ప్రార్థన ఫలితంగా నేడు ఆటపాటలు, నృత్యం అభిరుచిగల పాపగా స్కూలులో రాణిస్తుంది. ఐతే కుడికన్నుకు చూపు లేదు. ఒక్క కన్ను చాలు ప్రభూ, నీ సృష్టిని చూస్తు స్తుతించగలను జీవించగలనని ఉత్సాహంలో సుమంత సాక్షమిస్తుంది. ఏడుగురు సంతానానికి తల్లిని కావాలని సుమంత కోరిక.

ఇక రెండవ సంతానం సుమన్ విభిన్న కవలలలో ఒకరైన సుమన్

మెదడులో రక్తస్రావం ఉందని పుట్టిన మూడవ రోజు తెలుసుకొని మెదడు చెడి, మూర్ఛలు, అంగవైకల్యత రావచ్చన్నారు. మరింత పట్టుదలతో తల్లి దేవుని పాదాలు ఆశ్రయించింది.

క్రీస్తు ప్రేమ మనందరి మధ్య తిరుగుతూనే ఉంటుంది. ఆ ప్రేమ శక్తి మోడుబారిన ఆశల మీద ప్రాణ వాయువుని చిలకరిస్తూనే ఉంటుంది. విశ్వాసము, ప్రేమ, దయవంటి బంగారు పంట లెక్కడ పండుతాయంటే దుఃఖం అనే నాగలి సాగుచేసే నిండైన భక్తిపారవశ్యంలో నిలకడగా దేవుని ప్రేమించే ప్రతి గుండె పొలంలోనే! కష్టాలు రానీ, నష్టాలు రానీ శోకాలు గుండెల్ని చీల్చనీయ్. శోధనలే సోపానాలై ఉదయమయ్యే వరకు నీడలు కలిగేదాక స్వర్గ ద్వారాలు పిలిచేదాక స్వర్ణ సింహాసనాలు ఎదుట నిలిచేదాక ఓర్పుతో సాగిపోవాలి.

గొప్ప గాయకుడిగా తీర్చి దిద్దిన దేవుని వరం సుమన్ పూర్తిగా జారెడు కుర్చీకే పరిమితం. జ్ఞాపకాలు కోల్పోయే బలహీనత అయితేనేమి వింతగా వినోదపరిచే హాస్యము ఉంది. యిల్లంతా ఆనందంతో నవ్వులు చిందులు తొక్కే ఉనికిలో అలరిస్తున్నాడు.

అగ్నిమాపక రక్షణ భటుడు కావాలని ఆకాంక్ష. సుమన్ కంటున్న గొప్ప కలలు ఆశయాలకు చక్రాల బండి అడ్డు రాదు అని నిండు కృతజ్ఞతతో స్తుతిగీతాల నిలయంగా నిలిచారు. మరొక కవల జంట సుధీర్, పుట్టినప్పటి బరువు 1 పౌను 13 ఔన్సులు అందరికంటే మిన్న అయిన ఆరోగ్యవంతుడై సౌమ్యంగా నిదానస్తుడిగా, అమాయకునిలా కనిపిస్తాడు. కేప్టెన్‌కుక్ కథల ప్రియుడు. ఏదో ఒక అల్లరి చేయడానికి ప్రయత్నిస్తూనే ఉంటాడు.

యిక చివరి వాడు సుదర్శన్‌కు గుండె జబ్బు. ఆపరేషన్ తప్పని సరి అయినా బ్రతకడం కష్టం అన్నారు.

అంకిత భావంతో దైవ భక్తితో చేసే వైద్య పరిచర్య అసమానమైనది అద్భుత శక్తి గలది. అంతా కలసి ప్రార్థన చేసి ఆపరేషను ఆరంభించి విజ్ఞాపనా ప్రార్థన ఫలితంగా నాలుగు సుదీర్ఘ గంటల సమయానంతరము డాక్టరు గారు వార్త కావాలా? మరింత మంచి వార్త కావాలా అని అడిగి

వారి అనుభవంలో అతి చిన్న బాలునికి గుండె ఆపరేషన్ చేయడం అదే ప్రప్రథమమని, దేవుని ఆద్భుత స్వస్థతాశక్తి ప్రభావమని ఒప్పుకున్నారు. సున్నితమైన మనస్సుగల సుదర్శన్ గుండె గరగర చప్పుడు తప్ప ఆరోగ్యానికి ఢోకా లేదు. సున్నితమైన మనస్సాక్షిలో దయతో ప్రవర్తించే బిడ్డగా తల్లిదండ్రులు పట్ల ప్రేమను వ్యక్తపర్చేవాడుగా వర్ధిల్లుతున్నాడు. భవిష్యత్తులో అంతరిక్షంలో గొప్ప ఆఫీసరు కావాలనే ఆకాంక్ష. టెన్నిస్ ఆడాలంటే ప్రాణము. ఏడుగురి బిడ్డలు ఒకరి సహకాంతో ఒకరు చక్రాల బండి జరుపుకుంటు నవ్వుతూ తృళ్ళుతూ గీతాలాలపిస్తూ సాగిపోతున్న జీవన సరళిని గమనిస్తున్న ఆ తల్లిదండ్రుల హృదయం కృతజ్ఞతలో ఉప్పొంగింది.

తల్లిదండ్రులు ప్రేమ అంగవైకల్యంతో ఆనారోగ్యం పీడితులపట్ల, ఓర్పు సహనము దీర్ఘశాంతం యివన్నీ గలతి 5:22 ఆత్మీయ అహార ఫలాల పంటను పండిస్తూ ఫలాలను తాజాగా అనుభవిస్తున్నారు. యివన్నీ దేవుని ప్రేమ అనూహ్యామైన సంకలనాలుగా ఘనపరస్తున్నారు.

కీర్తనలు 139:15 నేను రహస్య మందు పుట్టిన నాడు భూమియొక్క అగాధ స్థలములలో విచిత్రముగా నిర్మింపబడిన నాడు నాకు కలిగిన యెముకలును నీకు మరుగై యుండలేదు. నేను పిండమునై యుండగా నీ కన్నులు నన్ను చూచెను. గొప్ప విశ్వాసం గొప్ప శ్రమల కాలంలో నిర్మాణమవుతుంది.

# గేటు మూయండి క్రీస్తుతో పయనించండి

యెషయా 43:2 – నీవు అగ్ని మధ్యను నడుచునపుడు కాలి పోవు జ్వాలలు నిన్ను కాల్చవు.

దానియేలు 3:25 – నలుగురు మనుష్యులు బంధకములు లేక అగ్నిలో సంచరించుట చూచుచున్నాను. వారికి హాని యేమియు కలుగలేదు. నాల్గవ వాని రూపము మాసము దేవతల రూపమును పోలినది.

ఒకానొక తుఫానులో ఓడ బ్రద్ధలై సుదీర్ఘ ప్రాంతంలో ఒక అనామక దీవిలో చిక్కుకున్న విశ్వాసి ఒంటరిగా చాల కాలము ఓర్పు, సహనము, నిరీక్షణతో ఎవరైనా రక్షించడానికి వస్తే ఎంత బాగుంటుంది! ఆ రోజు ఎప్పుడు ప్రభూ? అని రోజూ భక్తితో ప్రార్ధించుకొనేవాడు. ఆశతో ఆసక్తితో కనిపెట్టేవాడు. ఒక రోజు అతనికున్న చిన్న గుడిసెలో స్వల్ప వస్తువులన్నీ, తన జీవనధారమైన వాటికి నిప్పంటుకొని మంటలు రేగాయి. ఆ జ్వాలల ఉనికిని చూచి దారి తప్పిన మరొక ఓడలో ప్రయాణికులు అనామక ద్వీపాన్ని చేరి, శోకంతో నిశ్చేష్టుడై తిలకిస్తున్న తమ ప్రాంతీయుడిని చూచి ఆదుర్దగా గుండెలకు హత్తుకొని తిరిగి వారి స్వస్థలానికి చేర్చారు. తన యావదాస్థిని పోగొట్టు కొన్న మంటల జ్వాల తమ ప్రాంతీయుణ్ని దగ్గగా చేర్చి రక్షించింది. నాల్గవ వ్యక్తిగా జ్వాలలో నిల్చిన క్రీస్తు మన మధ్య ఉంటూ ప్రతి శ్రమతో క్రొత్త పాఠాలు నేర్పిస్తూ ఉంటారు.

ఫిలిప్పీ 3:13,14 – వెనుక ఉన్నవి మరచి ముందున్న ఉన్నత పిలుపునకు కలుగు బహుమానము పొందవలెనని గురి యొద్దకే పరుగిడుచున్నాను.

మీరు జీవిత బాటలో పని చేస్తున్నపుడు మీ వెనుకున్న గేటుల్ని మూయడాన్ని మరవకండి. హృదయ వేదనలు, అపజయాలు వెన్నంటే రారాదు. మరపు కావాలి. గతంలో అపజయాల విషయంలో నష్టపర్చిన సంఘటనల గేటును మూయడానికి గుర్తించుకుందాము. మనము మరువవలసిన దాన్ని గుర్తు చేసుకున్నప్పుడు ఓటమిని ఆహ్వానిస్తున్నాము.

రీటా, తిమోతిలు నివసిస్తున్న ఇల్లు అగ్నికి ఆహుతయింది.

ఉన్నదంతా కాలిబూడిదయ్యింది. వారు పరదేశులము, యాత్రికులము అని పూర్తిగా గ్రహించి మనము క్రీస్తువారం. పరలోక వారసులం. ఈ లోకంలో సజీవులను బ్రతికే ఆధిక్యత నిచ్చారనిస్తుతించారు.

ఏ ఒక్కరూ ఈ లోకంలో జీవిస్తూ సమస్తాన్ని కోల్పోయి క్రొత్తగా ప్రారంభించాలని, ఇంటిని నింపుకోవాలని కోరుకోరు. కాని ఈ అగ్ని పరీక్ష క్రొత్త జీవాన్ని జీవితాన్నిచ్చింది. క్రొత్తగా యిల్లు కట్టడం ప్రారంభమయింది. సరిగ్గా కొన్ని రోజుల క్రితం క్రిస్మస్ కాలంలో చలి అంతటా ఆవరించిన స్థితి, దట్టమైన మంచు. సున్నా డిగ్రీల ఉష్ణోగ్రత. మధ్యాహ్నం భోజనం సిద్ధపరిచే వేళ ఆకస్మాత్తుగా పాతపొయ్యిలోని మంట గోడలకు తాకి పై కప్పుకు చేరి వాడుక గదిలో మంటలు వ్యాపించాయి. పొగలు దట్టంగా అల్లుకోగా పొగలు చేప్పే గొట్టము శబ్దం కోల్పోయింది. ఆరని జ్వాలలు ఇంటి క్రింది భాగం చేరి క్రిస్మస్ బొమ్మలు, ఇంటిలో విలువైన సామాగ్రి అంతా మంటల మయమైపోతుంటే వెర్రి కేకలు వేస్తు మంటలు ఎటునుండి ఎటు వ్యాపిస్తున్నాయో అర్ధంకాని అయోమయంలో ఆక్రందన. రైలు వేగము పుంజుకున్నట్లు మంటలు ప్లాస్టిక్ చెక్కలతో సహా అంతా బస్మమవుతుంటే ఇంటిలో మంటార్పే పరికరము సహకరించలేదు. "పిల్లలారా పరుగెత్తండి" అని అరుస్తూ ముగ్గురు పిల్లల్ని రెక్కలు పట్టి ఈడ్చుకొని బయట ఎముకలు కొరికే చలిలో కాళ్ళు చేతులు కొంకర్లు పోతుంటే అలాగే బయటపడి ప్రక్కిల్లు చేరి బిడ్డలను హత్తుకొని, సర్వమూ జీవము లేని ఆస్థికి దూరమయ్యారంది రీటా. జీవమున్న సజీవ అమూల్య సంపద దక్కింది. ఆ అమూల్య సంపద, దేవుని బహుమానం సంతానమే అది నిత్యం గ్రహించి స్తుతించి ప్రార్థించాలి. ఈ బిడ్డలకన్న మిన్నయిన గొప్ప ఆస్తి దేవుని బహుమానం మరొకటేదీ? ఇక నెమ్మదిగా జరిగిన ప్రమాదంలో గత అగ్ని ప్రమాద పరిస్థితుల్లో జీవితానికి, తర్వాత వారి పద్ధతిలో నడిపే జీవనసరళికి తేడాని బేరీజు వేసుకోగల్గారు.

ఈ అధిక నష్టం, ఐశ్వర్యహీనుల్ని చేసినా, అతి పేదవారినిగా మిగిల్చినా దేవునితో గొప్ప ధనవంతులే.

2 కొరింథి 8:9 ఆయన ధనవంతుడైయుండియు మీరు తన దారిద్ర్యము

వలన ధనవంతులు కావలెనని మీ నిమిత్తము దరిద్రుడాయెను. దీని అర్థం ఇహలోక భోగాలకు అతీతంగా నిల్చారు.

1 పేతురు 1:7 – నశించుపోవు సువర్ణము అగ్ని పరీక్ష వలన శుద్ధపరచ బడుచున్నది కదా!

దేవుడు ఈ అగ్ని ద్వారా ఇహలోక సంపదను మించి దేవుని చల్లని నీడలో అత్యంత విలువైన వాగ్దానాల ఆస్తితో ఆయన కృపా హస్తాలతో బంధీలుగా అతి చేరువుగా దేవునికి సన్నిహితులయ్యారు. బలహీనతలో బలం. శ్రమలో ఆనందాన్నిచ్చే దేవుడే మనకు ఆశ్రయం, దాసత్వంలో స్వతంత్రం ఇచ్చే దేవుడిలో సర్వస్వం ఆయనే. వెర్రితనంలో జ్ఞానము ఓటమిలో విజయము, మరణంలో నిత్య జీవం ఇవన్నీ యివ్వగల్గిన మన రక్షకుడు ఏసుక్రీస్తు.

ఈ పర్యాయము క్రొత్త ఇంటిలో వస్తువులను సర్దుకోవడంలో కూడా ఎంతో వివేకము. కేవలము బిడ్డలకై మూడు అలమారాలు ఆట వస్తువులకై ప్రత్యేకింపబడ్డాయి. కట్టుకునే బట్టలు అవసరానికి మించి వుంటే సేల్వేషన్ ఆర్మీ ద్వారా పేదవారికి దానం చేసారు. ఇక వారి గమ్యం ఒకటే, అత్యవసరాలకు మించి ఏదీ కోరుకోకుండా పరిమితంగా జీవించడం. దేవుడు కొన్ని నష్టాలు లేకుండా లాభాలు లభించవని యిరుకులో బాధలో దూసుకుపోవాలని, త్రోసుకుపోవాలని నేర్పుతారు.

గత జీవనశైలి మారింది. ఎక్కువ సమయము దేవుని ప్రేమించ డానికి, దేవునికి వ్యతిరేకంగా సమయాన్ని దుర్వినియోగం చేయకుండా ప్రతి క్షణం అవగాహనలో జీవిస్తూ కష్టించి పని చేస్తూ ఇహలోకంలో పరలోకానందం అనుభవించే స్థితికి చేరారు. మార్పు చేయలేనివి అంగీకరించడం మార్పు చేయగల భావాలు మీలో మార్పుచెంది దేవుని స్వరూపానికి రావాలని తెలిసింది.

ఒకప్పుడు పోగొట్టు కోవడం నేడు పొందడానికే. వారికున్నది చాల స్వల్పం. వారి హృదయాలనిండా నింపుకున్న క్రీస్తు ప్రేమ క్రొత్తగా నేర్చుకున్న పాఠాల అనుభవాల పెన్నిధి వర్ణించలేనిది. ఈ లోకంలో నాశనం

కాలేని గొప్ప ప్రభువు నేర్పిన ఘనమైన పాఠాల అనుభవాల పెన్నిధి. వెనుక వున్నవి మరచి ముందు చూపుతో యేసు వైపు చూచుచూ సాగిపోనేస్తం. I have decided to follow Jesus no turning back no turning back.

ఎటువంటి శ్రమలందునూ ఆదరణ నీకిచ్చునని గ్రహించి నీవు యేసుని చేరిన అంతులేని ఆదరణపొందెదవు. రమ్మను చున్నాడు......... వాంఛతో తన కరమును చాచి రమ్మనుచున్నాడు.

# ఇప్పుడు నీకు సంతోషమేనా ప్రభూ!

రూతమ్మగారు అవివాహిత. దేవునికి తన జీవితాన్ని, సమయాన్ని సమర్పణ చేస్తూ ప్రధానంగా జైలు సందర్శన, ఖైదీల ఆత్మీయ రక్షణకై పాటుపడేది.

జైలులోని ఖైదీలు ఏకాంతగా తమ స్వకీయులకు దూరంగా, గతంలో వారి పాపాలకు ప్రయాశ్చిత్తంభావనలో గడిపే వారికి రూతమ్మ ఒక గొప్ప ఆదరణ.

లూదియా అనే ఒక ఖైదీ సతీమణి తన భర్తను సందర్శించి రూతమ్మను చూచి ఒక్క క్షణం ఆగింది. రూతమ్మ పనులన్నీ పూర్తి చేసుకొని చాల అలసటగా నడుస్తూ తన వద్దవున్న స్వల్ప సొమ్మును తడిమి చూచుకొంది.

రూతమ్మ చాలా సార్లు ఖైదీల బంధువులకు ఆవశ్యకతలోని వారికి తన స్వంత ఖర్చులకు స్వల్పంగా ఉంచుకొని దేవుని పేర అనేక పేదల అవసరాలు తీర్చేది. అనేకులలో లూదియా ఒకామె.

లూదియాకు ఏది కావాలో రూతమ్మకు తెలుసు. ఒకొక్కసారి స్వంత ఆలోచనలు తప్పవు. తన అవసరాలకు కొంత సొమ్ము కావాలి ఎవరైనా లూదియాకు యివ్వాలంటే ఎలా అనే అలోచనలో ఉంది. “కులాసా? ఏమన్నా కావాలా” రూతమ్మ ఆప్యాయత, ముక్తసరి మాటగా అడిగింది. ఆమెకు బాగా తెలుసు లూదియాకు తినడానికి ఆహరమే చాలదు. రూతమ్మలో దేవుని పరిశుద్ధాత్మ తీవ్రంగా గద్దించిది. యితరుల అవసరాలు దయతో ఉండాలి అనే ఆత్మప్రబోధానికి లోబడింది. జాలిగొలిపే చూపుతో “నీకు తెలియని స్థితికాదుగా, నేనేమి అడగగలను?” అని చాలా హీనస్వరంతో దీనంగా పలికి లూదియా వెంటనే తన ఆస్తి అంతా కలపి 15 డాలర్లలో 10 డాలర్లు తీసి లూదియా చేతిలో పెట్టింది. చిన్నగా ప్రార్థించింది “ప్రభూ, నీవిచ్చిన ఆస్తిని పేదవారికి అందించడంలో జాప్యం చేసాను. నన్ను మన్నించు” వెంటనే లూదియాతో అంది “ఏదో పరధ్యానంలో నీవు కోరిన

ఆప్యాయత అందించడానికి ఆలస్యం చేసాను నీ అవసరాలు నాకు తెలుసు నీకేదికావాలన్నా నా చెంతకురా, నీ ఆరోగ్యమెలా ఉంది? నీ బిడ్డలెలా ఉన్నారు అంటూ మమతానురాగాలతో గుండెలకు దగ్గరగా చేర్చుకొని వెన్నుతట్టి ధైర్యం చెప్తూ ఆదరించింది. ప్రభువు మెల్లని స్వరం, నీ కోసం 5 డాలర్లు దాచుకున్నావు. నీకన్నా లూదియాకే అవసరముంది నీకు తెలుసా అన్నట్లు మనసాక్షి గద్దించి, తక్షణం తన మిగిలన 5 డాలర్లు ఆప్యాయంగా యిస్తూ "ఇదికూడా ఉంచేసుకో లూదియా ప్రభువునిన్ను ఆదరిస్తాడుగాక క్రైస్తవ జీవితం భారమైన కొండ ఎక్కడం వంటిది. లిఫ్టులో తక్షణం వెళ్ళడం కాదు.

క్రైస్తవునికి దేవుడు కష్టాలు ఇచ్చి మురగ బెట్టడు గాని మెరుగుపెట్టి ఆత్మీయ అభివృద్ధిలోనికి తీర్చిదిద్దగలరు. పరలోకంలో విషాదం కాదు అంతా ప్రశాంతతే. ఇప్పటికి మన శిలువలో ఆయన రేపటి లాభాన్ని చూస్తారు. జీవిత కాలమందే శారీరక మానసిక భావోద్రేకపరమైన లోపాలు ఉండవచ్చు అవితాత్కాలికమే. తారా మండలాన్ని శాసించే దేవుడు ఉరుములను విసిరేసే దేవుడు మెల్లగా నావను నడిపిస్తాడు. చల్లగా దరిచేరుస్తాడు పూర్తిగా ఆయనపై ఆధారపడితే పూర్తిగా ఆధరాపడదగిన వాడుగా కనిపిస్తాడు. అందుకున్న 15 డాలర్లతోపాటు ఆధ్యాత్మిక సందేశాన్ని అందుకొని లూదియా వెనుదిరిగిన సమయంలో ప్రభువు స్వరం మరలా వినిపించిది. భళా నమ్మకమైన మంచి దాసురాలా" జవాబుగా "ఇప్పుడు నీకు సంతోషమేనా ప్రభూ" అంది. ఇక మెల్లగా జైలు లోనికి ఒకసారి వెళ్ళి లూదియా భర్తతో కాసేపు దేవుని విషయాలు నిరీక్షణ గూర్చి జక్కయ్య కధ చెప్పాలని ఆత్మలో దాగిన ఆత్మీయ కృప వివరించాలని పాఠం సిద్ధం చేసింది.

## *యేసు ఎవరు?*

యోహాను 1:2 – అదిలో దేవుని యెద్ద ఉన్నవాడు

ప్రకటన 1:8 – ఆల్ఫా, ఒమేగా, ఆది, అంతము దేవుడే

చెట్టును మ్రాను అని కూడా అంటారు. చెట్టు మధ్య మనిషి చెట్టు

మీద మనిషి, చెట్టు ఎక్కిన మనిషి, చెట్టుపై వ్రేలాడిన మనిషి, చెట్టు మ్రాను, మ్రానులతో పనిచేసే వడ్రంగి క్రీస్తు. నజరేతులో మనుష్యుల దయ, దేవుని దయతో పెరిగాడు. తండ్రికి సహాయ పడ్డాడు.

చెట్టు ఎక్కినవ్యక్తి

లూకా 19:1-10 గుబురాకుల్లో కూర్చున్న పొట్టివాడు వివరాలున్నాయి. మనము నశించి పోతున్నాము. పాపాలు చేసి దేవుని శిక్షకు అర్హులమయ్యాము. జైలుపాలయి శిక్ష అనుభవించే వారకి నిరీక్షణ జక్కయ్య కథ. యేసును చూడాలని చెట్టుఎక్కాడు ఏసుకు కనబడకుండా ఉండాలని తన చేస్తున్న పనులు ఎవరికి తెలియకూడదని చెట్టు ఎక్కాడు. మనుష్యులందరు ఆధ్యాత్మిక, నైతిక విలువల్లో పొట్టివారే. పొట్టి తనమనేది పాపం. పాపము పోవడానికి చెట్టు, పుట్టలు, గుట్టలు, మిద్దెలు, కొండలు ఎక్కుతారు కనబడకుండా దాగిన స్థితి

కీర్తనలు 94:9

చెవులను కలుగజేసినవాడు వినకుండునా? కంటిని నిర్మించినవాడు కానకుండునా అన్నీ గమనించే సత్యాన్వేషకుడు ఆధ్యాత్మిక చింతన గలవారిని యేసు పిలుచుచున్న కాలమిది. రహస్య పాపము నుండి దిగివచ్చి వెంటనే క్రీస్తును చేర్చుకో, నీ బ్రతుకు మారుతుంది. శిక్షాకాలము దేవుడు తగ్గించగలడు.

జక్కయ్య రహస్య భక్తి కల్గి ఉన్నాడు. దేవుని దగ్గర దాపరికం తగదు. సాక్షముకావాలి మత్తయి 10:32

ఎవడు నన్ను ఎరుగననునో పరలోకమందు నా తండ్రి యెదుట నేనును ఎరుగనందును. దేవుని దర్శన కాంతిలో మనము దాగియున్న స్థలాలు, రహస్యంగా దాచుకున్న దోషాలు తగవు. దేవుని చేరాలంటే, అంతస్తు, అధికారము, గౌరవము వదలాలి.

మత్తయి 16:24 - తన్నుతాను ఉపేక్షించుకొని సిలువను మోయాలి. అంతస్తు విడిచి, అధికారము మరిచి గౌరవాలు, అహంకారాలు ప్రక్కన

పెట్టాలి. క్రీస్తును ఎందుకు చూడాలని ఆశ? శారీరక స్వస్థత, సమృద్ధి భోజనము సూచక క్రియలు, బోధలలో తప్పుపట్టాలని, విమర్శించాలని, అవమానపర్చాలని, అధికారమేదైనా దొరుకుతుందని. కాని పరలోక సందేశం వినిపిస్తూ ప్రభువే పేరుపెట్టి జక్కయ్యా దిగిరా అని నీ దగ్గరకు నీ హృదయం లోకి వస్తారు.

పచ్చని కొమ్మ గుండెల్లో చేరిస్తే పాటపాడే పక్షి ఎగిరి వచ్చి కూర్చుంటుంది.

జక్కయ్య క్రీస్తును చూడగోరు రెండవ కారణము. క్రీస్తు అధికారంతో బోధించాడు. ప్రకృతిపై, దయ్యాలపై, రోగములపై, పాపము క్షమించడంపై, మరణముపై అధికారము గలవాడు.

యోబు 39:19,22 గుఱ్ఱమునకు నీవు బలమిచ్చితివా ఖడ్గము చూచి వెనుకకు తిరుగదు శత్రువును ఎదుర్కొనగలదు. కనిపెట్టు విశ్వాసి తలయెత్తి నిలబడగలడు వెన్ను చూపడు.

యెషయా 40:31లో పక్షిరాజు లాగ పైకి ఎగురుతాడు అలయక పరుగెత్తగలడు సొమ్మసిల్లక నడిచిపోగలడు, క్రీస్తు సర్వ సత్యములోనికి తృప్తిపరుస్తారు.

జక్కయ్య సందేశం లూదియా భర్త హృదయంలోకి కత్తిగా దూసుకొని పోయింది. దివ్యమైన ప్రశాంతత ఆవరించింది. దైవపాఠము బోధనలోని పశ్చాత్తాప హృదయంతో మౌనంగా గుబురులో దాగిన కురచోడు (పొట్టివాడు), దాగుట పాపమని క్రీస్తు రక్తంలో కడుగబడి స్వీయ రక్షకునిగా అంగీకరించి పరలోక రాజ్యానికి వారసుడు కావాలని దృఢంగా నమ్మాడు. ఆనందంతో రూతమ్మ గారికి కృతజ్ఞతాభివందనాలు కన్నీటితో తెల్పాడు.

రూతమ్మ ఎంతో ఆనందంగా ఉంది. ఆమె దినచర్యలో క్రీస్తు పేర దానమిచ్చింది. క్రీస్తు సందేశాన్ని ప్రకటించింది. సువార్తను బోధించువారి పాదములు సుందరమైనవి.

యెషయా 61:1 నుండి 3

నలిగిన హృదయము గలవారిని దృఢపరచుటకును, చెరలోనున్న వారికి విడుదలను, బంధింపబడిన వారికి విముక్తిని ప్రకటించుటకును దుఃఖ క్రాంతులందరినీ ఓదార్చుటకును, దుఃఖమునకు ప్రతిగా ఆనంద తైలమును భారభరితమైన ఆత్మకు ప్రతిగా స్తుతి వస్త్రమును వారికిచ్చుటకు ఆయన నన్ను పంపియున్నాడు.

రూతమ్మ గారికి సందేశము అందించి "ఎవరో అజ్ఞాత వ్యక్తి గుమ్మము దగ్గర కనిపెడుతున్నారని" రూతమ్మ వెళ్ళి కలుసుకొన్న వ్యక్తి "కుమారీ రూతమ్మ నీ సేవ ఫలభరితమైనది. అభినందన అంటూ చేతిలో 100 డాలర్లు చెక్కు నుంచి టక్కున వెనుదిరికి వెళ్ళిపోయారు. ఇక రూతమ్మ గార్కి ప్రభు స్వరం వినిపించింది. "ఇప్పుడు నీకు సంతోషమేనా" దేవుని ఆశ్చర్య కార్యాలకై స్తుతించింది. ఏది నీ త్యాగము? ఏది నీ సాక్షము? క్రీస్తు సువార్త చాటించుటకు లేచిరా ఓ క్రైస్తవా. కోత చాల విస్తారంగా ఉంది. కోసెడి వారి సంఖ్య చాలతక్కువ క్రీస్తు కనిపెట్టేది నీకోసం. నా కొరకేమి చేస్తున్నావు ప్రియబిడ్డా అనే ప్రశ్నకు మన జవాబేది?

# క్రీస్తు యేసుకు కల్గిన ఈ మనస్సు - క్రీస్తు సాక్ష్యము

1) ఫిలిప్పి 2:3,5 వినయమైన మనస్సుగలవారై యొకనినొకడు తన కంటె యోగ్యుడని యెంచుచు మీలో ప్రతివాడును తన సొంత కార్యములను మాత్రమే కాక ఇతరుల కార్యములను కూడా చూడవలెను. క్రీస్తు యేసుకు కల్గిన ఈ మనస్సు మీరును కల్గియుండుడి. లూకా వ్రాసిన సువార్త వివరాలు, గమనించితే విలువైన అనుభవాలు, క్రీస్తు జీవిత సారాంశము దీని లోతుల్లోకి చూస్తే క్రీస్తుకు గల ఓర్పు ఎవరికైన వుందా? వుంటుందా? అనే ప్రశ్న. నిరంతరము కోపాగ్నితో రగులుతూ ద్వేషిస్తున్న విమర్శకుల మధ్య చల్లని, కమనీయమైన ప్రశాంతతతో కూడిన సాత్వీకమై ప్రసన్న భావాల్ని ఎలా నిలుపుకోగల్గారు? అది ఒక ప్రశ్న. అపారమైన దయ, మరింత కృప పదర్శించగల్గిన క్రీస్తు స్వభావము ఎంతటి ఔన్నత్యముగలదోకద!

పరిసయ్యులు మత ద్వేషుల నిరంతరం వెన్నుపోటు పొడిచే మాటలు, బాణాల్లా గుండెల్ని గాయం చేసే పుల్లవిరుపు వ్యంగ్యోక్తులు ఎలా సహించారు? ప్రతి మానవునివలె అన్ని విధాల సహజ బాధలుగల వ్యక్తిగా క్రీస్తు మన మధ్య నివసించారు. అన్ని ఉద్రిక్తతలు మామూలే. మనలో లేనిది క్రీస్తులో వున్నది మహోన్నత స్వభావము ఒకటుంది. భూలోకంలో క్రీస్తుకు కల్గిన ఈ మనస్సు అదే మనస్సు ప్రేమ అందామా? అంతము వరకు సిలువ మరణానికి అప్పగించుకున్నది ప్రేమే కదా! అసహనము గానీ, చిరాకుగానీ ఆతృత, ఆందోళన గానీ క్రీస్తు జీవితంలోకానరావు. కృప ఒక్కదానికే ఇది సాధ్యము. అంతిమ శ్వాసవదిలేంత వరకు ఏ స్త్రీగానీ పురుషుడుగానీ ఇలాంటి కృపను బహిరంగంగా ప్రదర్శించలేరు. ఒకే ఒక్క స్థలంలో క్రీస్తు తన్ను గూర్చి సాక్షమిచ్చిన విలువైన స్వభావము మత్తయి 11:28-30. నేను సాత్వికుడను, దీనమనస్సుగలవాడను గనుక మీమీద నాకాడి ఎత్తుకుని నా యొద్ద నేర్చుకొనుడి. నాకాడి సులువు నా భారము తేలికగా వున్నవి. ప్రాముఖ్యమైన మాట సాత్వీకుడను దీనమనస్సు గలవాడను. నిస్వార్ధపరుడను అని క్రీస్తు సాక్ష్యము. అదే మనము క్రైస్తవులుగా అనుకరించవలసిన ప్రాముఖ్య తత్వము. తన గురించి చివరిగా ఆలోచించే పద్ధతి అదే. ఈ అధునిక ప్రపంచం, ఎవరి హక్కు కోసం వారి తీరని

పోరాటము. ఎవరి అవసరాలు వారికే ఎక్కువగా ప్రాముఖ్యత సంతరించుకొంటూ, అగ్రస్థానం కావలనే పోరాటము, ఇంకా వారి గొంతెమ్మ కోరికలు వాటిని సాధించడానికై ఎడతెగని ఆరాటం, పోరాటము. ఈ ప్రవృత్తి తీరు అశాంతికి దోహదం చేస్తూ ఆ ఆనందాన్ని కోల్పోయేలా చేస్తుంది.

గ్రీకువారి భావం "తెలివిగా వుండు నిన్ను నీవు తెలుసుకో"

రోమన్లు "శక్తి కల్గి ఉండు. క్రమ శిక్షణ పాటించు అని మతం చెప్పేది" విని మంచిగా వుండు. నిన్ను నీవు స్థిరపరచుకో.

ఎపిక్యూరియ నిజం – అర్థవంతంగా వుండు. నిన్ను నీవు తృప్తిపరచుకో.

తత్వ జ్ఞానము – నిబ్బరంగా వుండు. నిన్ను నీవు నిలబెట్టుకో.

లోకస్తుడు – నీ పని నీవు చూచుకో. నీ సంగతే నీవు చూచుకో. నిన్ను నీవు సంతోషపెట్టుకో.

గర్వం – దిక్కారంతో వుండు. నిన్ను నీవే పై అంతస్తులో నిలిచేలా చూచుకో.

క్రీస్తు – నిస్వార్థంగా వుండు. దీన మనస్సుతో వుండు. నేను సాత్వీకుడను దీన మనస్సు గలవాడిని.

సంతోష జీవితానికి రహస్యమిదే. ఎన్నో ఆదివారాలు సంఘానికి ఆరాధనకు వెళ్ళి వస్తూ వుండినా ఒక రోజు నోటీసు బోర్డు పై ఒక ప్రత్యేక మాట గుర్తింపుగా పెట్టిన వైనం. "పాస్టరుగారు, మీరు చెప్పిందంతా నాకు బాగా అర్థం అయింది. మీ అంకిత భావనలకై నిండు అభినందన శుభాకాంక్షలు. మీరు చెప్పిన ప్రతి మాట నమ్ముతున్నాను. అయినా క్రియా రూపంగా పాటించడము ఎట్లు? పాస్టరు గారిది నిజంగా వినయంతో నిజాయితితో ఒప్పుకోలు అనుకున్నారు. క్రైస్తవత్వము నిస్వార్థంగా జీవించడమైతే స్వార్థాన్ని తొలగించుకోవడం ఎలా సాధ్యమా? మూడు ప్రాముఖ్యమైన అంశాలున్నాయి.

1) కక్ష చేతనైనను, వృధాతిశయము చేతనైనను చేయరాదు.

2) వినయమైన మనస్సుగలవారై యొకనికొకడు తనకంటె యోగ్యుడు అని ఎంచుకొనవలెను.

3) తన సొంత కార్యములనుకాక ఇతరుల కార్యములను చూడాలి.

ఇట్లు చేయుట ద్వారా తన్నుతాను మరచి యితరులపట్ల లక్ష్యముంచునట్లగును.

దీన స్వభావము ధరించుకొనుట ఎట్లంటే అంత కలసి ఏమైన గడ్డు సమస్యను ఎదుర్కొనవలసి, కలసి అనుభవించే సమయంలో జాతి, కుల, మత విభేదాలను మరచి, ఆస్తి అంతస్తులను ఒక ప్రక్కన పెట్టి యితరులకై సహాయపడగలము. మార్టిన్ లెనార్టె జోన్స్ ఇంగ్లాండులో రచన ఆధారంగా రెండవ ప్రపంచ యుద్ధంలో భీభత్సాలు, బాంబులదాడి, హిట్లరు భయానక విన్యాసాలను గూర్చి వ్రాసిన విషయమునుబట్టి. ఆగని యుద్ధ సంఘటనా దృశ్యాలలో ఐక్యంగా ఉన్నారు భయంతో ప్రాణ రక్షణకై దాగిన అనుభవాలు, వేర్వేరు తరగతులవారు, ఒకే ఒక స్థలంలో బాంబుల భీభత్సానికి ఉక్కిరి బిక్కిరైన దాని వైనం, అన్ని విభేదాలను అధికమించి అందరూ ఒకటై ఒకే బాధను పంచుకొని సహపాలివారయ్యారు. వివిధ విభాగాలు విబేధాలన్నీ ఒకే లక్ష్యం కొరకు మర్చిపోయి ఒకటిగా జీవించారు.

అత్యవసర బాధాకరమైన పరిస్థితులలో ఉమ్మడిగా కలసి భిన్నత్వంలో ఏకత్వంతో గతాన్ని మరచి అత్యవసరంగా ఒకటైపోగలరు. గతంలో కాలిఫోర్నియాలో వేలమంది మైళ్ళ పొడవునున్న ప్రాంతం అగ్ని జ్వాలలకు ఆహుతి అయిపోయి ఊహించని రీతిగా హీనమైన గతికి చేరిన నివాసుల ఆర్తనాదాలు అందరినీ ఏక కంఠంతో రోదనకుగురి చేసి ఒకటయ్యారు. వారందరిలో ఎవరిది ఎక్కువ జీతము ఎవరికికారుంది? ఆ కార్లు నడిపే వారెవరెవరు? యితరులకు, సన్నిహితులకు ఎంత వరకు సహాయపడగలమో అదే ఒకే ఆలోచన. భీకర అగ్ని జ్వాలలలో వారి సంపదలు కాలి భస్మమయిపోయిన ఘడియలో వ్యక్తిగతంగా వచ్చిన అపాయాలుగానీ, క్షేమాన్నిగాని ఉపేక్షించి ఒకరికంటె ఒకరిని యోగ్యులుగా తలంచి, వారి ఆస్తి పాస్తులను సంరక్షించడంలో లీనమై ఒకే గురితో సంరక్షించే ఒత్తిడిలో

నిజంగా క్రీస్తు యేసుకు కల్గిన ఈ మనస్సును తప్పక చూపించగల్గుట గమనార్హము. క్రీస్తుకు గల్గిన సాత్వీకమైన మనస్సు, దీన మనస్సు కలిగి వుండుట విశ్వాసికి అత్యవసరము.

అందమైన బూట్ల నిగనిగలలో, అలమరాలో ఇస్త్రీ బట్టలు మడతలు లేకుండా తగిలించు కోవడం, గ్లాసులో పాలు నేలపాలుకాక బల్ల మీద వుండడం, శుభ్రమైన కారులో పయనించడం చేతి వ్రేలు ముద్రలు పడనికారు కిటకీలంటే యిష్టత ఉండేది. నన్ను సరిచేయడానికి నలుగురు పిల్లలు బూట్లన్నీ మురికి చేసి, బట్టలన్నీ ముడతులగా పడవేసి, నేలపాలు చేసి, తివాచీ అంతా, జిడ్డు మరకల్ని చేసి, కారుకిటికీలంతా చేతి వేలి ముద్రలతో మకిలితో నిండేలా చేసి ఆటవస్తువులు చెల్లా చెదరై కాలికి గ్రుచ్చుకొని ఈ అనుభవవాలన్నీ స్వార్ధాన్ని దూరపరిచేలా వుంచాయి. నిస్వార్ధం అంటే మన స్వంత సుఖాన్ని, మనస్వంత, కోరికలను, మన స్వంత కార్యక్రమాల్ని మన స్వంత ఆశయాలను మరొకరి క్షేమము, సంతోషం కొరకు, యిష్టంగా వదులుకోవడం. అదే మరి క్రీస్తుకు దగ్గరగా చేర్చేది.

ఈ మనస్సే క్రీస్తును పరలోక సుఖానుభవాన్ని వదులు కొని విధేయుడై పశువుల పాకలో బెత్లెహెములో జన్మించి, ఆ పిదప స్వంత యిష్టంతో కల్వరిలో ప్రాణాన్ని అర్పించే ప్రేమకు దారి తీసింది. దేవుని ప్రణాళిక మేరకు తండ్రి చిత్తం సంపూర్ణంగా నెరవేర్చే రీతిలో సహకారంలో ఆ శిలువ శోకాన్ని, భారాన్ని, భరించిన క్రీస్తు ప్రభువు స్తుతి పాత్రుడు.

దూతల పొగడ్తలను వదలి, అపార్ధాలకు, ఎడబాటుకు, శాపాలకు, చివరకు శిలువకు తన్ను తాను అప్పగించుకొన్నారు కేవలము పాపులమైన నిన్ను నన్ను వెదకి పరం చేర్చుటకే.

1) తన్ను తాను రిక్తునిగా చేసికున్నారు.
2) దాసుని స్వరూపము ధరించుకున్నాడు.
3) మనుష్యుని పోలికగా పుట్టాడు.
4) సిలువ మరణము పొందునంతగ విధేయత చూపించాడు.
5) అత్యంత బాధాపూరిత శ్రమగల సిలువ మరణాన్ని వినయంతో

అంగీకరించాడు. క్రీస్తు ప్రభువు అనుభవాన్ని ముందుగా ఊహించారా? సుదీర్ఘమైన ఆయన జీవితం త్యాగభరితం అదే సిలువ మార్గము. గొప్ప అవగాహన గల జ్ఞాని క్రీస్తు. ఖిన్న ముఖంతో పళ్ళు బిగించి, బలవంతంగా పంతంగా అనుభవించాడా? విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసు వైపు చూచుచు మనయెదుట వుంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదాము. ఆయన తన యెదుట వుంచబడిన ఆ పందెము కొరకై అవగాహనమును నిర్లక్ష్య పెట్టి, సిలువను సహించి, దేవుని సింహాసము యొక్క కుడి పార్శ్వమున ఆసీనుడైయున్నాడు. కేవలము ఆనందం కొరకై శిలువ మరణాన్ని యిష్టతతో కోరి అనుభవించి ప్రతి మోకాలు యేసునామాన వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహి మార్ధమై యేసు క్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లు దేవుడే ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను. ఫిలిప్పి 2:9-11.

ఇతరులను నేరస్తులుగా భావించి ప్రేమ చూపే వారిని మనుష్యులైతే వెట్టి వాళ్ళని తృణీకరించి హేళన చేయవచ్చు. కాని ఈ నిర్ణయము క్రీస్తు యేసుకు కల్గిన ఈ మనస్సును ఈ మనస్సులో కూడిన వినయ విధేయంతో కూడిన సాత్వీకాన్ని దేవుడు తప్పక ప్రశంసించి గౌరవిస్తారు. అసహ్యించుకోవలసిన చోట శాంతి, సంతోషాల ప్రవాహ భావాలుచుట్టుముట్టి శత్రువుల ముందాహారం సంసిద్ధం చేసే దేవుని కొనియాడే స్థితి సామెత 16:7.

ఒకని ప్రవర్తన యెహోవాకు ప్రీతికరమగునప్పుడు ఆయన వాని శత్రువులను సహా వారికి మిత్రులనుగా చేయును. నిజానికి దేవుని స్వంత రక్షకునిగా అంగీకరిస్తే జీవితంలో ఎదుర్కొనే దెబ్బలన్నీ క్రీస్తును భరించడానికి ఎల్లప్పుడు సిద్ధంగా వుంటారు. మనం తీసుకోగల జాగ్రత్తలు. నిరుత్సాహాలు, గుండె బాధలు సహా నిబ్బరంగా హాస్యంతో తేలిగ్గా ఆనుభవంలోకి తేగల్గుతాము.

# అసాధారణ అభ్యర్ధన -
# పొరుగువాని పై చూపిన క్రీస్తు ప్రేమ

మత్తయి 22:39 – నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమించపవలెను.

మత్తయి 25:35 – నేను ఆకలిగొంటిని మీరు నాకు భోజనము పెట్టితిరి. దప్పిగొంటెని నాకు దాహమిచ్చితిరి. పరదేశినై యుంటిని నన్ను చేర్చుకొంటిరి. ఈ చిన్నవానిలో ఒకనికి గిన్నెడు చన్నీళ్ళు మాత్రం త్రాగనిచ్చినవాడు తన ఫలము పొగొట్టుకొనడని. నిశ్చయముగా చెప్పుచున్నాను.

యాకోబు గారి భార్య (రత్న) ప్రార్ధనాపరురాలు. ప్రార్ధనాశక్తిపట్ల గొప్ప అవగాహనగలది. ప్రయోగాత్మకంగా క్రీస్తును వెంబడిస్తున్న స్త్రీ. మానవ సహజలక్షణాలు విశ్వాసంలో తొట్రుపడడం. ఉదాహరణకు ఏలియా నిరాశపడి దేవుని ఆదేశం ప్రకారము గొప్ప సేవ చేసినట్లు రత్న క్రీస్తు కొరకు నిలబడిన స్త్రీ.

హన్నావలె హృదయము కృమ్మరించి చేయు ప్రార్ధన. దానియేలువలె నమ్మకంతో చేయు ప్రార్ధన. హిజ్కియావలె కనులెత్తి విలపించి చేయు ప్రార్ధన. ఎజ్రావలె వినయముతో చేయు ప్రార్ధన. ఎస్తేరువలె ఉపవాస ప్రార్ధన, సొలోమోనువలె ఆలయములో చేయు ప్రార్ధన. అపొస్తలులవలె మెలళకువతో ఎడతెగక, చేయు ప్రార్ధన. యోబువలె విసుగక చేయు ప్రార్ధన. హెబ్రీ 11లో విశ్వాస ప్రార్ధన నెహెమ్యా వలె యదార్ధమైన ప్రార్ధన. నిండు హృదయములో కృతజ్ఞతతో వ్యాధిలో, బాధలో హింసలో, పరిశుద్ధాత్మతో విశ్వాసంలో చేయు ప్రార్ధన వీటన్నిటి గూర్చి ప్రతి క్రైస్తవునికి తెలుసుగాని ఆచరణలో నిర్లక్ష్యగ వైఖరివల్ల ఎన్నో ప్రార్ధనలకు జవాబు పొందనివారుగా నిలుస్తున్నాము.

యాకోబు, రత్నగారు క్రీస్తు అనుకరణ జీవితంలో సఫలులయ్యారు. వాలంటైన్ రోజు కొన్ని దేశాలలో ప్రత్యేకత సంతరించుకొని వేడుకగా జరుపుకుంటారు.

గుండెమీద గుండె బొమ్మదుస్తులు ప్రేమకు చిహ్నంగా ధరిస్తారు. ఏదో ఒక ప్రేమ కార్యాన్ని తలపెట్టి చేస్తారు. ఒక ఊరిలో పేదయింట్లో రావుగారు నివసించేవారు. ఉక్కు కర్మాగారంలో చిన్న పనివాడు. మురికి గుడ్డలలో శ్రమించేవాడు. రోజూ భార్య ఒక డొక్కు డబ్బాలో కాఫీ పోసియిచ్చేది. ఇంటి ముందు వెనుక అందమైన పూల తోట అందరినీ ఆకర్షించేది. రూతు, హిల్డా అక్కా చెల్లి ఎంచక్కా ఆడుకొనే స్థలము. అమ్మ కూడా పక్కింటి అంటీతో తరుచుగా బాతాకానీ చేసే స్థలము కూడా.

ఇక ఆదివారాలు ప్రత్యేకమైన దుస్తులు, బూట్లు సరి చేసుకొని అందరూ ఆలయానికి వెళ్ళి భక్తితో ప్రార్ధన చేసేవారు. రత్న పాటలుపాడే బృందంలో వుండేది ఉన్న దానితో తృప్తిగా, ఆనందంగా గడిపేవారు. అనుకోని రీతిగా తమ్ముడు జయ కుమార్ పుట్టాడు. ఆర్ధికంగా బాగా చితికిపోయారు. పోషణ సరి లేక అమ్మ రత్న కూడా నీరసపడిపోయింది. బిడ్డలకు పాఠాలు చదివి వినిపించడం ఇల్లంతా అద్దంలాగా సర్ది పెట్టడంలో లోపం కల్గింది. రత్న గుడికి రాలేక బిడ్డలను భర్తలను పాత బట్టలలో గుడికి పంపుతూ ఉండేది. చాలా సార్లు రత్న అలసటలో ఏడుస్తూ నిట్టూర్పులు విడిచేది. ఒక రోజు కుమార్తె రూతు చొక్కా గుండీలు పెట్టలేనంత నీర్సంతో ముఖం చేతుల్లో దాచుకొని "అమ్మా రూత్, ఎక్కడ పొరపాటు అయిందో, మీరంతా దేవుడు ఆశీర్వాధంగా మిమ్ములనునాకిచ్చారు. అన్నీ సవ్యంగా ఉన్నాయనుకున్నాను. విపరీతమైన నీరసంభరించ లేనంతగా బాధిస్తుంది అని కన్నీరు పెట్టుకుంది. ఇక వాళ్ళ అమ్మాయికి ఓదార్చే నేర్పుగాని అర్ధం చేసుకోగల శక్తి లేనట్టి చిన్న వయస్సు.

మత్తయి 7:7 – అడుగుడి మీకియ్యబడును. వెదకుడి మీకు దొరకును తట్టుడి మీకు తీయబడును. ఇది క్రీస్తు చెప్పారు కదా!

ఆదివారం చర్చిలో నేర్పిన కంఠత వాక్యం. కాగితం మీద వ్రాసి వుంది. అమ్మా "నమ్మకముంచుదాము" అని చెప్పి యిచ్చింది రూత్. నెమ్మదిగా వాక్యాన్ని గొణిగింది. "ప్రభువా, నా విచారా లన్నిటికి బదులుగా సంతోషాన్ని, ఆనందాన్ని ప్రసాదించమని సవినయంగా వేడుకుంటున్నాడు ఆమెన్". ప్రార్ధన ముగించింది. రూత్ ప్రార్ధనల జవాబుకై ఎదురుచూస్తూ,

బాధలు కష్టాల మధ్య రోజులు గడుస్తు ఉన్నాయి.

ఒక రోజు ఇంటి ముందు భాగంలో అమ్మాయిలిద్దరూ ఆటలాడుకుంటున్న సమయంలో, టిప్‌టాప్‌గా సూటు ధరించిన ధనికుడైన యువకుడు చేతిలో ఒక మూటతో తయారయ్యాడు. తీరాచూస్తే ఆ మూటలో ఒక పసి బాలుడు. ముద్దుగా ఉన్నాడు. ఇద్దరి పాపలను పలుకరిస్తూ యాకోబు గారి ఇల్లు యిదేనా అని అడిగాడు. ఔనని తెలిపారు.

రత్న తలుపు తెరిచింది. వచ్చిన యువకుడు దుఃఖం ఆపుకోలేనట్లు రోదించడం ప్రారంభించాడు. ఆవేదనతో పెల్లుబికిన ఏడ్పు ఆపే ప్రయత్నంలో చేతి రుమాలు వెతుక్కుంటూ బిడ్డను భుజము మీద మార్చుకుంటూ సతమతమయ్యే సమయంలో అమ్మ ఆప్యాయంగా చేతులుచాచి అందుకొని అక్కున చేర్చుకుంది. ఆవచ్చిన వ్యక్తి కంటినిండా నీరు. కళ్ళు, ముక్కూతుడుచుకుంటూ "అమ్మా, ఇక్కడకు దగ్గరగా నివసించే డాక్టరు యోహాను గారు మీకొక పసి బాబు ఉన్నట్లు తెలిపారు మీరేనా" అన్నాడు. ఔనండి ఐదు వారాల వయస్సున్న బాబు ఉన్నాడు అని" రత్న చెప్పింది.

"నా భార్యగత శుక్రవారమే ప్రభువు సన్నిధి చేరింది. నెల వయస్సు గల బాబు భారం నాకప్పగించింది. నా పేరు జాన్. ఓకు వృక్షాలుండే ప్రాంతంలో నా నివాసం. కాస్త నెమ్మదిగా దుఃఖం సర్దుకున్నాడు".

"చాల విచారమండి. అయ్యో, పాపం, బాబు చాల నీర్సంగా ఉన్నాడు కూడా" అంది.

"బాబు ఆరోగ్యం సరి లేదు. విరోచనాలు డబ్బా పాలు పడలేదు. తల్లి రొమ్ము పాలు మంచిదని డాక్టరు గారు చెప్పారు. మీరు బాబును మీ పాలలో పోషింపగల్గితే కోలుకొని బ్రతుకుతాడు. దయ చూపండి" అని ప్రాధేయపడ్డాడు లోపలికి ఆహ్వానించింది రత్న.

"ఇంత అసాధారణ అభ్యర్థన నేనెన్నడూ ఎదుర్కొలేదు అయినా ప్రయత్నిస్తాను".

మీరు ఆ పాపాయిలతో మాట్లాడుతూ వుండండి. బాబుకు పాలు

పట్టి చూస్తాను అని బాబును తీసుకొని లోపలికెళ్ళి పోయింది. అప్పటికే బలహీనంగా హీన స్వరంలో రోధిస్తున్న పసి బాబును తన కౌగిలిలో పొదివి పట్టుకొని పాలు పట్టింది. ఆకలిలో వున్న పప్పీ పిల్లలాగ తల్లిని హత్తుకున్నాడు చిన్నారి బాబు.

రత్న భుజాలపై తల ఆనించిన ఆ పసికందు స్పర్శ వింతైన ప్రేమ కల్గించి హృదయములో మధురమైన ఆప్యాయత పొంగిపొర్లింది.

ఇక రోజూ జాన్ గారు మూడు సార్లు బాబును రత్నకిచ్చి పాలు పట్టించేవారు. ఆడ పిల్లలు, బాబు తండ్రితో ముచ్చటించడానికి ఆరాటపడి కమ్మని కబుర్లు ఆనందించేవారు. జాన్ గారు మంచి మంచి బహుమతులు ఇంటికి అవసరమయ్యే సరుకులు తెచ్చేవారు, ఆర్థికంగా నిలబెట్టారు.

ఇలా ఒక వారం గడిచాక రత్న నెమ్మదిగా నిర్మొహమాటంగా స్పష్టంగా తన భావాన్ని వ్యక్తం చేసింది. "బాబుకు పాలుపట్టడంలో చాల సమయాన్ని వెచ్చించ వలసి వస్తుంది. ఇంటి పనులన్నీ చక్కబెట్టుకోలేని స్థితి. మీరు ఏమీ అనుకోకపోతే, ఇంటి ముందర ఊడ్చి, బట్టలు ఉతికి, అంట్లు తోమడంలో నాకు సహాయ పడగలరా?" రత్నం బిడియంగా అడిగింది.

ఎంతో ఉత్సాహంతో ఆ పనులన్నీ చేయడానికి ఒప్పుకున్నారు. ఆ పనుల్లో జాన్ గారి సహాయం చూచి రత్న ఎంతో ఆనందించింది. నీర్సం తగ్గ ముఖంపట్టింది.

అడగని పనులు కూడా జాన్ గారు చురుగ్గా చేసేవారు, నేల తుడుచుట, గడ్డి కోసి లాన్ బాగు చేయడం దుప్పట్లు సరి చేయుట యివన్నీ ఇష్టంగా చేసేవారు.

యాకోబు గారు జాన్ మంచి స్నేహితులయ్యారు. కష్ట సుఖాలు పంచుకొనేవారు.

క్రొత్తగా పుట్టిన బాబులిద్దరినీ షికారుకు తీసికెళ్ళే సమయంలో ఇరుగు పొరుగూ ఆనందంగా ఆరోగ్యంగా నవ్వుతూ పెరుగుతున్న వీరి బోసి నవ్వులు

చూచి సరదాపడేవారు.

మరలా ఆ ఇంట్లో వసంతం వెల్లి విరిసింది. బిడ్డల పడక దగ్గర చక్కని ఆధ్యాత్మిక బోధనలు, కథలు, కేరింతలు, మంచి వస్త్రాలు, ఆదివారంకై సిద్ధ పాటు యివన్నీ రత్న ప్రార్ధనలో విజ్ఞాపన చేసిన విధంగా (మత్తయి 7:7)సంతోషం తిరిగివచ్చింది. యిరుగుపొరుగుతో ఆహ్లాదంగా కబుర్లు, చక్కని సుఖ జీవనం ఆరంభమయింది.

ఇది ప్రార్ధనకు స్పష్టమైన ఫలితము ఇతరులకు మనము సహాయపడితే దేవుడు మనకు సహాయం చేస్తారు.

అడుగుడి మీకియ్యబడును.

# ఎంత పాపినైనను యేసు చేర్చుకొనును

1 కొరింథి 13 – అద్యాయంలో ప్రేమ వివరణ చాలా గొప్పది. అపకారాన్ని మనస్సులో ఉంచుకొనదు. ధీర్ఘ కాలము సహిస్తుంది. శాశ్వతమైనది ప్రేమ.

రిక్ ఒక గొప్ప విశ్వాసి, చెడు సహవాసాలకు బానిసై, ఘోర వ్యాధి సంక్రమించిన బార్బరాను శాశ్వత ప్రేమలో ప్రేమించి రక్షించాడు. పాప క్రమావణ పొందిన బార్బరాను భార్యగా స్వీకరించిన గొప్ప మనస్సు గలవాడు రిక్, బార్బరా జీవితాన్ని చూస్తే క్రీస్తు సమరయ స్త్రీపై చూపిన ఆప్యాయత పాపంలో పట్టబడిన స్త్రీని లోకుల హింస నుండి రక్షించిన క్రీస్తు ప్రేమ రిక్‌లో చూడగలము. బార్బరా అందమైన యువతి ఆమె కాలేజీ విద్యాభ్యాసంలో ఎందరో వ్యక్తులతో లైంగిక సహవాస ఫలితంగా H.I.V. Positive AIDS వ్యాధి సంక్రమించింది. ఈ వ్యాధి ఘోరమైనది. చికిత్స అసాధ్యము. బార్బరా తన కాలేజీలో ఆఖరి సంవత్సరంలో రిక్‌తో పరిచయం ప్రభువుని స్వీయ రక్షకునిగా అంగీకరించడం. రిక్‌తో వివాహం నిర్ణయం చేసుకొవాలని కొండంత ఆశలు పెట్టుకోవడం బార్బరాను ఎంతో ఆనందపరచింది. ఈ భారం ఆమెకు జబ్బు నిర్ణయం తెలియని రోజుల్లో మాత్రమే. రిక్‌తో వివాహం ఆశపడింది.

అకస్మాత్తుగా తన ఆరోగ్యములో గణనీయమైన మార్పు వైద్యపరీక్షల ఫలితము తనకు భయంకర ఎయిడ్స్ వ్యాధి సోకిందన్న నిజం ఒక్కసారిగా తన కలలన్ని కరిగిపోయాయి. జీవితం అంధకారమయింది. రిక్‌తో వివాహం రద్దు చేసుకోవాలని రిక్‌తో అన్ని విషయాలు చెప్పి ఒప్పుకోవాలని నిర్ణయించుకుంది. రిక్ గొప్ప విశ్వాసి. ప్రేమామయుడు తనేమో గొప్ప పాపి. స్వస్థతలేని వ్యాధి బాధితురాలు. పెండ్లి చేసికొని రిక్ సుఖపడలేడు. అభాగ్యురాలనని ఆమె ఎంతో రోధించింది. అందరూ తనను తృణీకరిస్తారని, రిక్ కుటుంబీకులు, సంఘస్తులు, స్నేహితులు, తోటి పనివారు అసహ్యించుకుంటారనే భయం. అందరూ తనను తృణీకరిస్తారని, రిక్ కుటుంబీకులు, సంఘస్తులు, స్నేహితులు, తోటి పనివారు అంతా హీనపరిస్తే,

అపజయముతో ఒంటరిగా చనిపోవాలి. చిక్కి శల్యమై ఒంటి నిండా బాగా నొప్పి, స్నేహితులు లేకుండా గడపాలి. ఇక తన పరిస్థితి అంతా రిక్‌వద్ద ఒప్పుకోవాలి యిక దాచేదిలేదు. రిక్ దూరమయినా పర్వాలేదు ఈసత్యాన్ని తెలిసికోగల అర్హుడు అమాయకుని మోసం చేయలేనని దృఢ నిశ్చయంతో నిలిచింది.

బార్బరా తను కన్యక కాదని, రోగగ్రస్తురాలని చెప్పాలని నిర్ణయించింది. కన్నీటి విన్నపాన్ని విన్నవించిన బార్బరాను దగ్గరకు ప్రేమతో పొదివి పట్టుకొని "బార్బరా నీ గతంతో నాకు పని లేదు నీవు నాకు కావలి అంతే" అన్నాడు. బార్బరా కౌగిలి తప్పించుకుంది. రిక్ కన్నీరు పెట్టుకొని "నా జీవితం నీకే అంకితము ప్రియతమా. ఏదైనా కానీ, భవిష్యత్తు ఎట్టిదైనా, నేను నీ కోసమే జీవిస్తాను. నీ వేది చేసినా, చెప్పినా నన్ను మార్చలేవు. మన నిరీక్షణ క్రీస్తు నందే. అదే మనకు గొప్ప అధిక్యత" అన్నాడు రిక్ మరలా వైద్య పరీక్షలు చేయించుకుంది. టి సెల్ సర్య 147 సామాన్య వ్యక్తికి 800 నుండి 1200 వరకు ఉండితీరాలట. చావు చాలా సమీపంగా ఉందని తేల్చారు. వాస్తవాన్ని ఎదుర్కొడానికి కన్నిటితో ప్రార్థించి, ఒకరి కొకరు దైర్యము చెప్పుకోగల్గారు.

బార్బరా గతంలో చెడు స్నేహాన్ని గూర్చి తన సహధ్యాయులతో అక్రమ సంబంధాన్ని గూర్చి వివరంగా తెల్పి, క్షమాపణ కోరింది. యింత చేదు గతాన్ని గల నేను నీతో జీవితాన్ని ఎలా పంచుకోగలను అని ప్రశ్నించింది రిక్‌ని. ప్రతి ఒక్కరము పాప ఫలితము ద్వారా విరిగి, నలిగి, కృంగిన వారమే.

దేవుని గొప్ప కృప వీటన్నటినీ అధికమించే శక్తి గలది జబ్బు బాధ బార్బరాకు తెలుసు అయితే రిక్ శక్తితో బలమైన విశ్వాసంతో చేసిన ప్రార్థన బార్బరాకు అపారమైన ధైర్యాన్నిచ్చి, వాస్తవాన్ని ఎదుర్కొనేలా తోడ్పడింది. రిక్ ఒక రోజు యిలా అన్నాడు "నేను నీకు అభయమిస్తున్నాను ప్రేమ దీర్ఘ కాలము సహిస్తుంది మత్సరపడదు, అపకారము మనస్సులో ఉంచుకొనదు, త్వరగా కోపపడదు, శ్రమ నుండి తప్పించుకొని పోనీయదు. క్రీస్తు ప్రేమ అమూల్యమైనది. క్రీస్తు ప్రేమలో మన సత్సంబంధాలున్నాయి. రోమా

12:38 మరణమైన హింసయైన ఏదీ ఎడబాపదు. ఆరోగ్యమే మహాభాగ్యము. ఆరోగ్యం ఉంటేనే ఉద్యోగాలు జీవితంలో సుఖాలు, బార్బరా వ్యాధి గూర్చి తెలిసిన సహ ఉద్యోగులు వంకర చూపులు అధికారుల చిన్న చూపు, అనుమానంతో అసహనంతో చూచే యితరుల వైఖిరి బార్బరాను చాలా బాధించింది. ఉద్యోగం కోల్పోతే జబ్బు నివారణకై సొమ్ము ఎక్కడి నుండి పొందగలదు? ప్రార్థనా పూర్వకంగా అధికారులను సంప్రదించి ఒక నెల సెలవు తీసుకోగల్గింది. ఒక నెలలో సరియైన వైద్యం చేసికోవడం కుటుంబీకులకు తెలియజేయడం తప్పదు అని బార్బరా సలహాదారుడు ఖచ్చితంగా చెప్పాడు. అమ్మా, నీ జబ్బు విషయాలు దాచవద్దు చెప్పుకో అది సహకారం అందిస్తుంది సానుభూతినిస్తుంది" అన్నాడు.

రిక్ తన కుటుంబీకులతో కూడా సంప్రదించాడు. "బార్బరా నాకు నీవు ప్రియమైన నేస్తం. నేను తన కోసమే జీవిస్తాను. తనతోనే నా బ్రతుకు" అని అంకిత భావాన్ని వెల్లడిచేసాడు. భవిష్యత్తు అంధకారమని యిద్దరికీ తెలుసు. అగమ్యగోచరం కాని భవిష్యత్తును దేవుని చేతిలో సంపూర్ణంగా సమర్పించారు. వివాహం ఘనంగా చేసుకున్నారు. ప్రభువే వారి గురి.

వెనుకనున్నది మరచి ముందు వాటి కొరకు వేగిరపడుతూ ముందున్న రోజులకోసం గురియొద్దకే చూస్తూ ఓపిగ్గా పరిగెత్తే ప్రయత్నంలో 10 సుదీర్ఘ సంవత్సరాలు ఏలోటు లేకుండా అద్భుతంగ దేవుని కాపుదలలో నేటికి సజీవంగా సాగిపోతున్నారు.

ఆధునిక వైద్యంలో మార్పుల వల్ల లివరు పాడవటం, అలసట, నరాల బలహీనత, తలనొప్పి, దద్దుర్లు, విరోచనాలు, గొంతు గరగరలు, ఇవన్నీ ఎక్కువ బాధ కల్గించలేదు. దేవుని అద్భుత కృప టిసెల్ గణన 522గా పెరిగింది. రిక్ జీవితం సాఫీగా సాగింది. ఇక బిడ్డలు లేదు అనే కొరత తప్ప సుఖాంతమైన వివాహ జీవితం అనుభవిస్తున్నారు బార్బరా రిక్ దంపతులు.

యిప్పటికో మొదటి ప్రేమ, ఆప్యాయతలతో చేసికొని లోతైన

అనుభవాల కలయికలో దేవుని దృష్టిలో సాధ్యమే మనుషుల దృష్టిలో అసాధ్యాలు.  దేవునికి కన్నీటితో అప్పగించడం అవసరం. వారి మధ్య గల క్షమ పాపాన్ని క్షమించి విమోచించగల క్రీస్తు ప్రేమ దానిని అనుకరించిన రిక్ అంకిత భావం, ప్రతిక్షణం బార్బరాను ముగ్దురాల్ని చేస్తూ అనుదినం క్షణం నీదు శక్తి నాకవసరము ప్రభూ నేను నీదు ముద్దు బిడ్డను ప్రభూ అని స్తుతిస్తుంది.

# దేవుని అపూర్వ సృష్టిలో మన స్థానాన్ని గుర్తించాలి

కీర్తనలు 139:13 – నా అంతరింద్రియములను నీవే కలుగజేసితివి. నా తల్లి గర్భమందు నన్ను నిర్మించిన వాడవు నీవే. నీవు నన్ను కలుగ జేసిన విధము చూడగా భయమును, ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి.

నీ లాగ నీవే వుంటావు. నీ ప్రతి రూపంలో మారొకరు లేరు. ఏ ఇద్దరి వ్రేలి ముద్రలు ఒకేలాగ వుండనట్లు నిన్ను మాత్రమే దేవుని సంకల్పంతో సృష్టించింది దేవుడే అని నమ్మాలి.

ఆత్మవలననే విశ్వాసము, స్వస్థపరచు వరము అద్భుతములు చేయువరము, వివేచన, నానా విధ భాషలను, అర్ధము చెప్పు వరమును అనుగ్రహింపబడినవి. ఆత్మ వలన విశ్వాసం కూడా గొప్ప వరం. కొందరికి మాటలలో చాతుర్యం, ఆటల్లో నేర్పు, విద్యలో ప్రజ్ఞ, పాక శాస్త్రంలో నిపుణత, గాయకునిగా కీర్తి, వక్తగా అవార్డులు యివన్నీ దేవుని ఘనపర్చడానికి దేవుడిచ్చిన గొప్ప వరాలు, బహుమతులు.

నిర్గమ 31:3-5 – విచిత్రమైన పనులను కల్పించుటకును, బంగారంలోను, వెండిలోను, ఇత్తడిలోను పని చేయుటకును పొదుగుటకై రత్నములను సానబెట్టుటకును, కఱ్ఱను కోసి చెక్కుటకును, సమస్త విధములైన పనులను చేయుటకునూ జ్ఞాన విద్యా, వివేకములను, సమస్తమైన పనుల నేర్పును వారికి కలుగునట్లు వారిని దేవుని ఆత్మ పూర్ణునిగా చేసియున్నాను.

అన్ని తలాంతులు దేవుని నుండి కల్గినవే. ప్రతి తలాంతు దేవుని మహిమ కొరకై వాడాలి. సైతాను క్రీస్తు బిడ్డలను చాలసార్లు నిరుత్సాహపరచి, దేవుని చిత్తానికి ఆటంకాలు కల్గిస్తుంది. ప్రభువు కోరింది చేయడం క్రైస్తవుని భాద్యత.

ఒక పట్టణంలో క్రైస్తవులు ఆరాధించే ఒక పెద్ద ఆలయముండేది. అందులో గాయకులు, వాయిద్య బృందం వందకు పైగా వుంటారు. విభిన్న వాయిద్యాలు, వివిధ తీయని గొంతులతో ఆలపించే క్రీస్తు ఆరాధన, స్తుతి గీతాలు ప్రతి వ్యక్తి హృదయాన్ని రంజింపజేసేది. వారి సంగీతం ఉజ్జీవాన్ని

రేకెత్తించేది. పెంతె కొస్తు పండుగ నాటి అనుభవాన్నిచ్చేది.

ఆ గాయకులందరిలో చిన్న వాడు జానీ. పాటలు పాడాలనే ఆసక్తితో ఎందరినో ప్రాధేయపడి బృందంలో సభ్యుడయ్యాడు. పాట పాడే సమయములో తోటి గాయకుడొకడు చీ! అన్నీ అపస్వరాలే. అందంగా పాడలేవా? అంటూ ఎగతాళి చేసాడు.

పాడటం ఆపి నోరు మాత్రం కదుపుతూ స్వరం పైకి రానీయకుండా గడిపేసాడు. ఆ రాత్రి జానీకొక విచిత్రమైన కల వచ్చింది. ఒక దేవదూత కన్పించి దేవుడు నన్ను నీయొద్దకు పంపారు. "చిన్నారి జానీ, నీ వంటే నా కెంతో యిష్టం. అందరి స్వరాలు విన్నాను. నీ స్వరం నాకు వినబడ లేదు. నాకదిచాల లోటుగా వుంది. అందరికన్నా నీ మృదు మధుర స్వరం కోసం నేను కనిపెట్టుకొని వున్నాను. అందరూ నైపుణ్యతతో పాడగలరేమోగాని నీవు నా కోసం, నా పై ప్రేమంతటితో, అర్ద్రతలో పాడే నేర్పు నీకే వుంది. ఈ రోజు ఆరాధనలో నీ స్వరాన్ని నేను వినాలి. అందుకే దూతను పంపాను. నీవు నాకు అతి ప్రియమైన బిడ్డవు. నన్ను ఆనందపర్చగలవా జానీ? దేవుని మాట దూత సమాచారం అందిచింది. ప్రోత్సాహాన్ని పొందిన జానీ గొప్పగా పాడి దేవుని సంతోషపెట్టాడు.

జీవితపు వాద్య బృందము మోగుతున్నపుడు ఆ దైవ సంగీతకారుని దృష్టి పథంలో నుండి మీరు నేను తప్పించుకోలేము. మన తలాంతు చిన్నదైనా పెద్దదైనా శక్తి వంచన లేకుండా దానిని ఉపయోగించినప్పుడే ప్రదర్శన పూర్తవుతుంది. దేవుని దృష్టిలో చక్కగా చేసిన చిన్న విషయాలే గొప్ప విషయాలు. అయితే సైతాన్ కొన్ని పాత వస్తువులు అమ్మి నిరుత్సాహపరుస్తుందట, కొక్కాలు, బైనాక్యులర్లు, పార, గొడ్డలి, పలుగు, వీటిలో క్రైస్తవుని అవిశ్వాసిగా తేలిగ్గా పడగొట్టగలవు.

పైకి సాగిపోయే విశ్వాసిని దిగ జార్చేది కొక్కెము. ఇతరులు తన కంటే తక్కువ వారని హీనంగా చూసే చూపు, చిన్నగా చూపే బైనాక్యులర్స్. ఇక అసూయ అనే పారతో పుకార్లు పుట్టించడం, స్వార్ధాన్ని పెంచడం, గుంటలు త్రవ్వ నాశనకరమైన గుంట, జిగటగల ఊబిలో పడవేయడం,

సందేహమనే గొడ్డలి, నిరుత్సాహ మనే పలుగు వీటిలో చివరి రెండు బాగా పని చేస్తాయట. అనేకులు సందేహం నిరుత్సాహానికి గురి అవుతూ ఉంటారు. వీటిని ప్రతి దినమూ సర్వాంగకవచంతో ఎదుర్కొవాలి (ఎఫిస్సి 6:13).

దేవుడిచ్చిన తలాంతులలో మన వ్యక్తిత్వాన్ని రూపు దిద్దుకోవాలి. దేవుని మహిమకై వాడాలి. అనుభవాలకు పని పెట్టాలి, పదును పెట్టాలి. విద్యాపరంగా, వృత్తి పరంగా, ఆధ్యాత్మికంగా, సేవాపరంగా, నీకన్నా అభాగ్యులకు చేయూత నిచ్చే రీతిలో ఎదుర్కొనే ఆటంకాలనే అడ్డు రాళ్ళు తొలగించుకుంటూ, ముళ్ళు దాటుకుంటూ గురి చూచి నేర్పుగా, ఓర్పుగా పందెపు రంగంలో పరుగెత్తాలి.

దావీదు మహా రాజుకు 19 మంది సంతానము. పుట్టినవారు అంతా ధన్యులు. కాని కొందరినే ప్రత్యేకించి వాడుకున్నారు. ఆయా వ్యక్తుల శ్రేష్ఠతను బట్టి పరిశుద్ధతను బట్టి వాడుకుంటారు.

హెబ్రోనులో 6 మంది, యెరుషలేములో 4 మంది, ఉపపత్నులకు 9 మంది మొత్తము ఒకటి తక్కువ యిరవై.

1) అమ్మోను : దావీదు జ్యేష్ఠ పుత్రుడు. విశ్వాస పాత్రుడు అని అర్ధము. దైవ చిత్తములో లేక అదుపు లేని వాడాయెను.

2) దానియేలు : అందగాడు. కిర్యాబు అని పేరు కూడా గలదు. బలమైనవాడు. అబీగ యేలుకు యిష్టుడు.

3) అబ్షాలోము : సమాధానమునకు తండ్రి అని అర్ధము. సమాధానం కోరి దావీదు ఆశతో పెట్టిన పేరు.

4) అదోనియా : దావీదు నాల్గవ కుమారుడు. యెహోవా నా ప్రభువు అని అర్ధము.

5) షెఫల్యు : హెబ్రోనులో పుట్టిన ఐదవ వాడు. దేవుడు తీర్పు చేసెను అని అర్ధము

6) ఇత్రెయాము : ఆరవ కుమారుడు. తల్లి ఎగ్లా. దేవుడు తన దాసుడు దావీదును తప్పక దీవించును అనే పేరు పెట్టారు.

యెరుషలేములో పుట్టిన 13 మంది కుమారులు. షమ్మూ అనగా

1) షమ్మూ : షిమ్యా వలె వున్నాడని పెట్టిన పేరు.

2) షో బాబు : అనగా కీడు నుండి తప్పింపబడిన.

3) నాతాను : దేవుని దానము. లూకా 3:31 ప్రకారము అతని సంతానము నుండి క్రీస్తు వచ్చెను.

4) సొలోమోను : బల్షెబ యందు దావీదుకు కల్గిన నాల్గవ కుమారుడు. సమాధానకరుడని అర్థము.

ఉపపత్నుల కుమారులు

1) ఇభారు : అనగా దేవుడు ఏర్పరచుకొనును

2) ఎలీషామా : అనగా దేవుడు ఆలకించెను.

3) ఎలీపెలెటు : అనగా దేవుడు విడుదలయై యున్నాడు.

4) నోగహు : అనగా దేవుని ప్రకారము.

5) నెపెగు : అనగా చిగురు అని అర్థము.

6) యాఫియా : అనగా ప్రకాశించుచున్న అని అర్థము.

7) ఎలీషామా : అనగా దేవుడు ఎన్నిసార్లయినా ప్రార్థన ఆలకించే వాడని తెలియజేస్తుంది.

8) ఎల్యాదా : అనగా దేవుడు సమస్తము యెరుగును. బీయెల్యాదా అను మారుపేరు గలదు. తన జీవితములో ప్రతి విషయములో దేవుడు

9) ఎలీపేలెటు : దేవుడు తనకు ప్రతి కష్టము నుండి కలిగించు విడుదలను గ్రహించినవాడు.

ఎందరో పుత్రులను పొందిన దావీదు ఎన్నో ఆశయాలతో పేరు పెట్టు కొన్నప్పటికి దేవునిచే ఎన్నుకొని ఆశీర్వాదానికి యోగ్యులు కొందరే. తమ దేవుని ఎరుగువారు శక్తి కలిగి గొప్ప కార్యాలు చేస్తారు. నేటి ప్రార్ధనా వీరులే రేపటి సేవకులు. కార్యసాధకులు మన బిడ్డలు గొప్ప విశ్వాసులు. కావాలని మంచి పేర్లు పెట్టుకుంటాము. దానికి తగిన వారుగా వుండాలని రేయి మొదటిఝామున లేచి ప్రార్ధించాలి (విలాప వాక్యాలు 2:18). (దావీదు కుమారుల పేర్లకు ఆధారం శ్రీ డి.వి. కృపారావు గారి పుస్తము).

# అవాంఛనీయమైన శ్రమను ఎదుర్కోడానికి నీవు సంసిద్ధమా?

ఆసక్తికరమైన శ్రమలతో దేవుని హస్తం దాగి ఉంటుంది రిచర్డ్ గారి రచనలో భావాలు ప్రతి విశ్వాసి తెలిసికో దగినవి.

డాక్టరు రేచల్‌గారు వైద్య శాస్త్రంలో ప్రావీణ్యులు, చాలా పుస్తకాలు కూడా రచించారు.

వారి పెరట్లో అనేక అందమైన గులాబీల తోట ఉండేది. రోజూ వాటి మధ్య తిరుగుతూనే దేవుని స్తుతిస్తూ ఉండేవారు.

కొన్ని రోజుల తర్వాత ఉదయాన్నే లేచి తోటలో చూసేపరికి ఒక్క పువ్వు కూడా లేకుండా మాయమయ్యేవి. కారణము ఏమిటో అని రోజూ నిద్రమాని గమనించారు. ఒక లేడి తోటలో ప్రవేశించి, ఒక్క అరగంటలో అందంగా పరిమళాలతో విరబూసిన పూల రేకుల్ని సునాయాసంగా నమిలేస్తూ కన్పించింది. గుండె గుబేలు మంది. కాస్త తమాయించుకొంది. లేడిని రాకుండా చేయగలనా? లేదు "అయితే నేను ఒక నిర్ణయానికి వచ్చాను. రోజూ లేచి సరిగ్గా లేడి వచ్చి పువ్వులు తినే వేళ గమనించాలని నిర్ణయించుకొని, దినచర్యగా ఆ లేడిని గమనించే పని పెట్టుకున్నాను. అహా! ఆ సమయం నా కెంతో ఆహ్లాదంగా వున్నది. ఆ జంతువు పేరాశ, పువ్వులను తినే పద్ధతి గమనిక అపూర్వ దృశ్యం. తీయని అనుభవం. నేను గులాబి మొక్కల్ని లేడి కోసమే పెంచుతున్నాను" అనే భావం సాధారణంగా సామాన్యులకు రాదు. నష్టం దృష్టితో చూస్తాము. ఒక్కొక్కసారి బంధువులు స్నేహితులు ఇచ్చే వీడియో కేసెట్లు, మంచి పుస్తకము అందుకుంటాము. దాని వెనుక ఏ భావంతో వారిచ్చారో, దాని విలువ ఏమిటో, 100% గ్రహించడానికి సమయం తీసికోలేము. అలాగే నిత్య జీవితంలో మనకు దేవుని చిత్త ప్రకారము సంభవించే బాధ, శ్రమ, లోటు, నష్టం వెనుక ఆత్మీయ అభివృద్ధిని ఆత్మీయ నేత్రాలతో చూడలేము. మంచిని చూడగలిగామంటే దేవుడే మన జ్ఞాన నేత్రం తెరిచినట్లే.

20వ శతాబ్ధంలో పర్యావరణ ప్రాముఖ్యునిగా గణనీయం సేవలందించి సన్మానములు, ప్రశంసలు గణించారు జాన్ గారు. ఆయన గతంలో ఒక ఇంజనీరు మాత్రమే. చిన్న విషయాలపై పరిశోధనలు గొప్పగా చేస్తారు. కర్మాగారంలో పని చేస్తూ వుండగా అనుకోని రీతిగా, ప్రమాదములో ఇనుప కడ్డీ కళ్ళలోకి దూసుకుపోయింది. రెండు కళ్ళలో చూపుపోయింది. పూర్తిగా గ్రుడ్డివాడయ్యారు. తన స్నేహితులతో తన భావాలు పంచుకొనేవారు.

"నా దినాలు చెప్ప శక్యము గాని భయానకంగా వున్నాయి. భీకర దుష్ట స్వప్నాలు నన్ను మరింత భయాక్రాంతుడ్ని చేస్తున్నాయి. అదృష్టవశాత్తూ ప్రముఖ కంటి డాక్టరుగారు నాకు చూపు వస్తుందని తెల్పారు. ఒక నెల రోజులు వైద్య పర్యవేక్షణలో చూపును పొందాను. దైవాన్వేషిగా మారాను.

ఈ ప్రమాదము ఒక ఆశీర్వాదంగా మారిందని పూర్తిగా విశ్వసించాను. మహిమాన్వితమైన ప్రకృతి, పరిసరాల్లో జంతు వృక్షా జాలంలో వుండే సహజ సౌందర్యాలను అన్వేషిస్తూ దేవుని మహిమపరుస్తూ, నూతన అనుభూతులలో ప్రభు సన్నిహిత సాహచర్యాన్ని అనుభవిస్తూ పరవశుడనవుతున్నాను. గతంలో ఆలోచన భావాలన్నీ మారిపోయాయి. కొన్నిసార్లు దేవుడు చనిపోయే స్థితివంటి ఆపదల విపత్తులను రానిచ్చి, వీటి ద్వారా విలువైన ఆత్మీయ పాఠాలను నేర్పిస్తారు. సరిగ్గా ఇదే నా జీవితంలో జరిగింది. పెరోటిడ్ గ్లాండ్సు చెవులకిరుప్రక్కలా అకారణంగా విపరీతమైన వాపు రెండు కణితుల ఉనికి మా అమ్మాయి కాన్సరు డాక్టరుగా అనుమానాన్ని కల్గించింది.

ప్రముఖ శస్త్ర చికిత్స చేసే డాక్టరు డేవిడ్ గారు ఇది నా దృష్టిలో ఖచ్చితంగా లింపోమా గ్రంధుల కేన్సరు. నాకున్న రోగులలో ఒకామెకిలా వస్తే చికిత్స చేయించాను. చాల ఆరోగ్యంతో ఉన్నారు అని చెప్పలేక చెప్పారు. మరొక చెవి ముక్కు డాక్టరు గారిని మీకు అనుమానమైతే సంప్రదించవచ్చునని సలహాయిచ్చారు. వారి సలహా మేరకు మరొక డాక్టరు గారు, కొన్ని వేల మందిని పరీక్షించాను గాని ఇంత పెద్ద కణితలు నొప్పి లేకుండా ఉండడం నాకు తెలిసిన 10 కారణాలలో దేనికో అర్ధం కాలేదు. అయిన ఆపరేషన్ చేసి తీయరాదు. పై ఒకపొరను రెండు గంటల ఆపరేషన్

ద్వారా ముఖం మీద నరానికి హానిరానీయక జాగ్రత్తగా తీసి పరీక్షలో గమనించి కారణాన్ని నిర్ధారిద్దాం అన్నారు. కేన్సరు లక్షణాలు లేవుగాని చూద్దాం అన్నారు.

నా జీవితం ఒక్కసారి తారుమారయింది. కేన్సరు వ్యాధి తీవ్రత బాధ, శాప దోషాల ఫలితమనే భ్రమ, ఇవన్నీ కృంగదీసిన భావనలతో ఎలుగెత్తి హిజ్కియా ముఖము గోడ తట్టు త్రిపుకొని ప్రార్థించిన విషయం జ్ఞాపకం చేసికున్నాను.

రాజులు 20:1-6 – విలువైన పాఠము ప్రభువు నేర్పించారు. కీడునుండి తప్పించే దేవుడు కృపతో జ్ఞాపకంచేసుకొన్నారు. కృప అవసరము. నా పేరు గ్రేస్ అర్ధం కృప.

నా కృప నీకు చాలును. అభయ వాక్కులు నా కోసం స్వతంత్రించుకున్నాను. హిజ్కయా ప్రార్థన ఇదే గోడ దిక్కు యెరుషలేము వైపు చూపు మరల్చి మనసు విప్పి "యెహువా, యథార్థ హృదయుడనై సత్యముతో నీ సన్నిధిని నేనెట్లు నడుచుకొంటానో కృపతో జ్ఞాపకం చేసికొనుమని కన్నీళ్ళు విడుచుచు యెహోవాను ప్రార్థించెను.

కన్నీళ్ళకు జవాబిచ్చే గొప్ప దేవుడు మనకున్నాడు. జవాబు వచ్చిన రీతి నాకు ధైర్యం కల్గింది.

"నీవు కన్నీళ్ళు విడుచుట చూచితిని. నీ ప్రార్థన నేనంగీకరించి యున్నాను. నేను నిన్ను బాగు చేసెదను" అని హిజ్కియాతో పల్కిన దేవుడు నాతో చెప్పారు.

గతంలో దేవుడు షద్రక్ మే షక్ అబెద్నెగోలు అగ్ని గుండంలో వేయబడినప్పుడు నాల్గవ వ్యక్తిగా వాసనరానీయక కాపాడిన దేవుడే నా దేవుడు.

దానియేలు యెరుషలేము తట్టు తిరిగి కిటికి వైపు తిరిగి ప్రార్థించిన అనుభవం సింహపు బోనులో నుండి రక్షింపబడ్డాడు. కీడు నుండి, విడిపిస్తారు. అనారోగ్యం నుండి విడిపిస్తారు. అవమానాలు, కుటుంబ

భారాలు బిడ్డల నిరాదరణ, అవ్యస్త అనుభవాలన్నీటి నుండి కృపతో కాపాడు ప్రభువా అని హిజ్కియా ప్రార్థించుట మనకు నేర్పారు.

మరణకరమైన ఘడియ నుండి నన్ను తప్పించారు. ఆపరేషన్ స్థిరపరిచిన రోజు జరుగ లేదు. మత్తు మందు ఇచ్చే డాక్టరుగారు నా గుండె చప్పుడులో తేడా వుందని గుండెలో పరీక్షలు జరగాలి. గుండె డాక్టరు సిఫారస్ చేస్తేనే ఆపరేషన్ నిర్ణయించేది.

ఇది మరొక భయానక భయం. కాట్స్కాను అనేక రక్త పరీక్షలు ఇ–కేజి, స్ట్రెస్ పరీక్షలు, గుండె డాక్టరు పరీక్షలు మరలా మొదలు. ఇవన్నీ చూచాక గుండెకు పరీక్ష ఏంజియోగ్రాము నిర్ణయించి ఆపరేషన్‌లో రక్తనాళాలలో మూడు భాగాల్లో బ్లాకులున్నాయని తేల్చారు. సరియైన వైద్యం, దైవ హస్తం వుండబట్టి నేడు దేవునిపై పూర్తిగా ఆధారపడే స్థితిలో నన్ను కాపాడారు. ఈ మరణ భయంలో దేవునికి ఏం చేయగలను? ఆరోగ్యం సరిగ్గా వున్న రోజుల్లో సాక్షిగా వుండాలనే ఆశవుండేది. చికిత్స అనంతరము నేను చాలా ఆరోగ్యంగా ఉన్నాను. దేవుని కృప మంచి ఆలోచనలన్నీ సేకరించగల్గాను

సాక్ష్యాలు, నా ఆత్మీయ అనుభవాలన్నీ వివిధ పుస్తక పఠనంలో విలువైన భావాలు ఆత్మీయ సత్యాలకదంబమాలగా పుస్తకం వ్రాయాలని దృఢంగా నిర్ణయించుకున్నాను.

జాన్ గార్కి వారికన్ను లోపం శాస్త్రవేత్తగా మార్చిన రీతిగా, నాకీ వ్యాధి బాధలు దేవుని కొరకు సంపూర్ణ సమర్పణలో విరామ సమయాలు ఆయనను మహిమపర్చేరీతిగా సాక్షిగా నిలబెట్టారు. మరణం వరకు రప్పించి గొప్ప పాఠాలు బోధించారు. నా కిష్టమైన భావాలు పదే పదే గుర్తుకు తెచ్చుకున్నాను.

బలహీనతలో బలం
శ్రమలో ఆనందం
దాసత్వలో స్వతంత్రము
లేమిలో సర్వస్వము

వెర్రితనంలో జ్ఞానము
ఓటమిలో విజయము

మరణంలో నిత్య జీవం ప్రతి విశ్వాసి ఈ ఏడు మాటలు ఏడు బాటలుగా గుండెల్ని నింపుకోవాలని నా ఆకాంక్ష.

ప్రభూ నీవు కుమ్మరివి, నేను పురుగువంటి అల్పురాలైన మట్టిని. నన్ను కరిగించి రూపొనరించి, నిండించి నన్ను వినియోగించు. నన్ను క్షమించి, నాకు సహాయం చేయి, నన్ను ఉపయోగించుకో అని కన్నీటితో ప్రార్ధించాను.

జాను గారు కన్నులు కోల్పోయి ప్రభువు కృపతో కళ్ళను పొంది దేవుని ప్రత్యేక ఆశీర్వాదాలను కళ్ళతో చూచి ఆనందించే ధన్యత ఇచ్చారు. ఒక రోజు జాను గార్కి భరించరాని విపరీతమైన పోట్లు, ఒళ్ళంతా నొప్పి తట్టుకోలేని శ్రమలో దేవునికి మొరపెట్టారు. జవాబు రాలేదు. బాధ నివారణకై ప్రత్యేక మందు వాడవలసివచ్చింది. మందులు సిఫారసు చేసే ప్రత్యేక డాక్టరు గారు మందుల చీటీ వ్రాస్తేగాని షాపులో కొనుగోలు చేయలేము. జాను గారు ఓర్పుగా కనిపెట్టారు. జాన్ గారు డాక్టరు గారి ఆఫీసులో ఉద్యోగికి డాక్టరు సిఫారసు కొరకు ఎన్నో ఫోనులు చేసినా జవాబు ఎందుకు రాలేదని కారణము వెదికారు. జానుగారి ఇంటి పేరులో తేడా వచ్చింది. ఆ నమోదు చేసిన స్థితి ఉచ్చారణ దోషం వలన అని తేలింది.

ఈ ఆలస్యము, చిరాకు, బాధ జాను గారికి దేవుడు మంచి అనుభవాన్నిచ్చారు. డాక్టరు ఆఫీసులో పని చేస్తున్న ఉద్యోగి జాను గారికి ఆత్మీయ బంధువు. ఇద్దరి ఇంటి పేరూ ఒక్కటే. ఇరువురి తల్లిదండ్రులు సన్నిహిత బంధువులు. ఒకే చోట నివసించేవారట. ప్రస్తుతము జాను గారు నివసించే ఇంటికి సమీపంలోనే ఆ ఉద్యోగి నివాసం కూడా. జాను గారు దేవుని మౌనంగా స్తుతించారు. ఒంటరితనంలో బాధతో మంచి ప్రేమగల బంధువును పొందటమేగాక తన బాధకు ఉపశమనము నిచ్చే డాక్టరు వైద్యం అత్యంత స్వల్ప కాలంలో పొందుకున్నారు. నిజమైన భక్తి శ్రమల ద్వార వచ్చును.

యోబు 5:19 ఆరు బాధలలో నుండి ఆయన నిన్ను విడిపించును. ఏడు బాధలు కలిగిననూ నీకు ఏ కీడును తగులదు.

హిజ్కియా వలె నూతన ఆరోగ్యాన్ని శ్రమల పడక మీద నేర్పిస్తారు. సమస్యలు లేనిదే భక్తిరాదు. ప్రార్ధన లేనిదే ఏ కార్యము సాధించలేము.

అవాంఛనీయ శ్రమల ద్వారా నేను నేర్చుకున్న సత్యాలు. శ్రమలు, వ్యాధులు, బాధలు వీటి ద్వారా దేవుడు నాకు నేర్పిన సత్యాలు.

1) నేను భరింపజాలనిదానికన్న అధిక భారం ఆయన నాకివ్వడు. ఆయన అన్ని విధాల నాకు సహాయం చేస్తాడు.

2) ప్రస్తుతం నేను శారీరక బలహీనతను భరిస్తున్నాను. ప్రభువైన యేసురక్తం నన్ను స్వస్థపరచి నూతన శక్తిని, బలాన్ని నాకు ఇస్తుంది.

3) భవిష్యత్‌లో పాపం నన్ను బలహీనపరచజాలదు.

4) ప్రతి రోజు నేను యేసు ప్రభువు ప్రేమను ప్రసరింపజేస్తు సాక్ష్యం ఇవ్వగలను.

5) ఎప్పుడూ ఆయనతో సంభాషిస్తూ, ఆయనతో సన్నిహిత సహవాసంతో జీవిస్తాను. ఇదే నా ప్రార్ధన.

యేసు ప్రభువా! పరమ వైద్యుడా, నీకే స్తుతి స్తోత్రం. కృతజ్ఞత స్తుతులు చెల్లిస్తున్నాను.

నన్ను బలపరుస్తూ నీవు నాతో వున్నావు. నా శ్రమలలో నీ హింసలను ధ్యానిస్తూ వుంటాను. నీ సంకల్పాన్ని నేను అంగీకరిస్తాను. నా ఆవేదనలో, బాధలలో నిన్ను అండగా నమ్ముకుని నీలో నా తలదాచుకుంటాను. నా దృష్టిని నీ వైపు మళ్ళించినప్పుడు నాకు ఆదరణ కలుగుతుంది. నా హృదయం నిన్ను హత్తుకుని వుంది. నా ఆత్మను పవిత్రం చేసి నన్ను బలపరచడానికి నీవుండగా ఎట్టి భీకర పరిస్థితి అయిన అంతర్ధానమవుతుంది. నన్ను సంరక్షించే డాలు నీవే ప్రభువా! నీ దూతలు నాకు కావలి వుంటారు. నా తండ్రి నా శ్రమలన్నిటిలో తోడై వుంటాడని నాకు తెలుసు. నీ రక్తం బలహీనులను బలపరుస్తుంది. గనుక నేను ధృఢంగా నిలబడగలను.

ఆమెన్.

# భయపడని భక్తిగల మహిళ

1 కొరింధి 13:27

మీరు క్రీస్తు యొక్క శరీరమైయుండి, వేరువేరుగా అవయవములై యున్నారు. కొందరిని అపోస్తలులుగాను, ప్రవక్తలుగాను, బోధకులుగానూ, అద్భుతములు చేయువారిగాను, స్వస్థపరచు కృపావరములుగలవారి గాను, కొందరిని ఉపకారములు చేయువారిగాను, కొందరిని ప్రభుత్వములు చేయువారిగాను, భాషలు మాటలాడు వారిగా నియమించెను. ఉపకారము చేయువారు కూడా క్రీస్తులో భాగమై వరము పొందియున్నారనే సత్యము ఉపేక్షిస్తాము.

నా కోసం అల్పాహారము తయారు చేసిన మహిళ అనే శీర్షికలో ఒక స్త్రీ క్రీస్తు ప్రేమ దొంగకు చూపిన ఉపకారం చాల గొప్ప కార్యం.

అది 1984వ సంవత్సరము ఫిబ్రవరి నెల చిరు చీకటిగా వున్న సంధ్యా కాంతిలో ఒక నేరస్తుడు లూయిస్, నాతౌను దంపతుల ఇంటి కిటికీ గుండా ఆ భయంకర చలిలో ఆకలితో అలమటిస్తూ, దొంగిలించి తెచ్చుకున్న పిస్టలు గురిపెట్టి చూపిస్తూ అమాంతంగా ఇంట్లో చొరబడ్డాడు. పిస్టలు సూటిగా నాతౌను గారికి భార్య లూయిస్‌కి గురి పెట్టాడు. ఎవరో ఒకరు ఎప్పుడైనా ఇట్టి ప్రమాదం ఎదురైతే ఏం చెయ్యాలో తెలుసుకొని వుండరనేది సత్యము.

ఇక లూయిస్ అతనిని తీక్షణంగా తేరిచూచి "ప్రియ కుమారుడా, తుపాకి దూరంగా పెట్టు. ఈ ఇల్లు దేవుని నిలయము. హింసకు స్థానము కాదు" అంది లూయిస్.

లూయిస్ గార్ని 1984 సం॥ ప్రధమ పేజీలో గైడ్ పోస్టు మాస పత్రికలో భయపడని వనిత అని ప్రచురించారు. శత్రువుని ప్రేమించాలని, దయ చూపాలని, ఉపకారిగా అతనిని మార్చమని, క్రీస్తు ప్రేమ ఆమెను బలవంతము చేసింది. రుచిగల తీయని వంటకాలు ఫ్రిడ్జ్‌లోంచి తీసి ఆ కిరాతకునికి ప్రత్యేక అతిథిగా అర్పించి ఆదరించింది. గత 4 సం॥లుగా

తిండి దొరక్క అగచాట్లు పడిన దొంగ, కరవుగా తపనతో ఆత్రంగా తినసాగాడు.

దొంగ తింటూనే వున్నాడు. లూయిస్ ప్రార్ధిస్తూనే వుంది. "ప్రభూ మీరీ బిడ్డను సంరక్షించు శాంతిని, క్షమను పొందేలాగ అనుగ్రహించు. దయతో నీ కను దృష్టి వుంచండి. ఆమెన్". ఆమె చెక్కిళ్ళపై అవిరామంగా జారిన కన్నీటి ధార విజ్ఞాపనా ప్రార్ధనలతో వణికే పెదవులు ఆ దొంగ హృదయాన్ని కదిపింది. ఆమెలో కించిత్తయినా భయం కానరాలేదు సరికదా ఆమెలో దయ, కనికరం, నిండైన ప్రేమ భావాలు పెల్లుబికాయి.

ఆపేక్షతో ఆ దొంగ చేతిని తన చేతిలోకి తీసుకొని వెలుపల కాపలాకాసే పోలీసు బందోబస్తు, పిస్టలుతో కాల్చడానికి సంసిద్ధంగా ఉన్నారని గ్రహించి ఆమె ఈ దొంగను రక్షించాలని పోలీసువారికి అవకాశమివ్వరాదని ఆ దొంగను ప్రత్యేక గదిద్వారా సాగనంపింది.

ఈ అనుభవం వంట గది బల్లతో అంతం కాలేదు. ప్రేమ అనే అంకురాన్ని ఆ దొంగ హృదయంలో లోతుగా నాటింది. ఆ తరువాత కాలంలో ఆ విత్తనము మొక్కయి పెరుగుతూ దానికి నీరు కట్టి పోషించింది.

దొంగ దొరికి జైలుపాలయ్యాడని తెలిసుకొని ఆ దయామయి ప్రేమసందేశాత్మక ఉత్తరాలు సంభాషణలనే నీరు, ఎరువుతో వారి మధ్య ప్రేమబంధాన్ని, దైవభక్తిని పోషించింది.

నైజ స్వభావంలో మార్పు లేనివాడై జైలు గోడలు దూకి తప్పించుకోచూసిన దొంగ ప్రయత్నం విఫలమై మరింత కఠిన కారాగార శిక్షగా చిన్నకిటికీ గల గదిలో బందీగా పరిమితమయింది.

భూమిపై నరకయాతన అనుభవించే తరుణంలో అసహ్యించుకోవలసిన దొంగపై గతంలో ఆ తల్లి ఆ క్షణంలో చూపిన ధైర్యము, కనికరము అతనికి ఆమెపై పొంగిపొర్లిన ప్రేమ ప్రవాహమయింది. బండగానున్న గుండె పగిలింది.

రాతి గుండె మాంసపు గుండెగా మారింది. దొంగ

ఆలోచనలోపడ్డాడు.  దొంగగా హింసకు పూనుకున్న నాపై ఆమె ఎందుకంతటి ఆప్యాయత?  ఎంత ధైర్యము!  నిబ్బరము, శాంతి, ప్రశాంతత! ఏ శక్తి ఆమెకీ ప్రవర్తన కలిగించింది? అని ఆలోచిస్తూ వుండేవాడు.

కాలక్రమేణా లూయిస్ బలహీనురాలై కీళ్ళ వాతంతో సుష్కించి చేతి వ్రాత వంకరలతో దైవ ప్రేమలో ప్రభావితమైన ప్రేమపత్రాలు, సందేశాలు గురిచూచి వదిలిన బాణాలై ఆ దొంగ గుండెల్లో దూసుకుపోయాయి.

“దొంగగా అందరూ నిన్ను చూస్తున్నా, సరే, నేను, నీలో మంచిని చూస్తూ నీ మార్పు విశ్వసిస్తున్నాను.  దేవుని కార్యం నీలో పూర్తిగా జరగనీయి. బైబిలు గ్రంథ పఠన మానకు.  ప్రార్థన చేసుకో ఓర్పుతో ఉండు.”  అంటూ ఆప్యాయముగా హెచ్చరించింది.  ఆమె జీవితాన్ని పూర్తిగా దొంగ చదివాడు. దేవుని అద్భుత కల్వరి ప్రేమ దొంగ హృదయాన్ని పూర్తిగా మార్చింది. సత్ప్రవర్తన ద్వారా జైలు నుండి 1995లో విడుదల పొందాడు.  నూతన వ్యక్తిగా గతంలో దొంగగా ప్రవేశించిన లూయిస్ అమ్మ గారి పాత ఇంటికి వెళ్ళి పాదాభిషేకం చేయాలని ఆ గ్రామం తరలి వెళ్ళాడు.  ఆ ఇల్లు బాగా గుర్తే.  మెల్లగా తలుపుతట్టాడు.  అందమైన చల్లని చిరుమందహాసంతో ఎదురై ఉద్వేగంతో అక్కున చేర్చుకొని “వచ్చింది నీవేనా” అని బిగ్గరగా అరుస్తూ ఘన స్వాగతం పలికింది.

ఆ దొంగ ఆహ్వానానికి కళ్ళు కన్నీటి సముద్రమై ఉక్కిరి బిక్కిరై పరవశించాడు.  కృతజ్ఞతతో ఇద్దరూ మోకరిల్లి ప్రభువుని ఆరాధించి స్తుతించారు.  కొంత కాలానికి ఒక గొప్ప సంస్థలో ఉద్యోగిగా నిలిచి జైలు సందర్శించే కొందరిలో దేవుని నమ్మిన ఆలిస్‌తో వివాహం జరిగింది.

దంపతులిద్దరూ  దైవ సేవా కార్యక్రమంలో సాక్షులుగా నిలిచారు.

గతంలో చేదు అనుభవాలనుండి క్రీస్తు దాసులై, జైలుపరమైన వ్యక్తులకు, పరిచర్య, వారికి సంబంధించిన కుటుంబాలకు సన్నిహితులతో, బంధువులతో పరిచయాలు వారి అవసరాలు గుర్తించి వారిని ఆదుకోవడం స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా ఆర్థిక సహాయం అందివ్వడం, బహుమతులతో సంతోషపెడుతూ దైవ ప్రేమను పంచుతూ నేటికి ప్రియమైన మనుషులను

పట్టు జాలరుగా అమెరికాలో సేవచేస్తున్నారు.

**వారి సేవలో ముఖ్యాంశాలు**

1) దేవుడిచ్చిన రక్షణ, పొందిన క్షమ యిహ లోక ఆశీర్వాదాలకై కృతజ్ఞత.

2) జీవితంలో ప్రభావితం చేసి దయ చూపిన వ్యక్తులపై కృతజ్ఞత.

3) శ్రమలో దాగిన సిరులు, శ్రమలో ప్రార్ధనలు ఈ జీవితాన్ని రూపాంతరానుభవాన్ని ఇస్తుంది. శ్రమకై కృతజ్ఞత.

4) ఈ మట్టి ఘటంలో అపూర్వ వరాలను నింపి, ఉపకారులుగా తీర్చిదిద్దిన దేవుని మహిమపర్చి ఆరాధనలో కృతజ్ఞత చెల్లించడం ప్రతి క్రైస్తవుని విధి.

లూయిస్ అమ్మగారు, దొంగ దైవ సేవకుడైనందుకు వృద్దాప్యంలో ఎంతో సంభరపడింది. 1998 లూయిస్ 87వ ఏట ప్రభువు పరలోకంలో దాచిన కిరీటాన్ని పొందడానికి ప్రభువు నందు నిద్రించింది. ఆమె కుమార్తె ఐడా, మారిన దొంగను ఆహ్వానించి అంతిమ యాత్ర ప్రార్ధనా సమయములో ప్రముఖ పాత్రనిచ్చి పలు చోట్ల అతని అనుబంధం వారి అమ్మ లూయిస్‌తో, సాక్ష్య కూటాలు ఏర్పాటు చేసి సన్మానించడం గొప్ప విశేషము. మనిషి జీవితంలో చెడు నిర్ణయాలు ఎంత భయంకర హంతకులుగా, దొంగలుగా మార్చి చెడు చేస్తాయో క్రీస్తు రక్తంలో కడుగబడి రక్షణానుభవంలో క్రీస్తు ప్రేమలో చేసిన మంచి నిర్ణయాలు, దేవుని కొరకు మంచి ధైర్యకార్యాలు తలపెట్టడం, కార్యాచరణంలో పెట్టడం దేవుని ఘనపర్చుతూ సాక్షిగా నేర్పిస్తాయి. ఇదే క్రీస్తు అందించే శాంతి జీవితం. మనుషులను నిందించి గాయపరచడం కాదు నిజమైన పరివర్తనతేవాలి. మారణాయుధాలు చేయలేని పని దైవ ప్రేమ చేయగలదు.

# ఉగాండాలో బావి బాలునిత్యాగం

మార్కు సుజానేలు కెనడా వాసులు వారి ముగ్గురు సంతానంలో 2వ పుత్రుడు రేయాన్. కిగాన్, జీర్దాన్ అన్నయ్య, తమ్ముడంటే రెయాన్‌కు తగని ప్రేమ ఇతరులను పట్టించుకోవడం, వారిని ప్రేమించి వారికై ప్రార్థించడంలో శ్రద్ధ గలిగి ఉండేవాడు.

ఒక రోజు అకస్మాత్తుగా స్కూలు నుండి రాగానే తనకు డబ్బులు, డాలర్లు కావాలని అడిగాడు. ఎందుకని అడిగితే ఆఫ్రికా ప్రజలకు త్రాగే నీరు లేదు ఒక చిన్న బావికై 70 డాలర్లు ఖర్చవుతుంది మా ఉపాధ్యాయులు తెల్పారు అన్నాడు. ఇంట్లో భోజనం తరువాత మాట్లాడుదాము అన్న తల్లిదండ్రుల జవాబు కోసం వేయి కళ్ళతో ఎదురు చూచి రేయన్ అన్నాడు "ఈ రోజు మా ఉపాధ్యాయులు, మురికి నీరు త్రాగి చనిపోయేవారు ఆఫ్రికాలో వున్నారు. ఈ డబ్బుతో నేల బావి త్రవ్విస్తే ఆఫ్రికాలో చావులు తప్పించవచ్చు అని చెప్పారు అన్నాడు. కుమారుని ఉదార స్వభావం దయనీయ మనసు 6 సం॥ రేయిన్, ఉగాండాలో నివాసుల కొరకు ఉగాండాలో బావి తవ్వించే పరిస్థితా? చదివేది 1వ క్లాసు మాత్రమే ముక్కు పచ్చలారని పసివాడి గోడు ప్రపంచం వింటుందా? మర్చిపోతాడని తల్లి తండ్రులు తలంచారు. యధావిధిగా రెయాన్ తన మంచం ప్రక్క మోకరించి ప్రార్థించాడు. దేవా దయచేసి మా తల్లిదండ్రులను, అన్నదమ్ములను దీవించండి. ఆఫ్రికాలో ప్రతి ఒక్కరికి మంచి త్రాగే నీరు దయచేయండి.

ఇక చేసేదిలేక పదే పదే తమనే ఆ అంశం గుర్తుచేయడం మానివేశారు కాని డబ్బులిచ్చే అలవాటును మాన్పించి సంపాదించే అవకాశం మంచిదని తలంచారు. రేయన్ కోరిక నెరవేరక పోయినా కష్టించి పని చేయడం అనే విలువను గూర్చి నేర్చుకుంటాడని మార్కు తలంచాడు. ఇంట్లో స్వల్పమయిన పనులు బల్లసర్దటం, కుక్కకు ఆహర మిచ్చి ప్రక్క సరిచేయడం, తొట్టిలో నీళ్ళు పోయడం మొదలగు పనులు, ఒక బిస్కట్టు డబ్బా సరిచేసి దానిపై భాగాలుగా గడులుగా విభజించి పెట్టారు. ప్రతి గది విలువ రెండు డాలర్లు. ప్రతి దినము ఆ గది రంగుతో నింపాలని తీర్మానము చేసుకున్నాడు రెయాన్ కిటికీలు శుభ్రపరడం గ్యారేజీ ఊడ్చి పడిపోయిన ఆకులు ఎత్తిపెట్టడం

ప్రోగ్రెస్ రిపోర్ట్‌లో మార్కులు ఎక్కువ వస్తే అయిదు డాలర్లు ఎక్కువ చెల్లిస్తూ ఎక్కువ గడులు పూరిస్తూ కొంత కాలం గడిపాడు.

రేయాన్ ప్రార్థించడంలో క్రమం మాత్రం తప్పేవాడు కాదు. డాలర్లు ప్రోగు చేసే ప్రయత్నంకి కొంచెము కూడా విసుగెత్తిన ఛాయలు లేవు. డబ్బాకి గళ్ళు నింపాలని ప్రక్కింటి పరిసరాలను శుభ్రము చేసేవాడు.

ఎట్టకేలకు గళ్ళు నింపి డెబ్బయి డాలర్లు సంపాదించి పరమానంద భరితుడయ్యాడు రేయాన్. తల్లి స్నేహితురాలు టెండాను సంప్రదించి ప్రపంచంలో సహాయం కోరే విదేశాలకి ఏ విధమైన సహాయం వుంటుందో అట్టి ప్రయత్నాలు రేయాన్ పేరున చేయగల్గింది.

బ్రాండా ఒక ఉత్తరాన్ని వ్రాయించి సానుభూతిగలవారి ఉదార విరాళము సహయపడగలదని నిరీక్షించసాగింది. రేయాన్ ఎప్పటిలాగే ప్రతి వారం సంపాదిస్తూ కూడబెట్టుకుంటున్నాడు. సిటిజన్ అనే పత్రికలో రేయాన్ "బావి కోసం చేస్తున్న కృషి" అని ప్రచురించారు. టి.వి.లో ప్రకటించారు. ప్రవాహంలాగ డబ్బు, చెక్కులు చేరాయి. కనీసం తన పేరు వ్రాయడం చేతగానివానికి చెక్కు మీద సంతకం చేయడం చాలా కష్టమయింది. చివరకు సొమ్ము కోరిన విలువకు చేరింది.

CPAR సంస్థ సహాయంతో బావి త్రవ్వే ప్రయత్నం సఫలమయింది అన్నారు. రేయాన్ వారి తల్లిని ఆ ప్రాంతానికి ఆహ్వానించారు. నల్లని వుంగరాల జుట్టుతో ఇద్దరు వ్యక్తులు ఎదుర్కొని బావిని త్రవ్వించే ప్రయత్నం నీదేనా? బావి ఎక్కడ త్రవ్వాలి? నీవే నిర్ణయించు అన్నారు. ఒక స్కూలుకి దగ్గరగా వుంటే బావిని ఉపయోగించుకుంటారు అని పటములో స్థలాన్ని గుర్తు పెట్టాడు. చేతితోనే త్రవ్వాలి గనుక యంత్రాలతో 25 వేల డాలర్లు ఖర్చు పెడితే గాని పని సఫలం కాదని తెలసింది. నిరాశపడకుండా మరలా వివిధ సేవా సంస్థలలో విరాళాలు టి.వి. ప్రోగామ్స్‌కి ప్రోత్సాహాలు రేయాన్‌కి ఇంటర్వ్యూలు జరిగాయి. ఆ పసి బాలుడు మంచి భావాలు వెలిబుచ్చాడు. దేవుడే మనచే గొప్పకార్యములు చేయించగలడు. అందుకవకాశాలిస్తాడు. మనమే తలపెట్టి దేవుని మహిమ కొరకు చేసుకోవాలి.

ఇతరుల సహాయాన్ని కోరడం ఎట్లంటే గాలికి ఎగిరే కొన్ని విత్తనాలు

విస్తరించి అన్ని చోట్లలో ఎగిరి పడతాయి మంచిగా ఫలిస్తాయి అట్లే ప్రతి ఒక్కరూ సహాయ పడాలనే వారికి అవకాశమిస్తున్నాము అన్నాడు. మంచి మాటలతో మూటలకొద్ది చందా పొందాడు. స్కూలు టీచర్లు ఆఫ్రికా పిల్లలలో కలం స్నేహం ప్రోత్సహించారు జిమ్మి అనే అబ్బాయి వ్రాసాడు "నాకు ఆటలంటే యిష్టం. గడ్డి యిల్లు మాది, మా ఇల్లెలా ఉంది?" రేయాన్ జవాబుగా ప్రార్థించేవాడట. వివరాలతో జవాబు వ్రాసేవాడు.

"ప్రభూ నా స్నేహితుడు జిమ్‌ని కాపాడు. ఏదో ఒక రోజు ఆ బావి చూచే దయ చూపించు అని వ్రాసాడు. తల్లి అదెట్లు అని సంశయించింది కాని అద్భుతములు దయచేయు దేవుడే మన దేవుడు.

ప్రక్కింటి బ్రూస్ గారు 2000 సంవత్సరము జనవరిలో భూమి చూడడానికయ్యే ఖర్చును రేయాన్‌కు బహుమతిగా యిచ్చారు రేయాన్ వాళ్ళ తల్లిదండ్రులతో విమానంలో ఆఫ్రికా వెళ్ళడానికి సరిపడినంత డబ్బు ఆకవరులో ఉంది.

ఆ రోజు రానే వచ్చింది రేయాన్ తల్లి దండ్రులతో ఆఫ్రికా చేరాడు. ఉగాండా వీధుల్లో దుమ్ము రేగుతూ మురికి దారి గుండా ఒక పల్లెటూరు చేరారు. రేయాన్ జిందాబాద్! రేయాన్ జిందాబాద్! అనే నినాదాలతో భూమి దద్దరిల్లింది. జనాలు బారులు తీరినిల్చారు. నా పేరెలా తెలిసింది? అని రేయాన్ ఆశ్చర్యపడ్డాడు మా అందరిక నీ పేరు తెలుసు సుమా అన్నారు.

నీలిరంగు తెలుపు వస్త్ర దారులైన బాలబాలికల చప్పట్లలో ఆ పాఠశాల చేరారు. వూరి పెద్దలు సమావేశమయ్యారు. "నీ బావిని నీవు చూచుకో రేయాన్‌తో చెప్పారు." పూలరథం స్వాగంత పలికింది పూల తివాచీ లో రేయాన్ బావి వ్యవస్థాపకుడు రేయాన్ అని వ్రాయబడి ఉంది అందమైన తరగని చిరునవ్వుతో రేయాన్ మైమరచిపోయాడు.

కీర్తనలు 14:21,31 బీదలను కటాక్షించువాడు ధన్యుడు. బీదలను కనికరించువాడు ఆయనను ఘనపరచును

రేయాన్ పేదవార్రై నీటికి కూడా నోచుకోని ఆఫ్రికా పేదలపై కనికరం చూపించి దేవుని ఘనపర్చాడు.

# తప్పిపోయిన కుమార్తె

1 థెస్సలో 5.15 ఎడతెగక ప్రార్థన చేయండి.

క్లాడియా మామ్మగారికి మనుమ సంతతిపై ప్రాణం. క్లాడియాను విడిచి ఉండేది కాదు. కలసి గుడికి వెళ్ళడం, వంటగదిలో తోడుగా, నిద్రపోయే సమయములో వెంటపడి తిరుగుతూ ఉండేది.

ఒక్కసారి మెదడువాపు వ్యాధితో ఆస్పత్రిపాలైన క్లాడియా అసహాయ స్థితిలో అమ్మమ్మతోడు అవసరమైనది. ఎందుకంటే క్లాడియా తల్లి మరలా గర్భవతి. క్లాడియాను సంరక్షించే శక్తిహీనురాలు.

ఇక అమ్మమ్మ ప్రార్థనా బలంతో చేయూతనిచ్చి కోలుకొనేలా చేసింది. అనుక్షణం ఎడతెగని ప్రార్థనా బలంతో క్లాడియాను బ్రతికించుకొంది. తిరిగి క్లాడియాను బిడ్డకు అప్పగించేసింది. క్లాడియా తండ్రి పచ్చి తాగుబోతు, జైలుకు వెళ్ళి వస్తూ తల్లిని బాధిస్తూ ఆ పసిహృదయాన్ని తీవ్రంగా గాయం చేస్తున్న రోజులలో అమ్మమ్మ పసిబిడ్డను అక్కున చేర్చుకొని సంరక్షించే భారము తీసుకొంది. క్లాడియా తండ్రి తల్లికి విడాకులు ఇవ్వడం, తల్లి మరియ మరో పెండ్లి, రెండవ భర్త క్లాడియాను నిరాకరించడం, క్లాడియా చదువు వెనుకబడింది, దైవ భక్తి, ఆప్యాయత, క్రమము లేని ప్రతి ఇంట్లో బిడ్డలు తప్పిపోయిన గొర్రెలు.

ఇంటిలో దొరకని ప్రేమకు ప్రక్కదారులు వెతికే ప్రయత్నంలో క్లాడియా గాడి తప్పింది. చెడు స్నేహాలు దురలవాట్లు పాలయి శుభ్రత లేని అసహ్యకరమైన జీవితం ఆరంభించింది.

దుష్టసహవాసం మంచి నడవడిని చెరుపుతుంది క్లాడియాలో తీవ్రమైన అలజడిని రేపే భయంకర గ్యాంగుతో స్నేహాలు, అర్థరాత్రి పూట ఇంటికి చేరటం, వస్త్ర ధారణలో వింతైన మార్పు యివన్ని మరియ తల్లితో చెప్పి ఏడ్చింది. ప్రార్థన, మంచి సలహాలు, ఆప్యాయత, గుర్తింపు లేని గృహంలో తండ్రి ప్రేమ కరువై తండ్రి, తల్లి గద్దింపు లేకపోతే, బెత్తమువాడక పోతే పిల్లలు పాడవుట ఖాయం. యౌవనస్తులు దేనిచేత తమ నడతలను శుద్ధి

చేసుకోగలరు? వాక్యమును బట్టికదా బాల్యదినాల్లో సృష్టికర్త స్మరణలో లేకపోతే పునాదిలేని యిసుక ఇల్లులా తుఫానుకు కూలును. క్రీస్తను బండపై నిలబెట్టి పెంపకంపై పెంచబడిన బిడ్డలు దానియేలువలె శ్రమల్లో ప్రార్ధనాపరులుగా, ఎస్తేరువలె సవాళ్ళు ఎదుర్కొనే వారుగా, రొదే వలె ప్రార్ధనా సహవాసంలో పాల్గొంటూ సహకారులుగా వర్ధిల్లేది సత్యము.

అమ్మమ్మ గారు తాతయ్య గారి అనారోగ్య రీత్యా క్లాడియాను దర్శించడంలో జాప్యం చేస్తారు.

అంతంలో గ్యాంగు వారితో స్నేహం, పోలీసుల నిరంతర గాలింపుల మధ్య దిన దిన గండంగా భారంగా వున్న క్లాడియా స్థితి చూస్తూ తల్లి, అమ్మమ్మ తీవ్ర దుఃఖానికి గురైయ్యారు.

ఇక క్లాడియాకు అమ్మమ్మ దగ్గర స్థల మార్పు కావాలని మరియ తల్లిని ఆశ్రయించింది.

అనుకోని రీతిగా క్లాడియా ఒక రోజు అమ్మమ్మ యింటి తలుపు తట్టింది. ఏమీ పిలుపు లేదు. మురికి బట్టలు, చింపిరి జుట్టు, నల్లని పెదాల రంగు, అమ్మమ్మకు తెలిసిన క్లాడియాగా అసలు లేనే లేదు. ఆవేశంతో ఉక్రోశంతో ఊగిపోతు అమ్మమ్మపై విరుచుకుపడింది. "నన్ను ఈ ఇంట్లో వదలి అమ్మ తప్పించుకుంది. అమ్మ, నాన్న నాకు లేరు. నీపాలిట పడేసి నా భారం తప్పించుకొంది నా అమ్మ". "క్లాడియా! అమ్మకు నీపై ప్రేమ వుంది. నీలో మంచి మార్పు, మంచి ప్రవర్తన కావాలనే ఇదంతా చేస్తుంది. కాస్త ప్రశాంతంగా వుండు తల్లి" అని సమర్ధిస్తూ ఆప్యాయంగా హత్తుకుంది అమ్మమ్మ. రౌద్రంతో, బాధతో, ఒంటరితనంతో నలిగిపోయిన క్లాడియా అమ్మమ్మ చల్లని ఒడిలో చేరింది.

పగిలిన గుండెతో అమ్మమ్మ ఎడతెగని ప్రార్ధన చేస్తూ యెహోషాపాతు జీవితంలో ఎట్లు భారమైన సవాళ్ళు ఎదుర్కొని ప్రార్ధన ద్వారా విజయం పొందారో గుర్తుకు తెచ్చుకొంది. బైబిల్ తెరచి మాకు శక్తి చాలదు. ఏమి చేయుటకు మాకు తోచదు. నీవే మాకు దిక్కు అని ప్రార్ధన చేసింది. అందులోని పాఠాలు

2 దినవృత్తంతాలు 20:12

1) 'దేవుని వైపు తిరగాలి

1,2వచ

2) దేవునితో మాట్లాడాలి, ప్రార్ధించాలి 5వ

3) నీ గతాన్ని వాస్తవాన్ని చెప్పుకోవాలి 6,7వ

4) దేవుడిని తక్షణమే సహాయము చేయమని అర్ధించాలి.
శక్తి లేనివారమని ఒప్పుకోవాలి 12వ

5) దేవుడు సహాయము చేయగలడని విశ్వసించాలి 15,17వ

6) జవాబు వస్తుందని పూర్తి విశ్వాసంతో ముందుగానే స్తుతించి మహిమపర్చాలి. సాధారణ మానవులు అసాధారణంగా ముగించడంలోనే గెలుపు రహస్యం దాగి వుంది 21-30వ ఉంది.

పెద్దవారి ప్రార్ధనా అనుభవాన్ని నిర్లక్ష్యము చేయరాదు. ఒక తేని తుట్టిలో ఎన్నో వేల పూల నుండి సేకరించితే ఆ తేనె వస్తుందో ఆలోచించాలి. ఎన్నో అనుభవాల నిలయం వృద్ధాప్యం. ఓర్పుతో నిరీక్షణతో ఎడతెగని ప్రేమతో, ఎడతెగక ప్రార్ధించింది అమ్మమ్మ. ఎన్నో ఇళ్ళు ఆకారానికి గృహం కావచ్చు. క్రీస్తు అధిపతి అంటాము. స్వంత ఆలోచనలే పరిపాలిస్తాయి. గుండెల నిండుగా కుంపట్లు బారాలుగా వుంటాయి. సభ్యత, ఆప్యాయత అంతా నటన, వెల్తిగల గుండెలు, ప్రేమ, భక్తి నిలయాలుగాలేని గృహాలు ఎన్నో.

1) ఇళ్ళు కళ్ళకు కనబడవచ్చుగానీ ఆదర్శ గృహం అలాకాదు.

2) గుడి కనబడ వచ్చుగానీ గుడిలో ఆరాధించే ప్రార్ధనాపరుల్లో ఆత్మీయ బంధం కనిపించేది కాదు.

3) ఒక దేశ పౌరసత్వం కాగితాలలో కనపడవచ్చుగాని ఆ దేశభక్తికి అంకిత భావము కళ్ళకు కనబడదు.

4) పెండ్లి హక్కులు, ప్రమాణ కాగితాలు సొమ్ముతో కొనవచ్చుగాని ప్రేమకొనలేదు.

5) పుట్టిన రోజులూ, వార్షికోత్సవాలలో బహుమతుల్ని డబ్బులో వెల కట్టగలముకాని ఎంతో ఆప్యాయతతో, ఆలోచనలతో, అభినందనలతో అందించే కానుకలు డబ్బుతో వెలకట్టలేము.

అందరూ అమ్మ, అమ్మమ్మలు కావచ్చు. కావలసిన బిడ్డలు తప్పిపోతే తిరిగి సరిచేసుకొనే కన్నీటి ప్రార్ధన, ఓర్పు, ప్రేమ, కన్న బిడ్డలపై అట్టి ప్రేమ పెట్టిన పరలోకపు తండ్రి గర్భములో రూపొందకముందే ప్రతి ఒక్కరిని ఎరిగిన ఆ దేవుడు లోకాన్ని ఎంతో ప్రేమించారు. అందరూ రక్షించబడాలని, నశింపరాదనే కోరికలో వున్నారు. ప్రభు పాదాలే శరణ్యం!

క్రొత్త తరాలవారు పాత తరాల ప్రార్ధనా విలువల్ని అందుకొనే విధంగా పెంచాలి. పిల్లల మెదడును నియంత్రించే మనిషిలాకాక, ప్రేమతో ఓర్పుతో వారికి వారుగా పశ్చాత్తాపంలో ప్రక్షాళన చేయబడి తమకు తాముగా నిలబడగల్గాలి. వారికి వారే ఆధ్యాత్మిక జ్ఞానంతో సహజంగా ఎదగాలి.

పిల్లలు పెరట్లో చెట్లు కాదు. కొన్ని చెట్లు ఎటు ప్రాకమంటే అటు ప్రాకుతాయి. మరికొన్ని కత్తిరిస్తూ తోచిన ఆకారము లోనికి తీసుకొనిరాగలము. ఆ మొక్కల్లో కృత్రిమ అందం వుంటుంది. ఎదుగుదల వుండదు. స్వతంత్రంగా ఎదిగిన వృక్షము ఎంతనిండుగా వుంటుందో ఎందరికో ఎన్నో రకాలుగా సహాయపడేలా మహా వృక్షాలుగా ఎదగనియ్యాలని పలు గ్రంధాలు సమాచారాన్నిస్తాయి. బైబిల్ మాత్రము మనిషి జీవితాన్ని రూపాంతరపర్చగలదు.

క్లాడియా అమ్మమ్మ వాగ్దానాలన్నీ తలస్తూ యాకోబు ప్రార్ధించిన రీతిగా "నేను నిన్ను విడువను దేవా. నా మొర విని నా క్లాడియాను మార్చు" అని ఎడతెగక ప్రార్ధిస్తూనే వుంది. ప్రార్ధనలో మాటల కంటే దేవుడు నీ హృదయ భారాన్ని ఆలకిస్తాడు. క్లాడియా మార్పుకై ఆమె కిష్టమైన రుచిగల ఆహారాన్ని తయారు చేసేది. మంచి వాక్యాలు మార్పు తెచ్చేవిగా క్లాడియాకు అందుబాటులో గోడకు తగిలించింది.

## బైబుల్‌లోని సిరులు

1) ధైర్యము యొక్క శక్తి రహస్యము యెహుషువా 1 అధ్యాయము
దేవుడు తోడుగా వుంటాడు. నిబ్బరంగా వుండు.

2) దేవునిలో ఎల్లపుడు, భద్రత, నడిపింపు వుంటుంది - కీర్తనలు 91 అధ్యాయము దేవుని రెక్కల క్రింద ఆశ్రయము గొప్పది మొఱ్ఱ పెట్టుము

ఉత్తరమిస్తాను.

3) లోతైన ఆత్మీయ జీవనము యెషయా 55 అధ్యాయము
ఆకాశం నుండి నేల పై పడిన మంచు నేలను తడిపి ఫలిత మిస్తుంది.

4) నిరీక్షణ, గొప్ప కలలు, మరలా పునరుజ్జీ వాన్నిస్తాయి
ఎండిన ఎముకలలో జీవం యెహెజ్కేలు 37 అధ్యాయము

5) నమ్మకత్వానికి ఎప్పుడూ మంచి ప్రతి ఫలముంది.
నిరంతర ప్రార్థన, దానియేలు సింహపు నోటి నుండి రక్షింపబడుట దానియేలు 6 అధ్యా.

6) నిజ క్రైస్తవ్యం వివరణ
ధన్యతలు - దీనత్వము మత్తయి 5 అధ్యా

7) క్రీస్తు చేసిన వింతైన అద్భుతాలు మార్కు 6వ అధ్యా

8) బలహీనతను శక్తివంతంగా మార్చు శక్తి క్రీస్తు ద్వారానే లూకా 22అ.
క్రీస్తు శరీర రక్తాలలో పాలొందుట.

9) ఆదరణకు సూత్రం-మీ హృదయంలో కలవరం వద్దు యెహాను 14అ

10) ప్రపంచంలో గొప్ప విలువ గలది ప్రేమ 1 కొరింథి 13 అధ్యా
ప్రేమ శాశ్వతమైనది - ఓర్పుగలది

11) మంచి సాహస సైనికునిగా పోరాడే క్రైస్తవ జీవితము ఎఫిస్సి 6 అధ్యా

12) విజేతలుగా ఎల్లపుడూ ఆనందించే అనుభవం ఫిలిప్పీ 4 అధ్యా

అమ్మమ్మ క్లాడియా గదిలోని బైబుల్ సిరులు చైతన్యాన్ని కలిగిస్తూ స్వల్ప మార్పును తెచ్చాయి. మరుసటి రోజు తెల్లవారినది. తిరుగుబాటు లేకుండా దైవ మందిరానికి అమ్మమ్మతో వచ్చింది. ఎంతో ఆనందపడిపోయిన అమ్మమ్మ దేవునిని స్తుతించి సంపూర్ణ మార్పుకై అవిరామంగా ప్రార్థిస్తునేవుంది. నడకలో వింతైన ఠీవి. అయితే అదెంతో కాలం సాగలేదు. తిరిగి మరలా అదే నిర్లక్ష వైఖరి. అమ్మకు బాధ కల్గింది. అదేమిటమ్మ ఎందుకలా మరలా మారిపోయావు అనగానే నా యిష్టం. నా మార్పు గురించి మర్చిపో అంది క్లాడియా.

మరలా అమ్మమ్మ గుండె రగులుతున్న బాధ క్లాడియాకు తెలియకపోవచ్చు. ప్రార్థనలు వినే దేవునికి మొర పెట్టింది "నా కొరకు క్లాడియాతో మాట్లాడు ప్రభు. నిరీక్షణ లేని వింత స్నేహితులలో సమయాన్ని

దుర్వినియోగం చేస్తుంది. మంచి మనస్సు, మంచి రూపుగల క్లాడియాన్ని బహుమతిగా యిచ్చావు. క్లాడియాను ప్రేమిస్తున్నామని మార్పు కోసం కనిపెడుతున్నామని మీరే చెప్పండి ప్రభు అని ప్రార్థించింది.

కొత్త సంవత్సరం ఆరంభమైంది. స్నేహితులతో విలాసంగా గడిపి అలసి, సొలసి యిల్లు చేరిన క్లాడియాని నిలదీసి అడిగింది అమ్మమ్మ. “క్లాడియా ఈ పరిస్థితి నీకు తగినది కాదు. నీ జీవితం వీధిన పడుతుంది. నేను నిన్ను శాశ్వతంగా పోగొట్టుకుంటానన్న భయము నన్ను ఆవహిస్తుంది అంటూనే ముఖం పై చేతులు కప్పుకొని బోరున విలపించింది అమ్మమ్మ.

నేటి యువత, అనాలోచన, అసహ్యకరమైన జీవిత విధానానికి లోబడి పిన్న వయస్సులో వృద్ధుల్ని చేస్తూ, నిరీక్షణ లేని వారిగా గడిపే క్లాడియా లాంటి ఎందరి కోసమో వంట పాత్రల్ని శుభ్రపరుస్తూ, వీరందరి మురికిని కడిగివేసి పరిశుద్ధుల్ని చేయు ప్రభు అని రోదించింది అమ్మమ్మ. ఎంతగా క్లాడియా మార్పుకై కన్నీరు కార్చి ప్రార్థిస్తుందో దేవుడే ఆమెకు తెలియజేయాలని ఆశించింది.

క్లాడియా జీవితశైలిలో మార్పులేదు. మురికి వస్త్రాలు, ఆలస్యంగా ఇంటికి చేరటం, ఆప్యాయంగా మాటలే లేవు. అంతలో ఒక రోజు స్కూలు నుండి వస్తూనే “అమ్మమ్మ మా స్కూలులో ప్రత్యేక కార్యక్రమము ఆరంభిస్తున్నారు. మోడలింగ్ తరగతులు. ఐతే అది చాలా ఖర్చుతో కూడిన పని” అంది క్లాడియా. “నీకు చేరాలని వుంటే చేరు. నేర్చుకో. డబ్బుకై ఆలోచన వద్దు”. అమ్మమ్మ జవాబు విని కాస్త ప్రశాంతంగా తన గదికి వెళ్ళి పోయింది క్లాడియా. అమ్మమ్మ, తాతయ్య మరింత శ్రమదానం చేస్తేగాని అదనపు ఖర్చు తట్టుకోలేని స్థితి. బిడ్డపై మమకారం వృద్ధాప్యంలో శ్రమ చేసే దీక్షనిస్తుంది. క్లాడియాలో గణనీయమైన మార్పు. త్వరగా ఇల్లు చేరడం, వేష భాషల్లో మార్పు, చిరిగిన మురికి బట్టల స్థానే మంచి దుస్తులు.

రోమా 1:30 దేవ ద్వేషులు, హింసకులు, అహంకారులు, బింకములాడువారు, చెడ్డ వాటిని కల్పించువారు, తల్లిదండ్రులకు విధేయులును, అవివేకులును, మాట తప్పువారును, అనురాగరహితులు, నిర్ధయులునైరి. క్లాడియా స్థితి అదే.

అది ఒక శుభదినం. వంట యింట్లో చేరి బిగ్గరగా రోదిస్తున్న అమ్మమ్మకు అకస్మాత్తుగా నిండిన కన్నీటితో దుఃఖంతో కంపిస్తూ క్లాడియా "అమ్మమ్మ, నన్ను మన్నించు, నిన్ను చాలా దుఃఖపరిచాను అని కౌగిలిలో యిమిడిపోయింది. ఇక ఎన్నటికి నిన్ను దుఃఖపర్చేది లేదు అని అంది క్లాడియా. నేను అమ్మ నిన్ను ఎడతెగక ప్రేమించుచునే ఉన్నాము అన్న మాటకు "నిన్ను వదిలిపెట్టను. అమ్మమ్మా, అంటూ ఘనీభవించిన భావాలు పశ్చాత్తాపం, కన్నీట రూపంలో చూచిన అమ్మమ్మ శాంతించింది.

మళ్ళీ ఆదివారం రానే వచ్చింది. అందరి కంటే ముందే క్లాడియా తయారయింది. గుడిలో ప్రసంగాన్ని శ్రద్ధగా ఆలకించింది. తప్పిపోయిన కుమారుడు పందుల పొట్టు స్థితి నుండి ఊహించని తండ్రి ప్రేమలో ఆనంద శిఖారాలు చేరిన ప్రసంగం తన కొరకే అని తలంచి తలవాల్చి దేవుని ప్రేమను, అమ్మమ్మ ప్రేమను గుర్తించింది.

ఇక స్కూలులో క్రమేపీ క్లాడియా ప్రవర్తనలో గొప్ప మార్పు కన్పించింది. స్నేహితులను ఇంటి వద్ద అమ్మమ్మకు ఆప్యాయంగా పరిచయం చేసింది. ఒక స్నేహితురాలు టెన్నీస్ ఆటలో ప్రావీణ్యతకై రోజులో కొంత సమయం తర్ఫీదుకై వెళ్తూ క్లాడియాను తీసుకొని నేర్పించాలని ఆశించింది. కేవలం గతంలో ఆ ఆటలో పరిచయం లేకపోయినా స్నేహితురాలి ప్రోత్సాహం, అమ్మమ్మ, తాతయ్య సహకారం, తర్ఫీదు నిచ్చే ఉపాధ్యాయుల అకుంఠిత దీక్ష, శ్రమ, పట్టుదల క్లాడియాను అత్యుత్తమ నేర్పుగల క్రీడాకారిణాగా మార్చింది.

అకుంఠిత దీక్షతో, అచంచల విశ్వాసంతో నిబ్బరంతో అవిరామంగా ఆడిన ఆటలతో పాటు చదువులో మంచి శ్రేణులను పొందింది. "కష్టే ఫలి" అన్నది అమ్మమ్మ. అది దేవుని నడిపింపుతో కష్టిస్తేనే తగిన ఫలితం అంటూ గతంలో క్లాడియా గ్యాంగు స్నేహితులతో ప్రవర్తన, పోలీసుల బెదిరింపుకు బెదిరిన ఈ క్లాడియా 1998లో ప్రథమ స్థానాన్ని అందుకొని ఆశ్చర్యచకితుల్ని చేసింది. మట్టిలో మాణిక్యాలు వెలికి తీసి ఎడతెగని ప్రార్థనలో సానబెట్టి మెరుగు పెట్టిన ప్రార్థనాత్మగల అమ్మమ్మ ధన్యురాలు.

*నేడు ఎడతెగక ప్రార్థించి జయాన్ని అందుకునే వ్యక్తులు కావాలి.*

## నీ గోపురము ఏది? పేరు మార్చుకో లేక బ్రతుకు మార్చుకో

ఎఫెస్సీ 6:16
పతమగీతాలు 4:4

అలెగ్జాండరు తెలియని వారుండరు అతనొక యుద్ధ వీరునిగా తన సైనికులకు తర్ఫీదునిస్తూ విజయ పరంపరలలో కీర్తి గడించిన రాజు.

తన సైనికులెన్నడు వెన్ను చూపరాదని ధైర్యంతో పోరాడి చావైనా ఎదుర్కొనవచ్చుగాని శత్రువు ముందు వెన్నుపోటుకు అప్పగించుకోరాదని శాసించిన రాజు. వీపు చూపరాదు. ఒక సైనికుడు పిరికివాడై శత్రువుని ఎదుర్కొనే బదులుగా భీరుడై ప్రాణభయముతో వెనుదిరిగాడు. యితర సైనికులు నేరారోపణ చేస్తూ రాజునొద్దకు తెచ్చారు. "ఎందుకిలా చేసావు? నీ పేరేంటి?" భీకరంగా గర్జించాడు రాజు.

గజగజ వణకుచూ మాట తడబడగా ఉక్కిరిబిక్కిరయ్యాడు సైనికుడు. మరొక గర్జనతో నోరు పెగలించుకొని మెల్లని స్వరముతో "అలెగ్జాండరు" అని పల్కాడు. అలెగ్జాండరు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు సరే "నీ పేరయినా మార్చుకో లేదా నీ బ్రతుకైనా మార్చుకో" ప్రతి విశ్వాసి విశ్వాస వీరులుగా పోరాడాలని ఎఫిసి 6:13లో చాలా చక్కగా వివరించారు.

ప్రతి దినము ఉదయాన్నే యివన్నీ క్రమంగా దైనొందిన జీవితమును ఎంతో ధైర్యంతో ఎదుర్కొన గలము హెబ్రీ 11 అధ్యాయములో విశ్వాస వీరులు ధరించు ఆయుధాలివే

1. దట్టి = సత్యమనుదట్టి
2. మైమరపు = నీతియునుమైమరపు
3. జోడు = సమాధాన సువార్త వలనైన సిద్ధ మనస్సను జోడు
4. డాలు = విశ్వాసము అను డాలు
5. శిరస్త్రాణము = రక్షణ అను శిరస్త్రాణము
6. ఖడ్గము = దేవుని వాక్యమను ఆత్మఖడ్గము

యివన్నీ ధరిస్తే విశ్వాసి దావీదు గోపురమవుతాడు

యోహాను 5:4 మన విశ్వాసమే లోకాన్ని జయించిన విజయము

పరమ గీతాలలో దావీదు కట్టించిన గోపురము జయ సూచకము లుంచుటకై నిర్మించబడినట్లును ఈశూరుల కవచములు వేలడాలులు వ్రేలాడుచుండినట్లుగా

2 సమూయేలు 5:9లో వ్రాయబడియున్నది ఆపోస్త 13:22; దావీదు తనకిష్టానుసారుడైన మనుష్యుడు. దావీదు ఆత్మీయ శక్తి, స్థిరత ప్రత్యక్షపరచడానికి దేవుని ఉద్దేశ్యము నెరవేర్చినవాడు. రాజు పనితనము, ఆధిక్యత, ఆధిపత్యం తరతరాల ప్రజలకు విశదపరచుచున్న గోపురము, దావీదు పూర్వ రాజులు న్యాయాధిపతులు వీరు దేవుడు ఏర్పాటు చేసిన వారు. వారు జయ సూచకముగా ఆయుధాలు దాచారు.

ఉదా: సంసోను గాడిద దవడ ఎముకను, గిద్యోను బూరలు, కుండలు ఇశ్రాయేలీయుల బూరలు, దావీదు గొల్యాతును చంపుటకు వాడిన మిగిలిన వడిశెల రాళ్ళు మొదలగునవి దేవుడు చేసిన గొప్ప కార్యాలు. మనము ఎల్లప్పుడు ఆయుధాలు భద్రపరచుకున్నట్లు గుండె గోపురంలో దాచి స్తుతించాలి.

మంచి రాణువవానివలె ఆ వస్తువులు ధరించుకొని ఎప్పుడూ సంసిద్ధంగా వుండాలి.

1) ***దట్టి:*** సత్యమను దట్టి మార్గము సత్యం జీవంగల క్రీస్తును దట్టిగా ధరించాలి. దయను సత్యాన్ని విడనాడరాదు. మీ నడుములు కట్టుకొని మీ దీపాలు వెలుగు చుండనీయాలి.

2) **మైమరుపు**: నిత్య దైవ సేవా పరాయణులు ఈ ప్రతిభా యుధము ధరించాలి. కొరింధి 1:31 క్రీస్తే మన నీతి నీతియను మైమరుపు. నీతి జాతి లేని వాడా అంటాము. మన బ్రతుకులో నీతి అవసరము.

3) ***జోడు:*** సిద్ధ మనస్సు, యిచ్చుటకు మనస్సుండాలి.

పరమగీతము 7:1 – నీ పాదరక్షలలో నీవెంత అందముగా నడుచుచున్నావు. విశ్వాసపు నడక, ప్రేమ నడక హానోకు నడక కావాలి.

యెషమా 52:7 – సువార్త ప్రకటించుచూ సమాధానము చాటించుచూ, సువర్త మానము ప్రకటించుచూ రక్షణ సమాచారము నీ దేవుడు

యిచ్చుచున్నాడనియు, సీయోనులో చెప్పు చున్నవారి పాదములు పర్వతముల మీద ఎంతో సుందరములైయున్నవి.

4) ***డాలు:*** విశ్వాసముడాలు కేడెము అనగా డాలు బలపరచు విశ్వాసము రక్షించు విశ్వాసము. కీర్తన 3:8

5) ***శిరస్త్రాణము రక్షణ యోహోవాది***

కీర్తన 18:2 – యోహువానా శైలమునా కోట నన్ను రక్షించువాడు నా కేడెము నా రక్షణ శృంగము నా ఉన్నత దుర్గము

మనకు జయంచు విశ్వాసము, గొప్ప విశ్వాసము, ఫలించు విశ్వాసము కావాలి.

6) ***ఖడ్గము: వాక్యము:*** దైవ వాక్యము రెండంచుల ఖడ్గము హృదయాన్ని ఛేదించగలదు దైవ పఠనము చాల అవసరము.

సామెతలు 28:1 – నీతి మంతులు సింహమువలె ధైర్యముగా నుందురు నిరుత్సాహము, చేతకాని తనము, చేతకాదు అని విశ్వాసి అనరాదు.

ఫిలిప్పి 4:13 – నన్ను బలపరచు వానియందే సమస్తమును చేయగలను అని ప్రతి విశ్వాసి అనగల్గాలి. విశ్వాస వీరుడా, పరలోక పౌరుడా ప్రియుడా, పరలోక పట్టణవాసి, పరలోక రాజ్య నివాసీ, పయనించు. లోక సంద్రంలో నావ సాగనీయ్ యేసు రక్తంలో పాపాలు కడుగుకొని నీతిమంతుడై సాగుము నమ్మ దగినా వాడు నాణ్యమైన వాడు మన యేసు నాయకుడు బహుళ నావికుడు వెలి చూపు వలన కాదు విశ్వాస బలముతో సీయోనుపురము గురిగా సాగుదము అని ప్రతి విశ్వాసి అనగల్గాలి.

"సాధారణంగా సైతానును జయించు శక్తి నీయ్యండి ప్రభువా" అని ప్రార్థిస్తాము. ఎటువంటి పోరాటము స్పష్టంగా ఎదుర్కుంటున్నామో అవగాహన కావాలి. 5 రకాల సైతాను అడ్డంకులు గలవు (1) శరీరము, (2) ప్రధానులు, (3) అధికారులు, (4) అధికార సంబంధమైన లోక నాధులు, (5) ఆకాశమందున్న దురాత్మ సమూహాలు ధరించవలసినది ఆరు ఆయుధాలు. ఏడవది వీపువైపు లేదు, ఎందుకంటే సైనికుడు వెన్ను చూపరాదు గనుక తేజస్సంబంధమైన యుద్ధోపకరణాలు నీతి ఆయుధాన్ని దుర్గాలు పడగొట్టగలది ధరించాలి.

సాలార్‌జంగ్ మ్యూజియం హైద్రాబాదులో ఒక భాగం. పూర్వకాలపు రాజులు ధరించిన ఖడ్గములు, వస్త్రములు, కవచము, డాలులు, శిరస్త్రాణము, గోడకు వ్రేలాడబడి ఉంటాయి.

సెఫెన్యా 3:19 ఆయుధముల కొట్టుగలదు
పరమగీతములు 4:4 దావీదు గోపురములు గలదు
ప్రధానులలో పోరాటము అంటే-
ఆర్క్ ఏంజిల్స్ = ఉన్నత రేంకులో ఉండే వారు
శక్తులు = అధికారుల ప్రధానుల ఆదేశాలు అనుసరించేవారు
అధికారులు లోకనాధులు = సామాన్య ప్రజలు సైతాను ఆధీనంలో ఉన్నవారు
దురాత్మ సమూహము = త్రోసివేయబడిన దేవదూతలు

సైతాను యుక్తులన్ని కనిపెట్టుకోవాలి. కంప్యూటరు మెదడును శిరస్త్రాణంలో భద్రపరచుకోవాలి. కత్తి డాలు రెండు చేతులతో వాడాలి.

పేతురు 1:13 - మీ మనస్సు అను నడుము కట్టుకొని నిబ్బరమైన బుద్ధి గలవారై నిరీక్షణ కల్గియుండాలి. మీ మనస్సులో వాక్యముండాలి.

రోమా 12:2 - మీ మనస్సు మారి నూతన మగుట వలన రూపాంతరము చెందాలి. మైమరుపు హృదయాన్ని భరద్రపరచగల ఆయుధము. మనస్సులోని వాక్యాన్ని నీ హృదయం లోనికి చొరబడనివ్వాలి. దాచుకోవాలి. నీ మనస్సు, నీ హృదయాన్ని అల్లినట్టు రూపాంతర నూతన అనుభవం కల్గుతుంది. వాక్యమను నీతిని హృదయములో ఉంచు కొంటే అది నీ నడకను చైతన్య పరుస్తుంది. సత్యమగు వాక్యము నీమనస్సుకు ఉల్లాసాన్నిచ్చి నిజ జీవితపు నడకలో నీ హృదయాన్ని తాకి నీ నడకలో కనపరుస్తుంది. విశ్వాస కవచమునకు సత్యమనే వాక్యము నీతిని దాచబడిన హృదయానికి తోడైతే, శక్తి వంతమైన ఫలితానిచ్చు కవచము దాస్తుంది. రక్షణ అనే శిరస్త్రాణము తలకు సంబంధించింది జ్ఞానముకు మెదడుతో పని. వేద పఠన జ్ఞానం నీ తప్పుడు భావాన్ని త్రోసిపుచ్చు సరియైన విలువైన దైవిక జ్ఞానంలో నీ తలంపులను నింపుతుంది.

శత్రువుని దెబ్బదీసే ఈ ఖడ్గము ఆత్మ రక్షణకై ఉపయోగిస్తుంది. మొత్తముగా ఆలోచిస్తే నీ మనస్సును నీ హృదయాన్ని నీ నడకను నీ క్రియలను నీ స్వభావాన్ని సైతాను నుండి భద్రపరుస్తుంది. ఈ శక్తితో కుంటుంబపరంగా ఆర్థికంగా ఆరోగ్యంగా పరలోక శక్తిని పొందుకుంటాము. మనస్సు అవే వాక్యము హృదయములో నిలిచిన వాక్యము నడకను క్రమ పరిచే విశ్వాసమనే వాక్యము నడకను చక్కదిద్దే వాక్యము, స్వభావములో క్రమపరిచిన కత్తి అనే వాక్యము. వీటన్నిటిని కప్పే ప్రార్థనకవచము ప్రతి విశ్వాసి పొందుకోగల గాలి. శత్రువైన సైతానుపై నిరంతరం విజయం సాధించాలని దేవుని చిత్తం

నిరుత్సాహము, చేతకానితనము, చేతరాదు, చేత కాదు, నేను చేయలేను అని విశ్వాసి అనరాదు. అపవాదిని ఎదిరించే ధైర్యము కావాలి "నేను కృంగియున్నాను. నేను బలహీనుడను నన్ను బలపరచు ప్రభువా" అని ప్రార్థించాలి.

***ఉదయ కాల ప్రార్థన*** : మార్కు 1:35 సైతానును జయించు ప్రార్థన కావాలి దేవుని వాక్యానికి లోబడుటకు సాయపడును. అకస్మాత్తుగా శోధన వచ్చినప్పుడు ప్రార్థన తప్పించును.

***మధ్యాహ్న ప్రార్థన :*** కీర్తన 55:17 సాయంకాలమున, ఉదయమున, మధ్యాహ్నమున నేను ధ్యానించుచు మొరపెట్టుకొందును. ఆయన నా ప్రార్థన ఆలకించును.

దానియేలు 6:10 – అనుదినము ముమ్మారు తన ఇంటిపై గదికిటికీలు యెరుషలేము తట్టునకు తెరుపబడి యుండగా తన దేవుని ప్రార్థన చేయుచూ స్తుతించుచువచ్చెను.

***సాయంకాల ప్రార్థన :*** మత్తయి 14:23 సాయంకాలమైనపుడు ఒంటరిగా ప్రార్థించుట, నిద్ర మత్తు, సోమరి తనం, పిరికితనము మాని ముమ్మరు ప్రార్థించి మంచి సైనికునివలె, సైతానును ఎదిరించు శక్తి గల విశ్వాసులుగా దేవుని కృప మనలనందరిని సిద్ధపరుచునుగాక.

## ఎల్డని రింగుల జుట్టు పట్టుదల ప్రార్థనకు గుర్తు

మార్త అనే వృద్ధ మహిళ డ్రాయింగు నేర్పించే ఉపాధ్యాయునిగా పని చేస్తూ ఉండేది. అమ్మమ్మగా దేవుడు దీవించిన తన అనుభవాన్ని వ్యాసంగా వివరించింది.

పసిపిల్లల పెంపకం చాలా భారంతో కూడిన అపురూప భాధ్యత. ఉద్యోగం చేసే తల్లులు పసిపాపల అలానాపాలనా కొరకు అమ్మమ్మలను ఆశ్రయిస్తారు. అమ్మమ్మలు వృద్ధాప్యంలో ఉద్యోగం చేస్తూ అకస్మాత్తుగా వారి జీవన సరళి మార్పు అంగీకరిస్తూ దైనందన కార్యక్రమాల్లో మార్పు అనారోగ్యంతో నీరస పరిస్థితుల్లో ఓర్పు కల్గి ఉంటారు. యివన్నీ బోసి నోటి నవ్వుల్లో దేవునిదూతల ఉనికిని గుర్తిస్తూ బంగారానికి వజ్రాలకు జీవంపోస్తే ఎంత విలువ వస్తుందో అంత విలువైన మనుమ సంతతి కోసం ఆలోచించే బాధ్యత మార్తను ఉక్కిరి బిక్కిరి చేసింది. మార్తా ఉద్యోగ విరమణ ద్వార తన బిడ్డకు ఆలంబన కాగలదా? వృద్ధాప్యంలో తన సాహసచర్యాన్ని అభిలషించి ఆధారపడే భర్తకు సహయపడగలదా అనే రెండు భావాల ఘర్షణలో నలిగిపోయింది.

కీర్తనలు 128:3,5 – నీ భోజనపు బల్ల చుట్టూ నీ పిల్లలు ఒలీవ్ మొక్కల వలెనుందురు. సీయోనులోనుంచి యెహోవా నిన్ను ఆశీర్వదించును. నీ జీవిత కాలమంతయు యెరుషలేము నకు క్షేమము కలుగుట చూచెదవు నీ పిల్లల పిల్లలను నీవు చూచెదవు దేవుడిచ్చిన గొప్ప దీవెనను అనుభవించేందుకు ఆనందంగా కనిపెట్టి, తీరా ఉద్యోగ ధర్మంలో పసిపాపను నిర్లక్షం చేయరాదు అని భర్తతో సవినయంగా నిర్భయంగా చేప్పేసింది. పసిపాపను వదలి ఒక్కక్షణమైనా ఉండలేను గనుక ఉద్యోగ విరమణ తప్పదు. మార్త మనస్సులో స్పష్టమైన దేవుని చిత్తం కావాలనే కోరిక తీవ్రమయింది. గతంలో ఆమెకు తెలిసిన చెప్పిన కథజ్ఞాపకము చేసుకొంది. మార్తా వాళ్ళ అమ్మ అనుభవంతో ప్రార్థన గురించిన జ్ఞాపకాల్లో

1. ప్రార్థనకు సమయాన్ని కేటాయించాలి.

2. మధురమైనది, ప్రార్థన సమయము.

3. మలినమైన లోకం నుండి వేరు చేస్తు పరం చేరుస్తుంది.

4. మరపురాని నిరాశలో ఉన్న వారి యెడల చూపే ప్రేమ ప్రార్థన.

5. ప్రభువు చిత్తాన్ని బయలు పర్చడమేకాక ఏమి కోరామో ఏమి పొందాలో స్పష్టంగా తెలుసుకోగలము.

6. ప్రార్థనలో మన మాటలకంటె మన హృదయ ఘోషను దేవుడు ఎక్కువగా వింటాడు.

7. నీవు ఏమి చేయిలేవో దాన్ని చేయడానికి నమ్మకంతో, విశ్వాసంతో ప్రార్థించు.

8. ఇతరులను దేవుని ప్రేమవైపు మళ్ళించడానికి వారి కొరకు విజ్ఞాపన ప్రార్థన చేయడం మంచి మార్గం.

9. దేవునిలో మన నిరీక్షణ ప్రార్థన ద్వారా లేదంటే అవసరాలను తీర్చి ఈ నాటికి బలాన్నిస్తుంది. నిన్నటి పిల్లలు రేపటి వారసులు.

10. కష్టాలు, దుఖాలనే వస్త్రాన్ని చూచి ఆందోళన, నిరాశ, నిస్పృహలనే కుట్టుతో ఉన్నదాన్ని త్రిప్పి చూడాలి. ప్రార్థనలో కనిపెట్టిన ఫలితమే అది దేవుడు గీసిన అపురూప అందమైన చిత్రం.

మార్తా హృదయం నిండా ఈ భావాలతో ధ్యానిస్తు కథలో ఒక తల్లి తన బిడ్డకు ఎఱ్ఱ జుట్టు రావాలని తెగ ఆరాటంలో ప్రార్థించేదట.

ఒక ఎఱ్ఱని జుట్టులో ఉన్న దేవదూత ఆ ప్రార్థన ఆలకించి తల్లి జుట్టు నల్లనిది, బిడ్డది తప్పక నలుపే రావాలి కాని తల్లి ప్రార్థనా విన్నపం బహుదీనంగా ఉంది గనుక దేవుని సన్నిధిలో సిఫారసు చేయాలని ఆ దూత అనుకున్నదట. ఎఱ్ఱని జుట్టు గల దేవదూత. "ప్రభూ, నా కురులు పసిపాప కిచ్చి ఆమె నల్లని కురులు నాకు మార్పిడి చేయి. ఏరంగు కురులైనా తల్లి ప్రేమతో ఆంగీకరిస్తుందికదా. నా మనవి దయతో ఆలకించు" అని పట్టు

సడలించక అతి దీనంగా గోజాడుతూ ప్రాధేయపడిందట. అత్యద్భుతం, పాప పుట్టింది. ఆత్రంగా జుట్టుపైకి దృష్టి సారించింది. నల్లని కురులు మధ్య నుదిటి భాగంలో ఎఱ్ఱని కుచ్చుతో అందమైన కురులు. ఆనందంతో పరవశమై దేవునికి ఆనందబాష్పాలతో కృతజ్ఞత తెలుపుకుందట. పై లోకంలో దూత స్థితి అంతే ఎఱ్ఱ కురులు స్థానే నల్లని కురులతో దూత నవ్వుకుంది. ప్రతి పార్థన ఆలకించే నమ్మదగిన దేవుడే మన దేవుడు. ఓర్పు పట్టుదలతో దేవదూత ప్రార్థన చేస్తే నిన్ను కూడా కించపరచడు. అపనమ్మకం రానీయక ప్రార్థించు అని తల్లి తెల్పిందట మార్తాతో. ఎడతెగని ప్రార్థన, అపనమ్మకం రాని ప్రార్థన, ఒప్పుకోలులో విన్నపాలు, అవసరతల కొరకు ఆరాధనతో కృతజ్ఞతలో యిలాంటివి ఎన్నో విధాలుగా ప్రార్థించే అనుభవాలు దానియేలు, సమూయేలు, దావీదు యెహోషా పాతు, హిజ్కయా వీరుమన సాక్షి సమూహంకారా?

మార్తా యింకా జాన పద కథలో సారాన్ని స్మరిస్తూ నిద్రలోకి జారుకుంది. మార్త హృదయంలో సంక్షోభం అలాగే ఉంది.

ఉద్యోగ విరమణ ఆవశ్యకతలో దేవుని చిత్తం స్పష్టంగా తెలియాలని కుమార్తె సుచరిత ఆస్పత్రిలో ప్రసవ వేదన సమయంలో నిరీక్షణతో ప్రార్థిస్తూ ఉంది. పసిబిడ్డ ఒక గుర్తును చూపించండి గిద్యోను సవాలు చేసిన విధంగా అడుగుచున్నాను అభయమివ్వండి అని ప్రార్థించింది.

మోకాళ్ళ మీద నిల్చున్న మార్తాకు గొంతు చించుకొన్న పొలికేక వినిపించింది. "అమ్మాయి పుట్టింది చాలా ముద్దొస్తుంది" ఇక పరుగెత్తడం మార్తా వంతయింది. అప్పుడే వికసించిన పింకు గులాబీ హిమబిందువులలో తడిసిన సుగందాన్ని వెదజల్లునట్టి చిన్నారి పాపను గుండెలకు హత్తుకొని "హార్దీక శుభాకాంక్షలు, మంచి బిడ్డను దేవుడు నీకు బహుమతిగా యిచ్చారు. ఇక గుర్తు కూడా అవసరం లేదు. నా నిర్ణయం యిదే ఈ పసిబిడ్డ ఆలనా పాలనా నాదే. ఉద్యోగం చేసే ప్రశక్తే లేదు" అంటూ ఉద్రేకంలో పలికి సంపెంగ ముక్కు, సుకుమారమైన పూరేకులాంటి పెదాలు, పల్చని మేనిరంగు గమనిస్తూ తలకు పెట్టిన టోపీ తొలగించి కురులను గమనించింది. ఒక్క

సారిగా నోరు తెరచింది ఆహా! దేవుని సృష్టి ఎంత అపూర్వం! దేవుని కార్యాలు ఎంత అద్భుతం! అదే జుట్టుంతా నలుపు నొసటిపై ఎఱ్ఱని కుచ్చులాగే అందమైన కురులు. సరిగా దూత కథలో నల్లని జుట్టతోపాటు ఎఱ్ఱని కొన్నికురులు. యిది ఎలా సాధ్యము? మన కుటుంబీకులలో ఎవరికి లేదని సుచరిత ఆశ్చర్య పడేసరికి తల్లి గంభీరంగా నవ్వుతూ కథలో భావం దేవుని స్పష్టమైన జవాబు ఒక్కటే, అదే ఉద్యోగ విరమణ ఆవశ్యకత మార్తాకు స్వయంగా తెలుసు.

మనం సమృద్ధిగా ప్రార్ధనలో ఫలించడం వల్ల దేవుడు మహిమ పరుస్తాడు. హృదయ భారాలకు దేవుడు స్పందిస్తాడు. ప్రతి ఆతృతలో, ఆవేదనలో, కోరికలో, పరీక్షలో, మంచి పాఠాలు నేర్పుతాడు సమస్యలనేవి అభివృద్ధికి అవకాశాలు

కీ. 121:8 – ఇది మొదలుకొని నిరంతరము నీ రాకపోకల యందు యెహోవా నిన్ను కాపాడును.

మార్తా రాకపోకలందు ఉద్యోగ విరమణ యందు, పసిపాప పాలన యందు కాపాడాడు నిన్ను కాపాడువాడు కునుకడు, నిద్రపోడు, ప్రార్థించినట్లే జవాబుపొందగల ధన్యతనిస్తారు.

# పక్షిరాజు ఎగురుట, పరుగెత్తుట, నడుచుట

యెషయ 40:31

ఒక పల్లెటూరిలో రైతు కోడి పిల్లలను బాతు పిల్లలను కలిపి పెంచేవాడు. పొలంలో ఒక గ్రుడ్డు దొరికింది. అన్నిటితోపాటు పొదగనిచ్చాడు. అది పక్షి రాజు గ్రుడ్డు కోడి పిల్లలతోపాటు గింజలు ఏరుకొని తినసాగింది. ఆకారం వేరుగా ఉంది. అలవాట్లు మామూలుగా ఉన్నాయి ఒక రోజు ప్రముఖ శాస్త్రవేత్త పక్షుల ఉనికి వాటి ఆలవాట్ల పరిశోధనా కాలంలో పక్షిరాజు పిల్లలను చూచాడు. రైతుతో వాదించాడు "దీని స్థానం యిక్కడ కాదు రెక్కలు చాచి ఎగరాలి. దూర దృష్టితో పై వాటిని మనస్కరించాలి. ఆ పక్షి రాజును ఎత్తైన స్థలాలకు కొనిపోయాడు. ఎగరడానికి నేర్పాడు. కొంత కాలము నిరుత్సాహం కల్గినాసరే పట్టు విడువక రెక్కలు వాడుకొనే పద్ధతి ఎత్తైన స్థలంలో నేర్పాడు. ఆ సహజ శక్తి గల పక్షిరాజు తన రెక్కలలో శక్తిని నమ్మింది.

నెమ్మదిగా పైకి ఎగరడం నేర్చుకుంది. ఉన్నత స్థలాల్లో సూక్ష్మ దృష్టితో ఎత్తైన స్థలాలో గూడు నిర్మించుకొనే పక్షి దేవుని గొప్ప స్వాస్థ్యము పక్షిరాజును పోల్చబడింది. 40 రకాల పక్షులు పాలస్తీనాలో ఉన్నాయి. దేవుడు వాక్యాన్ని నోటితో పోషిస్తున్నాడు. మనుష్యుడు రొట్టె వలన మాత్రమేకాదు దేవుని నోటి నుండి వచ్చు ప్రతి మాట వలన జీవిస్తాడు.

పక్షి తన పసికందుల్ని నోటితో పోషిస్తుంది. దేవుని ప్రవక్తలు పక్షిరాజులు వారు ఆయా తరాలలో దేవుని మాటల ప్రసంగాలు ఆత్మీయ చైతన్యాని కల్గించేవారు రెక్కలు రెండు పాత క్రొత్త నిబంధనలు గగనంలో పైకి ఎగిరే పక్షిరాజు జీవితం ప్రతి విశ్వాసికి కావాలి. పక్షిరాజు చిన్న పక్షులకు ఎగరడం నేర్పడం.

ఎలిమో 32:11 - దేవునివలె రెక్కలు పై మోస్తాది వాగ్ధానాలు శక్తిపై ఆలయక సొమ్మసిల్లక సాగిపోతాయి రెక్కలు చాచి ఉంచగా గాలి వీచినప్పుడు వాటిని లేపును.

సంఘం కూడా విశ్వాసపు రెక్కలపై వాగ్దానములందు ఉంచాలి.

పరిశుద్ధాత్మ పైకి తీసికోని వెళ్తది. అవినీతి, భక్తిహీనత స్వార్ధము నిండిన ఈ లోకంలో విడుదల దయ చేసి పాపమునకు అతీతముగా పైన నివసించుటకు ఆశీర్వదింపబడిన వాతావరణమందు జీవించునట్లు పైకి కొనిపోవును. కోడివలె పరలోక స్థితికి ఎగరులేని స్థితి నుండి పక్షిరాజులా ఎగిరే స్థితికి నేర్పుతారు.

నిర్గమా 19:4 – రెక్కలు మీద మోయటం మీరు చూచారా దేవుడే అయన మోస్తున్నానని, ఆదరిస్తున్నానని వివరిస్తున్నారు.

కోడి వలె క్రిందికి చూస్తూ మకిలిలో గింజలు కెలుకుతూ ఉంటాము. యిహలోక బాధలు మాలిన్యాలతో సతమతమవుతాము. పక్షి రెక్కలలో విశ్వాసముంది. తప్పించుకోని యుక్తి ఉంది.

దావీదు 55:6 శ్రమలో తప్పించుకొనే గువ్వగా ఉండడం దేవునికి యిష్టం లేదు. గువ్వ రెక్కలు గలవారు శ్రమలు తప్పించుకోనే వారు పక్షిరాజు రెక్కలు గలవారు విజేతలు.

విస్తారమైన శ్రమలు ఆత్మీయ ఎదుగుదల సూపర్‌మెన్‌గా విశాల స్థలంలో నిలబడగలరు శ్రమలో దేవుడు పరీక్షించే సమయంలో దేవుని చేతిలో వేడిని సమయము సరిచూచే పరికరాలుంటాయి. గ్రహించ గల్గిన పరిస్థితిని పరిమితం చేస్తారు.

అసలైన పక్షిరాజు ఆరు అడుగుల పొడవు చాచిన రెక్కలతో తాపీగా ఎగరడం అలవాటు యిహలోక బంధాలకు అతీతంగా దూరంగా నివసించడం విశ్వాసి కర్తవ్యము. కొన్నిసార్లు విశ్వాసిగా ఉంటూ ఎగరవలసినా నీవు, నేను, కోడివలె రెక్కలయితే ఉన్నాయిగాని ఎగుర లేని స్థితి. గింజలకై క్రింద కెలుకున్నట్లు ఐహికావ సరములకై జీవితమంతా శ్రమించి సమయాన్ని, తలాంతులను వ్యయం చేస్తున్నామేమో.

ఉన్నత పిలుపుకై విశ్వాస వీరులుగా పందెంలో ఓపిగ్గా పరిగెత్తాలని హానోకు దేవునిలో నడిచిన విశ్వాసపు నడక నడవాలి. పక్షిరాజు జీవితం చాలా విలువైన పద్దతి గలది గ్రుడ్డు పెట్టి పొదిగే సమయంలో

1. మాంసము, మంచి ఆహారము తెచ్చు భార్యను పోషిస్తూందట.
2. పొదగడానికి స్థలాన్ని ఎన్నుకొని ఎతైన స్థలములో ఆరు అడుగుల గూడు నిర్మిస్తుందట.

విభిన్న చెట్టు కొమ్మలు, రెమ్మలు, పీచు పదార్థాలు సేకరించి శ్రమతో ఆ వెలుపలి భాగాన్ని బలమైన ముళ్ళుగల కొమ్మలలోను లోపల మెత్తని పదార్థాన్ని అమర్చి మరింత సుతిమెత్తని పాన్పులా తయారు చేయాలని ఆకాంక్షలో ఈ కలను తన గోటితో పీకి పసికూనల క్షేమార్థం అన్ని సవ్యంగా అమర్చి పెడ్తుందట.

గ్రుడ్లు పొదగగానే పసిపిల్లలు తల్లి వెచ్చని కౌగిలిలో జీవితమెంత హాయిగా ఉందో అని ఎగసి పడే సరికి కాళ్ళకు సత్తువ వచ్చి మెత్తని ఈకలు చెదరి ముళ్ళ భాగంలో యిరుక్కొని గ్రుచ్చిన ముళ్ళ బాధలో మూల్గుతూ ఎన్ని కష్టాలొచ్చాయెూ అని అటూ ఇటూ ఒరిగి చూస్తూ నొచ్చుకొంటుంది. పిల్లల కాళ్ళకు సత్తువ వచ్చిందని తల్లి గ్రహించి ఆ పిల్లలకు ఎగిరే వయస్సు వచ్చిందని ఎగురుట నేర్పాలనే మిషలో ఆ గూడు చెదర గొట్టె పక్షి పిల్లలను క్రిందకు పడే సమయంలో రెక్కలు చాచి అవి వేగంతో ఆ రెక్కల భారంపై పక్షిపిల్లలు పడేలాగా ఆ రెక్కల కదలికలను బట్టి ఎగరుట నేర్పుతుంది. ఇక క్రమేపీ రెక్కలలో సత్తువలో తల్లిని అనుకరిస్తూ గగనం పై సంచరించడం ఆరంభించి సుదీర్ఘ ప్రయాణం కొనసాగిస్తుంది. తల్లి దేవుడిగా పిల్లలు మనమైతే దేవుని వైపు చూస్తూ పైకి ఎగిరి సొమ్మసిల్లక నడిచి మోక్షానికై ఎదురు చూచే విశ్వాసిగా నిలవాలి మారుమనను పొందిన రోజుల్లో అంతా ఆనందమే ఆ తర్వాత శ్రమలో పాతాలలో ఆత్మీయ బలాన్నిస్తారు.

పక్షిరాజు జీవన గమనము విశ్వాసి విశ్వాస యాత్రకు నిదర్శనము చిన్న పక్షి పిల్లలు ఆ తల్లి రెక్కలపై తమ కాళ్ళను ఎలా ఉంచాలో ఎరిగి ఉంటాయి. ముక్కుతో గట్టిగా తల్లి ఈకలుపట్టుకొని ఉంటాయి. అంతా సిద్ధం అయినట్లు గొప్ప ఈల వేస్తుందట తల్లి. పిల్లలకు అభయం అదే. ఇక మధ్యకాశములోని రెక్కలు చాచును.

పిల్లలు ఎన్నడూ తమ స్వంత బలముపై ఆధారపడక తల్లిపై

ఆధారపడతారు, హాని కలుగకుండా దేవుని వాక్యాన్ని ఎలా పట్టుకొనాలో, గొప్ప కదలిక ఏర్పడినప్పుడు ప్రతి పరిశుద్ధ వాగ్దానము గట్టిగా పట్టుకొనును.


నిజమైన ప్రేమతో గొప్పగా కనిపెట్టి బిడ్డలను కాచును సణుగుడులేదు. శ్రద్ధ నటించదు విశ్వాసి దేవుని స్వరాన్ని వినును, గొర్రె తన కాపరి స్వరాన్ని వింటుంది పక్షిరాజు ముక్కు ఆహారాన్ని సేకరించిడానికి సహకరిస్తుంది దూర దృష్టితో ఆహారాన్ని గుర్తించి పొందుకొని అనంత దూరాలకు పైకి ఎగసిపోతుంది.

యౌవ్వనంబు పక్షిరాజు యవ్వనంబు వలెనె క్రొత్త యౌవనంబై వెలయునట్లుగా మేలుతో నీ హృదయమును తృప్తి పరచుచున్నాడు. పక్షిరాజు వృద్ధాప్యం వచ్చినప్పుడు బండ సందులోకి వెళ్ళి దాగుకొని ఈకలన్నీ తన ముక్కుతో పెరికి వేసికొని ముక్కు కూడా బండపై బాదుకొని రక్తము కారుతున్నప్పటికి సహిస్తూ తిరిగి ఈకలు ముక్కు వచ్చు వరకు అదేచోట నిలిచి ఉంటుంది. అదే యౌవనం తిరిగివచ్చి బలముతో శక్తితో నిలిచి ఉంటుంది. పక్షిరాజులా ఎగరాలి.

వెనుక ఉన్నవి వదలి ముందు వాటివైపు చూస్తూ మన ముందు ఉంచబడిన పందెములో ఓపిగ్గా పరుగెత్తాలి వడిగల గుఱ్ఱాలవలె పని కలిగి దేవుని సేవకై పరుగెత్తాలి. హానోకువలె నడిచి సాగాలి విశ్వాసపు నడక విదేయత నడక, ప్రేమ నడక దేవుని ఆధిపత్యంలో నిత్య రాజ్యానికి నిత్య జీవానికి నడక గువ్వలా Quiltersగా జీవించడం పక్షిరాజులు Winner గా జీవించడం నేర్చుకోవాలి.

యోహాను 40:31

యోహోవా కొరకు ఎదురు చూచే వారిగా ఉండాలి ఎందుకంటే నూతన బలం పొందగలరు పక్షిరాజులా రెక్కలు చాచి పైకి ఎగురుతారు. అలసట లేదు, సొమ్మసిల్లే ప్రశక్తే లేదు. నడిచిపోతారు ఈ అనుభవాలన్నీ నీకు, నాకు చాల అత్యవసరం జాప్యం చేయక త్వరపడి పరుగెత్తి నిత్య రాజ్యాన్ని చేరుదాము.



## ఈతరం సాక్షి సమూహం కృపానిధి సంఘం ఏడవ సాక్షి శ్రీమతి గ్రేస్ విజయ మరియు ఈతరం ఇతర సాక్షుల పరిచయం

పరలోకపు శక్తిని దింపగల్గిన భూలోక శక్తి ప్రార్ధన. ఉగ్గుపాలలో ప్రార్ధన, వాక్యాన్ని నా ప్రియమైన తల్లిదండ్రుల ద్వారా అందుకున్నాను. మంచి కుటుంబాన్ని బాల్యంలో నాకిచ్చిన దేవునికి నా నిండు కృతజ్ఞతా స్తుతి స్తోత్రము. మా తల్లిదండ్రులు గంటా జాను గారు సంతోషమ్మ గారు డబ్బు ఉన్నా, లేక పోయినా, తృప్తి ఉన్న వాడెంతో ధనవంతుడు. సంపద ఉండి తృప్తి లేనివాడు దరిద్రుడని వారి బోధన నాకు ఇష్టంగా వుండేది. నీవు చేయరాని పనులు చేయడానికి కారణం నీవు చేయవలసిన పనులు చేయకపోవడమే. ఇదే పద్ధతిలో తొమ్మిది మంది సంతానాన్ని ఒక్క త్రాటి మీద క్రమ శిక్షణలో పెంచిన ఘనులు. ఒక అన్నను, చెల్లిని కొల్పోయాక, యిగిలిన ఏడుగురిని ఉన్నత స్థితికి చేర్చారు.

ఇరు పక్షాల బంధువులను ప్రేమాభిమానాలతో ఆదరిస్తూ, సంతోషపరుస్తూ మంచి భక్తుల సహవాసాన్ని, స్నేహితులనుగల్గి, మంచి విలువైన జ్ఞాపకాలనందించారు. అందరినీ సమర్ధవంతుల్ని చేసారు. మంచి పేర్లు పెట్టారు. విద్య, మంచి వివాహాలు నిర్వహించారు. అంతిమ యాత్ర దిగ్విజయంగా కొనసాగింది. పరలోక యాత్ర పూర్తి చేసారు. బంగారు వీధుల్లో సంచరిస్తూ మాకై కనిపెట్టుచున్నారు.

ఆ నిరీక్షణ గొప్పదని ఆ భావాలునాలో ఎల్లపుడూ విధేయత అనే మేలిమి బంగారము, శ్రమలు అనే కొలిమిలో తయారగునని నేర్చుకున్నాను.

యవ్వనంలో ద్వంద్వ మనస్థత్వం అలవడింది. బాల్యంలో సినిమా అంటే తెలియకుండా పెరిగాను. కాలేజీ చదువులు, స్నేహితులు, ఆటలు, పాటలు, భక్తిగా వుంటే వీటికి దూరంగా ఉండాలనుకొని బైబిలు పర్సులో, క్రమమైన ఉపవాసాలు, అయినా కథలు, మాస పత్రికలు, సినిమాలు ఇష్టంగా వుండేవి. చెడు సహవాసాలంటే చాల భయం. దానికి దూరంగానే ఉన్నాను.

రక్షణ స్థిరత్వం లేదు. భక్తిగల సంబంధాలు వస్తేకాదన్నాను. సినిమా షోకులకు దూరంగా వుండాలనే ఆశ. అపరిపక్వ ఆలోచనా సరళిలో ఉండేదాన్ని. మంచి క్రైస్తవ కుటుంబీకుడు, బాధ్యతగల, వ్యసనాలు లేని భర్త సుందర రావు గారికి భార్యనయ్యాను.

నిజ జీవితం అక్కడే ఆరంభమైంది. నవ్వుతూ తృళ్ళుతూ జీవించే పరుగు ఆగింది. బాధ్యతలు, ఉద్యోగం, వంట పనులు, బంధువుల రాకపోకలు ఇచ్చిపుచ్చుకోవడాలు యివన్నీ వింతగా అనిపించేది.

ముగ్గురు బిడ్డలూ సిజేరియన్ ఆపరేషన్ ద్వారా జన్మించారు. బాధలో ఒంటరితనం, ఉద్యోగ ఒత్తిడుల మధ్య నలిగిపోతూ దుఃఖిస్తున్న రోజుల్లో ప్రభువు నన్ను దర్శించారు.

నా తల్లిదండ్రులు ఉయ్యూరు, అవనిగడ్డ, సామర్లకోట సి.బి.ఎమ్. స్కూల్ కరెస్పాండెంటు మరియు హెచ్.ఎమ్.గా బాధ్యతాయుతమైన ఉద్యోగంలో వుంటూ ఆధ్యాత్మికంగా ప్రార్ధనాపరులతో సమావేశాలు ఏర్పాటులో మా అందరికీ గట్టి బండ పై పునాది యిచ్చారు. మేమంతా కలిస్తే ఎన్నో అనుభవాలు, కబుర్లు, మెళకువలు, జీవితాన్ని అక్కడే నేర్చుకున్నాను. అప్పటికే తమ్ముడు దేవానంద్ బాబు గొప్ప విశ్వాసి. చిన్నవాడు నాకు హెచ్చరికలు చెప్పాడు.

ఏకాంతంగా ఒంటరిగా ఉన్న సమయంలో హోమర్ డంకన్ గారి పుస్తకము ప్రార్ధన, విజ్ఞాపన చదువుతూ వుండగా ప్రభువు ఆత్మ నన్ను తాకింది. దర్శనం పొందాను. దూతల గానాలు నన్ను పలుకరించడం, మరుసటి రోజు మరోక గొప్ప దర్శనం. ఇట్లు రక్షణ నిచ్చి చెప్పసక్యంగాని ఆనందాన్నిచ్చి నన్ను 1973 సంవత్సరం జులై నెలలో దర్శించింది. నాకు అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రియమైన నేస్తం క్రీస్తే, అండకొండ క్రీస్తే.

కుటుంబ దీవెనగా క్రొత్త యింటిని దేవుడు మాకిచ్చారు. ఆర్థికంగా లోటులేదు. పెద్ద గృహం, ఉద్యోగం, బిడ్డలు, బలగం, నాలో ఒంటరితనం, దేవుని తోడుతో సాగుతున్న నాకు సరిగ్గా ఎదురింట్లో నా ప్రియమైన విద్యార్థిని స్కూలు ఎస్.పి.ఎల్. తరగతి ప్రధాన స్థానాన్ని అలంకరించే అమ్మాయి

పెండ్లయి నావలె ముగ్గురు పిల్లలతో కన్పించి ఆహ్వానించింది.

మా యిద్దరి కలయిక దేవుని సంకల్పంలో జగత్తుపునాది వేయ బడకముందే ఏర్పరచారు. వారి అమ్మ పెద్దమ్మలకు నేనొక Royal Guest "పంతులమ్మ గారొచ్చారు పాట పాడితే నాకిష్టం ప్రార్థన చేయండి మా యిద్దరి పిల్లలు విజయలక్ష్మి (బేబి) విజయ కుమారి బిడ్డలందరిపైన చేతులుంచి ఆ క్రీస్తుతో చెప్పండి" అంటూ విలువైన ప్రేమ అందించేవారు. పెద్దమ్మ వెంకట సుబ్బమ్మ విశ్వాసి ఆ బోసి నవ్వులో దూతలు కన్పించేవారు వారి ప్రేమ స్పర్శ నాకు నిత్యనూతనం.

విజయకుమారికి సమస్యలలో ప్రభువు దర్శినమిచ్చి సిలువ వద్దకు పరుగెత్తచేసి, పసిపాపలా ఉన్న క్రీస్తును దర్శించి, విశ్వాస జీవితంలో స్థిరపడి అక్కయ్య బేబి (మొదటి సాక్షి)ని స్థిరపరిచింది.

ఇక వారి ప్రేమబంధం నన్ను బలవంతం చేయగా వారికొరకై ఎన్నో జీవిత చరిత్రలు అందుబాటులోకి తెచ్చాను. వీటిలో అన్వేషి, నాకీ జీవితం చాలు, దాగెడు స్థలము (తెర చినిగింది (ముస్లిము సాక్షము), జోనీ ఎరిక్సన్, సాదు సుందర సింగ్ భక్త సింగ్ గారు పరమానంద భరితులు, డెమోస్ సకారియన్ జీవితం వీరిని చాలా ప్రభావితం చేసాయి. వ్యాపారాస్తుల సేవ అది.

సమయమనక అసమయనక ఎడతెగని ప్రార్థన ఎన్నో వివిధ ఫెలోషిప్ వారిని కనీసం విభిన్నంగా 20 పైగా విశ్వాసులతో పరిచయాన్ని కల్గించాను. ప్రభువుతో సంఘానుభవాన్ని బాప్తీస్మ అనుభవాన్ని యివ్వాలని నా కోరిక. ఎవరినీ నమ్మేవారు కాదు. పద్ధతులు, కట్టడలు ఆచారాలంటే ఖంగారుపడేవారు నేను మౌనంగా ప్రార్థించేదాన్ని. నేడు అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ (AIG Church) సహవాసంలో స్థిరపడ్డారు.

మూడవ సాక్షి విజయలక్ష్మి తోటికోడలు అమాయకురాలు, మూఢ భక్తిగలది, ఆప్యాయత గలది. యిద్దరూ అక్కా చెల్లి నన్ను ప్రాణంగా ప్రేమిస్తూంటే తను కూడా కలిసిపోయి మాట్లాడేదంతే.

రమా విశ్వాసి కాదు. నాకొక రాత్రి కలలో నాయింటి తోటలో మంచి మట్టిలో పసుపు గులాబీ అందంగా నాటాను. దానిని చూచి చాలా సంతోషిస్తూ పరవశిస్తూన్నట్లు వెలుగులో అందమైన కలగా అందరితో చెప్పి రమా కావచ్చు కొత్త పువ్వు అన్నాను.

ఒక వ్యక్తి బైబీలును పరిశీలిస్తే అతనిని వందమంది పరిశీలిస్తారు.

రమా కూడా ఆశ్చరంగా ఆవారంలో క్రీస్తును అంగీకరించింది. అందరిని వేయి కళ్ళు పరీక్షగా చూస్తూ విమర్శిస్తూ ఉండేవి.

రహస్యంగా ప్రార్థన, చేస్తూ భర్తగాని హిందూ ఆచారాల్లో ఉన్న స్వకీయులు బంధువులు చూస్తారని బెదిరిపోయేవారం భయం కల్గియుండుగాని పిరికిగా మారకు, ధైర్యము కల్గి ఉండుగాని బండరాయిగా మారకు. ఈ మాటతో ఆదరించబడ్డాము.

సైతాను వేరుపరుస్తాడు, దేవుడు జత పరుస్తాడు. ప్రేమ బంధం జయిస్తుంది. కెరటాలు నీటిపై ఉంటాయి నీటి లోపల మౌనమే. మంచివారి హృదయాలు అంతే. ఎవడైనను సిలువను మోసిన యెడల సిలువ వానిని మోస్తుంది. ప్రార్ధన ఊపిరి వంటిది లేకపోతే ఆత్మీయంగా చేస్తారు. పాపం నీకిచ్చే సంతోషం అల్పకాలమైనది. పాపం ద్వారా వచ్చే ఫలితాలు నిత్యమైనవి. కాలేజీ చదువులో పరిచయంగా ఉండే గ్లోరీ చెల్లి ఉద్యోగంలో నన్ను ప్రేమించిన అక్క, క్షేమాబాయి అక్క, సిస్టరు బ్రజిడ్, సిస్టరు మేరీ కుమారి గార్లు అమెరికాకు ఉత్తరాలు వ్రాసి ఆదరిస్తారు.

ముఖ్య ఆత్మీయ సత్యాలు వివరిస్తూ బైబులులో అనుభవాన్ని కథలు, పాటల రూపంగా అందిస్తూ నా తోబుట్టువుల కంటే సన్నిహితంగా వీరందరి సహవాసంతో ఇరవై యైదు సంవత్సరాలు పైగా సత్సంబంధాలు కల్గి ఉన్నామని చెప్పుకోవడానికి ప్రభువులో ఎంతో ఆనందం, అతిశయం. ఇంతలో బేబీ (విజయలక్ష్మి) మొదటి సాక్షి ఇంటి ప్రక్క భారతి కొద్ది రోజులలోనే గొప్ప విశ్వాసిగా మారిపోయింది.

రమా మూడవ సాక్షి అమ్మాయి విజయలక్ష్మి, ఎమ్.ఎ., తల్లి కన్నీటి

ప్రార్ధన (నాల్గవ సాక్షి) ఆధ్యాత్మిక శక్తికి ప్రభావితమై ప్రభువు మాట మేరకు నాల్గవ సాక్షమైంది.  లోయలో పద్మము.

ఆ రోజుల్లో నేను ప్రభువులో మండుచున్న అగ్ని కణికలాగా సాక్షిగా మారాను.  స్కూలులో పరిచర్య భారం నన్ను ప్రేరేపించగా మా అధికారిలో సహోద్యోగులతో ఆత్మీయంగా పుస్తకాలు పంచుకోవడం దేవునికి ప్రతి గదిలో స్కూలు అయిపోయిన తర్వాత ప్రార్ధించడం, సలోమి అనే చిన్న విధ్యార్ధిని ప్రభువు ఆత్మలో అభిషేకించబడి గొప్ప ప్రార్ధనాత్మ ప్రవచనాత్మతో మాలో సభ్యురాలిగా చేరింది.  ఇప్పటికీ ప్రసాదమ్మ టీచరుగారు, సలోమి నాకు సన్నిహింతంగా ఉంటారు.  ఒకరినొకరము ప్రార్ధనలో ప్రోత్సహించుకొనే వారము.  ఒక రోజు, నాకు తెలిసిన  సావిత్రమ్మ గారు ఏకాంత ప్రార్ధనలో వుంటారని.  విజ్ఞాపన వరముందని తెలిసి “మీ కోసం, మీ బిడ్డల కోసం ప్రార్ధించండి.  రేయి మొదటి ఝామున మీ పసి పిల్లల ప్రాణం కోసం కన్నీరు కార్చి మొర పెట్టండి” అనే వాక్యాన్ని స్వతంత్రించుకొని ప్రార్ధనలో ఉన్న సమయంలో అందంగా గుండ్రని ముఖంలో గుండ్రని కుంకుమ బొట్టులో పెద్ద పట్టు చీరతో ఉష మొదటి పరిచయం.  మా సహోద్యాయులందిరికీ ఉషను పరిచయం చేసాను.

ఉష (5వ సాక్షి).  ఆమె సాక్షము వివరాలున్నాయి.  ప్రభువు ఏర్పరచుకొన్న గొప్ప పాత్ర.  ఉష రామకృష్ణ గారు మావారికి విద్యార్ధినులు. ఎ.సి. వ్యాపారం.  మాకు ఎ.సి. ఏర్పరచింది వారే.  ఉషతో ఆప్యాయత పెంచుకొని విజయ కుమారి, విజయ లక్ష్మి, రమను పరిచయించేసాను. అంతా కలిసి భారతితో రమా అమ్మాయితో ఏడుమంది కలసి బాగా ప్రార్ధించుకొనేవారం.  అప్పుడే ప్రభువు కృపానిధి సంఘం ఏర్పడింది. అపోస్తులు 6:3 ఏడుగురు ఏర్పరుచుకోండి.  గ్రేస్ టీచరు గారు మీకు కంచెగా వుంటారు.  ఆమెకు మీ పట్ల ఆత్మల భారమిస్తాను అని మాట్లాడారు.

అందరికీ విలువైన అనుభవాలు సాక్షాలు ప్రభువిచ్చారు.

అపొ 2:42 – వీరు అపొస్తలుల బోధ యందు, సహవాస మందు, రొట్టె విరుచుట యందు, ప్రార్ధించుటయందు ఎడ తెగక వుండిరి.

అందరము కలసి ఉన్నాము. విజయ లక్ష్మికి ఆత్మల భారం ఎక్కువగా వుండేది. మొదటిగా భక్తిగల మరొక సహవాసంలో బాప్తిస్మం తీసుకొన్నారు. ఆమె స్నేహితురాలి చెల్లి అంబికేశ్వరి కోసం తరుచుగా వెళ్ళి ఆమె సాక్షం చెపేవారు మేము ప్రార్ధన చేసేవారం. అంబికేశ్వరి మరణించక ముందు ప్రభువుతో ముఖాముఖిగా మాట్లాడింది. అట్లే ఎందరి కోసమో ప్రార్ధిస్తే కొన్ని సార్లు స్వస్తత కొన్ని సార్లు రక్షణ పొందుకునేవారు. విలువైన సందేశాలనిచ్చే పాస్టరు జాకబ్ జాను గారు, వారి సతీమణి, వీరి ఆత్మల భారాన్ని పూర్తిగా భరించి ఎంతో గణనీయమైన సేవలు చేస్తూ ప్రభువు ప్రశంసలందుకుంటున్నారు.

ఏడుగురితో ఆరంభించి, చిట్టి బాబు అనే విజయ బేబీ సన్నిహిత బంధువు 17 రోజులలో రక్షణ బాప్తీస్మములో గొప్ప విశ్వాసిగా నిలిచి సాక్షిగా వుంటున్నారు. భారతి ఆదరించిన జయలక్ష్మి చేరింది. మరొక గొప్ప కుటుంబము వ్యాపారం చేస్తున్న రంగా రావు గారు, వారి మొత్తము కుటుంబాలన్నీ రక్షింపబడి ఆత్మీయంగా ఎదుగుచున్నారు. వారి సాక్షం చాలా విలువైనది. రంగారావు గారి అబ్బాయి డా॥ గిరి, ఎమ్.బి.బి.యస్., చదువు నిమిత్తము ఇండియాలో వుండగా జొయల్ అనే విద్యార్ధి ద్వారా రక్షింపబడి, తనతో చదువుకుంటున్న మరొక హిందూ వనితను ప్రభువులోకి మార్చి వివాహ జీవితంలో లండన్‌లో సాక్షులుగా వుంటూ, వారి తల్లిదండ్రులు తోబుట్టువులను ప్రోత్సహించి ఎన్నో సుదీర్ఘ సంవత్సరాల తదనంతరము అందరూ రక్షింపబడిన అనుభవంలో డా॥ గిరి ఎంతో ఆనందిస్తున్నారు. అమెరికాలో జోయల్ గారి భార్య లీలా నాకు సుపరిచితురాలు. ఇ-మెయిల్ స్నేహితులమంతా ఆత్మీయ అనుభవాలు పంచుకుంటాము. ఇలా క్రీస్తు రక్తంతో కడుగబడిన పెద్ద కుటుంబంలో చిన్న సాక్షులము. గిరి తోబుట్టువులు కృపానిధి సంఘం సభ్యులు.

నేను 35 సం॥ల ఉద్యోగ జీవితంలో పాత విద్యార్థినులు కలుస్తూ ఉంటారు. మస్తాన్‌బీ అనే అమ్మాయి 1992 సం॥లో మాతో కలసింది 13 సంవత్సరాలుగా అనుభవం. ఎందుకంటే ఆమె క్రీస్తును అంగీకరించిన విశ్వాసి. నా బంధువేకదా. విశ్వాస యాత్రలో తోటి సహోదరి ప్రియమైన

కుమార్తె మస్తాన్‌బీ (ఎవంజిలిన్‌గా పేరు బాప్తీస్మము తర్వాత మారింది). క్రీస్తు ప్రేమలో ఎంతో మంది కోసం ప్రార్థించే ఒక కన్నీటి పాత్ర. ఎన్నో కష్టాల్లో, నిందల్లో, లేమిలో బాధలో క్రీస్తు కొరకు నడుముకట్టి ఇంటింటికి చేరి సువార్తనందించే ఒక పత్రిక. ఈ విశ్వాసము బట్టి భర్త దూరమయ్యాడు. ఒంటరిగా దేవునితో నడిచింది.

మా స్కూలులో విద్యార్థులతో, ఉపాధ్యాయులలో వాక్యపరిచర్య, జైళ్ళలో సువార్త, స్థానిక బాప్టిస్టు సంఘంలో ఘనమైన సేవలందిస్తుంది. బిడ్డలను రక్షణానుభవంలోనికి మార్చింది. నాకొక మంచి తోడు, నేను వెళ్ళు ప్రాంతాలన్నిటికి ఆమెను తీసుకొనివెళ్తు సాక్షాన్ని వినిపింపజేస్తూ నామకార్థ క్రైస్తవులలో ఉజ్జీనము కోసం పాటుపడేవారం. చాలా సార్లు కృపానిధి సంఘం ఏర్పరచక ముందు ఆ సభ్యులను ఆత్మ నడిపించుతూ ప్రార్థనా పద్ధతుల ద్వారా పరిశుద్ధ సహవాసం, క్రీస్తు ప్రేమను పంచుకొనుచు బలపర్చడానికి ఆమె సహకరించింది.

నా క్రైస్తవ సాక్షి జీవితం ఎంతో ఆనందంగా సాగిపోతున్న సమయంలో నా బిడ్డలు ముగ్గురు అమెరికాలో ఉద్యోగాల్లో స్థిరపడ్డారు.

అమ్మాయి బిడ్డల పెంపకానికై 2000 సం॥లో వెళ్ళిన నేను, 4 సంవత్సరాలుగా అప్పుడప్పుడు ఇండియా వస్తూ పోతూ స్థిరంగా బిడ్డల పెంపకానికి పరిమితమయ్యాను. ఒంటరితనం, సాక్షము లేదు. సహవాసం లేదు. ఇ.మెయిల్ నేర్చుకున్న తర్వాత కొన్ని అనుభవాలు, స్నేహితులకు, బంధువులను పంపుట, అందుకొనుట యిదంతా ప్రభువు ప్రేమ. నా హృదయవాంఛను గ్రహించి ప్రభువే నన్ను మా సుధన్నయ్య ప్రోత్సాహంలో పరిచయంలో గైడ్ పోస్టు వాలంటీర్‌గా నమోదు చేయబడి సమయమున్నపుడు ఇ.మెయిల్‌లో పేరు విజ్ఞాపనచూచి మౌనంగా ప్రార్థించే పాత్ర తీసుకొని సాగిపోయే కృపనిచ్చారు. పాపం చీకటితెస్తుంది. పశ్చాత్తాపం వెలుగు తెస్తుంది. నా ఆత్మీయ లోటువల్ల చిరాకులలో నగిలిపోయి పశ్చాత్తాపంతో మరలా వెలుగులో నడిచేదాన్ని ఆత్మీయ ఎదుగుదల శూన్యం. దిగులు, విచారం, చింత ఆవరించేయి. చెడు తలంపులు ఓ క్రొత్త వ్యక్తివలె నీ గుమ్మములో ప్రవేశించి అతిథిగా నీ ఇంట కూర్చుండి చివరకు యాజమానిగా

నిన్ను ఏలును.

నిజంగానే నన్ను లోక తాపత్రయాలన్నీ యజమానిగా ఏలే సమయంలో నేను అనారోగ్యానికి గురి కావలసి వచ్చింది. ఒంటరి తనంలో గతంలో ప్రభువు ఇచ్చిన ఆత్మీయ అనుభవాలన్నీ ఇప్పుడేమయ్యాయి? నీ కొరకు నేనెన్నో గొప్పకార్యాలు చేసి నీ బిడ్డలను స్థిరపరిచి నీకు, నీ భర్తను సజీవంగా వుంచి, ఆనందానిచ్చి మంచి స్నేహితులనిచ్చాను. ఇదేనా నీ సేవ? అని ప్రభువు నన్ను వాక్యం ద్వారా హెచ్చరించారు.

"నన్ను సజీవంగా వుంచు ప్రభూ. లేదా నన్ను క్షమించి నీ రాజ్యానికి తీసుకో. బ్రతికితే నేను బలమైన సాక్షిగా వుంటాను" అని ప్రమాణం చేసాను.

ప్రభువు కృప వల్ల ఈ సాక్షాలు సేకరణలో దేవుని హస్తాన్ని స్పష్టంగా చూచాను. ఇ-మెయిల్ ద్వారా రాధిక, హరిత, రాశి, శివరామ్ కుటుంబం మాకు గతంలో పరిచయాలున్నాయి. వారి సాక్షాలు పొందుపరిచాను.

ఫిలడెల్ఫియా బేతనీ సంఘం వారు, బ్రదర్ అనిల్‌పాల్ గారు, డాక్టరు మధు గారు, డాక్టరు సూర్య గారు, పిట్స్‌బర్గ్ సంఘ పాస్టరు గారు, సభ్యులు, ఇండియాలో కృపానిధి సంఘ పాస్టరు గారు, సభ్యులు, బంధువులు స్నేహితులు అంతా బాగా కన్నీటి ప్రార్ధలనతో నన్ను నిలబెట్టారు.

అమెరికాలో నాలుగు సంవత్సరాలుగా మా అమ్మ బంధువులు ఆత్మీయులు డా॥ డేవిడ్ చిగురిపాటి అన్నయ్య, డా॥ సుశీలక్క, చెల్లి కుమారి, డా॥ భాస్కర్ అన్నయ్య, వదిన గారు లలిత, శ్రీ జగదీష్ రత్న గారు, దేవీ అంటీ కుటింబీకులు ఫ్రాన్సీ, భాస్కర అన్న పాప జ్యూతి, నిడదవోలు విజయలక్ష్మి అక్కయ్య బాబు ఆనంద్, మా అల్లుడి గారి అన్నయ్య బెనర్జీ గారి కుటుంబము, ఫోను ద్వారా సిస్టరు లలిత, కాంత, ప్రసాద్ గారు పలుకరించే వారు. మా ఇద్దరి తమ్ముళ్ళు దేవానంద్ అండమాన్ ఫ్రాన్సీ బాబు, ఆస్ట్రేలియా వాణి, అక్క కొడుకు జానీ క్రమమైన ఇ-మెయిల్స్ ద్వారా వీరంతా నా బాధలో ఆదరించి ఎంతో ధైర్యం చెప్పి ఆత్మీయంగా నిలబెట్టారు. నా బిడ్డలు రోజా ధైర్యం చెప్పారు.

రాధిక చెప్పిన మాట "ఆంటీ" పెద్ద తుఫాను, నాకు గొప్ప దేవుడున్నాడు అనాలంటీ.

"గొప్ప దేవా, నాకీ పెద్ద తుఫాను భయన్ని కల్గిస్తుంది" అని పిరికి తనం వద్దు. హరితా రెడ్డి "ధైర్యంగా మోషె మహిమ చూచినట్లు నీవు క్రొత్త అనుభవాలలో భయపడక ప్రభువు చిత్తానికి కనిపెట్టు ఆంటీ. మంచి దర్శనాలు మాతో పంచుకో అవసరమైతే ప్రభువుని చేరుకో, మనకు గొప్ప క్రీస్తు మన హీరో, బ్రతికితే సాక్షిగా వుండు". ఆమెకు పరిచయం చేసిన సునీతతో, మరికొందరి విశ్వాసులతో హరిత, ప్రతి రాత్రి ఫోను సహవాస ప్రార్ధనలు ఆదర్శం.

నా పెరోటిడ్ గ్రంధుల కేన్సరుగా అనుమానంతో వైద్యం కోసం సంప్రదించే రోజులో శివరామ్ భార్య నాలా, మాపాప బ్యూలా స్నేహితురాలు. శ్రీలంక నివాసి, అమెరికాలో వుంటున్నారు.

"ఆంటీ రెండవ పాప గర్భంలో వున్నప్పుడు 3వ నెలలో స్కేనింగు తీయగా గుండెలో దోషముంది అని డాక్టరు గారు చెప్పారు. సరియైన ఆరోగ్యవంతమైన బిడ్డ కాదు అని నిర్ణయించారు. నా ప్రభువు పరమ వైద్యుడు. పవర్ ఆఫ్ పాసిటివ్ తింకింగ్ (ఆశావాదంగా జీవించే మాస పత్రిక)లోని భావాలు స్వతంత్రించుకొని దేవుని వాగ్దానాలపై ఆనుకున్నాను. నాకు మంచి పాపను, ఆరోగ్యంగా వుండే పాపను దేవుడిస్తారు. అదే మాట పదే పదే తలస్తూ ప్రార్ధిస్తున్నాను. అక్టోబరు 2004లో ఆరోగ్యవంతమైన పాపను దేవుడిచ్చారు. అనుమానపడవద్దు అని నన్ను చాలా ఆప్యాయంగా ధైర్యపర్చేది. వీరందరి విశ్వాసం నాలో విశ్వాసాన్ని పెంచింది. నేడు నేను బాధలేని స్థితిలో నిబ్బరంగా ఉన్నాను.

వీరందరూ ఈనాటి సాక్షి సమూహం మన మధ్య వుంటే నిరుత్సాహపడే క్రైస్తవుడా లేచిరమ్మ తేజరిల్లుము హల్లెలూయా...ఆమెన్..

# కృపానిధి సంఘములో సాక్షుల పరిచయం

ఏడుగురు మనుష్యులను మీలో ఏర్పరచుకొనుడి. వారిని ఈ పనికి నియమింతుము.

అపోస్త 6:3 – విజయలక్ష్మి, విజయ కుమారి, రమా, ఉష, రమ కుమార్తె విజయ లక్ష్మి, విజయలక్ష్మి యింటి ప్రక్కన అమ్మాయి భారతి, చివరగా నేను.

కొన్ని సంవత్సరాలుగా ఈ సభ్యుల సాక్షాలు, ప్రార్థన, ఉపవాస ప్రార్థనల ఫలితంగా నేడు ఫలభరితమైన ఆత్మీయ ఫలాల పంట. వీరంతా పాస్టరు గారి ఆధ్వర్యాన సాగిపోతున్నారు.

అపో 2:42 – అపోస్తలుల బోధయందు సహవాస మందును రొట్టి విరుచుటయందును ప్రార్థన చేయుట యందు ఎడతెగక ఉండిరి.

ఉష, వేర్వేరు ప్రాంతాలలో యిచ్చిన సాక్షానికి జవాబు జలజ, శ్రీదేవి, దేవుని కృపలో నమ్మకమైన సాక్షులుగా నిజ విశ్వాసముతో నిలిచారు. వారి సాక్షాలు క్లుప్తంగా ప్రచురించాము. మరొక విశ్వాసి దుర్గ సాక్షం, కృపానిధి సంఘ విజ్ఞాపనా ఫలితమే.

అట్లే పార్వతీ రమణ గారు శ్రీ పంచశీలా బంగారు ఆభరణాల వ్యాపారము ఎన్నో వందల మంది పేరు గాంచిన బలగంవారిది.. హిందూ ఆచారాలకు దూరమై కృపానిధి సంఘంలో బాప్తిస్మ అనుభవాన్ని పొందారు. ఆ సాక్షం అనేకులకు మేలుకొలుపుగా ఉండి దేవుని మహిమ పర్చాలని నా ప్రార్థన.

స్వాతి రంగారావు గారి కోడలు, శాంతి రంగాగారు గారి కుమార్తె, శాంతి వారి అన్నయ్య డాక్టరు, విజయవాడ కుటుంబీకుల సాక్షము వారి నమ్మకమైన ప్రేమ ఆశ్చర్య చకితుల్ని చేస్తుంది. వస్త్రలతలో 14వ నెంబరు షాపులో దేవుని వాక్యాలు, దేవుని పది ఆజ్ఞలు ప్రతి క్రైస్తవునికి సవాలు జోయల్ డాక్టరు గారిలా తోటి స్నేహితునికి సాక్షమిస్తే పరలోకం నిండి పోతుంది. ఒక్క గిరి గారి ద్వారా యిరవై యిద్దరు సభ్యులు క్రీస్తును వెంబడించడానికి నిలిచారు. దేవునికి నిండు కృతజ్ఞత.

# ఈ తరం సాక్షి సమూహం కృపానిధి సంఘంలో మొదటి సాక్షి శ్రీమతి విజయలక్ష్మి



I was born in a well to do Hindu family. I am married to a loving and affectionate husband and had three sons. I used to be very happy enjoying my life as I had every thing that I asked for in this world. I used to worship to Hindu gods but my mothers' side of the family believed in Jesus also. I am very fortunate to have a sister who accepted Jesus as God. She used to tell me that I was very fortunate to have all the things I had and that I needed to thank God and think about eternal life. But I did not take it seriously. I was always interested in Jesus and used to pray whenever I had a difficulty. My sister's teacher who is her neighbor, Mrs. Grace Vijaya encouraged both of us and few other Hindu believers to know Jesus more and more since 25 years.

After sometime I started hearing some words that would happen in the near future. I did not understand why I was experiencing this feeling and kept wondering why this has happened to me. After some time one day I heard some one say "Ramah, Lamentation and bitter weeping. Rachel is weeping for her children". At that time my second son was 24 years old healthy and handsome guy, attending engineering college.

Again in December 1989 I dreamt that I lost my second son. And in January 1990 my second son started getting ulcers in the rear part of the tongue. Doctors could not make a proper diagnosis. Later in March of 1990 they found out that he had a cancerous tumor. As we could afford it, we decided to get the best treatment possible. We had family friends who worked as a cancer specialist at the Christie Hospital in Manchester, England. So we went to Manchester

for treatment. By God's grace he received the best treatment possible and we had a very comfortable stay at Manchester.

We returned to India after completing the treatment. After two months he started having recurrence of cancerous tumors. When I was praying I heard God say to me "If you have faith in me, death will not enter your home". I heard the voice from God as "No body can close the door that I opened". "I am he the founder of peace to many people" In November 1990 my son had severe bleeding from the tumor and he started vomiting blood. He lost most of the blood and doctors gave up hope. Suddenly the bleeding stopped and the doctors were puzzled how the bleeding stopped. They said it was a miracle that the bleeding stopped and if it happened again, we cannot stop it. The same night I heard God say "say thanks to me and you will see a miracle on December 25".

Due to the severity of the ulcers he was not able to eat any solid food since the bleeding and he could not even talk properly. On December 25th he joined us for dinner after 40 days and started eating solid food and talking to us. This was a miracle to us. He continued to eat solid foods for 10 days. In January, 1991 my aspiration to save my son made me listen to my relatives and I sent my son to a swami (monk) hoping he could heal my son. The next day God told me "You are not pious enough". I prayed and randomly opened the Bible and I got Jeremiah 2:13 – "For my people have committed two evils:

> They have forsaken Me,
> The fountain of living waters,
> To hew for themselves cisterns,
> Broken cisterns
> That can hold no water".

Then I heard God say "your own actions are hindering your aspirations, he has no name in this world". God showed me a way by asking me to be faithful. He showed his glory

through his miracles. But my ambition to save my son pulled me away from God. I felt very sorry for my actions. After 10 days of fasting prayer, I heard God say, “He will be saved in the name of Jehovah”.

In my prayers I asked God, all the people in the world who pray to other gods and idols are able to glorify their gods, but why do I have to be quiet while I pray to you the only living god. Then he said “I will strengthen you in your faith”. One day I had a dream, in that dream I saw God with bright light came and gave me a bowl of food and asked me to give it to seven members. I asked him you are giving food to all the creatures in the world, won’t you give any for my son, but he vanished.

By then my son’s condition deteriorated and he was hospitalized. He never openly expressed his faith in Jesus. I was reading The Bible in the room. He then called me and asked me to read it aloud for him. I read the Bible for him and I heard Lord say “congratulations” soon after that. I read the Bible to him for some time in the following three days and after that he went in to coma. Then God showed me a chariot and bright light and said, “This is the heaven”.

All along I was always worried about his diet in this world but could not realize that God gave him heavenly food by hearing to Gods good news from Bible.

He passed away shortly. I felt very said and after many days of grief, one question started to bother me. I was not able to stay in my faith firmly, my son never openly invited Lord in his life, and so I started to worry if the Lord saved my son. So I asked God to show me where my boy was and He Showed me Matthew 20:1-16. I was still praying for confirmation. One morning, while I was wide-awake, I heard my son’s voice saying “I am happy at my Fathers home”. These words changed my life.

I then realized that every one who lived in this world should reach God finally. But eternity will come only in the name of Jesus and told by the God. From then I shared my experience with many people as God had directed me. God has accomplished his work through me by making a lot of people come into His faith. God told me to read the Holy Bible for seven times. He also told me that ”Holy Bible will relieve you of your sins and it is like your eldest son’s birth”. By God’s grace, after reading the Bible seven times in nine months, I got baptized after getting the assurance of salvation by immersion.

One day God told me to read Acts 6-3 “Therefore, brethren, select from among you seven men of good reputation, full of the Spirit and of wisdom, whom we may put in charge of this task”. So we formed a group of seven members, and due to God's grace we were able to build a church. And God asked me to name it Krupanidhi Sangham (Church of Gods Grace). It belongs to assemblies of God from where I am getting knowledge of God and his word.

By God's grace, many people from Hindu families are joining us to worship Jesus. Thank you for giving me the opportunity to share my experience with you. Jermal 29:11

**PRAISE THE LORD**

# ఈ తరం సాక్షి సమూహం కృపానిధి సంఘంలో రెండవ సాక్షి శ్రీమతి విజయకుమారి తాతినేని



నా బాల్యం పూజలు చేసే హిందూ విగ్రహాలుగల కుటుంబ అనుభవం. క్రైస్తవ సంస్థలో విద్యాభ్యాసం. అమ్మనాన్నలకు అక్కా, నేను యిద్దరమే సంతానం. వారి రెండు కళ్ళూ మేమే అన్నట్టు అపురూపమైన ప్రేమానురాగాలలో పెంపకం. ప్రముఖులు విలువైన వ్యక్తుల బంధు బలగము మా తల్లిదండ్రులకు యిద్దరి అల్లుళ్ళు అన్నాదమ్ముల బంధుత్వం అవడంతో ప్రతి కుటుంబ వేడుకలలో అనేక మంది బంధువుల కలయికలో సంబరంగా, గొప్పతనంతో ఆనందంగా గడిపిన వివాహవ్యవస్థలో సాగిపోయాము. ఎందుకో బాల్యం నుండి నాకు సత్యాన్వేషణ, నిజదేవుని తెలిసుకోవాలనే నిరీక్షణ ఉండేది. మా పెద్దమ్మగారు విశ్వాసి. వెంకట సుబ్బమ్మగారు మద్రాసులో ఉండే రోజుల్లో ఆమె బాల్యంలో గురువమ్మ గారనే పంతులమ్మగారు దేవుని గూర్చి, క్రీస్తురక్షణ సిలువు మరణం, ప్రనరుద్దానము గూర్చి పసిహృదమాల్లో బీజాలు వేసారు. గురువమ్మ గారు మా పెద్దమ్మకు విలువైన క్రైస్తవ పునాది నిచ్చారు. ఆమె ప్రభావంలో మా పెద్దమ్మ మెదటిగా క్రైస్తవ పద్దతిలో సమాధి చేయబడింది.

మా నిరీక్షణలోశక్తి, బందువుల దూషణ, నిందయిరుకులతో మమ్ములను సుగంధముగా మార్చాయి. మాకు క్రైస్తవ పద్దతులు, ఆచరాలేమి తెలియదు. నాకు 9, 10 తరగతులలో లెక్కల టీచరుగా పరిచయము 30 సం॥ క్రితము యిల్లు కొనుక్కొని నా యింటి ముందు నివాసం ఉండడము, మాపట్ల దేవుని ప్రత్యేక సంకల్పము గ్రేస్ విజయ టీచరు గారు సహాయపడ్డారు. అనేక భక్తుల జీవిత చరిత్రలు, విశ్వాసుల సాక్షాలు, విశ్వాసము నడకలో మెళుకువలు, వ్యక్తిగతంగా వాక్యానుసారంగా గృహకూడికలలో వాక్య పరిచర్య వీటి ద్వారా ప్రార్ధన చేసే విధానాన్ని ఆత్మీయాభివృద్ధి ఎలా కాగలమో, క్రీస్తు సన్నిది, ప్రసన్నత స్వయానుభవాన్ని స్పష్టమైన రీతిన దైవ చిత్తాన్వేషణ పరిశుద్దాత్మ నడిపింపులో నేర్చుకోగల్గాము. ఏ విధంగా దేవుని గూర్చిన

జ్ఞానము, ఎంతోమంది సాక్షి సమూహము, వారి అనుభవాలు యుద్ధాలలో జయము, పోరాటాలు, దేవునినడిపించి దేవుని చిత్తము అన్నీ అర్థమయ్యేవి.

పెండ్లయిన తర్వాత కొన్ని సమస్యల వలన నిజమైన దేవుని వెతికాను. నా మనస్సులో తలంచాను ఒక్క వారం గడువులో నిజదేవుని కనుక్కోగల్గితే నా జీవితమంతా ఆ దేవుని వెంబడించాలని లేదా నాస్తికురాల్నిగా మిగలాలని నా నిర్ణయము. ఆ రాత్రి కలవచ్చింది. ఐదు రోజులు భారంగా గడిచాయి. ఒక సింహం నన్ను తరుముతుంది. తప్పించుకోవాలని పరుగెడుతూ ఒక చర్చి ఆవరణలో ప్రవేశించాను. అక్కడ పెద్ద సిలువ ఉంది. ఆ సిలువ ఎదుట ఎటూదారిలేని స్థితిలో మోకాళ్ళపై పడిపోయి నిస్సహాయురాల్నిగా భయంతో నిలిచాను.

ఇక ఆ సింహం చర్చి గుమ్మము దాకావచ్చి తొంగి చూచి సిలువ ఎదుట మోకరించిన నన్ను చూచి మెల్లగా జారుకుంది. పలువిధ పథములరసి ఫలితమేమీ కానలేక సిలువ యెదుట నిలిచాను. అన్నట్లు నాకు సిలువ రక్షణ నిచ్చింది. సైతాను అనే సింహపు బారి నుండి, పాపమనే సింహం నుండి రక్షణ నిచ్చింది. ఈ క్రీస్తు నిజరక్షకుడని ఆ క్షణంలో దృఢ విశ్వాసం కల్గింది. ఎన్నటికెన్నటికి క్రీస్తు నిజదేవుడనే భావన నన్ను పరమానందభరితురాల్ని చేసింది. పాట గుర్తుకువచ్చింది. "చూడుము ఈ క్షణమె కల్వరిని గొప్ప రక్షణ నివ్వ శ్రీయేసు, సిలువలో వ్రేలాడు చున్నాడుగా" సిలువలో వ్రేలాడింది నా కోసమే ప్రభువా అని కృతజ్ఞత తెల్పాను.

అప్పటి నుండి యిప్పటి వరకు కలలు, దర్శనాలు, మెల్లని తియ్యని స్వరంలో క్రీస్తు నన్ను సంధిస్తున్నారు. కలలో ఒక రోజు ఒక కొండ కన్పించింది. ఆ కొండ చేరాలంటే నేను తెగ ప్రయాస పడవలసి వచ్చింది. సరియైన రోడ్డు లేని చోట కొండమీద దేకుతూ, ప్రాకుతూ, కొండ శిఖరాన్ని చేరుకున్నాను. అనేకులతో కలసి నేను కూడా ప్రయాణిస్తూ ఆ కొండ చేరగానే శిలువలో వ్రేలాడు ప్రభు క్రీస్తును దర్శించాను. క్రీస్తు ఎన్నిహింసలు అనుభవించారు నా రక్షణ కొరకై మరణించారు అని ఆలోచిస్తూ చేతులు జోడించి ఉన్నాను. సిలువలో క్రీస్తును చూస్తూనే ఉన్నాను. ఆదే ప్రభువు

పసి బిడ్డగా నా కళ్ళ ముందే మారిపోయి సజీవంగా నా చేతిలో ఉన్నట్లు చూచుకున్నాను. ఆ చంటి బిడ్డ స్పర్శ ఎంత మృదువుగా కదిలింది. ఆ క్షణము దేహం పులకరించింది. సన్నటి వణుకు పుట్టింది. ఆ చిన్నారి బోసినవ్వుల పసి బాబు నీలిరంగు కళ్ళలో నావైపు కళ్లు తెరచిచూస్తున్నట్లు స్పష్టంగా చూచాను. ఆచూపు, ఆస్పర్శ నన్ను గతంలో పులకరింపుతో మైమరపించింది. యిప్పటికి ఆ అనుభూతి నిత్య నూతనంగా ఉంటుంది.

ఆ చంటి బిడ్డ మలవిసర్జనము చేసినట్లుగా చూచాను. నాలో మకిలి పోయినట్లు నా పాపాన్ని తొలగించారని నాకు నూతన జన్మ అనుభవం కల్గించింది. ఆయన పునరుద్ధారణ శక్తి అని, ఆత్మీయ నేత్రాలు తెరచారని పూర్తిగా నమ్మాను.

ఫిలిప్పీ 1:21

నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తే చావైతే లాభము. ఇక నేను కాదు క్రీస్తు జీవిస్తున్నారని క్రీస్తుకు సాక్షిగా ఉండాలని దృడంగా నమ్మాను. వ్యాపారపరంగా ఆర్థిక యిబ్బందులు కల్గినపుడు “అనుకున్నవన్నీ అనుకున్నట్లే జరిగితే.........” అనే స్వరం ప్రధమంగా నా చెవిలో పలికి నట్లుగా విన్నాను. ఈ శ్రమలో దేవుని ప్రణాళిక తప్పక ఉంటుదని నమ్మాను. నీవు వెళ్ళే పనిలో 60% జయము కల్గుతుందని చెప్పిన మాట నేను మా వారికి కలలో కన్పించి చెప్పినట్లు మావారు చూచారు, అట్లే జరిగింది. ఈ నెరవేర్పును బట్టి క్రీస్తును ఈ శ్రమలలోనే నా భర్తను కూడా దర్శించి విశ్వాస మార్గంలో నడిపించారు. నాతో సంపూర్ణంగా ఏకీభవించారు. కుటుంబము మొత్తం క్రీస్తును పూర్తిగా విగ్రహాలకు దూరంగా ఆరంభించుట ఆరంభమైంది. నా భర్త నాకు మంచి స్నేహితునిగా, వారి సహకారంలో విశ్వాస మార్గంలో ఎన్నొ గొప్ప కార్యాలు తలపెట్టి కొనసాగిస్తున్నాము.

ఎప్పటికప్పుడు విగ్రహారాధన సంబంధమైన పాపాన్ని గూర్చి హెచ్చరిస్తూ దాని నుండి ప్రత్యేకించి నడిపించారు.

మా ముగ్గురి బిడ్డలు వివాహాలు విగ్రహారాధన లేకుండా బంధువుల విమర్శలకు, నోటి మాట బాధ తగలని రీతిగా జయకరంగా నిర్వహించే

కృపనిచ్చారు.

ఏ సంఘానికి కట్టు బడివుండలేని నన్ను దర్శనము ద్వారా బాప్తీస్మ అనుభవముకు నడిపించారు. శ్రీమతి గ్రేస్ విజయ టీచరుగారి స్నేహితురాలు మరొక టీచరు శ్రీమతి కృపావరమ్మ గారు ఫిలడల్ఫియా సంఘ సభ్యురాలు ఆమె పాస్టరు జేకబ్ జాన్ గార్ని పరిచయం చేయగా మేమంతా ఒక్కసారిగా నలుగురు ముంచడం బాప్తీస్మం పొంది క్రొత్త జీవితాన్ని సంఘ జీవనానికి సిద్ధపడ్డాము.

యిలా విశ్వాస జీవితము సాగుతున్న రోజులలో మా బంధువులలో ఎందరో డాక్టర్లున్నారు. మా అక్కయ్య రెండవబాబు బన్ను ఇంజనీరింగు కాలేజీలో రెండవ సంవత్సరము చదువుతూ ఉండేవాడు. తెలియని రీతిగా నాలుకకు పుండు వచ్చింది. కారణం ఎవరూ కనుగోనెలేకపోయారు. ఆఖరు స్టేజిలో కళ్ళు తెరిచారు. ఇంగ్లాండులో గొప్ప వైద్యం చేయించారు. ప్రభువుపై ఆధారపడి ఎన్నో ఉపవాసాలు ప్రార్థనలలో బ్రతుకుతాడని ఆశలలో ఉండగా స్వామీజీ, విగ్రహారాధన వైపు చూచిన ఫలితంగా బాబుకు బాధ ఎక్కువయింది. దేవుని స్వరం వినబడింది. యిర్మియా 2:13 నీళ్ళు నిలువని తొట్టి నిర్మించారు నాకు దూరమయ్యారని సూటిగా హెచ్చరించారు.

స్వామి దగ్గర బాబు ఉన్నప్పుడు దేవుని చెంత సంతోషిస్తూన్నాడని బాబుచు అక్కకు చూపించారు. బాబు ప్రభువు చెంతకు చేరాడు. ప్రభువే బాష్ప బిందువులు తుడిచి అక్కను, నన్ను అందరినీ ఆదరించారు అందరము బాబుబెంగతో మరింత ప్రార్ధనలో కలిసి ఉండేవారము. బ్రతకలేదని స్వామిజీ చెంత చేరడం మహాత్ములపై మూఢ నమ్మకం, విగ్రహారాధన భయంకర పాపమని బాబు స్పష్టంగా నాకు, మాకు తెలియజేసారు. ఆ సమయంలో అక్కకు “లోకంలో పేరులేదు. ఈ శ్రమ నిన్ను అడ్డగిస్తుంది” అన్నారు. దేవుడు హెచ్చరించినట్లు తిరిగి వ్యాధి ముదిరి నాల్గు నెలలలో చనిపోయిన సంఘటన చాలా నిరాశ కల్గించినా సరే ప్రియ దేవుడు నిరీక్షణలో మమ్ములను ఆదరించారు. బాల్యకాలము నుండి క్రీస్తు యొక్క విశ్వాసములో ఉన్నప్పటికీ విగ్రహారాధన పాపమని, అయన రోషము గల దేవుడని అవగాహన లేదు. బాబు మరణము బట్టి దేవుడు విగ్రహారాధన ఎంతగా ద్వేషిస్తున్నారో ఆయన

బిడ్డలను ఎంతగా పాపము నుండి ప్రత్యేకించుకోవాలను కుంటున్నారో మాకు అర్థమయింది.

ఈ లోకంలో జీవించిన కాలము వ్యర్థమని ఈ జీవితానంతరము నిత్య జీవముందని అది దేవుని సన్నిధిలో గడిపేవిధంగా ఈ లోకంలో ఉండగానే సంపాదించుకోవాలని రక్షణానుభవానికి వచ్చాము. విగ్రహారాధనా పాఠాలు నేర్పాక నొసట బొట్టు గురించి సూటిగా రెండవ పాఠాన్ని నేర్పారు. ఆత్మలో ఆరాధన సందర్భములో ఆచారాలలో కాదు ఆత్మలో ఆరాధించాలి. గనుక క్రైస్తవ ఆచారాలుకాక మన హృదయం దేవునికి తెలుసుకదా అనే నమ్మకములో అన్య ఆచారాలలోనె ఉన్నాము. రోమా 12:1,2 కాబట్టి సహోదరులారా పరిశుద్ధమును, దేవునికి అనుకూలము నైన సజీవ యాగముగా శరీరములను దేవునికి సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును ప్రతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది. మీరు లోకమర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసుకొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి. లోకమర్యాద అనగా బొట్టు అని అర్థమయింది. ప్రభువు స్వరం వినబడింది. శరీరములో కూడా మహిమపర్చాలనే భావం తెలియజేయడానికి నీవు సాక్షిగా లేవని నాతో చెప్పారు. క్రీస్తును నమ్మి సాక్షిగా ఉన్నాను కదా అని ఆలోచించే సమయంలో ప్రకటన 13 అధ్యాయము చదవమని ప్రభు ఆత్మ ప్రేరేపించింది.

నొసటి మీద 666 గుర్తును గూర్చి చెప్తూ గ్రహించు వానికి దీనిలో జ్ఞానముకలదు, అనే వాక్యం నన్ను తాకింది. అంతవరకు బొట్టు అలంకారంగా భావించాను గాని విగ్రహం సంబంధమైన గుర్తుగా, హిందూ ధర్మశాస్త్ర నిబంధనగా నేను గుర్తించలేదు. ఆ విషయము గుర్తించలేదు. ఆ విషయము గుర్తించేలాగా దేవుడు నా ఆత్మ నేత్రాన్ని తెరిచారు. ఆ పాపము నుండి నన్ను విడిపించారు. దేవునికి నన్ను సమర్పించుకున్నప్పటికి నా బోసి ముఖం చూచి నేనే దుఃఖించాను. 6 నెలలు గడిచాయి. నీలో ఏ పాపముందో నిన్ను నీవే పరీక్షించుకో అని చెప్తున్నారు. నాకు తెలిసి ఏ

పాపము చేయ్యడం లేదు లేకపోతే, దేవుని దగ్గర బొట్టు సమర్పించినా నా మనస్సులో దాని మీద వ్యామోహము పోలేదు. అది దేవుడు పాపంగా ఎంచుతున్నారేమో నాకు తెలియదు అని చెప్పుతున్నట్లు దర్శనములో చూచాను. నా సమర్పణకాయన అర్పణ లాగా ఉంది గాని దేవునికి హేబేలు సమర్పణ వలె అంగీకారంగా లేదని గుర్తించాను. అయినా పూర్ణ హృదయంతో పూర్ణ వివేకంతో పూర్ణ బలంతో ఆయనను వెంబడించాలని కోరుతున్నారు గాని అసంపూర్ణమైన హృదయాన్ని అంగీకరించరని తెలుసుకోగల్గాను. పై వేషాలలో వెంబడించుటకాదు హృదయాన్ని లక్ష్య పెట్టేది దేవుడు అని తెలిసుకున్నాను. అప్పటి నుండి నాలో, మాతో ఉన్న ప్రతి విగ్రహారాధన సంబంధమైన పాపాన్ని ఒక్కొక్కటిగా తెలియజేస్తు, ఆయన పరిశుద్ధుడు గనుక మనము పరిశుద్ధుల జాబితాలో ఉన్నాము అని నాకు దర్శన మిచ్చి ఆయన కోరుకున్న పరిశుద్ధతి లోనికి ప్రతిరోజు శుభ్రపరుస్తూ నడిపిస్తున్నారు. నిన్న ఉన్న చోట ఈ రోజు లేము యింకా ముందుకు, అతి పరిశుద్ధతలోనికి నడిపిస్తారని విశ్వసిస్తున్నాను. దేవుడు శక్తిమంతుడు. క్రీస్తు లోనికి వచ్చిన వ్యక్తి నూతన జన్మలోనికి వచ్చిన వ్యక్తి అని నన్ను హెచ్చరించి నూతనత్వం లోనికి నడిపిస్తున్నారు.

యోహాను 3:3 అందుకు యేసు అతనిలో ఒకడు క్రొత్తగా జన్మించితేనే గాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను.

ఎఫెసి 4:17-34 అన్య జనులు నడుచుకొనునట్లు మీరికమీదట నడుచుకొనవలదు.

ప్రాచీన స్వభావమును వదలుకొని నవీన స్వభావము ధరించాలి. క్రీస్తు ఆత్మ మనలో జీవిస్తే అసత్యము నుండి సత్యం లోనికి నడిపిస్తారు. ఆయన మార్గము సత్యము, జీవము. ఈ జీవిత ప్రయాణములో ఎన్నో గొల్యాతులను ఎదుర్కోవలసి వుండి. ఎఫెస్సి 6:13 ప్రతి రోజు సర్వాంగ కవచాన్ని ధరించి ఉపవాసంలో జయించాలి. దావీదు చిన్నవాడైనా గత అనుభవాల్లో కొదమ సింహాన్ని ఎలుగబంటిని చీల్చిన విధంగా నెమరువేస్తూ గొల్యాతంటే భయపడలేదు. ఉపవాస ప్రార్థనా శక్తి అయుధం దేవుని బిడ్డలలో

ధైర్య సాహసాలు సైతానును జయించే శక్తి నిస్తారు. నా జీవితంలో ప్రభుని చిత్తము తెలిసుకొని పవిత్ర జీవితాన్ని జీవిస్తూ ఆయన కృపవల్ల విశ్వాసాన్ని కాపాడుకుంటూ అన్యజనాంగాలమధ్య అయనకు సాక్షులుగా జీవించగల్లుచున్నాము. కీర్తన 23లో ఆయనకు వెంబడిస్తున్న సమయంలో బిడ్డలకు లోటులేని స్థితి అమెరికాలో ప్రవేశము మంచి ఉద్యోగాలు వారి స్థాయి పెంచి ఆశీర్వదిస్తున్నారు. పెద్ద కొడుకు, కోడలు డాక్టర్లుగా, అమ్మాయి, అల్లుడు కంపూటర్లు, చినబ్బాయి, కోడలు కూడా ఇంజనీరింగు కంపూటర్లులో ఉద్యోగాలలో స్థిరపరిచారు. అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ సంఘ సభ్యులుగా చిన్నబ్బాయి ప్రకాష్, అమ్మాయి హరిత కుటుంబాలు క్రమంగా ఆరాధనలో పాల్గొని ఆత్మీయంగా ఎదుగుతున్నారు. దేవుని దీవెన పరసంబంధమైనది, భూ సంబంధమైనదికాదు. నా నీతిని నా రాజ్యాన్ని వెదకమన్నారు. ఆ రాజ్యాన్ని వెదుకుటలో సాగితే ఆయన కోరుకున్న నీతిని నెరవేర్చుడానికి మనము సిద్ధపడితే ఆయనే బోధించి బలమిచ్చి నడిపిస్తారు. మనలో ఆశక్తి ఉంటే చేయడానికి శక్తి నిస్తారు. జకర్యా 4:7 శక్తి చేత నైనను, బలము చేత నైనను కాని నా ఆత్మ ద్వారా ఇది జరుగునని సైన్యములకధిపతి యగు యెహోవా సెల విచ్చెరు. యిదే నా అనుభవం. ప్రభువు మీకు కూడా గొప్ప అనుభవాలనివ్వాలని దేవునితో సన్నిహితంగా జీవించాలని నేను దేవునికి మీ చదువరులందరి కోసం ప్రార్థిస్తాను.

దేవునికి స్తుతి స్తోత్రం.

# ఈ తరం సాక్షి సమూహం కృపానిధి సంఘంలో మూడవ సాక్షి శ్రీమతి రమాదేవి తాతినేని



నేను సాంప్రదాయం హిందూ కుటుంబ సభ్యురాల్నిగా పచ్చి విగ్రాహారాధికురాల్ని. నా మనస్సులో దేవుడంటే చాలా యిష్టం. అన్ని దేవుళ్లకు పూజ చేస్తూ యేసు క్రీస్తు కూడా ఒక దేవుడని నమ్మి గుడికి కూడా వెళ్ళేదాన్ని. మనస్సులో ఏదో తపన నిజ దేవునితో సత్సంబంధాలు కావాలనే ఆరాటము నిత్యము నాలో అలజడిని లేపేది. ఈ లోకంలో ఏదైనా, ఎవరికైనా సహాయం చేయాలనే యిష్టత ఉండేది. మంచి భర్త, పరిమిత కుటుంబము, ఆర్థిక స్థితి అతి సామాన్యం. కుదిరేపనికాదని బాధలో ఎవరికీ చెప్పుకోలేని అసహాయత మా తోటికోడలు తాతినేని విజయలక్ష్మి క్రీస్తును గూర్చి ఎన్నో అనుభవాలు నాతో ముచ్చటించేది. అమె చెల్లి విజయ కుమారి తాతినేని ద్వారా బాల్యంలో పెద్దమ్మ వెంకట సుబ్బమ్మ గారి ద్వారా క్రీస్తుతో పరిచయం మనస్సులో శాంతి లేదు. అనుకోని రీతిగా విజయలక్ష్మి రెండవ కుమారుడు బన్ను ఇంజనీరింగు చదువుతూ ఉండే సమయంలో నాలుకకు కేన్సరు వ్యాధి సోకి బాధతో దేవుని నమ్మకంతో ప్రార్థిస్తున్న వారిలో సహకరించేదాన్ని. క్రీస్తు నా పాపాల కోసం చనిపోయారని రక్షణ నిచ్చి పరలోకం చేర్చగలరని నమ్మాను. క్రీస్తు నా పాపాల కోసం చనిపోయారని, తిరిగి లేచారని రక్షణ నిచ్చి పరలోకం చేర్చగలరని నమ్మాను.

మాకు దగ్గరలో చాల పెద్ద క్రైస్తవ సహవాసం వుండేది. ఆదివారం ఆరాధన చాల గొప్పగా, గంభీరంగా జరుపుకొనే విశ్వాసులలో కలిసి వారి ప్రార్ధనలలో ఏకీభవించి ఒక రోజు మోకరిల్లి ప్రార్థిస్తున్నప్పుడు తెల్లని పావురము నా ముందు వ్రాలినట్లుగా దర్శనంలో చూచాను. వెంటనే తెల్లని కవరు నా చేతికి వచ్చింది. అదేమిటో అర్ధము కాని స్థితి. అయినా సరే వచ్చీరాని మాటలతో ప్రార్ధన చేసుకొనేదాన్ని. దేహమంతా అగ్నిలో దహించినట్లు భావన. పావురము, తెల్లకవరు, దహించే మంట ఈ వివరాలన్నీ స్థానిక పాస్టరు గారితో సంప్రదించాను. ఇది రక్షణానుభవం

కాదు. వాక్యాను సారంగా రావాలి. అని నిర్మోహమాటంగా చెప్పారు. చాల బాధతో మరలా ప్రార్థించుకున్నాను. "ప్రభూ! నాకు నీ చిత్తాన్ని స్పష్టంగా తెల్పు. నా వల్ల నీకు అవమానము రానీయకండి. తేటగా తెలుపండి. నేను చదువురాని దాన్ని. జ్ఞానం కలదానికాను దయ చూపు దేవా" అని వేడుకున్నాను. ప్రకటన 22 అధ్యాయము అనే మెల్లని స్వరము వినబడింది. నీటి కాలువ అనే వాక్యము యిచ్చారు. స్వరములో అన్నారు "అమ్మా, అందరితో పాటుకాదు ఇది ప్రత్యేకమైన అనుభవం నీకిచ్చానన్నారు". మా తోటి కోడలు విజయ లక్ష్మి చాల ఆనందపడింది. "అక్కా ఇది దేవుని మాట చాల విలువైన దేవుని వాక్యము. చాలా భావముంది" అని ప్రోత్సహించింది. ప్రకటన 22:1,5,12 జీవజల నది ప్రవహించుట దూత నాకు చూపెను. ఆ నది యొక్క ఈవలను ఆవలను జీవ వృక్ష ముండెను. అది నెల నెలకు ఫలించుచు పండ్రెండు కాపులకాయును.

దీప కాంతియైనను సూర్య కాంతియైనను వారికక్కరలేదు. దేవుడైన ప్రభువే వారి మీద ప్రకాశించును.

ఇదిగో త్వరగా వచ్చుచున్నాను. వాని వాని క్రియ చొప్పున ప్రతి వాని కిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నా యొద్ద వున్నది. నేను ఆల్ఫాయ ఓమెగయు మొదటివాడను కడపటివాడను. ప్రభువు చెప్పిన మాటలనుబట్టి దేవుని దృష్టిలో ఉన్నానని, పన్నెండు కాపులు కాయు తాజా ఫలాలు, ఆత్మ ఫలాలిచ్చే అనుభవంలో నన్ను నడిపించగలరని రక్షణానందాన్ని పరిశుద్ధ ఉనికిని మొదటిగా పావురము, తెల్లకవరులో రక్షణ పత్రాన్ని అందించారని నాకు అవగాహన కల్గి దేవుని నిండు మనస్సుతో స్తుతించాను. నేను ప్రార్థిస్తున్న సమయంలో ఏదో వణుకు అస్పష్టమైన భావాలు నోటిలో ఉచ్చారణ దీనికి అర్థం భాషావరం పరిశుద్ధాత్మ శక్తి అని తెలిసింది. కొందరు నరాల బలహీనత అని హేళన చేసారు. ప్రార్థించి కన్నీటిలో కనిపెట్టాను. "అమ్మా 3 రోజులలో తెలుస్తుంది పరిశుద్ధాత్మ కావాలనే నీ కోరిక న్యాయ సమ్మతమైనది" అన్నారు. తండ్రి కుమార పరిశుద్ధాత్మ దేవుడు నీలో ఉన్నారు. స్తుతులు తెల్పు ఏ సంఘానికి వెంటనే వద్దు. నేను నడిపిస్తాను. ప్రణాళికలో నడిపిస్తాను అని స్వరములో మాట్లాడారు. వెంటనే నీతి సూర్యుడు నీపై

ఉదయించును అనే పాట నానోటికి వచ్చింది. అదే రాత్రి పడకపై ఉండగా నిజమైన సూర్యకాంతి కిటికి గుండా ప్రసరించి నా పై వెలుగు ఆవరించింది. చాల ఆశ్చర్యపడ్డాను. జ్ఞానహీనురాల్ని గనుక అనుమానంగా వుండేది. కాని ప్రభువు మరలా స్వరంలో హెచ్చరిస్తూ "అమ్మా యోబు గ్రంథం చదువుకో బలహీనురాలినని భావించకు. మనుష్యుల వైపు చూడకు. నా రక్షణలో వుండు. నీకు నేను స్పష్టంగా బోధిస్తాను" ప్రభువు మాటలు తేనెలూరే తీయని మాటలమూట. ఇంతలో బన్ను కేన్సరు వ్యాధిగ్రస్తుడిగా బాధలో ఉన్నప్పుడు ప్రభువు మరలా మాట్లాడారు. అమ్మా "బాబును నూనెతో అభిషేకించు" దేవుని ఆజ్ఞకు లోబడి నిజంగానే ప్రార్థిస్తూ నూనె రాసాను. తగ్గ లేదు సరికదా బాబు ప్రభువు సన్నిధికి చేరాడు. నాకు చాల నిరుత్సాహం కల్గింది. పిచ్చిదానిగా, వెర్రిదాన్నిగా, దేవునికి అవమానం తెచ్చేననే భ్రమలో మూడు రోజులు నలిగిపోయాను. ఇది సైతాను క్రియ అని త్వరలో గ్రహించి ప్రార్థించడం మరలా ఆరంభించాను. కీర్తనలు 29:3 యెహోవా స్వరము జలముల మీద వినబడుచున్నది. "అమ్మా, నిజమైన దేవుడు ఎవరో తెలియని స్థితిలో వున్న వారికి, బంధకాలలో వున్న అన్య జనుల కొరకు నేను నిన్ను ఏర్పాటు చేసుకున్నాను. నేనే నీకు ఆలోచన చెప్పుతాను" అన్నారు. రాత్రి వేళ అనేక దర్శనములు, సైతానుతో పోరాటాలు, యుద్ధాలు కన్పించాయి. అను దినమూ ఏమి చేయాలో ఎవరి కోసం విజ్ఞాపన చేయాలో రాత్రి వేళ బోధించేవారు. కీర్తనలు 77:6 నేను పాడిన పాట రాత్రి యందు జ్ఞాపకం చేసికొందును. హృదయమున ధ్యానించుకొందును.

కీర్తనలు 63 అధ్యాయములో 1,4

దేవా, నా దేవుడవు నీవే. వేకువనే నిన్ను వెదకుదును. రాత్రి జాములయందు నిన్ను ధ్యానించునప్పుడు క్రొవ్వు మొదడు నాకు దొరికినట్లుగా నా ప్రాణము తృప్తి పొందుచున్నది. దావీదు దేవుని హృదయాను సారుడు గనుక నాలోని భావాలు ఆయన మాటలో దాచుకొన్నాను. స్తుతింతున్ నా కాలోచనాకర్తయగు దేవుని. రాత్రి ఘడియలోనే నాకు నేర్పుతాడు. ఒక రోజు "అమ్మా నీ జ్ఞాన నేత్రం తెరిచాను" అన్నారు. మరొక రోజు గొప్ప దర్శనాన్ని చూచాను. ఎప్పటికీ మరువ లేను. ఒక గంభీరమైన గొప్ప

సభా ప్రాంతము.  పెద్ద సింహాసనములో వృద్ధుడు ఆసీనుడైయున్నాడు. వజ్రాలతో బంగారు రంగులో రాజులు కూర్చుండు సుందరమైన సింహాసనముంది.  విజయలక్ష్మి, మా తోటి కోడలుగారబ్బాయి బుజ్జి వచ్చి, "పెద్దమ్మా, నీవే ముఖ్య అతిధివి.  సభా పీఠం పైగల దీపాన్ని వెలిగించేది నీవే.  వత్తిని నలిపి దీపారాధన చేయి" అన్నాడు.

నేనా?  అజ్ఞానిని, ఎందరో మహానుభావుల సమక్షములో చేయగల అర్హత వుందా? అని భావిస్తున్న నన్ను ఆ వృద్ధుడు తన చేతిని నా తలపై వుంచారు.  ఆ చేయి తాకక ముందు నేను దీపం వెలిగించగానే దూదిలా గాలిలో తేలిపోసాగాను.

ఒక పెద్ద కొండ, ఆ కొండ పై పెద్ద జలపాతం.  ఆ పై నుండి జలపాతం తడుపుతుంది.  పరిశుద్ధాత్మ అభిషేకానికి గుర్తు అని తలంచాను. మహిమగల ఈ ఇంట అనంతంగా నివసిస్తారు  స్వరము ప్రభువు చెప్పారు.

ఎఫెసి 3:11

మాకు ముగ్గురు సంతానం.  పెద్ద వాళ్ళిద్దరూ అమ్మాయిలు. వివాహితులు.  అబ్బాయి ఇంజనీరు.  అమెరికాలో ప్రవేశం దేవుని నడిపింపు. ముగ్గురూ విశ్వాసులే.  భర్త గారిలో నమ్మకం కోసం నిరీక్షిస్తున్నాను.  రెండవ అమ్మాయి నాకు మంచి ఆత్మీయతనిచ్చేది.  ఎన్నో గొప్ప విశ్వాస పాఠాలు నాతో పంచుకుంటూ అనారోగ్య స్థితిలో సైతాను నలగగొట్టి కృంగదీస్తున్నా ఎన్నో సంవత్సరాలు కన్నీటి లోయలో కష్టాల నిశిలో మేము కీర్తించి పాడే కృపనిచ్చారు.  ఎన్నో విలువైన పాఠాలు నేర్పారు.  ఒక రోజు విజయలక్ష్మి మా అమ్మాయి చాలా బలహీన స్థితిలో మంచం పట్టిందని కబురు చేసారు.

ప్రయాణమయ్యాను.  దారంతా కన్నీటి ప్రార్థన.  "ఇమ్మానుయేలు" అనే స్వరం ఇంతకు ముందు ఏనాడు ఆ మాట నేను వినలేదు.  అర్థం తెలిసింది.  "దేవుడు మనకు తోడు" దమస్కులో సౌలును దర్శించిన దేవుడు అని స్వరం వింటున్న నేను నోరు తెరిచాను.  అది యాదృచ్ఛికం.  ఒక గంభీరమైన వెలుగు నా నోటిని నింపింది.

క్రొత్త విశ్వాసం నిరీక్షణతో 21 రోజులు ఉపవాస దీక్షలో ప్రభువు దయగల హస్తంతో నా బిడ్డను స్వస్థపర్చారు. ఉపవాస క్రమము ఫలితంగా నాలో ప్రార్ధనాత్మతోపాటు, నిత్యుడైన దేవుని తోడూ నీడా నీ పై నిత్యము ప్రకాశిస్తుంది అని అభయమిచ్చారు. నన్ను దేవుని భక్తికి ప్రోత్సహించింది విజయ లక్ష్మి, ఆమె చెల్లి విజయ కుమారి. విజయ కుమారికి గ్రేస్ విజయ గారు, టీచరు ఆత్మీయ తల్లి. అనేక సంవత్సరాలుగా పుస్తకాలు, విశ్వాసుల సాక్షాలు ద్వారా బలపర్చారు. నేను కూడా పుస్తకాలు, బైబీలు పఠనంలో ఆధ్యాత్మిక సత్యాలు వారి ద్వారా నేర్చుకొన్నాను. ఎందరో ఇతర విశ్వాసులు ఆమెకు సుపరిచితిలు.

ఉష అనే విశ్వాసిని పరిచయం చేయగా ఆమె గృహంలో కూడికలు జరిగాయి. కలసి ప్రార్ధించిన ఆ చిన్న మందిరమే నేడు కృపానిధి సంఘం. గ్రేస్ టీచరు గారిని వదిలిపెట్టవద్దు ఉష ఇల్లే మీకు ఆత్మీయ నివాసము. టీచరు గారు మీ ఏడుగురికి కంచెగా భారమిచ్చాను. కృపానిధి సంఘాన్ని కృపానగరుగా మారుస్తాను. ఏడు నెలలుగా ఒక్కరింట్లో ప్రార్ధించి ఉపవాసంతో విజ్ఞాపన ఆత్మ నిచ్చి అది అన్నిటికన్నా శ్రేష్టమైనది నీకిస్తున్నాని మాట్లాడారు.

"అమ్మా", నీ ప్రార్ధన నాకిష్టము. నీవెలా ప్రార్ధించినా నేను అంగీకరిస్తాను. 'ఆమెన్' అన్నా సరే చాలు. సంఘంలో ఎవరు పొందుకోవాలన్నా నీ ప్రార్ధన అనే అంటుకావాలి. అది నాటబడి ఫలింపజేయడం నీ పని. నా పని నేను నీలో వుంటాను" అన్నారు. కీర్తన 95 చదువు. కూడి ప్రార్ధించండి". ఒక రోజు మందిరములో మామిడి చెట్టు అంటు కట్టితే ఎంత విశాలంగా విస్తరిస్తుందో చూస్తున్నాను. మామిడి మొక్క గోడలో యిరుక్కు పోయింది. ఒక వ్యక్తి వచ్చి నిలిచారు. "అయ్యా, ఇది ఎక్కడ పెట్టాలి". ఉషా గృహంలో పెట్టాలి. అపోస్తు 6:3.

మీ ఏడు మందికి పని ఇస్తున్నాను. మీరు ఏడుగురు నా ప్రణాళికలో వున్నారు. ఒక్కరి కోసం విడిగా 7 రోజులు ప్రార్ధించమన్నా. ఆదేశానుసారం చేయుగా కృపపొందుకొని కృపానిధి మందిరంగా రూపుదిద్దికుంది. అప్పుడే గ్రేస్ టీచరు గారు వారి స్నేహితురాలైన మరొక

గారు కృపావరం గారు గొప్ప విశ్వాసి, ప్రార్థనాపరురాలు. ఫిలడల్ఫియా సంఘ సభ్యురాలు. పాస్టరు గారిని పరిచయం చేసారు. పాస్టర్ జేకబు జాన్ గారి సతీమణి.

సరిగ్గా 25 సంవత్సరాల క్రితం కేరళా ప్రాంతం నుండి ప్రభు దర్శనానికి లోబడి భాషరాని ప్రాంతంలో చిన్న స్థలంలో కొద్ది మంది సభ్యులతో ఆరంభించిన పెంతెకోస్తు సంఘం. వారి అవిరామకృషి, వ్యక్తిగత సేవ ఫలితంగా నేను మూడు నాలుగు సంఘాలకు సేవ విస్తరించి, వేలాది విశ్వాసులకు తండ్రిగా, బైబీలు వాక్యపరిచర్యలో దిట్టగా ఆత్మల కాపరిగా విలువైన సేవలందిస్తున్నారు. కృపావరం టీచరుగారు వీరిని మాకు పరిచయం చేయగా ఒక సారి ఐదు మంది బాప్తీస్మము ఆరంభించి ఇప్పుడు అనేక మంది వెంబడించే కృప నిచ్చారు. గతంలో ఒక బాబును కోల్పోయారు. అన్యా ప్రాంతంలో దేవుని పై భారం వేసి సేవ కొనసాగించారు. ఆరాధనా క్రమాన్ని ఉపవాస క్రమాన్ని, విజ్ఞాపనా ప్రార్థనా, బైబులు స్టడీ ఇవన్నీ తెలియని అన్యజనుల మధ్య గణనీయమైన సేవలందిస్తూ కృపా నిధి సభ్యులకు మంచి కాపరిగా పోషిస్తూ ఆధ్యాత్మిక లోతుల్లో విలువైన సాక్షులుగా మమ్ములను తీర్చిదిద్దుతున్నారు. నేను విశ్వాసిగా బాప్తీస్మం అనుభవంలో దేవుని సన్నిధి మరింత మెరుగ్గా అనుభవిస్తూ విలువైన సందేశాలను అందుకుంటున్నాను.

1) కర్మేలు పర్వతము మీద ఏలీయా పట్ల అద్భుతము నూటికి నూరుపాళ్ళు నీపట్ల చేయగలను. అలసి బదరీ వృక్షాన్ని ఆశ్రయించకు.

2) నిన్ను విడువను. ఎడబాయను. హెబ్రీ 13:5. నిబ్బరముగా నుండుము.

3) స్వచ్ఛంద సేవకురాలిగా నుండాలి.

4) ఎలీషా ప్రార్థనా శక్తి, దాని యేలుకున్న పరలోక జ్ఞానాన్ని నీకిస్తాను.

5) 1 సమూయేలు 17 అద్యాయములో దావీదు గొల్యాతును ఎదుర్కున్నట్లు నిన్ను ధైర్యపరుస్తాను.

6) అది నెమరు వేసికొని విజయాల్ని చేపట్టు. సంఖ్యాకాండము 13

అధ్యాయములో కాలేబు అనుభవాల్నిస్తాను.

7) కీర్తనలు 68లోవలే దేవుడు ప్రతి గృహంలో లేచి నిలబడేలా విజ్ఞాపన చేయాలి.

8) ప్రియమైన గొప్ప జీనముగల దేవుని సేవించకున్నను ఎన్నుకొని నాకు బోధిస్తూ ప్రేమిస్తూ ఈల వేసి పిలిచినట్లు పిలచి రోషముగల ఆత్మతో అగ్ని బాణంవలె నన్ను బలపరచి అన్య జనులలో మహోన్నతునిగా కనపరచుకుంటూ లోతైన అనుభవాల్లో నడిపిస్తున్నారు. నీవే నా పాట్నర్, నీవే నా వ్యాపారం అంటూ ఇమ్మానుయేలుగా వుంటున్నారు. క్రైస్తవునిగా జీవించడం మనకొక భాగ్యం. అన్య జనులలో నుండి వెలుగులోకి పిలిచిన దేవుడు మీలో, నాలో సదా ఇమ్మానుయేలుగా వుండాలని నా నిత్య ప్రార్ధన.

9) "ఆశ నిరాశల మధ్య నలుగుచున్న వేగు చుక్కా" అని పిలిచారు. కళ్ళు తెరిస్తే ఆకాశంలో రథం. బంగారపు రంగులో మెరుస్తుంది. కదులుతూ మెరుపుగా వెలుగు వెదజిమ్ముతుంది. 1 రాజుల గ్రంథం ప్రకటన 5 అధ్యాయాలు చదువుకో 1,5,10,11 అద్యాయాలు అని చెప్పారు. యెషయా 61,43,45 అద్యాయాలు ఏడు నక్షత్రములు, ఏడు ఆత్మలు కల్గిన దేవుడు నీలో ప్రవేశించాడు. సత్య స్వరూపియైన ఆత్మ నీలో వుందమ్మ అన్నారు.

ప్రకటన 5:5,6,10 యేడు ముద్రలు విప్పుట ఆ కన్నులు భూమి యందంతటికి పంపబడిన దేవుని యేడు ఆత్మలు. ఏడు ప్రాధాన్యత వివరాలు యివ్వబడ్డాయి. "నీవు వధింపబడినవాడవై నీ రక్తమిచ్చి ప్రతి వంశములోను, ఆయా భాషలు మాటలాడు వారిలోను, ప్రతి ప్రజలోను, ప్రతి జనములోని దేవుని కొరకు మనుష్యులను కొని, మా దేవునికి వారిని ఒక రాజ్యముగాను యాచకులనుగాను చేసితివి. గనుక వారు భూలోకమందు ఏలుదురని క్రొత్త పాట పాడుదురు. నిజంగానే మా అందరిలో నా నోట క్రొత్త పాటను యేసు యిచ్చెను. ఆనందించెదను అని పాడుకున్నాము. కొన్ని దర్శనాలు వేర్వేరుగా వస్తున్నాయి. నెరవేర్చుటలో స్వల్ప తేడా ఎందుకు ప్రభువా అని దేవుని ప్రార్థించాను. "నా చిత్త ప్రకారమే జరుగుతుంది. నా ప్రణాళిక నెరవేరుతుంది. ద్వితియో 1:15 న్యాయము తీరుస్తాను. వాక్య పఠనంలో

దేవుని దర్శిస్తూ, ఆయన సన్నిధిని ప్రార్ధనలో ఆనందిస్తూ గడిపేస్తున్న రోజుల్లో ఒక సారి ఆకాశంలో నుండి దుప్పటి, దుప్పటిలో వెండి గంప, ఆ గంపలో దినుసుల పెట్టె. వెంటనే స్వరములో "చతురాది జంతువులను అణగద్రొక్కవలసిన శక్తినిస్తాను.

మోషెను అద్భుతములలో నడిపించిన శక్తితో నిన్ను కూడ నడిపిస్తాను. వెంటనే ఒక దర్శనము. గుండ్రంలో మధ్య నేను నిలబడ్డాను. గుండ్రమంతా అగ్ని జ్వాలలు కంచెగా నిలిచాయి. ఈ విధంగా మరలా చెప్పుదును ఆనందించండి. ఫిలిప్పి 4 అధ్యాయం బలపర్చు వాని యందు సమస్తము చేయగల శక్తిని దేవుడిచ్చారు. ఆర్ధిక యిబ్బందులు తీర్చి, మంచి గృహమిచ్చి శాంతి సమాధానలతో, ఇహలోక బంధాలకతీతంగా దేవునిలో సాగుచున్నాను. అప్పటి నుండి సంఘం కోసము ప్రయాస పడే బాధ్యత, భారం యిచ్చారు. సంఘం త్వరలో ఏర్పడింది. యిర్మియా 33:10 అన్నీ లేని వారిగా కన్పడినప్పటికి, సమృద్ధిగా కృపావరములతో నింపబడియుంటారు. అది రాబోవు దినాల్లో జరుగు అనుభవాల్ని చూపించారు. కృపానిధి సంఘం ఎవరి విశ్వాసము చొప్పున వారు స్వతంత్రించుకోవాలి. ఎంత వెల చెల్లించాలో అంత చెల్లించావు. అనగా తగినంతగా ప్రార్ధించావు అన్నారు.

ప్రభువులో జీవితం చాల ధన్యమైనది. మీరు ధన్యులు కావాలని నా ప్రార్ధన.

# ఈతరం సాక్షిసమూహము కృపానిధి సంఘంలో నాలుగవ సాక్షి శ్రీమతి ఉషా



నా పేరు ఉషా. నేను హిందువుల కుటుంబములో జన్మించాను. నా కుటుంబీకులందరూ బహు విగ్రహారాధికులు. వారితో పాటు నేను కూడా చిన్నతనం నుండి ఉపవాసాలు, పూజలు చేసేదాన్ని. నేను చదువుతున్న రోజుల్లో నా స్నేహితులు ఎక్కువగా క్రైస్తవులు, ముస్లింస్స్ వుండేవారు. మూడు మతాలు, ముగ్గురు దేవుళ్లు. అందరూ సమానమే అనుకునేదాన్ని. రాత్రి పూట ఆదాము అవ్వ కథా పుస్తకము మరియు హనుమాన్ దాకీస్ అనే పుస్తకం కూడా చదివి తల క్రింద పెట్టుకుని నిద్రపోయేదాన్ని. ప్రతి రోజు సూర్య నమస్కారం చేసేదాన్ని.

ఈ రీతిగా సృష్టిని పూజించుచుండగా నాకు ముఖ్యమైన ఫ్రెండ్ సుజాత అనే క్రిస్టియన్ అమ్మాయితో చర్చికి వెళ్ళాను. యేసు ప్రభు అంటే ఇష్టం. యేసు ప్రభుని ఇష్టపడుతూ, పూజలు, వ్రతాలు చేసేదాన్ని. ఆయనే సృష్టికర్త అని తెలియదు. ఇలా నా జీవితం కొనసాగుచుండగా నేను బి.ఎ. ఫైనల్ ఇయర్ చదువుచుండగా రామకృష్ణ గారితో నాకు వివాహం జరిగింది. అప్పటి నుండి మరి ఎక్కువగా నోములు, వ్రతాలు, పూజలు చేసేదాన్ని. ఈ విధంగా చేయుటవలన దేవుడు నాకు మంచి బిడ్డను ఇస్తాడని ఆశించాను కాని నా ఆశ నిరాశ అయ్యింది.

కారణం ఏమనగా నాకు ఒక పాప పుట్టింది. ఆ పాప రాత్రింబగళ్ళు విపరీతముగా ఏడ్చేది. నిద్రపోయేదికాదు. పాప బాధ ఏమిటో మాకు తెలిసేదికాదు. ఆ పాపని డాక్టరు దగ్గరకు తీసుకెళ్ళాము. పరీక్షలు చేసి ఈ పాపకి బ్రెయిన్ డెవలప్ కాలేదు అని చెప్పారు. పాప మీద ఆశ పెట్టుకోవద్దాన్నారు. అయినా నేను పాప బాగుపడుతుందని ఇంకా ఎక్కువగా పూజలు చేసాను. అంత మాత్రమేకాక అనేక పుణ్య క్షేత్రాలు అనగా షిరిడి, మంత్రాలయం, పాపని కూడా తీసుకుని వెళ్ళాము. అయినా ఫలితం లేదు. నా భర్త నాలుగుసార్లు శబరిమలై కూడా వెళ్ళి వచ్చారు. అన్ని

యాత్రలకు వెళ్ళి తిరిగి తిరిగి విసిగిపోయాము. మా జీవితం శూన్యంగా మిగిలిపోయింది. సంతోషం, సమాధానం మనశ్శాంతి లేదు.

ఈ విధంగా 5 సంవత్సరాలు కష్టాలు, కన్నీటి లోయలలో గతించి పోయినది. ఇక ఏమి చేయాలో తెలియని స్థితిలో వున్నాను. ఆయన శబరిమలై నాలుగోసారి వెళ్లినప్పుడు పాపకి జ్వరం, విరోచనాలు. ఎన్ని పూజలు చేస్తున్నా ఏంటి ఈ బాధలు? అని ఆలోచిస్తున్న సమయంలో అదే రోజు రాత్రి జింఖానా గ్రౌండ్స్‌లో యేసు ప్రభువారి సువార్త సభలు జరుగుచుండగా. అక్కడ ఒక దైవజనుని స్వరము మైక్ ద్వారా వినబడినది. యేసు ప్రభుని నమ్మినట్లైతే మీరు స్వస్థపడతారు అనే మాట నా హృదయం లోనికి వచ్చి నాతో మాట్లడినట్లు. నా హృదయానికి నెమ్మది కలిగింది. ప్రార్థన ఎలా చేయాలో నాకు తెలియదు. వచ్చీరానీ ప్రార్థనతో దేవుడ్ని ఈ విధంగా అడిగాను. "ప్రభువా నేను ఇంత వరకు అనేక విగ్రహాలకు పూజలు చేశాను. ఆయన జవాబు లేదు. ఈ రాత్రి పాపకి జ్వరం, మోషన్స్ తగ్గి చక్కగా నిద్రపోతే నీవు స్వస్థపరిచే దేవుడవని మనసారా నమ్ముతాను అని ప్రార్థించాను. ఆ రాత్రి జ్వరం మోషన్స్ తగ్గి పాప హాయిగా నిద్రపోయింది. నాకు ఎంతో విశ్వాసం కలిగింది. నాకు కూడా ఐదు సంవత్సరాల నుండి లేని నిద్ర, మనశ్శాంతి కలిగి నెమ్మది కలిగింది. ఇలా జరిగిన నాలుగు రోజులకు నా భర్త శబరిమలై నుండి వచ్చారు. రాగానే ఆయనకు జరిగింది చెప్పాను ఆయన కూడా ప్రభువుని నమ్మారు.

ఉదయాన్నే లేచి ఎలా ప్రార్థన చేయాలి? బైబీల్ ఎలా చదవాలి? అని పని మనిషిని ప్రార్థన చేసేవాళ్ళు ఎవరైన వున్నారా? అని అడిగాను. అప్పుడు ఆ అమ్మాయి ప్రార్థన చేసేవాళ్ళని తీసుకొచ్చింది. వాళ్ళు పాపని చూసి కన్నీటితో ప్రార్థన చేసి విగ్రహారాధన మానివేయమని చెప్పారు. ఇంట్లో వున్న ఫొటోలు కూడా తీసివేయమన్నారు. అప్పుడు నాకు చాలా బాధ కలిగింది. క్రిష్టియన్స్ అందరూ ఇలాగే మాట్లాడుతారు. అందుకే హిందువులు భయపడతారు. బొట్టు కూడా తియ్యమంటారు. అందుకే మా హిందువులు ప్రభులోనికి రావటానికి అభ్యంతరపడతారు అని అన్నాను.

అప్పుడు ఆమె బైబీలు తీసి "నేను నేనే యెహోవాను నేను తప్ప

వేరొక రక్షకుడు లేడు. ఇలా అనేక వాక్యాలు చూపించారు. కాని నా మనస్సు అంగీకరించ లేదు. అయినా వాళ్లు రోజు వచ్చి కన్నీటితో నా బిడ్డ కొరకు ప్రార్ధన చేసేవారు. వారి కన్నీటి ప్రార్ధన చూసి మా హిందువులైతే ఇలా చేయరు ఎవరి కొరకు వారే చూసుకొంటారు. క్రైస్తవులు ఇతరుల కష్టాలన్ని వారి కష్టంగా భావిస్తారు. వాక్యం చదువుచుండగా నా మనస్సు మారి ఉపవాసాలు వుంటాయా? అని అడిగి 40 రోజులు ఉపవాసం ప్రారంభించాను. చాలా మంది విశ్వాసులు రోజు వచ్చి కన్నీటితో ప్రార్ధించారు. ఇలా చేస్తుండగా బంధువులందరూ మన సాంప్రదాయం ఏంటి? అని హృదయాన్ని గుచ్చినట్లు మాట్లాడారు. నేను ప్రభువుని విడిచిపెట్టను అని చెప్పేను. 40వ రోజు మధ్యాహ్నం అందరూ ప్రార్ధన చేస్తుండగా పాపని అద్భుతంగా ప్రభువు కూర్చోబెట్టారు. ఆశ్చర్యకరుడు అని తెలియజేశారు. అప్పటి నుండి పాప (శశికాంతి) రాత్రిపూట నిద్రపోయేది. పెద్ద తుఫాను వచ్చి వెలసినట్లు అయ్యింది. ఇప్పుడు చర్చికి ఎక్కడికి వెళ్లాలి? అని ఆలోచిస్తూ ఎక్కడికి వెళ్లినా బొట్టు, బాప్తిస్మము తీసుకోమంటారు అని ఏ చర్చికి వెళ్లటానికి ఇష్టపడలేదు. అప్పుడు నాకు దుర్గమ్మ అనే ఒకామె నూజివీడులో బొట్టు సంబంధం లేకుండా ఒకాయన ప్రార్ధన చేస్తారు అని చెప్పి తీసుకెళ్లింది. ఆయన పాము కరిస్తే ప్రార్ధన చేసేవారు. నేను చూస్తుండగా చాలా మందికి స్వస్థత వచ్చింది. బొట్టు అభ్యంతరం లేదని ప్రతి నెల నూజివీడు వెళ్లేదాన్ని. కాని ఇంకా ఆత్మీయంగా తృప్తిపడలేదు. ప్రభువుని చూసిన పరవస్తు గారు మద్రాసు దినకరన్ గారు, గుంటూరు శాంతవర్ధన్, విజయవాడలో సావిత్రమ్మ గార్ల దగ్గరకు వెళ్లి ప్రార్ధనలు చేయించేదాన్ని. జోసఫ్ తంబిగారి దగ్గరకు, కాకాని దేవదాసు యేసు నామ క్షేత్రం పూర్ణచంద్ పడమట వేణుగోపాల్ సేవా కేంద్రం దగ్గరకు తీసుకెళ్ళి ప్రార్ధనలు చేయించాను. పరవస్తు గారు అక్కడకు ఇక్కడకు తిరిగకుండా ఏక మనస్సుతో మీ ఇంట్లోనే ప్రార్ధన చేయండి. ప్రభువు ఆలకిస్తాడని చెప్పారు. అప్పటి నుండి ఇంట్లోనే ప్రార్ధిస్తూవుండగా ఇప్పుడు నా ఇంటినే మందిరముగా ప్రభువు ఏర్పరిచారు.

సావిత్రమ్మ గారి దగ్గరకు వెళ్లుచుండగా గ్రేసు టీచరు గారు పరిచయం (1989)లో అదే రోజు గ్రేసు టీచర్ గారు నన్ను వాళ్లింటికి తీసికెళ్లి వాళ్ల

ఇంటి ఎదురుగా వున్న విజయక్కని పరిచయం చేసింది. ఈ విధంగా ఒకరికొకరు ప్రేమ కలిగి కలిసి ప్రార్థించేవాళ్లం. గ్రేసు టీచర్ గారు హిందువులను ప్రభువులోనికి నడిపించాలని ప్రేమతో భారం కలిగి అనేకులను ప్రభువులోనికి నడిపించారు.

గ్రేసు టీచర్ గారి ఫ్రెండ్ సిటి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రమీల గారు ఆమె భర్త నోబుల్ గారు వాళ్లింట్లోనే ప్రార్థన నడిపించేవారు. ఈ విధంగా నేను కూడా మా ఇంట్లోనే మందిరముగా చేసుకోవాలని ఆశ కలిగింది. విజయక్క ఇంట్లో, గ్రేస్ టీచర్ గారింట్లో, మా ఇంట్లో కలసి ప్రార్థన చేసేవాళ్ళం. ఆ రోజు విజయక్క పరిచయం. విజయ కుమారి అక్క కృపానిధి సంఘం మొదటి సాక్షి. ఇప్పుడు సొంత అక్కలాగా ప్రభు చేశాడు. విజయక్క నేను బొట్టుతో బాప్తీస్మము కావాలని దేవునికి ప్రార్థన చేసేవాళ్లం.

1991లో ఇల్లు కొని పరవస్తు గారిని పిలిచి ప్రార్థన చేయించి గృహ ప్రవేశం చేశాము. వ్యాపారం దీవించి ఐశ్వర్యం ఇచ్చి నన్ను ఆశీర్వదించారు. ఇంట్లో నలుగురు పనివాళ్లు వుండేవారు. అనేక సేవకులు వచ్చినప్పుడు నా భర్త (రామకృష్ణ) గారు వారికి ఆతిధ్యం ఇచ్చేవారు. ఎప్పుడు మా ఇంట్లో ప్రార్థనలు జరుగుచుండేవి. బాప్తీస్మము అంటే వెనకాడేదాన్ని.

అప్పుడు దేవుడు చూసి చూసి నాకు శరీర బలహీనత పెట్టారు. నాకు లంగ్స్ ఇన్‌ఫెక్షన్ వచ్చి సీరియస్ అయితే విజయవాడ డాక్టర్స్ హైదరాబాదు అపొల్లో హాస్పటల్‌లో జాయిన్ చేశారు. ఎమర్జన్సీ రూములో వుంచారు. ఆక్సిజన్ పెట్టారు. అన్ని పరీక్షలు చేశారు. మా తమ్ముడు పరవస్తు గారికి ఫోన్ చేశాడు. ఆయన వెంటనే వచ్చి రోజంతా వున్నారు. భార్యభర్తలు వారి సంఘ సభ్యులు అందరూ కలసి ఉపవాసం వుండి ప్రార్థన చేశారు. వారం రోజులు గడిచినవి. ఎన్నో పరీక్షలు చేశారు. డాక్టర్లు ఏసుస్తీ నిర్ణయించలేకపోతున్నారు. లంగ్స్ కేన్సర్ అని టి.బి. అని అనుకున్నారు. ఏమి తెలియలేదు. ఎడమవైపు బాగోలేదుదెబ్బతింది. డేంజర్ ఆపరేషన్ చెయ్యాలి అన్నారు. ఆమ్మమ్మ, అక్క, తమ్ముడు ఒకటే ఏడ్చారు. ఆపరేషన్‌కి చాలా ఖర్చు అవుతుంది అన్నారు. మావాళ్లంతా చాలా

బాధపడ్డారు.

అప్పుడు నేను కన్నీటితో ప్రార్ధన చేసాను. ఆపరేషన్ చేసి అవయవం లోపంతో బ్రతికేకంటే ఆపరేషన్ లేకుండా చేయమని ప్రార్ధించాను. అప్పుడు ఆయన హస్తం వచ్చి నా ఎడమ లంగ్‌ని ముట్టినట్టు అయ్యింది. ఆపరేషన్ లేకుండా దేవుడు నన్ను స్వస్థపరిచారు. వెంటనే నేను శ్వాస మంచిగా పీల్చగలిగాను, ఆక్సిజన్ లేకుండా.

అప్పుడు డాక్టర్ గారు మళ్ళీ ఎక్స్‌రే తీయించి, ముందు తీసిన ఎక్స్‌రే కంటే ఇప్పుడు ఎక్స్‌రే ఏ లోపం లేదని చెప్పారు. అమ్మా! నీవు ఏ దేవుడికి మొక్కుతున్నావు అని అడిగి చాలా అద్భుతం చేశాడు అని ఆయన చెప్పారు. "జీసస్" అని చెప్పాను. అమ్మా, అనవసరంగా లంగ్ కోసిపారేసేవాళ్లం. నిన్ను దేవుడు అద్భుతంగా బాగు చేశాడు అని డాక్టర్ ఒప్పుకున్నారు. ఒక నెల రోజులు హైదరాబాద్‌లో వుండి విజయవాడ వచ్చాను. నేను హైదరాబాద్‌లో వున్నప్పుడు గ్రేసు టీచర్ గారు, విజయక్క, విశ్వాసులందరూ ప్రార్ధన చేశారు. విజయవాడ వచ్చిన తరువాత ఈ అద్భుతం అందరికి తెలియజేయటం వలన సైతాను మళ్లీ శోధించసాగింది.

నెల రోజుల్లో మళ్లీ మొదటి స్టేజికి వచ్చాను లంగ్ క్లోజ్ అయ్యింది. మళ్లీ అప్పుడు డాక్టర్ హైదారాబాదు వెళ్లమన్నారు. రెండోసారి ఎక్కువ లేటు చెయ్యకూడదూ అన్నారు. "అప్పుడు నేను ఎన్నిసార్లు వెళతాము? నన్ను బాగు చేసింది డాక్టర్లు కాదు దేవుడే వారం రోజులు నేను సమయం అడిగాను 6 రోజులు ప్రార్ధన చేశాను. అదే రోజు మధ్యాహ్నం దర్శనం కలిగింది. ఇద్దరు వ్యక్తులు వచ్చి పట్టుకొని ఒకరు పట్టుకున్నారు, ఒకరు విషం ఇంజక్షన్ ఇవ్వబోయారు. ఇంతలో సిస్టర్ (దేవదూత) పెద్ద డాక్టర్ గారు ఉషాకి విషపు ఇంజక్షన్ చేస్తున్నారు అని అరవగా, ఆజానుబాహుడైన ప్రభువు డాక్టరు రూపంలో పెద్ద పెద్ద అడుగులు వేసుకుంటూ నా దగ్గరకు వచ్చి ఆ ఇద్దరి వ్యక్తులను త్రోసివేసి నన్ను "స్ట్రక్చర్"తో సహా ఎత్తి పటుకొని ఉషా బ్రతకాలి, ఉషా బ్రతకాలి అని ప్రభువు అన్నారు. వెంటనే మెలుకువ కలిగింది. అప్పుడు నాకు స్వస్థత వచ్చింది అని నాకు తెలిసింది. దేవుడు నన్ను రెండవ సారి బ్రతికించారు. మరుసటి రోజు డాక్టర్ దగ్గరకు వెళ్లాను

డాక్టర్ ఆశ్చర్యపోయారు.

ప్రభువు నన్ను బ్రతికించారు. కనుక నేను ఆయన కోసం బ్రతకాలి. ఆయన నామాన్ని ఘనపరచాలి. కనుక సంఘంలో సాక్ష్యం చెప్పాను. రెండోసారి ప్రభువు స్వస్థపరచినపుడు విజయవాడలోని విశ్వాసులందరు నా దగ్గరకు వచ్చి ప్రభువు చేసిన మేలు తెలుసుకొని గ్రేసు టీచర్ గారు, వియజక్క, బేబి గారు, రమక్క అందరూ నా సాక్ష్యం విని ప్రభువునందు ఎదిగాము. ప్రతి నెల గ్రేస్ టీచర్ గారు టీచర్లతో వచ్చి 1994, ఫిబ్రవరి 4 పాప పుట్టిన రోజు నుండి ప్రతి నెల కలిసి ప్రార్థనలు చేసుకుంటున్నాము. ఈ విధంగా ప్రభువునందు విశ్వాసం పెరిగి వాళ్లని మా ఇంటికి రమ్మని అందరం కలిసి ప్రార్థించుకొనే వాళ్లం.

ఒక రోజు బేబి గారికి అపోస్తలులకార్యము 6:3 వాక్యంతో మాట్లాడారు. ఏడుగురు కలిసి ప్రార్థన చేసి సంఘంగా ఏర్పడండి అని చెప్పారు. ఉషా వెళ్ళే ఆలయం అని చెప్పారు. కిరణ్, నా కుమారుడు కూడా నేను ఏర్పరచుకున్నాను అని రమక్కతో చెప్పి నూనె రాసి ప్రార్థన చేశారు. అందరం కలిసి మా ఇంట్లో ప్రార్థన చేసుకుంటున్నాం. బొట్టుతో బాప్తీస్మం తీసుకొవాలి అని ప్రార్థన చేశాం. అలాగే కృపావరం టీచర్ గారు పరిచయం ద్వారా పాస్టరు జాన్ జాకబ్ గారు పరిచయం అయ్యారు. 1994 సెప్టెంబరు 4 బొట్టుతో బాప్తీస్మము తీసుకున్నాము విజయక్క, నేను, రమక్క, భారతి.

దేవుడు ముద్ర వేసుకోవాలి గనుక మేమందరం బొట్టు తీసేశాము. విగ్రహ సంబంధమైంది నుదుట మీద వుండకూడదు గనుక దేవుడు ఇచ్చిన దర్శనం ప్రకారం ఇష్టమైన బొట్టును అందరూ తీసేశాము.

దేవుని ద్వారా మా సంఘాన్ని “కృపానిధి సంఘం”అని పేరు పెట్టారు అని బేబక్కకి చెప్పారు. అపురూప సంఘం, అద్భుతాల సంఘం అని రమక్కకి చెప్పారు. నేను ప్రభువుని నమ్మిన క్రొత్తలోనే 7 రోజులు ఏమి తినకుండా ఉపవాస ప్రార్థన చేయగా దేవుని స్వరం విన్నాను.

“లేచి నిలబడుము. ప్రార్థన చేయుము” అని చెవి దగ్గర మెల్లని,

తియ్యని స్వరం వినిపించింది. లేచి ఆనందించాను.

భారతి అనే ఆమె ఏడు మందిలో ఒకరు బాప్తీస్మము తీసుకున్న రెండో రోజు నిజంగానే నుదుటిమీద సిలువ గుర్తు సన్నని గీతగా వచ్చింది. ఈ రకంగా దేవుడు ఏడుగురికి దర్శనాలు ఇస్తూ దేవునిలో బలపరుస్తున్నారు.

1995, జనవరి మొదటి దినము ఆదివారము. "కృపానిధి సంఘము" మేడపైన గదిలో మందిర ప్రతిష్ట జరిగింది. ముందు రోజు మందిరం కొరకు ప్రార్ధన చేసి వాక్యం తియ్యగా యెషయా 60:8 "నా శృంగార మందిరమును నేను శృంగారించెదను". "నేను నా పాద స్థలమును మహిమపరచెదను" 60:14.

ఆ రోజు అంతా ప్రార్ధనలోనే గడిపాను. ఆ రాత్రి సొలోమోను చేసినట్లు ఈ మందిరం కొరకు ప్రార్ధన చేశాను. ప్రభువా! ఈ మందిరంలో మీరు వుండండి. ఈ స్థలాన్ని పరిశుద్ధపరచి మహిమపరిచి ఎవరైనా అనారోగ్యంతో వున్న వారికి సంపూర్ణ స్వస్థతనివ్వండి. అన్యులు నిన్ను తెల్సుకొని నశించిపోకుండా రక్షణ ప్రసాదించమని ప్రార్ధించి పండుకన్నాను. రాత్రి కలలో ఏడు నక్షత్రములు, ఏడు ఆత్మలుగల ఆయన మందిరంలో వున్నానని నానోటితో పలికించారు (ప్రకటన 2:1). నా ప్రార్ధన ఆలకించి మందిరంలో ఆయన వున్నందుకు ఉప్పొంగిపోయాను. మరుసటి రోజు రాత్రి సైతాను నన్ను బెదిరించి నీ పనిపడతానని అనగా నీ ఆస్తి తీసుకుంటా, నీ ప్రాణం తీస్తా, నిన్ను నాశనం చేస్తా అని బెదిరించింది. అయినా నా దేవుడు వున్నాడని ధైర్యంగా సాగిపోయాను.

1996వ సంవత్సరములో దుష్టుడు నన్ను నష్టపరుస్తానని చెప్పిన విధముగా వ్యాపారాన్ని నష్టపరిచాడు. అప్పటి నుండి లాభము కూడా రాలేదు. అయినా దేవునికి స్తోత్రము, దేవునిపట్ల విశ్వాసముతో సాగిపోతున్నాము. దుష్టుడు నన్ను అనారోగ్యముగా చేస్తానని సవాల్ చేసిన విధముగానే నేను అనారోగ్యంపాలైయ్యాను. దానితో నా రెండు మోకాళ్ల ఎముకలు అరిగి నడవలేని స్థితిలో వున్నాను. అంతేకాక ఊపిరితిత్తులు కూడా పాడైనవి. ఇటువంటి పరిస్థితులలో డాక్టర్ దగ్గరకు వెళ్లకుండా

ప్రార్ధనతో దేవుని పట్ల విశ్వాసముతో సాగిపోయేదాన్ని. కుటుంబ సభ్యులందరూ సంఘస్థులు అందరూ డాక్టరు దగ్గరకు వెళ్లమన్నారు. అయిన్నప్పటికి వెళ్ళకుండా దేవుడే స్వస్థపరుస్తాడు లేదా దేవుడే తీసుకుంటాడు అని ఏదైనా దేవుని చిత్తమే అని దేవుని మీద భారం పెట్టి ప్రార్ధనలో గడిపేదాన్ని.

నడవలేక గోడపుచ్చుకొని లేదా ఎవరైన ఒకరి సహాయంతో నడువవలసి వచ్చేది. దేవునికి మహిమ కలుగును గాక. ఆ ప్రభువు నెల రోజులలో నన్ను స్వస్థపరిచారు. నడువ లేని నన్ను నడిపించి ఆరాధనకు మేడ మెట్లు ఎక్కటానికి ఆ ప్రభువు సహాయం చేసారు. గట్టి నమ్మకము, విశ్వాసము నిరీక్షణ వుండినట్లయితే ప్రార్ధన ద్వారా దేవుని దగ్గర నుండి ఏదైనా పొందగలము. మా పాస్టరు గారైన జాకబ్ జాన్ గారు, సంఘస్థులు అనేక సార్లు వచ్చి సంఘ ప్రార్ధనలు చేసేవారు. మా పాస్టర్ గారి వాక్య పరిచర్యవల్ల నేను, మా సంఘస్తులు ప్రార్ధనలో, విశ్వాసములో బలపడ్డాం. మాకు ఎంతో ఓర్పుతో, సహనముతో మమ్మల్ని క్రమ పద్ధతిలో నడిపించారు. ఎవ్వరి మనస్సు నొప్పించకుండా ప్రేమగా చూసేవారు.

యాకోబు - 5:14:15లో వున్న వాక్యం ప్రకారముగా అద్భుతముగా ఆశ్చర్యముగా ఆ దేవుడు నన్ను స్వస్థపరిచారు.

1997లో నా భర్తకు గుండె జబ్బు వచ్చినది. ఒకప్పుడు నా భర్త దేవుని నమ్మి ఉపవాసముతో ప్రార్ధించేవారు. ఆరాధనలో కూడా పాల్గొనేవారు. సైతాను సవాల్ చేసిన విధంగా వ్యాపార నష్టం జరగటం వల్ల ఆర్ధిక సమస్యలు దేవునిపట్ల అవిశ్వాసం కలిగింది.

మార్కు 4:8 వాక్యం ప్రకారం ముండ్ల పొదలలో పడిన విత్తనముల వలె ఉన్నారు. ఫలించే విత్తనములవలె వుండవలెనని విశ్వాసముతో ప్రార్ధిస్తున్నాను. ప్రవచనముల ద్వారా, స్వప్నముల ద్వారా, దర్శనముల ద్వారా దేవునికి లోబడి వుండవలెనని ప్రభువు నాకు తెలియజేశారు. సైతాను వేసిన ముసుగువల్ల మనో నేత్రములు తెరువబడకే విశ్వాసములో బలహీనులైనారు.

ఒక శ్రమ ఒక మేలుకే అని విశ్వాసముతో వుండుటవల్ల ఆయనను కూడా స్వస్థపరిచారుకాని నా భర్తలో పరిపూర్ణ విశ్వాసము రాలేదు. దేవుడు నాపట్ల కృప చూపి లక్షలు ఖర్చు పెట్టకుండా తక్కువ వ్యయంతో ఆ ప్రభువే సహాయం చేసి నా భర్తని అద్భుతముగా స్వస్థపరిచారు.

యెషయా 26:3లో వున్న ప్రకారముగా దేవుని యందు విశ్వాసము వున్న వారికి పూర్ణ శాంతిగల దానిగా కుటుంబాన్ని దేవుడు కాపాడారు.

1997లో జరిగిన వ్యాపార నష్టమువల్ల, అనారోగ్యమువల్ల ఆర్థిక సమస్యలు పెరిగాయి. పాపని అద్భుతముగా ప్రభువు కూర్చోబెట్టారు. కాని పాప నడవలేదు. దేవుడు పాపని రక్షణ కొరకై ఇచ్చారు. ఈ లోక రీతిగా ఇవ్వలేదు. అందువల్ల పాపని తీసుకొంటున్నాను అని ప్రభువు నాకు తెలియజేశారు. దానితో వేదనతో 40 రోజులు ఉపవాస ప్రార్థన చేశాను.

41వ రోజు ప్రభువు నాకు తెలియజేసి నన్ను ఒప్పించి పాపని 1998 నవంబర్ 17 ప్రభువు తీసుకున్నారు. భరించలేని దుఃఖములో ప్రభువే నన్ను ఆదరించి ధైర్యపరచి ఆయనలో స్థిరపరిచారు. ఒక ప్రక్కన అప్పుల బాధలు, మరో ప్రక్కన పాప చనిపోయిన బాధ. రక్త సంబంధీకులు నీ దేవుడు రక్షించలేదు. అనే మాటలతో కృంగి యుండగా కీర్తన 116:6 నేను క్రుంగియుండా ఆయన నన్ను రక్షించెను అనే వాక్యం నన్ను బలపరిచింది.

1999 జనవరిలో మూడు రోజులు ఏమి తినకుండా ఉపవాస ప్రార్థన చేశాను. 3వ రోజు రాత్రి దేవుడు సంపూర్ణ రాత్రి ప్రార్థన చేశాను. ఆ రోజు రాత్రి దేవుడు "నీ తల అంటుకొని అనే అక్షరాలు కనిపించాయి. ఆ రాత్రి దర్శనంలో నేను పాపని చూశాను. అక్కడ ఒకాయన తెల్లని దుస్తులు ధరించి నిలబడి వున్నారు. ఆయన చాలా ఎత్తుగా వున్నారు. ఆయన దగ్గరకు వెళ్ళాను. ఆయనతో "అయ్యా, ఒకసారి నా బిడ్డని మా ఊరుకు పంపించరూ" అని నేను ఆయనను అడుగగా ఆయన నా వైపు నవ్వుతూ చూశారు. పాపకి తెల్లని పెండ్లి బట్టలు ధరించి ఎంతో ఆరోగ్యముగా, ఎంతో అందముగా ఒక దూతలాగా ఉన్న పాపని చూసి

ఎంతో ఆనందపడ్డాను. పాప వైపు చూసి "అమ్మా ఒక్కసారి నాతో రావా" అని అడిగాను. పాప నవ్వుతూ నా వైపు చూసింది. అప్పుడు నా పాప బ్రతికివున్నది అని నీకు గర్భశోకము లేదు అని రెండు సార్లు పలికినట్లు ఉలిక్కిపడి లేచాను. పాప వధువు క్రింద ఉన్నట్లు చూపించి క్రుంగిపోతున్న నన్ను ధైర్యపరచారు. జూన్ నెలలో 1వ తారీఖున రాత్రి ప్రభువు నా బిడ్డ కిరణ్‌ను దర్శించి బాప్తీస్మము పొందమని తెలియజేశారు. నా బిడ్డ ప్రభువు మాటకు లోబడి బాప్తీస్మము తీసుకున్నాడు (15 జూన్, 2000లో). ఆర్థిక ఇబ్బందుల్లో నా భర్త ఇల్లు అమ్మాలని 2 సంవత్సరాల నుంచి ప్రయత్నం చేశారు. కాని ఎవ్వరూ కొనటానికి ముందుకు రాలేదు. "నీ ఇల్లు చెక్కు చెదరదు. మందిరముగా వుంటుంది. ఈ స్థలాన్ని నేను కోరుకున్నాను" అని దేవుడు ఆ విధంగా ఎవ్వరిని కొననివ్వలేదు.

డిసెంబరు 13న విజయక్క భర్త హృదయాన్ని మార్చి ఈ ఇల్లునికొని మందిరముగా ఆయన మార్చారు. ఇప్పుడు నూతనంగా మందిరాన్ని నిర్మించే భాద్యత విజయక్క భర్త బిడ్డలకిచ్చారు.

చక్కటి మందిరాన్ని దేవుడు మాకు ఇచ్చాడు. మా అప్పులన్ని తీరి మిగిలిన డబ్బులతో హైదరాబాదులో వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నారు. అక్కడ దేవుని కృప వలన షాపు దొరికింది. షాపు ఓపినింగ్‌కి ప్రార్ధన చేయాలా? విగ్రహారాధన చేయాలా అని ఆలోచన చేసి, దేవుడంటే నమ్మి వెనుతిరిగి విగ్రహారాధన చేశారు. అప్పుడు ఏక్సిడెంట్ జరిగింది. ఎంతో ఉపవాస ప్రార్ధన చేసినప్పుడు దేవుడు క్షమించి ఆయుష్యున్నిచ్చారు. కాని వ్యాపారం అభివృద్ధి పొందలేదు. తరువాత ఆయన పత్యాత్తాపంతో ఉపవాస ప్రార్ధన చేసారు. కాని బాప్తీస్మము పొందలేదు.

2001 డిసెంబరులో 11వ తారీఖున ఒకాయన తెల్లని బట్టలు వేసుకొని 138 పేజీ చదువు అని నా భర్తతో దేవుడు చెప్పారు. రోమా 7:6 ప్రాచీన స్వభావాన్ని విడిచిపెట్టి నవీన స్వభావాన్ని ధరించుకోమని దేవుడు చెప్పారు.

11 నెలలు దేవుడు చూశారు. అయినా ఆయన బాప్తీస్మము తీసుకోలేదు. మనస్సు మారలేదు. ద్విమనస్కుల్ని నేను ద్వేషిస్తున్నాను. 199 కీర్త 113 దేవుడు ఏడు మారులు ఆయన్ని కాపాడారు. 24 నవంబరు 2002 రాత్రి విజయక్కకి విధవరాలిపక్షముగా అని నన్ను చూపించెను. అప్పుడు విజయక్క భయపడి ఆ శ్రమ రానియవద్దు ప్రభువా అని ప్రార్ధించగా “నా నామమున ప్రార్ధన చేయు వారిని చూసి ఆనందించు. యెహోవాను నేనే” అని తెలియజేశారు. నేను అప్పుడు విజయవాడలో శరీర బలహీనతతో వున్నాను. 25 రాత్రి ప్రేరేపణతో హైదరాబాద్ వెళ్లాను. కీడని నా మనస్సుకి అనిపిస్తోంది. 26 ఉదయాన నా భర్త బస్టాండుకి వచ్చి నన్ను తీసుకు వెళ్ళారు. కాని మరుసటి రోజుకి వుండరని నాకు, ఆయనకు తెలియదు. ఆ రోజు నా భర్తతో మాట్లాడుకోడానికి అవకాశం ఇచ్చారు. నెల రోజులు నేను విజయవాడలో వున్నాను. ఆ విషయాలన్ని సంతోషంగా మాట్లాడుకున్నాము.

హైదరాబాదులో వ్యాపారం లేదని విజయవాడ వెళ్లిపోదాము అని నాతో అన్నారు. ప్రార్ధన చెయ్యి దేవుడు నన్ను ఎక్కడ వుంచితే అక్కడ అని అన్నారు. ఆ రాత్రి భోజనం చేసాక 11 గంటల నుండి 12 గంటల వరకు కిరణ్, నేను, నా భర్త ప్రార్ధన చేసుకున్నాము. ప్రభువా నా బలహీనతలు విడిచిపెట్టి నా మనస్సుని స్థిరపరచి నీ చిత్త ప్రకారంగా జీవించటానికి నాకు సహాయం చెయ్యి, రేపు నేను ఎక్కడ వుండటం నీ చిత్తమే. విజయవాడలోనా, హైదరాబాదులోనా. ఎక్కడవుండటం నీ చిత్తమే అని కన్నీటితో ప్రార్ధన చేశారు.

ఆ ప్రార్ధన ఇప్పటి వరకు నా హృదయంలోనే వుంది. తెల్లవారే సరికి గుండె పోటు వచ్చింది. మళ్ళీ ప్రార్ధన చేశారు. కాని నిముషాల మీదే హాస్పటల్‌కి వెళ్లుచుండగా దేవుడు ఆయన్ని ఆయన సన్నిధికి తీసుకున్నారు. అప్పుడు నేను క్రుంగిపోయి ఆటోలో హాస్పటల్‌కి వెళ్ళి చనిపోయారు అని చెప్పాక దిగ్భ్రాంతినొందాను. ఏమి చేయలేక నిస్సహాయ స్థితిలో దేవుడు బ్రతికిస్తాడని అక్కడ చర్చికి వెళ్లాను. అక్కడ పాస్టర్ గారు సంఘస్థులు ప్రార్ధన చేసి, వ్యాన్ ఎక్కించి నన్ను, నా బిడ్డ, శవాన్ని తీసుకొనివస్తు

కన్నీటి దేవుని స్తుతిస్తు వచ్చాను. నా జీవితమంతా గాఢాందకారం అయింది. అయినా ప్రభువు నన్ను విడువక ఎడబాయను అని అభయమిచ్చి నన్ను విశ్వాస మార్గములో నిలబెట్టారు.

నన్ను నా ఆడ బిడ్డలందరూ ఇప్పుడు అన్నయ్యని బ్రతికించమను మేము కూడా ప్రభుని నమ్ముతాము అని ఏడ్చారు. దేవుడు నీకిలా శిక్ష, శ్రమ యిచ్చాడు అని నన్ను నిందించారు. నిరాధారంగా వున్న నాకు విజయక్క ద్వారా యిచ్చారని క్రింద ఇల్లుని పైన మందిరాన్ని నిర్మించారు. భర్త వున్నప్పుడు నేను ఎలా వున్నానో ఇప్పుడు కూడా దేవుడు పోషిస్తున్నాడు. వారి అక్క విజయలక్ష్మి అక్క మొదటి సాక్షి. విజయక్క నన్ను సొంత చెల్లెలిగా ప్రేమిస్నున్నారు. గిన్నెడు చన్నీళ్లు ఇచ్చిన వ్యర్ధంకాదని, దేవుడుకి నేను ఒక చిన్న గది ఇచ్చినందుకు నాకు నివాసం ఇచ్చారు. దేవుడు న్యాయవంతుడు. నాపట్ల దేవుడు న్యాయమే చేశాడు.

యోబు అంత నీతి లేకపోయిన ఆయన వలె సమస్తాన్ని పొగొట్టుకున్నాను. నా విమోచకుడు సజీవుడని నా దేవునిని చూబెదనని నిరీక్షణతో స్థిరమైన విశ్వాసంతో వున్నాను. ఎన్ని కష్టాలు, బాధలు వచ్చినా ప్రభువు తోడుగా వుంటే ధైర్యంగా వుంటుంది. ఒంటరిగా వున్న నా జీవితంలో దేవుని బట్టి జీవిస్తున్నాను. విజయక్కకి నా పేరు జీవ గ్రంథంలో వున్నట్లు తనకి చూపించారు. ఆ ఆశతో నేను బ్రతుకుతున్నాను. ఇక ఈ శేష జీవితం దేవునికొరకు, అనేక ఆత్మలను నడిపించాలి. నాలాగ శ్రమల్లో వున్న వారు నా సాక్ష్యం ద్వారా బలపడి శ్రమల్లో నిరీక్షణ కలిగి దేవునిలో స్థిరంగా నిలవాలని ప్రార్ధిస్తున్నాను.

దేవుడు అన్యాయస్థుడు కాదు. పసర పురుగులు, చీడ పురుగులు తిని వేసిన పంట అంతటిని కూడా దేవుడు రెండింతలుగా ఇవ్వగల శక్తిమంతుడని నా బిడ్డ ద్వారా అటు వంటి అశీర్వాదాన్ని, ఆనందాన్ని దేవుడు అనుగ్రహిస్తాడనే నేను నిరీక్షిస్తున్నాను.

## ఈ తరం సాక్షి సమూహం కృపానిధి సంఘంలో ఐదవ సాక్షి శ్రీమతి విజయలక్ష్మి(చిన్ని), ఎమ్.ఎ.

నేను శ్రీమతి రమాదేవి గారి రెండవ కుమార్తెను. మా అమ్మ విశ్వాస జీవితాన్ని గమనిస్తూ క్రైస్తవ జీవితం కష్టాలు, నిందలు, అవమానాలు, శ్రమలు భరించే శక్తి లేదని వీటిని దూరంగా ఉండాలనుకొనేదాన్ని.

అమ్మ కొన్ని బైబిలు సత్యాలను గూర్చి నన్ను అడుగుతూ, ఎలా ఇన్ని గొప్ప విషయాలు ఎలా తెలుస్తున్నాయి. ఏ మాత్రం గతంలో బైబిలు జ్ఞానములేని అమ్మ ఎన్నో పేర్లు, మాటలు ఎత్తి పెట్టి ఆశ్చర్యపరుస్తూ వుండేది.

అమ్మ, విజయ కుమారి పిన్ని, విజయలక్ష్మి పిన్ని, వీరంతా ప్రార్థనలో, అమ్మ బైబిలులోని ఎన్నో విషయాలు వివరంగా చెప్పేది. నిజంగా దేవుడేనా అమ్మలో మాట్లాడేది. అది స్పష్టంగా తెలిస్తే నేను నమ్మిన విగ్రహాలు విడిచిపెట్టి ఆ దేవుని కొలుస్తానని నిర్ణయించుకొని 40 రోజులు ఉపవాస దీక్షలో ఉన్నాను. 40వ రోజు క్రిస్మస్ పండుగ రోజు ఆ రాత్రి దర్శనంలో క్రిస్మస్ తాత పెద్ద చర్చిలో బహుమతులందిస్తున్నాడు. “అమ్మా యివన్నీ నీకే నమ్మానని” చెప్పారు. అందులో అందరూ మోకరిల్లి ఉన్నారు.

అక్కడ స్టేజీ మీద సిలువ కన్పించింది. సిలువలో నుండి వెలుగు నా మీదికి ప్రసరించింది. ఆ రోజు నుండి దేవుని కృప నా పై వుంది. ఆయన సన్నిధికాంతి నా పై ఉదయించిందని నమ్మాను. ఆ రోజు నుండి విగ్రహ పూజ మానివేసాను. దేవుని నమ్మిన వారినే వివాహం చేసికోవాలని నిర్ణయించుకొన్నాను. ఎన్నో అడ్డంకులు, విమర్శలు, నిందలు, అవమానాలు అన్నీ ప్రభువు కోసం భరించాను. విశ్వాసం అంగీకరించిన ప్రేమ్‌చంద్‌తో వివాహం జరిగింది. నా భర్త అమ్మమ్మ గారు దైవ సేవకురాలు. భక్తిగలది. నాతో మామ్మ గారు క్రీస్తు గూర్చి సంప్రదించేవారు. నా భర్త నా భక్తితో సహకరించారు. ప్రాణాపాయము సంభవించింది. కాళ్ళు చేతులు బాధతో వంకర్లు తిరిగేయి. కీళ్ళవాతమన్నారు. నా వయస్సు 30 సం॥లోపు. 60 సం॥ వృద్ధురాలి బాధలుపడ్డాను. గర్భవతినయ్యాను. జనవరి 22న పాప

పుడుతుంది అని అమ్మతో ప్రభువు చెప్పారు.

మా విజయ కుమారి పిన్నికి అంధకారంలో వెలుగు పుట్టును ఆమె జ్యోతి అని పేరు చెప్పారు. పాప పుట్టింది. పుట్టిన రోజు దర్శనము గ్రేస్ విజయ టీచరు గారిని మా అందరికి కంచెగా వుంచారు. గనుక ఏ కష్టముగానీ, బాధగాని మా దరిచేరినా మమ్ములను ఆదరించి విజ్ఞాపన ప్రార్ధన చేస్తుండేవారు. పాప పుట్టగానే, అదే రోజు పసి పాపను ముద్దాడి ప్రార్ధించారు. నాకు సిజేరియన్ ఆపరేషన్ జరిగినందున బాధతో ఉన్నాను. ఆ ప్రార్ధనా సమయంలో దర్శనం. రక్షణపొందిన యే మనుష్యుడు సిగ్గుపరచబడడు అనే మెరిసే ఎఱ్ఱని రంగులో కన్పించింది. అమ్మకు కూడా దర్శనం. ఆ రాత్రి పడమట దిక్కు సూర్యుడు ఉదయించాడు. అంతా ఆశ్చర్యపడుతున్నారు. ఒక గదిలో ఏడు పాత్రలు నిండుగా పేర్చబడి వున్నాయి. ఇది ఏమయింది? అనుకున్నదట. ఇక వివాహ జీవితంలో శోధనలు, శ్రమలు, వ్యాధులు ప్రారంభమయ్యాయి. అమ్మ ప్రార్ధిసూ వుంది. ఆమెలో ప్రభువు మాట్లాడారు. ఈమె నీ కుమార్తె కాదు, నా ప్రియ కుమార్తె. గెత్సెమనె ప్రార్ధన చేయి నాకు సమర్పించు" అని స్వరంలో పలికారు.

"చిన్నీ, నీవు నో వా నడిచినట్లు నిన్ను నడి పిస్తాను" అని అమ్మ ద్వారా తెలియజేసారు. నేను నరసరావుపేటలో ఉంటున్నాను. అపొస్తె 6:3లో చెప్పిన విధంగా ఏర్పరచుకొన్న ఏడుగిరిలో నన్ను కూడా చేర్చుకోమని ప్రభువు చెప్పారు. అప్పటి నుండి సంఘ ప్రార్ధనా భారంతో భాద్యతతో కొనసాగించాము. దేవుడు గర్భ ఫలాన్నిచ్చారు. ప్రధమ సంతతి బాబు. పుట్టిన వెంటనే మరణించాడు.

"సర్వాంగ కవచములో, సకల ఆశీర్వాదములు కల్గి, వర్ధిల్లు జ్యోతి ఈ చిన్నారి" అని అమ్మలో చెప్పారు. పాప సహజమైన జ్ఞానంలో లేదు. లోపముందన్నారు. బుద్ధిమాంద్యం ఐ.క్యూ. తక్కువ. సంపూర్ణ ఎదుగుదల లేదు. డాక్టర్లు నడుస్తుందా, సాధారణ పాపలా వుంటుందా అని భయపడ్డారు. నిరుత్సాహపర్చారు. అయినా అమ్మ, నేను, మన ప్రభువు గొప్ప వైద్యుడు, ఆశ్చర్యకరుడు, అద్భుతాలు చేయు దేవుడని పూర్తిగా నమ్మాము. చాలా

ఓర్పు, సహనంతో కనిపెట్టుకున్నాను. స్కూలుకు వెళ్ళే సమయమాసన్నమైంది. అదెట్లు అని భావించాను.

100 రోజులు ప్రార్ధన చేయి, నేనే జవాబిస్తానన్నారు. 1 రాజులు 3 అద్యాయం యిచ్చి హైదరాబాద్ వెళ్ళు భవిష్యత్ బాగుంటుందని చెప్పారు. పాపను డాక్టరు చూచి ప్రతి అనుభవం చాల సహజంగా వుంది. ఆరోగ్యంగా మానసికంగా లోపం లేదు. అందరితో పాటు విద్య నేర్చుకోవచ్చు అని సలహా యిచ్చారు.

"సకల విద్యతో ప్రావీణ్యురాలు కంప్యూటరు బ్రెయిన్". మంచి మాటలు ప్రభువు చెప్పారు. చెప్పిన విధంగా స్కూలులో చాల జయప్రదంగా నడిపిస్తున్నారు. డాక్టరు వైద్య వృత్తిలో ఇదొక అద్భుతమన్నారు".

ప్రభువు అమ్మకిచ్చిన అనుభవాల్లో నాకు కొన్ని యిచ్చారు. అభిషేకమిచ్చారు. సేవకు సిద్ధపరుస్తున్నారు.

చిన్న పిల్లలకు స్వచ్ఛంద సేవ చేయాలన్నారు. ఎండిన ఎముకలకు జీవాన్నిచ్చి నడిపిస్తానన్నారు. బందకాల్లో ఉన్న వారిని నీ దగ్గరకు పంపుతాను అన్నారు.

కృపా నిలయము ప్రేయర్ హాల్ సముద్రం పాయలు చేసాను. నా ఆత్మ కార్యము జరిగిస్తాను. ప్రతి శుక్రవారం నా సన్నిధిలో నిలువు. కృపావరములతో నింపుతాను. గొప్ప దేవుడు నాకున్నాడు. శ్రమలో, బాధలో ఓర్పునిచ్చి గొప్ప ఆదరణలో విశ్వాస జీవితంలో సాగిపోయే కృపనిచ్చారు. నావలె కష్టాలలో నిలిచిన వారికి నిబ్బరంగా వుండేలాగ నా సాక్ష్యం ధైర్యన్ని యివ్వాలని నా ప్రార్ధన.

## ఈతరం సాక్షి సమూహము కృపానిధి సంఘము 6వ సాక్షి



భారతి, అందమైన అమ్మాయి. ఆంగ్లం, తెలుగు భాషలలో మంచి పరిచయంగల వనిత, బాల్యం హైదరాబాదులో సంపన్న కుటుంబంలో హిందూ సాంప్రదాయములో గారాబముగా చూచే తల్లిదండ్రుల పెంపకం అత్తగారిల్లు విజయవాడలో ఉన్నందున ఈ సంఘములో సాక్షిగా ఉండే అవకాశం కల్గింది.

రక్షణానుభవం చాలా వింతగా జరిగింది. శ్రీమతి విజయలక్ష్మి తాతినేని యింటి ప్రక్కనే నివాసమున్న భారతి, ఆమె భర్త, తరుచుగా యింటిని దర్శించడం అనవాయితీ ఉండేది.

ఒక రోజు శ్రీమతి భారతి విజయలక్ష్మి (బేబి) (మొదటిసాక్షి) యింటికి వచ్చింది. బేబి నల్లపుస్తకం చదవుకుంటుంది. "ఆ నల్ల పుస్తకమేమిటాంటీ, చెపుతారా?" అని భారతి అడిగింది. బైబిలు గ్రంధములో యోహాను సువార్త చదువు తున్నాను. యోహాను కధ చాల బాగుంటుంది. క్రీస్తును పరిచయం చేసిన గోప్ప వ్యక్తి అని కొంత సువార్త విశేషాలన్ని వివరించింది.

తలాతోక తెలియని భారతి, విషయాలన్నీ వివరిస్తున్నపుడే పరిశుద్ధాత్మ తాకిడిని అనుభవించింది. వాక్యము రెండంచుల ఖడ్గం. ఒంటిలో గగుర్పాటు లాంటి పులకింత, వింత అనుభవం భారతికి తప్పక బైబీలు చదవాలనే ఆకాంక్ష ఆరంభమయింది. భర్తతో చెప్పింది. బేబీఆంటీతో చెప్పి, చదువుకో అన్నాడు.

అదే రాత్రి కలలో ఒక నదిలో ఉన్నట్లుగా చూచింది. బయటకు వెళ్ళాలంటే నాలుగు ప్రక్కల గోడ మూసికొని పోయి ఉంది. దారి కన్పించలేదు. అయోమయంగా నిలబడినప్పుడు గొప్ప వెలుగు, దానిలో మార్గము కనబడింది. అప్పటి నుండి వాక్యము చదువుతూ దేవునిలో స్థిరపడింది. నేనే మార్గం, నేనే సత్యం, జీవం, వాక్యం, ధైర్యపరచింది. పాస్టరు జేకబ్ జాను గారి ఆధ్వర్యాన్న ఒకసారి విజయ కుమారి, ఉష, రమతో పాటు భారతి కూడా బాప్తీస్మము తీసుకొంది. యింటిలో పూజచేసే

విగ్రహాలన్ని జయట పడవేసింది. భర్త బంధువులు విమర్శించారు. అన్ని తట్టుకొని నిలబడింది. విగ్రహాలు పనమ్మాయికిచ్చి కృష్ణా నదిలో పారవేయమని చెప్పగా, కొన్ని ఖరీదయినవి కారు షెడ్డులో దాచిపెట్టింది. ప్రభువు భారతికి బయలుపరచారు, నిలదీసి అడిగి యిల్లాంతా వెదకి కారు షెడ్డులో దాగిన బొమ్మలు చూచి కోప్పడి మరలా పడవేయించింది. బొట్టుతో పాటు బాప్తిస్మము యిచ్చిన పాస్టరు గారికి ప్రభువు దర్శనములో వారి సతీమణికి స్పష్టంగా గొప్ప సాక్షులగా నిలుస్తారని, ధైర్యంగా నిలబడి బొట్టు త్వరలో తీసివేయగలరని బోధపరచారు. బొట్టుతో బాప్తీస్మము అంగీకరించలేని కొందరు క్రైస్తవుల, విమర్శలకు బాధపడి అవేదనతో ప్రార్థించింది.

"ప్రభువా బొట్టు నిజంగా తప్పు అయితే సిలువ గుర్తు చూపించండి" అని అడిగింది. వెంటనే ఆమె నుదుటమీద బొట్టు స్థానంలో సిలువ గుర్తు గమనించింది. కొన్ని నెలల వరకు మేమంతా ఆ గుర్తును చూచాము. జీవముగల దేవునిని నమ్మినందుకు సాక్షిగా ఉండాలని నిర్ణయించి బొట్టు తీసివేసింది.

చాలా బలమైన ప్రార్థనాత్మ గలదిగా దర్శన వరంలో ప్రభువు అభిషేకించారు. ఉష గూర్చి ప్రార్థిస్తున్నప్పుడు ఒక యౌవనస్తుని కొట్టి గాయపరచి అపస్మారక స్థితిలో గదిలో బస్తాలపై పడి ఉన్నట్లుగా కన్పించింది. ఎవరో చనిపోయిన స్థితి అనుకున్నారు. ఉష భర్త రామకృష్ణ గారి మరణము వారి ఏకైక కుమారుడు దేవునికి విరోధముగా నిరుత్సాహంలో నీర్సపడి పోయాడు.

భారతి దర్శనం ఉష కుమారుని అసహాయ స్థితి. విజయకుమారి, రెండవ సాక్షి గురించి దర్శనములో గుఱ్ఱాల రధాలు తీవ్రంగా ఉగ్రతతో వస్తునట్లు చూపారు. అదే సమయములో పోరాటము ఎదుర్కొనవలసి వచ్చింది యింట్లో ఆ సమాధానం. నా కోసం నా బిడ్డల కోసం ప్రార్థించినప్పుడు ప్రార్థన లేమి, విశ్వాసంలోఓ దిగజారిన స్థితి దర్శనంలో స్పష్టంగా చెప్పి హెచ్చరించారు.

సంఘ అభివృద్ధికి వ్యక్తిగంతగా దర్శించి రక్షించిన కొందరిలో జయలక్ష్మి ఒకరు. ఇంటింటి సువార్త, ప్రార్థన పరిచర్య చేసి దేవుని మహిమ పర్చే భారతి ప్రభువులో గొప్ప సాక్షిగా నిలవాలని ప్రార్దిస్తూ.....గ్రేస్ విజయ.

# ఈతరంసాక్షి సమూహం కృపానిధి సంఘము పాస్టరు రెవ. జాకబ్. పి.జాన్ గారి జీవిత సంగ్రహం

ఇంత వరకు యెహోవా మనకు సహాయము చేసెను.

గడచిన సంవత్సరములో ఎబినెజర్ గాను, ఈ రోజున ఇమ్మానుయేలు గాను, రాబోయే రోజులలో యెహోవా యీరేగాను నమ్ముటకును చెప్పుటకును సాధ్యమైన ఒక్కొరికి యెహోవా దయ నిరంతరము ఉండును. దావీదు చెప్పినట్లుగా "నా ప్రభువా యెహోవా యింతగా నీవు నన్ను హెచ్చించుటకు నే నెంతటి వాడను. నా కుటుంబము ఏపాటిది" అని మేము కూడా చెప్పగలము.

1976వ సంవత్సరములో సెప్టెంబర్ నెలలో గుంటూరు జిల్లా చిలువూరు గ్రామానికి ప్రభువైన క్రీస్తు మమ్ములను తన పరిచర్యకు నడిపించినాడు. జీవిత సౌకర్యాలు తక్కువగా ఉన్నను భాషా సమస్య ఉన్నది అని తెలుసుకొని సొంత రాష్ట్రమైన కేరళాను విడిచిపెట్టి ఆంధ్రా రాష్ట్రంనకు వచ్చుటకు ప్రేరేపించిన క్రీస్తు కల్వరి ప్రేమయై ఉన్నది. పౌలు చెప్పినట్లు "క్రీస్తు ప్రేమ నన్ను బలవంతము చేయుచున్నది. ఈ క్రీస్తు వలన నేను నా భార్య ఇద్దరు పిల్లలతో కలసి చిలువూరు రావటానికి కారణమైయున్నది.

చిలువూరు గ్రామములో రెండు సంవత్సరములు దేవుని పరిచర్య చేయుటకు దేవుడు సహాయము చేసినాడు. విస్తారమైన పరిచర్య నిమిత్తమై చిలువూరులోనే ఉంటూ రెండు సంవత్సరములో తెనాలి మరియు విజయవాడ పట్టణం నిమిత్తమై ప్రార్థించుచుంటిమి. ఈ సమయంలో దేవుడు ప్రేరేపణ ద్వారా Dr. Rev. T.C. జార్జి గారి ద్వారా విజయవాడ పట్టణములోనికి వెళ్లమని సలహా ఇచ్చినారు. ఈ లాగున దేవుడు దర్శనము యిచ్చి విజయవాడ పట్టణంలోనికి మమ్ములను కుటుంబముతో పరిచర్య కొరకు నడిపించినారు. 1979 జనవరి 8వ తారీఖున నేను నా భార్య లీలమ్మ, సజీ, శ్యామ్, కుటుంబముతో విజయవాడలోని విధ్యాదరపురంలో దేవుని పరిచర్య కొరకు వచ్చితిమి. ఆ దినము నుండి ఈ దినము వరకు పరిచర్య

చేయుచున్నాము.

1979 జనవరి 14న ఆదివారం రోజున గరిమెళ్ల యేసుదాసు గారు, రాహేలమ్మ గారి యొక్క ఇల్లు గాలి వానలో పడిపోయిన మొండి గోడలో మేము ఆరాధన ప్రారంభించుటకు దేవుడు సహాయము చేసెను. మాకు ఆరాధన చేయుటకు యోగ్యమైన ఒక స్థలం మాకు వుండి వుండలేదు. గాలి తుఫాను వలన పై కప్పు లేని మొండి గోడ నీడలో మొదటి ఆరాధన జరిగినది. పై కప్పులేని మొండి గోడల నీడలో ఆరాధన ప్రారంభించితిమి. ఈలాగు ప్రారంభించిన సంఘమును "నేను నా సంఘమును కట్టుదును" అని ప్రభువు చెప్పిన వాగ్దాన రీతిగా (ముత్తయి - 16:18) దేవుడు ఫిలదెల్ఫియా ఎ.జి. సంఘమును అభివృద్ధి పరచుచున్నారు. దేవుని ఆత్మ ప్రేరేపణ వలన 21 రోజులు అనగా ఫిబ్రవరీ నెలలో ఉపవాస ప్రార్ధనలు జరిపినాము. ఆ ఉపవాస ప్రార్ధన ముగింపులో దేవుని కృప చేత ఐదుగురు బాప్తీస్మము పొందిరి. మార్చి నెలలో మరలా ఐదుగురు బాప్తీస్మము పొందిరి. ఈ లాగున సంఘమును అభివృద్ధి లోనికి నడిపించిన దేవునికి స్తొత్రములు. సంఘము యొక్క ప్రారంభ దినములలో బాష తెలియకుండా ఉండుట వలన చాలా ఇబ్బందులు ఎదుర్కొంటిమి. అలా వుండగా టీచరు దానమ్మ గారు ఆరాధనలోను తర్జుమా చేయుటలోను తోడ్పడినారు. వర్షాకాలం వచ్చినప్పుడు పైకప్పులేని మొండి గోడలో ఆరాధన చేయటం ఇబ్బంది ఏర్పడినది. ఈ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఎటు తోచని పరిస్థితిలో దేవుడే ఒకరి ద్వారా మఱ్ఱి చెట్టు ప్రాంతములో ఆరాధన చేయుటకు అవకాశము ఇచ్చినారు. దేవుని కృప వలన సంఘము అభివృద్ధి పొందుట వలన అక్కడ నుండి బైపాస్ రోడ్డు దగ్గర అద్దెకు స్థలము తీసుకొని పూరిపాక వేసితిమి. ఇలాగున సంఘం బలముగానూ, సంతోషముగాను మరియు దీవెనకరముగాను అభివృద్ధి చెందుచున్నది. 1980వ సంవత్సరములో చోడవరం గ్రామములో కలతోటి వెంకటేశ్వర రావు (లేటు) గారి ఇంటి దగ్గర సంఘం ప్రారంభించినాము. దేవుడు అక్కడ పరిచర్యను అభివృద్ధి పరచుచున్నాడు.

1984 జనవరి 12వ తారీఖున దేవుడు మమ్మును దీవించి మాకు

కుమారుని (బ్లెసిన్) అనుగ్రహించినారు. ఈ లాగున దీవెనకరముగా మా పరిచర్య సాగుచుండగా వేదన కరమైన సంఘటనలు జరిగినవి. 1984 జూన్ 14న మా రెండవ కుమారుడైన శ్యామ్ మెదడు వాపు వ్యాధి ద్వారా క్రీస్తునందు నిద్రించినాడు. ఆ దుఃఖకరమైన పరిస్థితులలో దేవుడు మమ్ములను కూడా యోబు భక్తుడు చెప్పినట్లు "యెహోవా యిచ్చెను యెహోవా తీసుకొనెను" అను మాటను బట్టి మమ్మును ఆదరించిన తన పరిచర్యలో ముందుకు కొనసాగించెను. అలా ఉండగా 1985మే 5న ఆరాధన మందిరము కాలిపోయినది. అక్కడ నుండి మన ఎ.జి. సంస్థ మరియు విశ్వాసుల సహాయంతో దేవుని కృప వలన ఫిలడెల్ఫియా మందిరము కొండ మీద కట్టబడినది. ఈ మందిరము 1986 ఫిబ్రవరి 4న దేవుని సన్నిధిలో ప్రతిష్టింపబడినది.

1985 అక్టోబరు 17వ తారీఖున దేవుడు మమ్మును దీవించి మాకు కుమార్తెను (షర్లీ)ని అనుగ్రహించినారు. ఇలాగున మా పరిచర్యను అభివృద్ధి పరచుచుండగా 1994 సెప్టెంబరు 18న విజయవాడ, గాంధీనగర్‌లో కృపానిధి సంఘం ప్రారంభించబడినది. ఈ కృపానిధి సంఘం మొదటి ఆరాధనలో బేబిగారు, విజయ గారు, ఉషా గారు, భారతి గారు, రమా గారు, గ్రేస్ విజయ గారు మరియు చిన్ని గారు ఉండిరి.

ఈ విధంగా పరిచర్య అభివృద్ధి చెందుచుండగా మా పెద్ద కుమారుడు సజీ (చార్ల్స్ పి. జాకబ్) దేవుని పిలుపు అందుకొని ఎస్.ఎ.బి.సి. (S.A.B.C.) బెంగుళూరులో 3 సంవత్సరములు ఎమ్.డివ్ (M.Div.) చదువు పూర్తి చేసి మాతో పాటు పరిచర్యలో కొనసాగుచున్నారు. 2002 అక్టోబరు 23వ తారీఖున మా కుమారుడు సజీకి వీనాతో పరిశుద్ధ వివాహము జరిగినది. ఆమె కూడా మా కుమారునితో పాటు మా పరిచర్యలో కొనసాగుచున్నది.

1979వ సంవత్సరము నుండి 2004వ సంవత్సరము జనవరి 8వ తారీకు వరకు ఉన్న దీర్ఘమైన 25 సంవత్సరములు తండ్రి కుమార పరిశుద్ధాత్మ దేవుని కృప వలన ఫిలదెల్ఫియా ఎ.జి. సంఘము అభివృద్ధి చెందుచున్నది. మరియు మాతోపాటు సహకరించుచున్న ఆత్మీయ సంరక్షకులు, ప్రార్థనా గ్రూపులు, విశ్వాసులు, యవ్వనస్తులు వారి యొక్క

ప్రార్థన సహకారములు వలన ఫిలడెల్ఫియా ఎ.జి. సంఘమును అభివృద్ధి పరచుచున్నారు.

యెహోషువా చెప్పిన విధముగా "నేను నా కుటుంబమును యెహోవాను సేవించెదము" అను నిర్ణయము చొప్పున మా ఈ చిన్న కుటుంబానికి దేవుడు యిచ్చిన భాగ్యమునకు దేవునికి కృతజ్ఞతలు తెలియపరచుచున్నాము. మా కుటుంబము కొరకు మరియు ఫిలదెల్ఫియా ఎ.జి. సంఘం నిమిత్తము ప్రార్థన చేయమని మనవి చేయుచున్నాము.

# ఈతరం సాక్షి సమూహం
# కృపానిధి సంఘములో ఒక సాక్షి జలజ

నా పేరు జలజ. నేను హిందూ సాంప్రదాయములు, ఆచారములో పెరిగిన దానను. ఎన్నో పూజలు వ్రతాలు చేసిన దానను. నాకు వివాహము రామచంద్రరావు గారితో జరిగినది. ఆయన రైల్వే డిపార్టుమెంటులో బాధ్యత కలిగిన ఉద్యోగి. మాకు పిల్లలు కలుగలేదు. మావారు ఆల్కహాల్‌కి బానిస అయ్యి నన్ను పట్టించుకునే స్థితిలో వుండేవారు కాదు. అ సమయాల్లో నేను హిందూ దేవుళ్ళనందరిని పూజించే దాన్ని. వ్రతాలు చేసేదాన్ని కాని ఏమి ప్రయోజనం లేదు. అన్ని విధములుగా నేను అలసిపోయి కృంగివున్న తరుణంలో మా అక్కయ్య కుమార్తె శ్రీదేవి దేవుని నమ్మిన బిడ్డ. ఆమె వచ్చి ఏసు ప్రభువుని నమ్ము, ఆయన విడుదల ఇస్తారు అని చెప్పింది. ఎందరో త్రాగుచున్న వారిని దేవుడు మార్చారు అని ఆ విధంగా దేవుడు నన్ను ఏర్పరచుకున్నారు. ఏ సంఘానికి వెళ్ళాలో, ఎక్కడ ఆత్మలో ఎదుగుతామో తెలియని నన్ను తాడేపల్లిలో శ్రీదేవి వాళ్ళ సంఘమునకు కృపానిధి సంఘంలో ఉన్న ఉష గారు వెళ్ళి ఆమె సాక్ష్యం చెప్పినప్పుడు విని నన్ను కృపానిధి సంఘమునకు శ్రీదేవి నడిపించింది. 2001, ఫిబ్రవరి నెలలో వెళ్లి నేను జాకబ్‌జాన్ పాస్టరు గారి ద్వారా దైవ వర్తమానం విని బలపడి 2001 మే నెల 25వ తారీఖున వారి ద్వారా బాప్తిస్మము పొందాను. అప్పటి నుండి ఇప్పటి వరకు నా భర్త నా ప్రార్ధనా జీవితానికి ఎంతో సహకరిస్తున్నారు. ఎక్కడ బహిరంగ సభలు జరిగినా నన్ను తీసుకొని వెళ్ళేవారు. కాని ఆయన మందిరానికి వచ్చే వారు కాదు. దేవుని మహా కృప వలన 2003వ సం॥లో శాంతి అనే సహోదరిని, నన్ను జతపరచి దేవుని సువార్త చెప్పుటకు, పరిచర్యకు, నన్ను దేవుడు, వాడుకొంటున్నారు. అలా సాగుతున్న సమయంలో ప్రభువు పరిశుద్ధాత్మ దేవుడు నా భర్తకు వాగ్దానమిచ్చి 2004లో నా భర్తను మందిరానికి నడిపించుకొని వచ్చారు. ఇప్పుడు నా భర్త 1 సం॥ నుండి ఎటువంటి మత్తుపానీయములు త్రాగుట లేదు. దేవుడు తప్పిస్తున్నారు. కాని కొన్ని నెలల క్రితం నా భర్త డిప్రెషన్‌కి లోనై అనారోగ్యంతో బాధపడి మానసిక వైద్యుని వద్ద ఎన్నో మందులు వాడారు. కానీ ఏ మందులు

ఆయనను బాగు చెయ్య లేదు.  కృపానిధి సంఘంలో విజ్ఞాపన ప్రార్ధన వరముగల రమా ఆంటీ ద్వారా పరిశుద్ధాత్మ దేవుడు మాట్లాడి ప్రార్ధనపరులచే నా గృహంలో ప్రార్ధన సమావేశాన్ని సిద్ద పరచిసంఘస్తుల ప్రార్ధనచే, పాస్టరు గారు, పాస్టరమ్మ గారు, కేరళ నుండి వచ్చిన సమూయేలు పాస్టరు గారి ప్రార్ధనలవలన నా భర్త రామచంద్ర రావు డిప్రెషన్ నుండి బయటపడి దేవుడిచ్చిన ఆరోగ్యము ఆయుష్యుతో ఉద్యోగము చేయగలుగుచున్నారు. మా కుటుంబంలో నల్గురు అన్నదమ్ములు.  నేను పెద్ద కోడలిని.  నేను మాత్రమే దేవుని, నామములో రక్షింపబడ్డాను.  రామచంద్రరావు గారి రక్షణ కొరకు మాకు కల్గిన రక్త సంబందీకులందరి రక్షణ కొరకు ప్రార్ధించమని కోరుతూ ఈ నా సాక్ష్యం ద్వారా అనేకులు రక్షింపబడాలని దేవుని ప్రార్ధిస్తున్నాను.  ఈ సాక్ష్యం దేవుడు దీవించును గాక. వందనములు.

## ఈతరం సాక్షి సమూహం
## కృపానిధి సంఘములో ఒక సాక్షి శ్రీమతి శ్రీదేవి

హిందూ మతంలో ఆశక్తి గల నేను బాల్యం నుండి పూజలు యిష్టంగా చేస్తూ ఉండే దానిని. నా పేరు శ్రీదేవి. వివాహం నరేంద్ర గారితో దేవుడు యిద్దరు బిడ్డలనిచ్చారు బాబు, పాప. పాపకు గుండెలో రంధ్రం ఏర్పడడం వల్ల ఆపరేషను తప్పదని వైద్య సలహా మేరకు లక్షరూపాయలు వ్యయంతో 5 సంవత్సరాల బిడ్డకు చికిత్స చేయవలసివచ్చింది.

ఆర్థికంగా చాల పేద స్థితి. భర్త ఆటో డ్రైవరు. చాలీచాలని ఖర్చులతో జీవనం. ఆదుకునే తల్లిదండ్రీ మూత్ర పిండాల వ్యాధి, క్షయతో నాకు దూరమయ్యారు. బంధువులంతా నామకార్థంగా పలకరించడానికి కూడా సమయం లేని వారుగా ఉండేవారు. ఒంటరితనం బాధ కన్నీటి లోయలో గడిపే రోజుల్లో జలజ పిన్ని సహవాసం కృపానిధి సంఘం పరిచయమయింది.

గతంలో ప్రభు ప్రేమ గూర్చి మాయింటి దగ్గరవారు పరిచయం చేస్తూ మన విన్నపాలనే తుఫానులో పరలోకం మీద మనవులనే బాంబులను కురిపించాలి. “దేవా, నా ఆర్థిక పరిస్థితి నీ జోక్యం నా కెంతో అవసరమో నీకు తెలుసు” అని ప్రార్థించాలి అని చెప్పింది.

బైబీలు ఎలా చదవాలో, ప్రార్థించాలో నేర్పింది మత్తయి 7:7 అడుగుడి మీకియ్యబడును వాగ్దానము చేబూని ప్రార్థించాను. పాపుల రక్షకుడు క్రీస్తు అపదలో ఆదుకొనే దేవుడు క్రీస్తును దృఢ విశ్వాసంతో అంగీకరించినందుకు ఆత్తమామలు బంధువులు తృణీకరించారు, విమర్శించారు. ఏది ఏమైనా నేను వినలేదు. నా యేసు నాకై మరణించిన క్రీస్తును నమ్మాను. గట్టి విశ్వాసంతో బాప్తీస్మము పొందాను.

ఈ స్థితిలో మూడు సంవత్సరాల పాపకు వైద్య సదుపాయం లేక సరియైన అహారాన్నివ్వలేక అల్లాడిపోయాను. పాప నీరసించిపోయింది. పుట్టపర్తిలో ఉచితంగా చికిత్స అని వెళ్ళాము ఫలితము లేదు. మా చిన్నమ్మ

జలజ ద్వారా దేవుడు కృపానిధి సంఘము పరిచయం ఆ సంఘానికి నూతన రూపమిచ్చి నిర్మించి ధ్వజము గా నిలిచిన రెండవ సాక్షి విజయగారి భర్త చౌదరీ గారి కుటుంబము నాకు ఆర్థికంగా సహాయం చేసారు. ఎంతో విజ్ఞాపన ప్రార్థన సహకారాన్ని అందించి ఆదరించారు ఎంతో గొప్ప మేలు చేసిన వారి కుటుంబాన్ని దేవుడు దీవించాలని ప్రార్థించాము. కృపానిధి సంఘములో సభ్యులు ప్రార్థించారు.

అన్యులైన బంధువులు కూడా కొంత సాయపడ్డారు. “ప్రభూ, ఆపరేషను లేకుండా స్వస్థత కావాలి లేదా ఆర్థికంగా సహాయంచేయుడి” అన్నీ కన్నీటి ప్రార్ధన ఫలితమే పాపకు స్వస్థత, 19-9-2002లో ఆపరేషను జరిగిన నాటి నుండి నేటి వరకు ఏ అనారోగ్యం సోకని రీతిగా ప్రభువే కాపాడుచున్నారు.

నా కుటుంబము మా జీవితపర్యాంతం సజీవుడైన కృపామయుడైన ఆ దేవుని వెంబడించడానికి నిర్ణయించుకొని సేవిస్తూ అరాధిస్తున్నాము. మా ఈ నిర్ణయాన్ని దేవుడు స్థిరపరచి, మా ఈ సాక్షము బట్టి అద్భుతకరుడు ఆలోచన కర్త బలవంతుడైన ప్రభువు నిత్యుడగు తండ్రి సమాధానకర్తను సేవిస్తూ అనేకులు ప్రభుమార్గాని అనుసరించాలని మేము ఏసు ప్రభువు పాదాల వద్ద మనవి చేస్తున్నాము.

ఈ సాక్షమును దేవుడు దీవించుగాక.

## ఈతరం సాక్షి సమూహం కృపానిధి సంఘములో ఒకసాక్షి శ్రీమతి పార్వతి

నేను ఉన్నతమైన కుటుంబములో జన్మించి హిందూ సాంప్రదాయంలో జీవించాను. బాల్యము నుండి యేసు క్రీస్తును ఎరుగుదును. యేసు ఉత్తముడని రుచిచూచి తెలిసుకొన్నా. మేనత్త గారి నుండి తిమోతివలె దైవక్రమానుభవాన్ని పొందాను. ఆమెనన్ను పెంచారు.

2 తిమోతి 3:14 క్రీస్తు యేసునందుంచవలసిన విశ్వాసము ద్వారా రక్షణార్ధమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధలేఖా సమూనాలను బాల్యము నుండి నీవు ఎరుగుదువు గనుక నీవు రూఢియని తెలిసికొన్నది ఎవరి వలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలుసుకొని వాటి యందు నిలకడగా వుండుము.

మా మేనత్త గారు వాక్యములో జీవాన్ని నాలో స్థిరపర్చినందున నాకు చిన్న తనంలో, ఇంకా లోక పోకడలు అర్ధముకాని 16 సంవత్సరాల ప్రాయంలో విజయవాడలో గొప్ప బలగమున్న సాంప్రదాయ కుటుంబంలో శ్రీ రమణగార్ని భర్తగా పొందాను. అత్తగారింట్లో నిత్యం విగ్రహాల పూజ చేయవలసివచ్చేది. విగ్రహాల ముందు కూర్చుని ఉన్నా సరే, నాకు ఆ విగ్రహాలనే గ్రహింపుకు దూరమై మనసంతా ఆ క్రీస్తు ప్రభుని ధ్యానంలో ప్రార్ధన చేసికొనేదానను. పూజలు చేసే పద్ధతే నాకు తెలీదు. భర్తతో ఎంత సౌమ్యంగా వుండాలో, ఎలా నడచుకోవాలో తెలియని అమాయక స్థితి.

పుట్టింట్లో అతి గారాబంగా పెరిగాను. నా భర్తకు పూర్తిగా లోబడి వినయంగా వుండాలంటే బాధకల్గేది అసహనంతో వాదనకు దిగి చాల చిరాకు కల్గించేదాన్ని. మరింత ఎక్కువ త్రాగేవారు. పిల్లలు పుట్టారు. నిజమైన సంతోషం లేదు. ఆచారాల్లో లీనమయ్యాము.

నా హృదయంలో తపన, ఆరాటము బాల్యంలో క్రీస్తుతో జీవనం నన్ను వెంబడిస్తుంది. ఎట్లైనా దైవారాధనలో పాల్గొని క్రీస్తుతో సత్సంబంధాలు కల్గి వుండాలనే ఆసక్తి నాకు ఎక్కువయింది. క్రీస్తు యేసు ఒక్కరేనని నేడు

రేపు ఏకరీతిగా వుండేవారు. తప్పి పోయిన కుమారుని క్షమించి చేతుల్లోనికి తీసుకొని ఆదరించిన ఆ ప్రభువు ప్రేమ నా భర్తను తప్పక సరిచేస్తుంది నమ్మాను. పరిశుద్ధాత్మ బలం నన్ను వెన్నంటి ధైర్యపరచేది.

కృపానిధి సంఘంలో 6వ సాక్షిగా వుంటున్న అందమైన యవ్వన విశ్వాసి నమ్మకమైన సాక్షాన్ని విన్నాను. ఆమె భారతి. ఆమె వ్యక్తిగత ఆత్మీయ సేవ నన్ను ప్రభావితం చేసింది. సువార్తను బోధించు వారి పాదములు ఎంత సుందరమైనవో, ఆమె నిజంగా ఎంతో సుందరంగా వుంటూ దేవుని కొరకు నడుముకట్టుకొని ఇంటింటికి వెళ్ళి తను నమ్మిన విశ్వాసాన్ని చెప్తూ విలువైన ప్రార్ధన చేస్తూ, దర్శన వరం కల్గి, నన్ను వెన్నంటి ప్రోత్సహించింది. నన్ను నా కుటుంబానికి రక్షణకై ప్రభువు తనను పేతురు కోడి కూతలో పశ్చాత్తాపపడిన రీతిగా వాడుకున్నారు.

భారతి మమ్ములను కృపానిధి సంఘానికి పాస్టరు జేకబ్ జాన్ గారికి సతీమణికి పరిచయం చేసారు.

వారి ఆప్యాయత, నిజ క్రైస్తవ జీవితం, వారి సౌమ్య ప్రవర్తన, బోధనలు మాకు చాల నచ్చాయి. నాటికి నేటికి వారు మా ఆత్మీయ తల్లిదండ్రులుగా ప్రేమతో ఆదరిస్తున్నారు.

యిర్మియా 33:3 నాకు మొరపెట్టుము. నేను నీకు ఉత్తరమిచ్చెదను. నీవు గ్రహింపలేని గొప్ప సంతులను గూఢమైన సంగతులను నీకు తెలియజేతును. భారతి స్నేహంలో దేవునితో ఎన్నో విషయాలు నేర్చుకోగల్గాను.

నా భర్తలో మెల్లమెల్లగా మార్పు చూచాను. నాతోపాటు మందిరానికి వెళ్ళాలనే కోరిక ఆయనలో కల్గించింది ఆ క్రీస్తు మాత్రమే.

ఎంత పాపినైనా మార్చగల శక్తి ఆ దేవునిదే. ఎందరో బంధువులున్నారు. మా వారిని గమనిస్తూ సలహాలు ఇస్తూ చెడు సహవాసాలు మానమంటే విన లేదుకాని వారికి వారే మందిరానికి రావడం ప్రారంభించారు. గతంలో 10 సుదీర్ఘ సంవత్సరాలు దుఃఖము వేదనలో

గడిపాను. ప్రభువును బాల్యంలో ప్రేమించిన పునాది నన్ను నా కుటుంబాన్ని ఆయన కృపలో నిలబెట్టింది. ఒక రోజు ఆకస్మాత్తుగా గొప్ప నిర్ణయం ఆయనలో కల్గింది.

దేవుని సన్నిధిలో నిలచి "ప్రభూ, నేను ఒక నిర్ణయానికివచ్చాను. ఈ రోజు మొదలుకొని త్రాగుడు పూర్తిగా మానివెయ్యాలనే నిర్ణయించుకున్నాను. దయతో అట్టి శక్తిని దయచేయండి" అని పట్టుదలతో మొరపెట్టారు. గతంలో హోమియోపతి వైద్యం వాడినా మానలేనివారు దేవునికి ప్రార్థించగానే ప్రార్థన వినెడు పావనుడు ప్రార్థన చేయ నేర్పించి, చేసిన ప్రార్థనలకు జవాబుగా అప్పటి నుండి ఇప్పటి వరకు ఆ వ్యసనాన్ని సైతాను బంధాల నుండి విడిపించి త్రాగుడు పూర్తిగా మానివేసారు. ఎన్నో శోధనల నుండి విడిపించారు. గతంలో కుటుంబమంతా ఉండిన ఆత్మహత్యా ప్రయత్నం నుండి తప్పించారు. దేవుని మహా కృపను బట్టి నేటికీ సజీవ సాక్షాలుగా నిచిచిన ఆ ప్రభువు స్తోత్రనీయుడు. ఆరాధనకు పాత్రుడు. దేవునికి స్తోత్రం హల్లెలూయ.

మాది ఉమ్మడి కుటుంబము మా వారికి చాలా మంది అన్నయ్యలున్నారు. మా వారిని చాలా ప్రేమగా చూసేవారు. దేవుని నమ్మనందువల్ల వ్యతిరేక భావంతో చిన్న చూపు చూస్తూ బాధించేవారు. ప్రేమించే ప్రేమే ద్వేషించినపుడు ఎంతో కనికరము గల దేవుడు మమ్ములను ప్రేమతో నిలబెట్టారు.

నా భర్తలో వింతైన ప్రవర్తన మార్పు గమనించి ఏదో అత్మీయ శక్తితో నడిపించ బడుచున్న స్థితి మా రక్షణానందాన్ని ప్రత్యక్షంగా చూస్తూ మా వారి పట్ల నమ్మకం కుదిరి, షాపు తాళాలు యిచ్చారు. పురుగులు తినివేసిన పంటను మీకిస్తానని యేవేలు గ్రంథంలో చెప్పబడిన రీతిగా అజ్ఞానంతో పోగొట్టుకొన్న వాటిని యిప్పించిన శక్తిమంతుడు ఆ యేసు క్రీస్తు.

నేడు నా భర్తను సామెతలు 16:16లోవలె బంగారము వెండి కన్నా బుద్ధిజ్ఞానములు శ్రేష్టమైనవిగా ఆలోచన కర్తగా దేవుడే నా భర్తకు జ్ఞాన

వివేకములిచ్చారు. నేడు నా భర్త రమణగారు వ్యాపారములో మెళకువలతో ఎంతో మందికి సహాయ సహకారాలందిస్తూ, దేవుని దీవెన అందుకుంటున్నారు.

ద్వితియోపదేశ కాండము 28 అధ్యాయములో దీవెలనన్నీ వాగ్దానమిచ్చారు. ముఖ్యంగా నిన్ను పైన ఉండేలా దీవిస్తాను. క్రింది వాడివిగా ఉండవు. తలగా ఉంటావు తోకగా కాదు. యివన్నీ నెర వేర్చారు. మా కుటుంబాలలో ఎవరికీ అమెరికా సంబంధం అనే అనుభవం లేదు. మా బిడ్డలు కూడా విశ్వాసంతో ప్రభుపుపై ఆధారపడి ప్రార్థించగా మా పెద్దమ్మాయికి అమెరికా ఇంజనీరుతో ఘనంగా వివాహం జరిపించి అక్కడ నివసించే ధన్యతనిచ్చారు. రెండవ అమ్మాయికి పూనేలో మంచి విశ్వ విధ్యాలయంలో ఎమ్.బి.ఎ. చదివే కృపయిచ్చారు. మా ఏకైక పుత్రుడు వాళ్ళ నాన్నగారికి సహాయ పడుతున్నాడు. తనను నమ్మిన వారికి ఆశ్రయం, కోటగా రక్షణ కర్తగా యజమానిగా నిలిచే గొప్ప దేవుడు మాకున్నాడు. మా బంధువులలో తోటి కోడలు వారి అబ్బాయి, కోడలు నేడు ప్రభువుని విశ్వసిస్తున్నారు. మా బావగారు వాళ్ళబ్బాయి త్రాగుడుకు బానిసలై మరణించారు. ఆస్తి పోగొట్టుకొన్నారు. వారు ఇప్పుడైతే గొప్ప విశ్వాసంతో ధైర్యంతో దేవునికి దినదినమూ దగ్గరగా జీవిస్తున్నారు.

దేవుని ప్రేమించే సాక్షి సంఘము మంచి కాపరి ఉన్నచోట ఎన్నో అద్భుతాలు జరుగుతాయి అనే సత్యం మా పట్ల ఋజువయింది. ఎట్టి సమస్యలున్నా దేవుని సన్నిధానంలో అప్పగించగల్గితే నమ్మదగిన దేవుడు సమాధానాధిపతి తెల్పిన విధంగా నమ్ముట నీవలనైతే సమస్తము సాధ్యమే.

చదువరులను దేవుడు దీవించాలని, మా బంధువులు కూడా ఈ గొప్ప విశ్వాసాన్ని అంగీకరించే విధంగా ప్రార్థిస్తున్నాను. దేవునికే స్తుతి ఘనత మహిమ కలుగుగాక ..... అమెన్.

# ఈతరం సాక్షి సమూహం కృపానిధి సంఘములో ఒకసాక్షి శ్రీమతి స్వాతి



నేను సదాచారాలు గల హిందూ కుటుంబానికి చెందిన స్వాతిని. నాకు యిరవై సంవత్సరాల వయస్సులో వివాహం మంచి పేరుగల సాంప్రదాయముగల గొప్ప మనస్సుగల వ్యక్తితో వివాహం జరిగింది. శ్రీ చింతలపూడి బుచ్చి రంగారావు గారు మా మామగారు. వారి పెద్ద కుమారుడు శ్రీ సుధాకర్ నా భర్తగారు శ్రీమతి శివకుమారి గారు మా అత్తగారు. వారికి నలుగురు కుమారులు. ఏకైక పుత్రిక శాంతి. నేను పెద్ద కోడల్ని. మాది బట్టల వ్యాపారం విజయవాడ, వస్త్రలత షాపు నెం. 14.

చాలా కాలంగా మేము క్రీస్తుకు అపరిచితులము. క్రైస్తవ జీవితం అంటే యేమీ తెలియదు. అందరము విగ్రహారాధకులమే. గుళ్ళో పూజలు పండుగలు ఆచారాలు అన్నీ మామూలే. మా భర్తగారి తమ్ముడు డా॥గిరి కర్నూలులో ఎమ్.బి.బి.ఎస్. చదువుకున్నారు. చండీఘర్‌లో ఎమ్.డి. చదివారు.

దేవుని మహాకృప వలన స్నేహితుడు జోయిల్‌గారు అంద్రేయ పేతురులను క్రీస్తుకు పరిచయం చేసినట్లు డా॥గిరికి జోయిల్ గారు ప్రభు ప్రేమను గూర్చి సాక్షమిచ్చారు. వారి భక్తి జీవితానికి ప్రభావితం అయిన గిరి, క్రీస్తును స్వంత రక్షకునిగానే స్వీకరించారు. వారి కుటుంబీకులు నేడు యిరవై రెండు మంది నిత్యం కుటుంబ ప్రార్థనతో దేవుని కృపలో వర్థిల్లే కృపకు డా॥ జోయల్ పునాదిగా నిలిచారు.

డా॥ గిరిధర్ బాల్యం నుండి నిజ దేవుడి పట్ల ఆసక్తి కల్గి రామాయణం, మహా భారతం, ఓంశాంతి యివన్నీ చదివాడు. అసలు దేవుడు ఎవరు? ఏమి సందేశానిస్తున్నారు? కనుగొనుట ఎట్లు? అ ప్రశ్నలకు యేసే జవాబు అని జోయల్‌గారి దేవుడు క్రీస్తు సమాధాన మిచ్చారు. బైబిలు పఠనములో దేవుడే సజీవంగా వాక్య రూపంలో నాడు నేడు మారని

జీవం గల దేవునిగా కనుగొన్నారు. క్రీస్తుపై దృష్టి నిలిపి సర్వ శక్తుడని వృద్ధి పరిచే మంచి దేవుడని సమృద్ధి జీవాన్నిస్తారని చెప్పారు.

దేవుని మహా కృపలో గొప్ప వైద్యునిగా విదేశాల్లో లండన్‌లో ఎమ్.డి. న్యూరాలజీలో ఉద్యోగిగా స్థిరపడ్డారు. సతీమణి మాల కూడా ఒక డాక్టరు హిందూ వనిత ప్రభువును స్వీకరించారు. దంపతులు దైవ సేవలో సాగిపోతున్నారు. యింతలో మా అత్త మామ గారు గిరి గారిని విదేశాల్లో దర్శించారు. గిరి ఎంతో భారంతో క్రీస్తు నిజ రక్షకుడని వారిని పూజలకు దూరంగా ఉండి ప్రార్దించమని పదేపదే హెచ్చరిస్తూ ప్రాదేయ పడేవాడు. ఎన్నో సంవత్సరాలు గిరి కన్నీటితో ప్రార్థించే వారట.

తిరిగి స్వదేశానికి చేరిన మా మామ గారు అత్తగారు అనుకోని రీతిగా ఒక సంఘాన్ని దర్శించి, ఆ వాక్యానికి ప్రసంగానికి ప్రభావితులై దేవుని సర్శతో, మెల్లని స్వరాన్ని విని దేవుని రక్షణానుభవాన్ని పొందారు. అత్త గారు తీరిగ్గా అనుకరించారు. బైబులు, దేవుని పుస్తకాలు, జీవిత చరిత్రలు నాశ్రయించి ఆత్మీయంగా బలపడ్డారు.

గతంలో నేను విగ్రహాలన్నీ క్రమంగా కడిగి పూజలు చేసేదాన్ని. ఒక రోజు "యివన్నీ వ్యర్థమే" అన్న స్వరాన్ని విన్నాను. ఆ రాత్రి స్వప్నం ద్వారా హెచ్చరిక పొందాను. క్రీస్తును నమ్మాలి అనే ఆశ కల్గింది. బైబీలు పుస్తకాల చదవడం ద్వారా దేవుని గూర్చి తెలుసుకున్నాను. చాలా సార్లు మరో లోకాన్ని చూచేదాన్ని నాకు ప్రవేశము లభించేది కాదు. ప్రతి వ్యక్తికి నోసటమీద బొట్టు లేదు. అప్పటిలో ఆకలకు అర్థం నాకు తెలియ లేదు. బాప్తీస్మ అనుభవంలో నొసట బొట్టు తీసి శిలువ గుర్తును, క్రీస్తును ఎరిగిన విశ్వాస జీవితం కావాలని గ్రహించాను యేసు క్రీస్తు సజీవుడు. మాట్లాడే దేవుడని చెప్పేవారు. ఆశక్తితో ప్రార్థించడం ప్రారంభిచాను. "నాతో నీవు మాట్లాడినచో నేను బ్రతికెదను ప్రభూ.... ఒక్క సారి నాతో మాట్లాడు" అని పదేపదే అడిగాను ప్రభువు మాట్డాడి రక్షణ నిచ్చారు.

కుమారుడైన సుధాకర్ నా భర్తగార్కి నాకు కూడా పుస్తకాలు చదవమని క్రీస్తును నమ్మాలని చెప్తు ఉండేవారు. యీ విధంగా 5 సంవత్సరాలు

గడిచాయి మా ఆడపడుచు శాంతి ప్రభువును నమ్మింది. కృపానిధి సంఘం సభ్యులతో పరిచయాలేర్పడ్డాయి. వారి విజ్ఞాపనా ఫలితమే మేము కూడా నేను ఆ సంఘ సభ్యులమాయ్యాము.

2002లో సెప్టెంబరు 22 మేమందరము బాప్తీస్మము తీసుకొని కృపానిధి సంఘ సభ్యులుగా ఉంటున్నాము. 7-12-1996 సం॥ నుండి యిప్పటి వరకు మా కుటుంబాలన్నీ రాత్రి 11-00 నుండి 11-30 వరకు కుటుంబ ప్రార్ధన చేసుకుంటాము. కేవలము ఆక్రమము వల్ల మేము, మిగిలిన వారంతా దేవుని లోనికి వచ్చాము.

క్రైస్తవులు నమ్మిన క్రీస్తు దేవుడు సజీవుడు. శక్తి గల దేవుని నమ్ముకున్నందున్న మా రక్షంగా ఎన్నో సాక్షాలు చూసాను. అమెరికాలో గ్రేస్ టీచరు గారికి జోయల్ గారి భార్య చాలా పరిచయమయ్యారు. ఫోనులో ఒక సారి నాకు రక్తము చాలా తగ్గిపోయి పాలిపోయిన స్థితి కల్గింది. దేవుని ప్రార్థించాను. 20 రోజుల్లో తగిన రక్త శక్తితో స్వస్థ పరచారు. మరొక సారి నా భర్త స్కూటరు బయట పెట్టి దొంగలు దొంగలించారు. ప్రార్ధనను ఆశ్రయించాను. వెంటనే ఒక పోలీసు మా షాపుకు వచ్చి "ఫలానా చోట మీ స్కూటరు ఉంది వెళ్ళండి" వెంటనే చెప్పిన చోటనే ఉంది. దేవుని స్తుతించాను కృతజ్ఞత తెల్పుకున్నాము.

మొదటి సాక్షి బేబీ ఆంటీ (విజయలక్ష్మి) గారి కోడలు లత జోయల్ గారికి కుటుంబ మిత్రులు. యిల్లు కూడా దర్శించి ప్రార్థించారు. ఇండియాలో మా యింటికి వచ్చి ఎంతో ఆనంద పడ్డారు. గ్రేస్ విజయ ఆంటీకి సంఘం గూర్చి చెప్పి సంతోషించారు. యిది దేవుని కృప మమ్ములను కలిపారు.

పాస్టరు గారు జాకబ్ జాను గారు వారి సతీమణి మమ్ములను ఆప్యాయంగా చూస్తారు. వాక్య పరిచర్య గొప్పది. మాకు అర్ధమయ్యే రీతిలో బోధిస్తూ ఆత్మ ఎదుగుదలకు సహాయపడుచున్నారు. క్రీస్తు ఎక్కడ సంచరిస్తే అక్కడ నంచలనం తప్పదు.

"చూచి నమ్మిన వారి కంటే చూడక నమ్మిన వారు ధన్యులు" అమాట సత్యము. దేవుని దీవెనలో పెద్ద పాప దివ్య ఇంజనీరింగ్ రెండవ సంవత్సరము చదువుతుంది. రెండవ పాప సోనాలి 10వ తరగతి వారు కూడా బాప్టీస్మము పొందాలని నా ఆశ మేము సేవించే దేవుడు ఆశీర్వాదాలతో అద్భుతాలు చేసే దేవుడు ఆశీర్వాదాలతో అభివృద్ధినిచ్చే దేవుడు నమ్మితే మహిమను చూపించే దేవుడు, దేవునికే స్తుతి మహిమ.

## ఈతరం సాక్షి సమూహం
## కృపానిధి సంఘములో ఒక సాక్షి శ్రీమతి దుర్గమ్మ

మేము గొప్ప విగ్రహారాధి కులము. కార్తీక మాసంలో చేయని పూజలు లేవు. నా పేరు దుర్గమ్మ.

1985లో క్రీస్తును గూర్చి విన్నాను. వ్యక్తి గల సాక్షము బలమైనది. కొందరి విశ్వాసము పంచుకొనుట ద్వారా ప్రకటించే వారు లేక, తమను గురించి శ్రద్ధతీసుకొనేవారు లేక, సువార్త చెప్పడానికి తమ దగ్గరకు వచ్చే వారే లేక వారి మనాన వారు జీవిస్తూ చనిపోతూ వుంటే పట్టించుకొనే వారు లేక, నిరాశ నిస్పృహలలో కృంగి పోతున్న వారిని ఉద్ధరించి సహాయం చేయాలని క్రీస్తు ప్రేమ కొందరి విశ్వాసులను బలవంతం చేయుట ద్వారా ఆత్మల కోసం అన్వేషణ చేయడం ద్వారా నేను క్రీస్తును నిజరక్షకునిగా అంగీకరించాను. మా బంధువులందరూ క్రీస్తును ఎరుగనివారే, సహవాసం కరువై కొన్ని సార్లు ఆత్మలో వెనుకబడి దైవాన్ని ఆసక్తిగా వెంబడిచలేక పోయాను. కాని దేవుడు నన్ను వదిలి పెట్టలేదు.

1990లో మా కుమార్తె వివాహం జరిగింది. సైతాను శోధన ఫలితంగా అల్లుడు నా కుమార్తెను వదిలి వెళ్ళిపోయాడు. దుఃఖంతో దేవుని చేరి, అమ్మాయిని కూడా దేవునిలో ప్రోత్సహించి ప్రార్ధించగానే ఒక నెలలో అల్లునిలో మార్పు వచ్చింది కాని బంధువులకు భయపడి క్రీస్తుకు దూరమయ్యాను. చర్చికి వెళ్ళలేదు. దేవునితో స్థిర సంబంధాలు లేని నేను శ్రమల ద్వారా దేవుని కట్టడలు నేర్చుకోవడానికి శక్తిని పొందాను. అనారోగ్యం, బాధ, దుఃఖం వల్ల ప్రార్థనను ఆశ్రయించాను.

నాకు ఎనిమిది మంది సంతానం ఏడుగురు ఆడ పిల్లలు, ఒక్కడే కుమారుడు. కట్నం యివ్వలేని అసహాయత భవిష్యత్తు ఎదుర్కోలేని పిరికి తనంతో, భర్త రైలుక్రింద పడి ఆత్మహత్య చేసుకొన్నారు. ఒంటరిగా కుటుంబ భారాన్ని దుఃఖ భారాన్ని భరించాను. నా భర్త బంధువులు నన్ను నిందించారు. "కేవలం దేవుని నమ్ముట వలన నా భర్త మరణం" అన్నారు. చేసేది లేక

లోకానికి బయపడి అసహాయ స్థితిలో ధైర్యంగా విశ్వాస జీవితంలో నిలబడలేక అన్యజనుల జీవితానికి మరలి, ముగ్గురి వివాహాలు చేసాను. మూడవ అల్లుడు అనుకోని రీతిగా మరణించాడు. నా తల్లిదండ్రులు ఆదరించేవారు. వారు కూడ మరణించారు. అప్పుల బాధతో నలిగిపోయాను. ప్రభువు నన్ను మరచిపోలేదు.

ఇశ్రాయేలును కాపాడు వాడు కునుకడు నిద్రపోడు, పురుగువంటి యాకోబు భయపడకు అని పలికిన దేవుడు నాకు మరలా సహాయం చేయగలడని తలంచాను. తప్పిపోయిన కుమారుని ప్రేమించిన తండ్రి ప్రేమ పొందాను. ఆరాధనకు వెళ్ళడం ఆరంభించాను. దేవుడే ఆశ్చర్యంగా అప్పులు తీర్చారు. కుమార్తె కుమారుని వివాహాలు నిమిత్తము 41 రోజులు వేకువన లేచి ప్రార్థించేవారము. 21 రోజులో ఉపవాస ప్రార్థన చేశాము. "విగ్రహారాధన పాపం అంట రానియ్యకు దేవా" అని మొర పెట్టాము.

మొదటి సాక్షి విజయలక్ష్మి గార్కి దర్శనములో ప్రభువు దర్శించి "ఈ శ్రమను దాటిస్తాను, పరిశుద్ధ పరచి పవిత్ర పరిచాను" అని చెప్పారు.

మూడవ సాక్షి రమ గారితో "జక్కయ్య యింటికి రక్షణ ఏవిధంగా వచ్చినదో అదే విధంగా నీ యింటకి నడచి వస్తాను, అభిషేకిస్తాను. ఆత్మల సంపాదకురాలగును. కానాలో వివాహ విందు రీతిలో జరిపిస్తానని మాటయిచ్చి నెరవేర్చే దేవుడు మాకు జయ జీవితమిచ్చారు. నాకు యజమాని యేసే. ఆయన చిత్తము జరగాలని నిరంతరం ప్రార్థించుకున్నాము.

దేవుని అమృత హస్తం మాపై నిత్యము నిలిపి, జిగట గల ఊబి నుండి నాశనకరమగు గుంట నుండి లేపి, క్రీస్తు అనే బండపై మా అడుగులు స్థిరపరచి, నడిపించారు. కొంత కాలమయ్యాక ఒక అమ్మాయి భర్త వదిలిపెట్టి వెళ్ళిపోగా ఆమెకు టయిఫాయిడ్ జ్వరంతో మరణాపాయం రాగా ప్రార్థనలో స్వస్థత పొందింది.

సంఘ ప్రార్థన చేసాము. రమా గారి ద్వారా "ఆమె భర్త విషయంలో శుభవార్త" అని తెలిసింది. నిరీక్షణలో ఉన్నాము. ఈ లోగా ఒకమ్మాయికి రక్తస్రావ వ్యాధి. ప్రార్థనలో, క్రొత్త సంవత్సరంలో, స్వస్థత పొందుకున్నది.

ఆమెలో విశ్వాసం అధికమయింది. అమె స్నేహితురాలు క్రైస్తవ సంఘము పరిచర్య గురించి చెడు ప్రచారం చేసింది. కాని కృపానిధి సంఘం ప్రార్థన విజ్ఞాపనలతో, నిండు విశ్వాసంతో సాగిపోయే విశ్వాసులతో దేవుని ప్రత్యేక నడిపింపులో కృపలలో నిండిన సంఘమని చెప్పినప్పుడు ఆమె సంఘానికి వచ్చింది. పాస్టరు గారి అబ్బాయి సంజయ్ కూడా గొప్ప ప్రార్థనాత్మగల ఆత్మపూర్ణుడు. సేవలో నాన్న గారికి సహకరిస్తాడు. ఆ రోజు ఆ చిన్న పాస్టరుగారి ప్రసంగాన్ని విని ప్రభువు సూటిగా ఆమెను హెచ్చరించారు. ఆమె విశ్వాసిగా మారింది. నా పెద్దరికంలో బిడ్డలందరూ వినయ విదేయలతో నా మాట, నా బాటలో క్రీస్తు వెలుగులో ప్రయాణం చేస్తున్నారు. అంతము వరకు నిశ్చలమైన భక్తితో క్రీస్తు ప్రేమలో నిలిచి సేవించే కృప కోసం మీరు కూడా ప్రార్థంచండి.

వందనాలు.

# ఈతరం సాక్షిసమూహములో ముస్లిము మతం నుండి క్రీస్తులో పయనం
# ఒక సాక్షి శ్రీమతి ఎవాంజిలిన్



క్రీస్తు నందు ప్రియులైన మీకు నా హృదయపూర్వక వందనములు. నా పేరు షేక్ మస్తాన్‌బి. నేను ముస్లిము కుటుంబము నుండి వచ్చాను. బాల్యము నుండి సెయింట్ ఆంతొనిస్ ఆర్.సి.యమ్. కాన్వెంట్ స్కూల్‌లో చదివాను. చదువుకుంటున్న దినాల్లో సిలువను చూస్తువుండే అలవాటు నాకుండేది. కాని ఆ సిలువ రహస్యం నాకు తెలియదు. అయినా కండ్లు మూసుకొనగానే నా నొసట వెలుగుతున్న సిలువ (లైట్‌లాగ) కనబడేది. తదుపరి వివాహ మయ్యింది. కొంత కాలం తరువాత అనేక శ్రమలు, సమస్యలు, కుటుంబపరంగా ఇరుకులు మొదలైనవి.

అప్పుడు 1975 సం॥ ఒక రాత్రి 10.30 గం॥ - 11.00 గం॥ల సమయం. ఒకాయన తెల్లని వస్త్రాలు ధరించి వున్నాడు. తల వెంట్రుకలు విడిగా వున్నవి. ఆయన తలుపు తట్టాడు. నేను వెళ్ళి తెరిచాను. రండి అని ఆహ్వానించాను. తిరిగి లోనికి వచ్చేసాను. ఆయన కనబడలేదు. వచ్చిన వ్యక్తి ఎవరు? మా నాన్న గారు మసీదులో (షేష్‌మామ్) పాష్టరులాంటి పదవి. మా నాన్న గారి కొరకేమో అనుకున్నాను. ఆయన రాలేదేంటీ అని ఎదురు చూసాను. ఎవ్వరు లేరు. తరువాత బయట తలుపు వూరకే దగ్గర వేసి వచ్చేసాను. చాలా భయమేసింది. మా నాన్న గారితో ఉదయం చెప్పాను. ఎవరు దేవదూత నీకు కనబడినారు? అని అన్నారు. కొంత కాలానికి వ్యాపార నష్టాలు, శ్రమ, ఆ తరువాత కుటుంబ జీవితంలో శాంతి లేదు. సమాధానం లేదు.

కొంత కాలం గడిచాక 1984లో మార్చి నెలలో కామెర్లు కలిగినవి. 19వ తారీఖున నేను చనిపోవలసినది. ప్రభువు నన్ను దర్శించారు. 1980

సం॥లో నమాజ్ చేసి శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటలకు ఆసమయుంలో అక్కడే నిద్రపోదామనుకొని కండ్లు మూసాను.

ఎవరో నన్ను మెల్లని స్వరముతో మస్తానీ, అని రెండుసార్లు పిలిచారు. గదిలో ఎవరు లేరు. తలుపులు వేసివున్నాయి. ఆ స్వరము నా సమీపములోనే వినబడుచున్నది. మరలా భయపడి లేచి వెదికాను. ఎవరూ లేరు. ఈ సారి మా అమ్మగారికి చెప్పాను. దయ్యాలున్నయేమో అని భయపెట్టింది. తదుపరి మరలా రంజాన్ మాసం వచ్చింది. నమాజ్ చేస్తున్నాను. ఉపవాసం వున్నాను. ఆ సమయానికి కొందరు బైబీలు బోధ చెప్పడానికి వచ్చారు. వారిని నేను రానివ్వలేదు. ఐనా వారు వీధిలో ప్రార్ధన చేసివెళ్ళేవారు. సహోదరి ఎలీశమ్మ ఆమె ఎవరో ఏమిటో నాకు తెలియదు. కానీ నన్ను ప్రేమతో పలకరించేది. ఆ ఏరియాకి బైబిల్ సేవకురాలు. ఆమె నాకొక బైబీలు ఇస్తానంటుంది. బైబిల్ అందరికి దొరకదు. నేను మీకు ఇస్తాను అన్నది. నా పేరు వ్రాసి పంపిందేమో నాకు తెలియదు. ఒక రోజున నేను సమాజ్ కొరకు (వజూc) ముఖము కాళ్ళు, చేతులు కడుగుతున్నాను. ఆమె వచ్చి ఏవండీ ఒక్కసారి మా ఆఫీసు దాకా రండి బైబీలు ఇస్తాను. నేను ఇరుకునపడ్డాను. మా అమ్మ గారు, నాతో అంటుంది. వెళ్ళి తీసుకో అమ్మా అని తప్పదని వెళ్ళాను. అక్కడ నిలువబడి వున్నాను. నాకు హృదయంలో భయం, కంగారు, దొంగవలె పారిపోవాలని అనిపిస్తుంది. వారు నాకు బైబీలు (పరిశుద్ధ గ్రంథం) ఇచ్చారు.

ది.5-6-1985న నేను బైబీలు పట్టుకొని నా గుండెలకు హత్తుకున్నాను. అంతే నాలోని భయము, వణుకు, కంగారు మటుమాయమైనవి. అంతలో దీనిని నేనెలా తీసుకెళ్ళాలి అని నిండుగా ముసుగు కప్పుకొని జాగ్రత్తగా తీసికెళ్ళాను. ఇంటికెళ్ళి దీనిలో ఏముందో అని ఆగి బైబిల్ తెరిచాను.

నేను చదివిన భాగం యెషయా 41:8 నుండి 10 వరకు చదివాను. నా స్నేహితుడైన అబ్రహాము సంతానమా అన్న వాక్యం మా తండ్రి అబ్రహాము అని మాకు తెలుసు. అయితే బైబిల్ ఖురాన్ చాలా దగ్గరగా వుండచ్చని పెద్దలనడిగాను. వారైతే ఒక్కటే అని చెప్తున్నారు. మరలా నమాజ్ చేస్తున్నాను.

ఆ సమయంలో కన్నీరు కారుస్తున్నాను. అలవాటుగా బైబిలు త్రిప్పి చూస్తున్నాను. అందు యెషయా గ్రంథం 38:5వ నీవు కన్నీళ్ళు విడుచుట చూచితిని. నీ ప్రార్ధన నేను అంగీకరించియున్నాను అని చదివి దేవుడు నా ప్రార్ధన ఆలకించాడని నమ్మాను. బైబిలు చదవాలనుకున్నాను, అర్ధంకాదు. బైబిలు మా ఇంటికి వచ్చిన 10 రోజులలో నెమ్మది సమాధానము కుటుంబంలో ప్రేమలు మొదలయ్యాయి. దానిని నేను గ్రహించి ఏసు ప్రేమను తీలుసుకొవాలని ఆశ కలిగింది. బైబిలు చదవాలని ఆశపడేదాన్ని గాని, అర్ధం కాదు. ఆ సమయంలో ఏమి చేయాలో తెలీక బాధపడుతువున్నాను. ఒక నాడు రేడియో న్యూస్ "దేవుడు మాట్లాడుతాడు" అని అయితే నాతో ఎందుకు మాట్లాడవు? నీవు మాట్లాడితే నీవు మాట్లాడే దేవుడవని అందరికి చెపుతాను అనుకున్నాను. అదే రాత్రి 3 గంటల సమయములో ప్రభువు నాతో మాట్లాడారు. "కుమారి, నేను నీ దేవుడను. భయపడకు నేను నీకు తోడైవున్నాను అన్నారు. ఆ స్వరం విని త్వరగా లేచి అంతా చూచాను. ఎవరును లేరు. గదిలోనికి వెళ్ళి మోకరించాను. ప్రభువా నీవు మాట్లాడే దేవుడవు అని కన్నీరు కార్చి నన్ను క్షమించమని అడిగాను. ఆ తరువాత నా ఆశలు, నా ఆలోచనలు మారిపోయినవి. ఎప్పుడు ఆకాశముందున్న దేవుడు మనతో మాట్లాడుతాడని, ఈ సత్యము అనేకులకు చెప్పాలని తపన వాక్యము చదువుటకు ఆశ కలిగి కన్నీరుకారుస్తు ప్రభువా వాక్యం నేర్పించు బ్రతుకు దినములన్నిట అనేకులకు సువార్త భోధిస్తాను అన్నాను. చదువుతుండగా నా కుడి కణతల స్విచ్ ఆన్ చేసిన శబ్ధం వచ్చింది. కొద్దిగా నొప్పి అన్పించింది. బైబిలు చదువుచుండగా ఎవరో అందించినట్లు అర్ధములు, రహస్యములు తెలియసాగెను. ప్రార్ధన సరిగా రాదు. వీధి ప్రార్ధన జరుగుతుండగా అక్కడ నిలబడ్డాను. వారి మధ్యన కూర్చున్నాను. వాక్యం తిలకిస్తున్నాను. అంతలో ఒక బలమైన గాలి నన్ను ముట్టినట్లును శరీరము వేడిగా మారినది. వెంటనే వేడి శెగలు నన్ను చుట్టుకుంటున్నట్టు తెలిసింది. నేను ప్రార్ధన చేయడం మొదలుపెట్టాను. ప్రార్ధన అనంతరం ఆమెన్ అన్న తరువాత శరీరం చాలా తేలికగా పూరేకులవలె వున్నట్టు తెలిసింది. శరీరము చెమటలతో తడిసి నాకే మైనదో నాకే తెలియని స్థితి కలిగినది.

అప్పటి నుండి జీవితం ఒక ప్రత్యేక స్థాయిలో వుండే కృప నాకు జరిగినది. ఆ పై కుటుంబం నుండి శ్రమలు మొదలైనవి. నేను ప్రార్థన చేయడం మా కుటుంబీకులకు, అత్త మామలు, భర్త వీరి ద్వారా శోధనలు, నన్ను బయటకి తరిమివేయాలని ఆలోచించినారు. నన్ను సరిగా పట్టించుకునేవారు కాదు. నాకేమో ప్రభు సన్నిధికెళ్ళాలని ఆశ. ఎదుట ఆటంకములు నన్ను ప్రార్థన కెళ్ళనిచ్చేవారు కాదు. నన్ను కొట్టి, ఇంటి నుండి బయటకు నెట్టేసేవారు. ఆ ప్రక్కనే ఒక రాయి (బండ) వుండేది. నేనెక్కడికి వెళ్ళను. ఆ సమయం పెద్ద వర్షం మొదలైంది. వర్షము నా మీద పడుటలేదు. 30 నిమషాల తరువాత బైటకు తోలేసిన ఆమె ఏమైందని చూసారు. ఒక్క చుక్క వర్షం నా మీద పడలేదు. మరలా నన్ను లోనికి పిలిచి ఆశ్చర్యపోయారు. ఇదేదో మాయ అని అపహసించారు. నాకు భోజనం లేకుండా చేస్తే ఆమె మరలా మారిపోవచ్చుని నన్ను పస్తుంచారు. ఆ రాత్రి వున్న భోజనం పిల్లలకు పెట్టి, యోహాను సువార్త చదివి జీవాహారం నేనే అన్న వాక్యం ధ్యానించి నీళ్ళు త్రాగి పండుకున్నాను. అది రాత్రి 10 గం॥ 30 ని॥ సమయం. ఆ సమయానికి మా అమ్మ వచ్చి ఒక బాక్సులో మంచి బిర్యాని తెచ్చి తలుపు కొట్టింది. సరేకదా అని తలుపు తెరిచాను అమ్మా అన్నం తిన్నావా అని అడిగితే తిన్నాను అన్నాను. అమ్మ ఇది తీసుకో అంది అది చూచి కృతజ్ఞత చెప్పి భుజించాను. మన ప్రభువు నీతిమంతుడు. యెహోవా నీతిమంతుని ఆకలి గొననీయడు. ఆ తరువాత ఎక్కువగా ప్రార్థనలో గడిపే సమయం దొరికింది. 1992 సం॥ నుండి కొంతమంది స్నేహితులు, విశ్వాసులతో కలసి ప్రార్థించే సమయముండేది. రాత్రి వేళ ప్రార్థించుచుండగా కొన్ని దురాత్మలు నన్ను వెక్కిరిస్తున్నవి. రక్షణ స్థిరత్వం కల్గింది. ప్రభువా ఇంకనూ నాలో ఏమైన బలహీనత వుంటే తొలగించు అని ప్రార్థించాను నెమ్మది కలిగింది. 1987 సం॥లో ఈస్టరుకు బాప్తీస్మ పొందాను. మస్తాన్‌బీనైన నేను ఎవాంజిలిన్‌గా మారాను. నాటి నుండి నేను దేవుని కృపకు ఆయన సేవకు వాడబడుతున్నాను. నేను, నా కుమారులు, కుమార్తె ప్రభు ప్రేమను తెలుసుకున్నాము. నా కుటుంబములో దేవుడు చాలా మేళ్ళు చేసియున్నారు. నా బ్రతుకు దినము అన్నిటిలో ఆయన సేవలో వాడబడుటకు, సంసిద్ధమగుటకు నిర్ణయించాను. ప్రభువు కొరకు

అనేక ఆత్మలు సంపాదించుటకును, ప్రభువు రాజ్యవ్యాప్తి కొరకు సువార్త సేవలో వాడబడుటకు దేవుడు సహాయము చేయాలని ప్రార్థిస్తున్నాను.

1992 సంIIలో మార్చి నెలలో ఇంటిలో ప్రార్థిస్తున్నాను. ఒక రోజు కలలో భయంకరమైన సింహాలు, పులులు, ఎలుగుబంటులు కనబడినవి. వాటిని నడిపించి ఒక పెద్ద గదికి వేసి వాటికి కాపలా నిలబడ్డాను నా చేతికి ఒక తాళం వుంది ఆ సమయంలో ఒక సింహం బయటకు వచ్చింది. అది పెద్దగా గర్జించి ఆహారం పెట్టు అంటుంది. నేనైతే వణుకుతు చేసైగతో లోపలికి వెళ్ళు అని తాళం వేశాను. క్రూర మృగముల వంటి స్వభావము గలిగి మనుష్యులను వాక్యముచే సాధువుగా మారగలరని ప్రభువు చూపినట్లు ఎందరో హిందువులు క్రైస్తవుల మధ్య సేవ చేశాను.

1992 సంII మార్చి 23వ తేదీ నేను 1 గం వేళ ప్రార్థించి నిద్రపోవాలనుకుంటున్నాను. ఆ సమయంలో ప్రభువు నన్ను నీవు లేచి నడువు, నేను నడిపిస్తాను అన్నారు. నేను ఎక్కడికి వెళ్ళాలన్నది తెలియక బైబీలు తీసుకొని బయల్దేరి కొంత దూరం వచ్చాను. ఆ తరువాత నేను ఎక్కడి వెళ్ళిందీ నాకు తెలియదు 2 గంII సమయములో ఆర్.సి.ఎమ్. స్కూలు ఆవరణలో వున్నాను. ఆ తరువాత నా టీచర్స్‌తో పరిచయం గ్రేస్ విజయ టీచర్ గారు నన్ను చూసి “ఏమ్మా బాగూన్నవా” అన్నారు. నేను స్టాఫ్ రూమ్‌కి వెళ్ళగా అందరు టీచర్స్ కలిసారు. వారితో పరిచయం అయింది. ఆ సమయంలో నేను అక్కడే చేరి వారి ప్రశ్నలకు సమాధానమిచ్చి ఒకరికొకరం ప్రార్థనలో బలపరచుటకు నన్ను గ్రేస్ టీచర్ గారు ప్రసాదమ్మ గారు, జెస్సీ టీచర్ గారు నన్ను వారి బిడ్డగా ప్రేమించి నా కష్టాలకి, శ్రమలకి నన్ను ఆదరించి బలపర్చారు. గ్రేస్ టీచర్ గారు నన్ను అనేక హైందవ కుటుంబాలకు పరిచయం చేసి వారికి క్రీస్తు ప్రేమను తెలియజేయడానికి నాతో కూడా వారు మేము క్రీస్తు ప్రేమను పంచే ప్రతికలవలె వెళ్ళినాము. గ్రేస్ విజయ టీచర్ అనేక పర్యాయములు ప్రార్థన కూడికలు అనేక గృహాలలో పెట్టించి వారిని బలపరుస్తూ బీద వారిని, కనికరముతో వారికి సహాయ పడ్తూ కొందరిని పుస్తకములతో సేవ పరిచర్య చేసేవారు. ఆత్మీయ తల్లిగా

నన్ను బలపరుస్తూ క్రీస్తు ప్రేమలో వర్ధిల్లుచున్నాము. కృపానిధి సంఘ సాక్షులు గ్రేస్ టీచర్ గార్ని, నన్ను ఆప్యాయంగా చూస్తారు.

వాగ్ధానము సువార్త అనుభవము:

యెషయా గ్రంథమ 43:2 నీవు జలములబడి దాటునప్పుడు నేను నీకు తోడైయుందును. నదులలోబడివెళ్ళునప్పుడు అవి నీమీద పొర్లిపారవు అని ప్రభువు తెలిపారు.

తెలుగు బాప్టీస్టు సంఘం, కుద్దూస్ నగర్, విజయవాడలో సంఘ సభ్యత్వం ఉంది.

1995 సం॥ మార్కాపురం సేవకై, కన్వెన్షన్‌కెళ్ళాము. ఆ తరువాత సువార్త కొరకు చిన్న చిన్న పల్లెటూళ్ళకు వెళ్ళాము. నలుగురు స్త్రీలు కలిసి సువార్తకై బయలు దేరిన ఆ సమయంలో తురక పల్లెదాటి వెళ్ళవలసి వచ్చింది. చాలా దూరం తురక పల్లె వాగు పొంగి పొర్లుతుంది. వెనుక తిరుగుటకు దారిలేదు ముందు పొంగి పారుతున్న వాగు. వాగుయెద్దు నిలువబడి ఇశ్రేయేలు సైన్యములకు అధిపతియైన ప్రభువా నీవిచ్చిన వాగ్ధానము నెరవేర్చేది నీవే అని ప్రార్ధించాము. అంతలో ఒక మనిషి మా వెనుక నుండి వచ్చాడు ఆయన మా ముందర నడిచి మమ్ము నడిపించారు. వాగుదాటిన తరువాత చూస్తే ఎంత భయం వేసింది ప్రభువా నీవు లేకుండా ఈ వాగు మేము దాటియుండలేము అని కృతజ్ఞత చెల్లించియున్నాము మరియు మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. అంతము వరకు దేవుని చిత్తానుసారంగా దేవునికి సాక్షిగా సేవ చేయులాగున ప్రార్ధించండి. మీకు వందనములు. ప్రభువు నందు ఎవాంజలిన్

అమేన్.

# ఈతరం సాక్షి సమూహంలో ప్రత్యేక సాక్షి

మధిరలో డా॥ వసంతమ్మ గారు (మా అక్క) గోసవీడు పాస్టరు దోరనాల బెంజమన్ గారికి నా భర్త గార్ని, నన్ను పరిచయం చేసింది. అంతా కలసి ఆ గ్రామాన్ని 2 సం॥ల క్రితం దర్శించి ప్రార్థించాము. నేడు నా భర్త మరలా గోసవీడులో ఆ గ్రామములో ప్రార్థనకు వెళ్ళాము. అక్కడ అందిన సాక్షమిది.

**Pg 1**

పేరు: జంగుంట మోహన్‌దాస్ (గ్రామం) (28)
(బ్రాహ్మణ కుటుంబం
చదువు) : 10 వ తరగతి
విశ్వాసం: 4 వ తరగతి నుండి
యేసుక్రీస్తు అంటే ఇష్టం.
6 వ తరగతి నుండి అల్లరి బిల్లర
నా వ్యసనానికి బానిసై దేవునికి దూరమైనా
కాని నా తల్లి కన్నీటి ప్రార్థన నన్ను నడిపించినది. అయినా కొని కిద్దరం చెడ్డ స్నేహితులవలన
ఒక హత్య కేసులో ఇరుక్కున్నాను. 1994
నుండి గుంటూరు జిల్లా పెదనందిపాడు కృష్ణాపురం
1997 జనవరి 7న జైలు నుండి బయటకి
వచ్చి ఈ కుటుంబంలో మార్పు చెందినాను.
అప్పటినుండి క్రైస్తవ జీవితం చేస్తూ ఉండగా
దేవుడు నాతో ఉండి, నన్ను
నా భార్య మార్చినాడు.

**Pg 2**

అప్పటినుండి నేను ప్రార్థన తర్వాత
దేవుని జ్ఞానయందు ఎదుగుతున్నాను.
అయిన సాక్షిగా నేను సేవకుడను
కావాలని నిత్యం ప్రార్థన చేస్తా
నా పాపాలను మోసిన ప్రభువుకు
నా పాపాలను ఒప్పుకున్నాను.
దేవుడు నా యొక్క ఆలోచన ఆ
యేసు సేవలో నాకు కానుక దాని
నన్ను ఆ నేరాల నుండి దేవుడు
నన్ను తప్పించినాడు. ఆ నాటి
నుండి నేను దేవుని సేవకు
అంకితం అయినాను. నేను 2004
నుండి ఒక అయ్యగారి ద్వారా
అక్రమ వారి అసిస్టెంట్ పాస్టర్ గా
సామ్యూల్ పాస్టర్ గ్రామాలలో తిరుగుతూ నందు
గోసవీడు సేవ చేయుచున్నాను
రాసుకున్నాను
సంతకం

# ONE OF THE SO GREAT A CLOUD OF WITNESSES FROM U.S.A.

I am Haritha, from Andhra Pradesh in India. I have been chosen, saved by the Almighty Lord, Jesus Christ and I am very privileged to have Him as my savior and Lord. He is almighty but still loving Father of the world. He loved us so much that He gave His life and I really thank Him from the bottom of my heart. I am honoured to be His daughter and have Him by my side in every situation. I adore Him and pray that He will keep me faithful until He comes.

We were Hindus. God saved my grandmother through a postmaster who was a believer and follower of Chirst. My mother studied under the guidance of Christian teacher and heard about Christ as a Child. She accepted Christ as her personal savior after her marriage. God once again used the same postmaster to save my mother. I still remember the day when my mother removed all idols of the gods we used to worship and how I missed them when everybody was worshipping them on a festival day. Our heavenly father, as He is gracious and faithful. He accepted me as His daughter. I started praying from childhood, for the forgiveness of my sins, without knowing what sin is and without knowing God. One day after praying like this, I heard a voice saying to me “your sins are forgiven” and the burden in my heart was lightened. After this, as a young child, I used to sit with my mother and an aunt daily for prayer. My mother used to say that God will appear as light, will talk to us through dreams. One day as we were praying, I felt a strong urge to open my eyes. As I opened my eyes, I saw a light glowing in front of

me. I was afraid and closed my eyes. When I opened my eyes after we finished our prayer, I did not see the light any more. Once when I was at my grandmother's place, in the midnight, I had a dream and I saw Christ riding a donkey and coming in the street. I woke up due to noise of rejoicing as Christ was almost in front of my grandmother's house. When I opened my eyes, it was dark and I realized that it was a dream. After all these incidents, I still did not know Christ and what He did for me. Holy Spirit convicted me as I was listening to a sermon in gospel meetings held in 1994. I accepted Christ as my personal savior in that year. In 1995, I came to know exactly who Christ is by studying Bible and hearing the messages in the Church. I praise the Lord for providing me with an opportunity to know Him more. After knowing Christ personally, when I was praying and pondering about my future, He spoke to me through Genesis 28: 15 "I will not elave, thee, until I have done that which I have spoken to thee of". When I became spiritually dry in the journey of life, He encouraged me with verses from a song that goes like this, "He creates spirings from oasis and straight paths in forests...". He has been faithful to me all these years and I know that He is going to be faithful even in future. God has given us the choice to choose and accordingly, we will reap one day. May God bless you and strengthen you as you go through these words.

At present I am doing my research in Philadelphia Temple University. Bethamy Fellowship members and many more e-mail friends who are believers are in USA to share my faith in God. I praise My Lord Jesus as my hero daily. I live for Him

Praise the Lord.

# ONE OF THE SO GREAT A CLOUD OF WITNESSES FROM U.S.A.

**Rashi's Testimony**

I thank God for giving me this privilege to share my testimony. My name is Rashi and as my name suggests I originally come from a Hindu background. However, my father was saved through a Billy Graham crusade and became a Christian. So I consider myself very fortunate that despite my Hindu heritage, I could be born in a Christian family.

When I was growing up, my grandparents used to often visit us and stay for extended period at our home. As Hindus, they would practice their Hindu traditions such as worshipping idols and celebrating different festivals. On the other hand, my parents practiced Christianity, which was lot more mellow and reverential. As a child, the whole concept of God and religion was very confusing because while both my parents and grandparents (and all other relatives) seemed spiritual and devoted, they were pursuing very different paths. While my parents had always taught me to honour parents, they themselves did not honour their parents when it came to religion. This further confused me. However, my parents were very firm about their relationship with their God and this was often a bone of contention in our family. Once my grandparents died, my parents became even more bold and strict in following Christianity. This was not very well received by my relatives and gradually all of them broke their association with us. Like Joshua my parents had also taken a stand, "as for me and my house, we will serve the Lord" (Joshua 24:15). I could not understand why or how my parents could sacrifice even their relatives for the sake of their faith. The only logical conclusion that I could reach was that Jesus Christ was very special and my parents loved Him very much. Their love for Lord Jesus

Christ ignited the spiritual fire in my own soul and looking back, I feel God had begun sowing the seeds of salvation in my own life from that point.

It was a few years later, when I was about 16 years of age that I entered into a relationship with Jesus Christ. I was exposed to Christian teaching at home everyday and I also attended one of the assemblies established by Bro. Bakth Singh in Roorkee on Sundays. Through all of these exposures and life experiences, I was convinced that I was born as a sinner and in need of a savior. As the psalmist writes in Psalms 51:5, “in sin did my mother conceive me”. I recognized that my good works will not earn me salvation nor entry into heaven. It was only the blood of Christ shed on the cross that could grant me complete forgiveness for the penalty of my sins. This was one more thing that attracted me to Christianity. Christianity was the only religion that gave the assurance of forgiveness for sins and also promised the assurance of eternal life after death. And best of all, it was all totally free with no strings attached! I didn’t have to pay the priests or offer any sacrifices or do “good works” for the rest of my life to earn my salvation and entry to Heaven. I praise God for opening my eyes of faith and revealing the truth about Salvation and the true Savior. When I was about 16 years old, I confessed my sins and invited Christ to enter into my life. It has been a beautiful and wonderful journey since then. The psalmist was right when he said, “In your presence is fullness of joy and in your right hand, there are pleasures for evermore” (Psalms 16:11).

Since my salvation, Jesus Christ has never left me nor forsaken me. He has been intimately involved in the smallest detail of my life. I am touched by his continuing and unchanging faithfulness. Even though, I have hurt him several times by going astray, He has always remained faithful. He is my most precious friend and I am in awe of His love for me. I

praise God for blessing me with eternal riches and also providing for all of my needs in this world – blessing me with a good family, wonderful husband, lovely daughter and a great local assembly in Philadelphia. I thank God for every provision that he has blessed me with so that I can enjoy the "abundant life" that He has promised his children in John 10:10.

I feel privileged that I can access God's divine wisdom and awesome power at any time through prayers and His word, the Bible. I am grateful that God is able to comfort me in my times of sorrow, strengthen me in my times of weakness, grant me peace in times of turmoil and give me victory when there seems to be no hope. After all, "if God be for us, who can be against us?" (Romans 8:31). I praise God for preserving my soul and keeping me as the apple of His eye, just like He promised in Zechariah 2:8. I am continually strengthened in my faith because God has answered many of my prayers miraculously and has fulfilled every promise that he has made in my life. As the psalmist writes in Psalms 37:4, "delight thyself also in the Lord and He shall give thee the desires of thine heart" and in Psalms 16:3 "Commit thy works unto the Lord, and thy thoughts shall be established". I consider it a great blessing that I can commit my life to God and depend upon him to guide me through this life and indeed, for all eternity. Jesus Christ said in Mathew 11:28, "Come unto me all ye that labor and are heavy laden, and I will give you rest". I praise God for the peace and rest I can enjoy in Him at all times.

An encounter with Jesus Christ is the "Best thing" that has happened in my life. I trust that if you have never experienced Jesus Christ personally, you will take this important step of faith and discover the reality of Jesus Christ for yourself. It will transform your life. I have discovered that He alone is able to fulfill the deepest need of our heart. He is surely "The Way, the Truth and The Life" (John 14:6). Truly, "What shall it

profit a man if he shall gain the whole world but lose his own soul” (Mark 8:36) or as St. Augustine aptly remarked, “our hearts will be restless until they find their rest in God”. Please uphold me in your prayers as I strive to remain faithful to His call in my life and desire to be used for His glory.

# ONE OF THE SO GREAT A CLOUD OF WITNESSES FROM U.S.A.

## JESUS NEVER FAILS

Radhika
Northern Illinois University
Dekalb IL,
tradhika555@yahoo.com

I would like to share my testimony, few thoughts about prayer and my walk with almighty, awesome and God of all creation.

I came from hindu family acepted Jesus Christ as my savior and lord at the age of 11. When I wa a child had lot of questions in my mind like Is there a GOD? If so who is real GOD? How we can have relationship with him? How he looks like? God really cares for us? Is that true all religions are equal? I wanted to clarify this from my belove late father who was a communist basically, but neither agnostic nor atheist. He said you are too young to ask these questions also said God is supernatural power who controls this whole universe. But I wasn't satisfied with his answers. Later I joined a missionary school used to attend church some times. Whenever I see Jesus on the cross I used to feel something strange and unique. Once I found abroucher ona local road a story of prodigal son in new testament. That made me to think that god is gracious, merciful, forgiving but didn't realize that he is the only true living and loving God.

One day my best friend lost her pocket money. We searched for an hour praying to all hindu gods but we couldn't find it. Later one of my Chirstian friends came, prayed and said believe that JESUS will help you, have simple faith. We prayed with her. A miracle had happened this time we found our money. This small incident changed my life upside down.

I wanted to know more about Jesus, but afraid of my parents. I was in 7th standard then. For three years I didn't have church, bible, fellowship yet my faith was strong. My Christian friends at school used to tell me all old testament stories whenver we get time in school. I got my first bible when I was in 10th standard. I have decided to read it in secret. I used to pray in restroom. I read the biographies of Martin Luther, St. Francies Xavier, John Patton (who served Christ among cannibals in African forests) Billy Graham, Mother Teresa and many other Chirstian leaders. When I was going through the biography of Martin Luther One Paragraph caught my attention that he lead entire reformation movement during medieval period based on one bible verse "Righteous shall live by faith" This strengthened my faith further. My parents understood my feeling but put a big face whenever I talk about Chirst or go to church. Later in my bachelors degree I had an opportunity to attend church and fellowship regularly since I stayed in a dorm. I never thought of coming to US but good God lead me here through visions. After coming to US my walk with God is incredible. I strongly feel that God has a plan and purpose for my life and want to serve him wherever I am in whatever capacity.

Finally I would like to share few thoughts of mine regarding the "power of prayer" from my diary.

I know some times praying is difficult than preaching. But pray even if you don't feel like to pray. Once one journalist asked Billy Graham "What is the secret of success of your ministry? He said three things first one is "prayer" second one is "prayer" and third one is "prayer". Another Journalist asked Mother Teresa how she succeded in satisfying millions she said "Prayer". As Ruth Graham said "Prayer is the greater ministry of all". This made me to think about the importnace of Prayer. Prayer doesn't change God's mind but changes our circumstances. There is power in prayer. Whatever your circumstnaces how difficult they are just kneel down and pray.

Bible says pray without ceasing. Even Jesus prayed and taught us how to pray when he was on this earth. Only through prayer we can establish a relationship with almighty and talk to him. Prayer is a two way communication between you and God. When you pray the master of this universe hears. What a privilage it is! The more you pray the more God captures your heart and mind. I read some where

More prayer more power
Some prayer some power
No prayer no power,

So start your day with prayer and close the day with prayer. See How happy you are in Christ Jesus.

At present I am doing my research programme in USA. Since three years God showed many people to share my faith. God is leading me each and every step. Kindly pray that I may glorify God always

AMEN & PRAISE THE LORD

# ONE OF THE SO GREAT A CLOUD OF WITNESSES FROM U.S.A.

**MY TESTIMONY FOR CHRIST (ICF, Pittsburgh, Sep.11, 2004)**
**(Sivaram Rajagopalan)**

**LIFE BEFORE KNOWING CHRIST (spanning 33 yrs of my life in Sri Lanka, India, USA-till 1995)**

- ***Personal/Family Background*** (2 brothers and 3 sisters, Father, Mother)
- ***Years of Hindu Family/Community upbringing*** (70% buddhists, Strong daily Hindu rituals, Prayer Room, Temples, Special Poojas, Ceremonies, Feelings based worship, Conscious about good Works/ Deeds, God fearing)
- ***Christianity exposure*** (Roman Catholic School-12 yrs, confession, Christmas parties/fun, Culture accepting all forms of religious symbols-buses-Christianity had no distinction)

**HOW I CAME TO KNOW CHRIST (Mid 1995)**

- ***Dynamic Christian Models*** (Meeting a group of men & women Excited about Life, Sense of Peace, Positive Mental Attitude, Vision & Dreams, Solid Character & Integrity, Standing for Right Things, Patriotic, Loving Marriages, Strong Family Values, unconditional Love towards fellow humans contagious, High achievers, Financially successful, Giving credit to Jesus.
- I WANTED WHAT THEY HAD !! ) *Huntsville-AL, Atlanta-GA*
- ***Religious Beliefs Challenged*** (2 Qs-a) JESUS CHRIST as the ONLY way to Heaven b) I am a SINNER Determined to find Truth at any Cost/Thirsting for Truth (~6 months mental battle & self analysis)
- Started attending church in Alabama, More intensive drive towards Hinduisim for answers, Praying God to show me the truth, God send ~6 people in a timely sequence building my Faith towards Jesus Christ, *Salvation Prayer-invited Christ into my Life-My LORD and Savior, Public Water Baptism-Atlanta, BIBLE reading(old & New testaments), "Power for abundant Living" 2 week intensive seminar Atlanta.*

***Truths revealed to me***

- No thunder, lightning, Bells or Whistles the moment I accepted Christ ( not based on feeelings)
- Accepting Christ by FAITH, which comes by hearing the WORD of

God (Rom 10:17). But without Faith it is impossible to please God; for he that cometh to God must believe that he is, and that he is a rewarder of them that diligently seek him (Hebrews 11:6)

- God is a Spirit; and they that worship Him must worship him in spirit and Truth (John 4:24) (*need for Holy Spirit)*
- Personal relationship with God thru Christ-God as a friend !-Holy Spirit filled Life (no more feelings based)
- 3 Q&As-Who Created Me, What is the purpose of my earthly Life, Where am I going after-eternal Life
- Realized How HOLY & WISE God is ! Understood CHRIST's sacrifice/ crucifiction-Why salvation?
- (I am a sinner indeed <u>compared</u> to God's standards) WISDOM of this world is foolishness with God
- Two Spiritual Forces GOD & SATAN (no illusions of evil forces)

**LIFE AFTER RECEIVING CHRIST (8 years since)**

- TRUE FREEDOM *(Christ set me free) Christ as the ONLY way to Heaven and fellowship with God. If ye continue in my word, then you are my disciples indeed and ye shall know the truth & truth shall set you free (John 8:31)*
- LOVE for Fellow humans-Christ's definition of NEIGHBOR-Body of Christ helping each other Enjoying the Fruits of the Spirit (*Love, Joy,Peace,Longsuffering, Gentleness,Goodness, Faith Gal5:22)*
- Enjoying the Fruits of the Spirit (*Love, Joy,Peace,Longsuffering, Gentleness,Goodness, Faith Gal5:22)*
- Trials & Tribulations (But Peace and confidence thru Christ to handle)
- Power of Spoken Word & Positive Thinking (Hung by your tongue-Speaking future into present)
- Fight Against Immorality & Stand for God's Truth-Issues revealed
- God's laws of Prosperity (Tithing & Debt Free)
- Happy Strong Marriage & Family
- My Family Reaction (concern to anger to curiosity)

**Matthew 5:16-Let your light so shine before men that they may see your good works, and glorify your Father which is in heaven.**